సోమవారం 5-1-2026

‘ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి.’

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 285

మేం భారత్‌లో ఆడలేం

ప్రపంచకప్ మ్యాచ్‌లు శ్రీలంకకు మార్చండి.. ఐసీసీకి బంగ్లా విజ్ఞప్తి - 10లో

2036లో ఒలింపిక్స్ నిర్వహిస్తాం

ప్రధాని మోదీ ధీమా.. జాతీయ సీనియర్ వాలీబాల్ పోటీలు షురూ - 10లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

‘20 శాతం కమీషన్ల’ పాలన

తమిళనాడులో 20 శాతం కమీషన్ల పాలన సాగుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు.

వివరాలు 6లో ▸

స్టాలిన్ ‘పొంగల్’ కానుక

ప్రతి రేషన్ కార్డు కుటుంబానికి రూ. 3,000 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు.

వివరాలు 6లో ▸

విమాన ప్రయాణంలో వాడొద్దు

విమాన ప్రయాణంలో పవర్ బ్యాంక్‌లను వాడొద్దన్న నిబంధనను పక్కాగా అమలు చేయాలని విమానయాన శాఖ ఆదేశించింది.

వివరాలు 6లో ▸

...అద్దె చెల్లించేద్దాం!

తరచూ ప్రాంతాలు మారే ఉద్యోగుల కోసం ఫర్నిచర్ మొదలు ఎలక్ట్రానిక్స్ దాకా అద్దెకు లభిస్తుండటంపై స్టోరీ..

వివరాలు వెల్త్‌లో ▸

సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్

మ్యాథమెటిక్స్ ప్రిపరేషన్ ప్లాన్, ముఖ్యమైన ప్రశ్నలు- సమాధానాలు, క్విజ్

- వివరాలు 11,12ల్లో ▶

చీకటి ఒప్పందంతో బాబు ద్రోహం..

‘సీమ’కు సైంధవుడు!

రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేయడంపై మండిపడుతున్న రాష్ట్రం

సీఎం చంద్రబాబు చేసిన అన్యాయంపై ఘోషిస్తున్న సీమ రైతాంగం



- తెలంగాణ ప్రయోజనాల కోసం ఏపీ హక్కులను తాకట్టు పెడతారా? అంటూ బాబుపై రైతుల ఆగ్రహం
- అధికారంలోకి రాగానే ఏపీ హక్కులను పరిరక్షిస్తూ సీమ ఎత్తిపోతలను చేపట్టిన నాటి సీఎం వైఎస్ జగన్
- జగన్‌కు మంచి పేరొస్తుందనే అసూయతో సీమ ఎత్తిపోతలపై చంద్రబాబు అక్కసు
- రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, కాలువల ప్రవాహ సామర్థ్యం పెంపు పనులకూ చంద్ర గ్రహణం!
- రాజోలి, జోలదరాసి రిజర్వాయర్లు.. కుందూ ఎత్తిపోతల పనుల్లో తట్టెడు మట్టి ఎత్తని బాబు సర్కార్
- ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకునేందుకు కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులకు నీళ్లు వదిలిన చంద్రబాబు
- విద్యుత్ పేరుతో శ్రీశైలం ప్రాజెక్టును తెలంగాణ ఖాళీ చేస్తున్నా నోరు మెదపని వైనం..
- 2014-19 మధ్య నీళ్లందక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడినా చలించని చంద్రబాబు
- ఇపుడు మళ్లీ అదే పరిస్థితి దాపురిస్తుండడంతో రైతుల్లో ఆందోళన
- బాబుతీరును తీవ్రంగా ఖండిస్తున్న ప్రజాస్వామిక వాదులు, సాగునీటి రంగ నిపుణులు

2లో

న్యూయార్క్ జైలులో

మదురో నిర్బంధం

డ్రగ్స్ టెర్రరిజం కేసులో నేడు మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టు ముందుకు..

- వెనెజువెలా మధ్యంతర అధ్యక్షురాలిగా రోడ్రిగ్స్ ప్రమాణ స్వీకారం
- నికోలస్ మదురోను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్
- మరో దేశానికి వలస కాలనీగా ఉండబోమని తేల్చిచెప్పిన రోడ్రిగ్స్
- అమెరికా దాడిలో తమ పౌరులు, సైనికులు మరణించారని వెల్లడి
- అమెరికా చర్యలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నేడు చర్చ

- వివరాలు 6లో ▶

కరెంటు లేదు..

ఆహారం దొరకదు

- వెనెజువెలాలో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్న ప్రజలు
- నిలిచిపోయిన విద్యుత్ సరఫరా, మూతపడిన దుకాణాలు
- కారకాస్‌లోని భారతీయుల కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు

6లో

వెనెజువెలాపై చర్య

చట్టవిరుద్ధం

చమురు కోసమే మదురో నిర్బంధం

ట్రంప్ విధానాలతో అమెరికాకు నష్టం

మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆగ్రహం

న్యూస్‌రీల్

తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు వెలిసిన తిరుమలలో అపచారాల పర్వం కొనసాగుతోంది. కౌస్తుభం అతిథిగృహం సమీపంలో పదుల సంఖ్యలో ఖాళీ మద్యం బాటిళ్లు దర్శనమివ్వడం కలకలం సృష్టించింది. తిరుమలలో ఈ దృశ్యాలు కనిపించడంపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 5లో ▸

తెలుగు మహాసభలకు హాజరవడం

మరపురాని అనుభూతి

గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ పాల్గొన్నారు. తెలుగుభాష గొప్పతనం, సోదర భావంతో మెలిగే వారి తీరు తమకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఏడాది ప్రారంభంలో తెలుగు మహాసభలకు హాజరవడం మరపురాని అనుభూతిగా మిగిలిపోతుందన్నారు.

వివరాలు 16లో ▸

మీ ‘లైఫ్’ పాలసీ సరైనదేనా?

బంధుమిత్రుల ఒత్తిడితో బీమా పాలసీ తీసుకున్నారా? దీనిని పెట్టుబడి సాధనంలా చూస్తున్నారా? ఈ కోణంలో చూస్తే డబ్బు వేస్ట్ చేసినట్లే. అసలు బీమా అవసరమేంటో.. డబ్బులు ఎలా వృథా అవుతున్నాయో.. వీటినెలా నివారించాలో వివరించే వెల్త్ స్టోరీ..

వివరాలు వెల్త్‌లో ▸

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల ట్రేల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్	157 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	267 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	184 కిలో	స్కిన్ లెస్	304 కిలో

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

Conditions Apply

ఇదండీ సంగతి

భోగాపురంలో ల్యాండ్ అయిన తొలి విమానం 3లో

విజన్ వైజాగ్‌లో

కీలక అడుగు

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ హర్షం

- ఏపీ అభివృద్ధి మార్గంలో ఒక మైలు రాయి.. మా పాలనలో వేగవంతమైన అనుమతులు.. గణనీయమైన భాగం అప్పుడే పూర్తి
- పునరావాసం, భూసేకరణ కోసం సుమారు రూ.960 కోట్ల ఖర్చు
- ఆ కృషే ఇవాళ్టి కీలక మైలు రాయిని చేరేందుకు ముఖ్య కారణం
- ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూపునకు అభినందనలు.. పోర్ట్-ఎయిర్‌పోర్ట్ బైపాస్ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారం నాకు గుర్తుంది

3లో

జగన్ విజన్.. దటీజ్ భోగాపురం

ఉత్తరాంధ్ర మణిహారంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణం

అన్ని అనుమతులు సాధించి 2023 మే 3న వైఎస్ జగన్ శంకుస్థాపన

- నిర్దేశించిన లక్ష్యంలోగా 2026లో అందుబాటులోకి వస్తున్న ఎయిర్‌పోర్ట్
- 2019 ఎన్నికల ముందు అనుమతులు లేకుండా చంద్రబాబు శంకుస్థాపన
- భూ సేకరణ కూడా చేయకుండా చేతులెత్తేసిన చంద్రబాబు సర్కారు
- 2022లో కోర్టు కేసులు తొలగించి భూసేకరణ పూర్తి చేసిన జగన్ సర్కారు
- అదే ఏడాదిలో విమానాశ్రయ నిర్మాణానికి కేంద్రం ఎన్‌వోసీ
- శంషాబాద్‌కు వైఎస్సార్.. భోగాపురానికి ఆయన తనయుడు వైఎస్ జగన్ శంకుస్థాపన చేయడంపై జీఎంఆర్ చైర్మన్ హర్షం
- భోగాపురం క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవడానికి బాబు ఆపసోపాలు

3లో

గంజాయి ‘కూటమి’

రాష్ట్రంలో అధికార పార్టీల పెద్దలే డ్రగ్ డాన్‌లు

3లో

- మత్తు పదార్థం స్మగ్లింగ్‌కు గేట్ వేగా ఏపీ
- దక్షిణాది రాష్ట్రాలతో పాటు గోవాకూ సరఫరా
- అల్లూరి జిల్లాలో ఏజెంట్ల వ్యవస్థ
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా దిగుమతి
- ఏపీ మీదుగా ఇతర రాష్ట్రాలకు సరఫరా
- ఏటా రూ.25వేల కోట్ల దందా.. విద్యాసంస్థలే లక్ష్యం.. మత్తులో జోగుతున్న రాష్ట్రం

శుభాకాంక్షలు
"Education Change Maker Award Winner"
ADITYA UNIVERSITY

విద్యను ఒక వృత్తిగా కాక, సమాజ నిర్మాణానికి ఒక సాధనంగా చూసిన మీ దృష్టి ప్రశంసనీయం.
మీ ఆలోచనలు, అంకితభావం, నిరంతర కృషి ఎన్నో జీవితాల్లో ఆశ వెలిగించింది.
విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడం, ఉపాధ్యాయుల్లో బాధ్యతా భావాన్ని నాటడం, సంస్థల ద్వారా సమాజానికి విలువలు అందించడం... ఇవి అన్నీ మీకు నిజమైన విద్యా మార్పుదూతగా నిలిపాయి.
మీ ప్రయాణం అనేక మందికి మార్గదర్శకం కావాలని, ఎన్నో తరాలకు ప్రేరణగా నిలవాలని కోరుకుంటూ...
మీకు హృదయపూర్వక అభినందనలు
భారత మరియు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ICT ACADEMY నుంచి ప్రతిష్టాత్మకమైన
"EDUCATION CHANGE MAKER" AWARD
అందుకుంటున్న మా
డా॥ నల్లమిల్లి సతీష్ రెడ్డి గారికి
Pro-Chancellor of Aditya University
హృదయపూర్వక శుభాకాంక్షలు
KALYANI ADS
ADITYA EDUCATIONAL INSTITUTIONS
ANDHRA PRADESH - TELANGANA STATES
42

- ఆదిత్య స్కూల్స్
- ఆదిత్య ఐఐటీ స్కూల్స్
- ఆదిత్య ఇంటర్నేషనల్ స్కూల్స్
- ఆదిత్య జూనియర్ కాలేజెస్
- ఆదిత్య డిగ్రీ & పి.జి కాలేజెస్
- ఆదిత్య బిజినెస్ స్కూల్స్
- ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజెస్
- ఆదిత్య ఫార్మసీ కాలేజెస్
- ఆదిత్య పాలిటెక్నిక్ కాలేజెస్
- ఆదిత్య నర్సింగ్ కాలేజెస్
- CRIATIVO SOFTWARE SOLUTIONS PVT. LTD. KAKINADA (INDIA)
- CRIATIVO GLOBAL - DUBAI
- KIMO - AMSTERDAM
- CHAITANYA MODERN RICE MILL
- SUHAN ENTERPRISES (P) LTD.

అభినందనలతో...
దేశ-విదేశాలలో అత్యుత్తమ ప్యాకేజితో, అత్యధిక ఉద్యోగాలు సాధించేలా చేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి, మా కలలను నిజం చేసిన ఆదిత్య విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఆదిత్య విద్యాసంస్థల బోధన & బోధనేతర సిబ్బంది

చీకటి ఒప్పందంతో బాబు ద్రోహం.. ‘సీమ’కు సైంధవుడు!

రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేయడంపై మండిపడుతున్న రాష్ట్రం ● ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అన్యాయంపై ఘోషిస్తున్న సీమ రైతాంగం..

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ హక్కులను తాకట్టు పెడతారా? అంటూ చంద్రబాబుపై రైతుల ఆగ్రహం

సాక్షి, అమరావతి: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, సీమ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైంధవుడిలా అడుగడుగునా అడ్డుపడుతున్నారనేందుకు మరో నిదర్శనమిది. శ్రీశైలం కుడి గట్టు కాలువ (ఎస్సార్బీసీ), తెలుగు గంగ, గాలేరు–నగరి సుజల స్రవంతికి హక్కుగా దక్కిన కృష్ణా జలాలను వాడుకుని రాయలసీమ, నెల్లూరు జిల్లాలను సుభిక్షం చేసేందుకు వైఎస్సార్‌సీపీ హయాంలో చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పనులను బాబు సర్కారు 19 నెలలుగా పూర్తి స్థాయిలో నిలిపివేయడమే అందుకు తార్కాణం. ‘‘ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఏకాంతంగా సమావేశమై సీమ ఎత్తిపోతల పనులను నిలిపి వేయించా.. కావాలంటే నిజ నిర్ధారణ కమిటీతో తనిఖీ చేసుకోవచ్చు..’’ అంటూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా శనివారం రాత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపడం తెలిసిందే. ఒక్క రాయలసీమ ఎత్తిపోతలే కాదు.. శ్రీశైలానికి వరద వచ్చే 30 నుంచి 40 రోజుల్లోనే ఆ నీటిని గరిష్టంగా ఒడిసి పట్టి రాయలసీమ, నెల్లూరు ప్రాజెక్టులను నింపడమే లక్ష్యంగా వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన కాలువల ప్రవాహ సామర్థ్యం పెంపు పనులతోపాటు.. రాజోలి, జోలదరాశి, కుందూ ఎత్తిపోతల లాంటి కొత్త ప్రాజెక్టుల పనులను చంద్రబాబు సర్కార్ రాగానే పూర్తి స్థాయిలో నిలిపివేసింది. ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకోవడానికి 2015లో కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణ సర్కార్‌కు చంద్రబాబు నాయుడు తాకట్టు పెడితే.. వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే 2020లో ఏపీ ప్రయోజనాలను పరిరక్షిస్తూ చర్యలు చేపట్టారు. వైఎస్సార్ సీపీ హయాంలో చేపట్టిన సీమ ఎత్తిపోతలతోపాటు రాయలసీమ కరువు నివారణ పథకం కింద చేపట్టిన కాలువల ప్రవాహ సామర్థ్యం పెంపు, కొత్త ప్రాజెక్టుల పనులను ఇప్పుడు చంద్రబాబు నాయుడు సర్కార్ నిలిపి వేయడంపై సాగునీటిరంగ నిపుణులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన శిష్యుడు రేవంత్‌రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చడం కోసం కృష్ణా జలాలపై ఏపీ హక్కులను మళ్లీ తెలంగాణకు తాకట్టు పెట్టడం ద్వారా రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎడారిగా మార్చేస్తున్నారంటూ రైతులు మండిపడుతున్నారు.

సామర్థ్యం పెంచకుండా లైనింగ్ పేరుతో లూటీ..!

కృష్ణా వరద జలాలను గరిష్ట స్థాయిలో ఒడిసి పట్టి శ్రీశైలానికి వరద వచ్చే 30–40 రోజుల్లోనే రాయలసీమ, నెల్లూరు ప్రాజెక్టులను నింపేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన కాలువ సామర్థ్యం పెంచే పనులు, అవసరమైన చోట్ల చేపట్టిన కొత్త ప్రాజెక్టులను పనులను చంద్రబాబు సర్కార్ రాగానే పూర్తిగా నిలిపివేసింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44 వేల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచే పనులు.. శ్రీశైలం కుడి గట్టు ప్రధాన కాలువ సామర్థ్యాన్ని ఆ మేరకు పెంచే పనులు.. గాలేరు–నగరి వరద కాలువ ప్రవాహ సామర్థ్యం పెంచే పనులను పూర్తిగా ఆపేసింది. కేసీ కెనాల్ ఆయకట్టును స్థిరీకరించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన రాజోలి, జోలదరాసి రిజర్వాయర్ల పనులను కూడా పూర్తిగా ఆపేసింది. ఇక తెలుగుగంగ ఆయకట్టుకు సమృద్ధిగా నీటిని అందించడానికి చేపట్టిన కుందూ ఎత్తిపోతల పనులనూ నిలిపివేసింది. గాలేరు–నగరి సుజల స్రవంతి–హంద్రీ–నీవా సుజల స్రవంతిలను అనుసంధానం చేస్తూ ఉమ్మడి అనంతపురం, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన పనులకూ చంద్రబాబు సర్కార్ మోకాలడ్డింది. ఇక హంద్రీ–నీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3,850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు పెంచే పనులను రూ.6,182.20 కోట్లతో 2021 జూన్ 7న వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టింది. కానీ.. అధికారంలోకి రాగానే ఆ పనులను ఆపేసిన చంద్రబాబు సర్కార్ ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3,850 క్యూసెక్కులకు పరిమితం చేస్తూ గతంలో చేసిన పనులనే మళ్లీ కొత్తగా చేసినట్లుగా చిత్రీకరించి రూ.695.53 కోట్లను దోచేశారని సాగునీటిరంగ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇక హంద్రీ–నీవా రెండో దశ ప్రధాన కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ, కుప్పం బ్రాంచ్ కాలువ లైనింగ్ పేరుతో నాసిరకం పనులు చేసి రూ.1,968.62 కోట్లకుపైగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఇంజినీరింగ్ నిపుణులు పేర్కొంటున్నారు.

సీమ ఎత్తిపోతలపై ఆది నుంచి బాబు అక్కసు..

- విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సర్కార్.. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరాయి. ఈ నేపథ్యంలో కృష్ణా బోర్డు పరిధిని నిర్దేశించే వరకూ ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలాన్ని ఏపీ ప్రభుత్వం.. నాగార్జునసాగర్‌ను తెలంగాణ సర్కార్ నిర్వహించాలని కేంద్రం నిర్దేశించింది. కానీ.. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్కేంద్రం తమ భూభాగంలో ఉందంటూ అప్పట్లో తెలంగాణ సర్కార్ తన అధీనంలోకి తీసుకుంది. కానీ ఏపీ భూభాగంలో ఉన్నప్పటికీ నాగార్జునసాగర్ కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్‌ను.. పులిచింతల పూర్తిగా ఏపీ ప్రాజెక్టు అయినప్పటికీ అందులో అంతర్భాగమైన విద్యుత్కేంద్రాన్ని తెలంగాణ సర్కార్ తన అధీనంలోకి తీసుకున్నా నాడు చంద్రబాబు సర్కార్ నోరు మెదపలేదు. అటు తెలంగాణలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ఉనికి కోసం చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతంతో కిమ్మనడం లేదని సాగునీటి రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.
- 2015లో ఓటుకు కోట్లు కేసులో తెలంగాణ సర్కార్‌కు సీఎం చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు. దీంతో తెలంగాణ సర్కార్ కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని 25 నుంచి 40 టీఎంసీలకు పెంచుతున్నా.. అనుమతి లేకుండా శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాడు చంద్రబాబు కిమ్మనలేదు. ఈ నిర్వాకాల ఫలితంగా శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్కేంద్రం నుంచి 4 టీఎంసీలు, కల్వకుర్తి నుంచి 0.4 టీఎంసీ, ఎస్సెల్బీసీ నుంచి 0.5 టీఎంసీ, పాలమూరు–రంగారెడ్డి–డిండి ఎత్తిపోతల ద్వారా 2 టీఎంసీలు వెరసి శ్రీశైలం ప్రాజెక్టులో 800 అడుగుల నీటి మట్టం నుంచే రోజుకు 6.95 టీఎంసీలు తరలించే సామర్థ్యాన్ని తెలంగాణ సర్కార్ సాధించుకుంది.
- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 800 అడుగుల స్థాయిలో హంద్రీ–నీవా ద్వారా కేవలం 0.33 టీఎంసీలు తరలించే సామర్థ్యం మాత్రమే ఏపీకి ఉంది. శ్రీశైలం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా చెన్నైకి 15 టీఎంసీలు, ఎస్సార్బీసీకి 19, తెలుగు గంగకు 29, గాలేరు–నగరికి 38.. మొత్తంగా 101 టీఎంసీలు సరఫరా చేయాలి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను శ్రీశైలం ప్రాజెక్టులో 841 అడుగుల ఎత్తులో అమర్చారు. శ్రీశైలంలో నీటి మట్టం 881 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు రోజుకు గరిష్టంగా 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుంది. అదే 854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు, 841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే వీలుంది. ఇక శ్రీశైలంలో 841 అడుగుల కంటే దిగువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేం.
- తడారిన గొంతులను తడిపేందుకు.. ఏపీకి హక్కుగా దక్కిన నీటిని వాడుకుని ఎండిపోతున్న పంటలను రక్షించడం కోసం... తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా రూ.3,825 కోట్ల వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతలను చేపట్టడానికి 2020 మే 5న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీమ, నెల్లూరు జిల్లాలకు తాగునీరు, చెన్నైకి 15 టీఎంసీలు సరఫరా చేయడం, ప్రాజెక్టుల కింద 9.6 లక్షల ఎకరాలకు నీళ్లందించాలన్నది ఈ ఎత్తిపోతల లక్ష్యం. ఈ ప్రాజెక్టు పనులను వైఎస్ జగన్ అధికారంలో ఉండగా పరుగులెత్తించారు. రూ.795 కోట్లకుపైగా విలువైన పనులను పూర్తి చేశారు.
- శ్రీశైలం ప్రాజెక్టు దిగువన తాగునీరు, సాగునీటి అవసరాలు ఉన్నప్పుడు.. కృష్ణా బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే నీటిని విడుదల చేస్తూ రెండు రాష్ట్రాలు విద్యుదుత్పత్తి చేయవచ్చు. కానీ.. తెలంగాణ సర్కార్ శ్రీశైలం దిగువన ఎలాంటి నీటి అవసరాలు లేనప్పటికీ ఎడమ గట్టు కేంద్రంలో యథేచ్ఛగా విద్యుదుత్పత్తి చేస్తూ.. దిగువకు నీటిని తరలిస్తూ శ్రీశైలాన్ని ఖాళీ చేసి ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కులను హరిస్తున్నా చంద్రబాబు సర్కార్ నోరుమెదపలేదు. ఏపీ వాటాలో జలాలు మిగిలి ఉన్నప్పటికీ.. శ్రీశైలం ప్రాజెక్టును తెలంగాణ సర్కార్ ఖాళీ చేస్తుండటం వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయలేని దుస్థితి దాపురించింది. దాంతో 2014–19 మధ్య నీళ్లందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడ్డారు.
- సీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే వైఎస్ జగన్‌కు ఎక్కడ మంచి పేరొస్తుందోననే అక్కసుతో.. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ ఎన్జీటీ (చెన్నై) బెంచ్‌లో తెలంగాణ రైతులతో టీడీపీ నేతల ద్వారా చంద్రబాబు అప్పట్లో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. దీనిపై విచారించిన ఎన్జీటీ.. పర్యావరణ అనుమతి తీసుకుని ఆ పనులు చేపట్టాలంటూ 2020 అక్టోబర్ 29న ఆదేశించింది.
- ఒకవైపు రాయలసీమ ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తూనే.. ఆ అనుమతి వచ్చేలోగా చెన్నైకి 15 టీఎంసీలు, రాయలసీమలో దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసే పనులను తొలి దశలో చేపట్టాలని 2023 ఆగస్టు 11న నిర్ణయించింది. చెన్నైకి నీటిని సరఫరా చేయాలంటే.. తెలుగు గంగ ప్రధాన కాలువపై ఉన్న వెలిగోడు రిజర్వాయర్ (9.5 టీఎంసీలు), సోమశిల (17.33 టీఎంసీలు), కండలేరు (8.4 టీఎంసీలు) రిజర్వాయర్లలో మొత్తంగా కనీసం 35.23 టీఎంసీలు నిల్వ ఉండాలి. అప్పుడే చెన్నైకి 15 టీఎంసీలను సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి తోడు రాయలసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటి కోసం 8.6 టీఎంసీలు వెరసి 58.83 టీఎంసీలు (35.23+15+8.6) శ్రీశైలం నుంచి తరలించే పనులకు పర్యావరణ అనుమతి వచ్చేలోగా చేపట్టడానికి అనుమతి ఇవ్వాలన్న అధికారుల ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఆ మేరకు అధికారులు పనులు చేపట్టారు. కానీ.. గతేడాది ఫిబ్రవరి 27న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిర్వహించిన ఈఏసీ సమావేశంలో చంద్రబాబు సర్కారు సమర్థవంతంగా వాదనలు వినిపించక పోవడంతో రాయలసీమ ఎత్తిపోతల తొలి దశ పనులకు బ్రేక్ పడింది. పర్యావరణ అనుమతులు వచ్చేలోగా తాగునీటి పనులు కొనసాగించడంలో ఏమాత్రం తప్పులేదని చెప్పలేకపోయింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఏకాంత సమావేశంలో కుదిరిన ఒప్పందం వల్లే సీఎం చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పనులను పూర్తిగా నిలిపి వేయించారనడాకి ఇది మరో నిదర్శనమని సాగునీటిరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

బాబు సీఎంగా ఉన్నప్పుడల్లా ఏపీకి నీటిగండం

- స్వప్రయోజనాల కోసమే ‘రాయలసీమ ఎత్తిపోతల’కు మంగళం
- శాసనసభ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నోట వాస్తవాలు
- తన వ్యాఖ్యలపై నిజనిర్ధారణకూ సిద్ధమన్న రేవంత్
- చంద్రబాబు తప్పునకు నిష్కృతి లేదు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా... సీఎం చంద్రబాబు రాయలసీమకు మరణ శాసనం రాస్తున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు మంగళం పాడారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. చంద్రబాబు తప్పునకు నిష్కృతి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబే రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ నిలిపివేశారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటిగండమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో బాబు విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దని హెచ్చరించారు.

రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

‘రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు తొలి నుంచీ వ్యతిరేకత కనబరుస్తున్నారు. ఈ ప్రాంతానికి కేటాయించిన ఎయిమ్స్, లా యూనివర్సిటీ, హైకోర్టులను అమరావతికి తరలించుకుపోయారు. సీమ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత నాయకులు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలి. వైఎస్ జగన్ ఏపీ ప్రయోజనాల కోసం తాపత్రయపడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక ఆయనతో మాట్లాడి ప్రాజెక్టును నిలుపుదల చేయించినట్టు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. తన మాటలపై నిజనిర్ధారణకు అన్ని పార్టీల నుంచి నాయకులను పంపిస్తానని కూడా సవాల్ చేశారు. చంద్రబాబు చేసిన ఈ ద్రోహంపై రాయలసీమ ప్రాంతంతోపాటు ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లా ప్రజలు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పునకు బాధ్యత వహించి రాయలసీమ ప్రాజెక్టును చంద్రబాబు తక్షణం పూర్తి చేయాలి. లేకుంటే వదిలే ప్రసక్తే లేదు’ గడికోట హెచ్చరించారు.

బాబును గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపం

‘చంద్రబాబును గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారు. ఏపీకి బాబు సీఎం అయిన ప్రతిసారీ నీటి గండం తలెత్తుతోంది. పైనున్న రాష్ట్రాలు సాగునీటి ప్రాజెక్టులు కట్టుకుంటున్నాయి. గతంలో కర్నాటక రాష్ట్రం ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే చంద్రబాబు మౌనం వహించారు. ఇప్పుడు మళ్లీ ఎత్తు పెంచుతున్నా పట్టించుకోవడం లేదు. నీటి కేటాయింపుల కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు ఏపీ తరఫున వాదనలు వినిపించడంలోనూ బాబు విఫలమయ్యారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూనే ఉన్నారు. అందుకే బాబును గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. ఆంధ్రా తెలంగాణ రెండు ప్రాంతాలకు మంచి జరగాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆలోచించింది. తెలంగాణ నాయకులు కూడా రాయలసీమ ప్రాంత ప్రజల గురించి ఆలోచించాలి. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును నాశనం చేస్తే, వైఎస్ జగన్ సీఎం అయ్యాకనే కేంద్రంతో మాట్లాడి మళ్లీ గాడినపెట్టారు. నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. రాయలసీమ ప్రాజెక్టును వ్యూహాత్మకంగా పక్కనపెట్టి బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన చంద్రబాబు, కొన్ని రోజులు హడావుడి చేసి దాన్ని కూడా అటకెక్కించారు’ అని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

చంద్రబాబు, రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు బహిర్గతం

వైఎస్సార్‌సీపీ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

అనంతపురం: వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సభ్యుడు, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ఆదివారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బహిర్గతమయ్యాయని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.3,850 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు చేపట్టారని, వాటిని ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమయ్యారని విమర్శించారు. రాయలసీమకు బాబు ద్రోహం చేశారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు దురాగతాలపై అందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీమ ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. సమావేశంలో విశ్వేశ్వరరెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చంద్రబాబు రహస్య విదేశీ పర్యటన

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు రహస్య విదేశీ పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ఇటీవల మృతి చెందిన సికింద్రాబాద్ టీడీపీ నేత పిన్నమనేని సాయిబాబా ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం ఉదయం ఆయన విజయవాడ రానున్నారు. గతనెల 30న చంద్రబాబు రహస్యంగా తన సతీమణితో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. తన పర్యటన గురించి ఆయన ఎటువంటి సమాచారాన్ని బయటకు పొక్కనివ్వకపోవడంపై అన్నివర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. వ్యక్తిగత పర్యటన అయినా సరే దాని గురించి జీవో జారీ చేయాల్సి ఉన్నా చేయకపోవడంపై దుమారం రేగింది. అయినా చంద్రబాబు పర్యటన వివరాలు బయటకు రాలేదు. ఇప్పటికీ ఆయన ఏ దేశం వెళ్లి వచ్చారో ఎందుకు వెళ్లారో తెలియకుండా గోప్యత పాటిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్ చేరుకున్న విషయం కూడా బయట పెట్టలేదు. పిన్నమనేని సాయిబాబా ఇంటికి వెళ్ళిన తర్వాతే ఆయన హైదరాబాద్ చేరినట్లు మీడియాకు తెలిసింది. ఆయన కుమారుడు మంత్రి లోకేశ్ కూడా వారం రోజుల క్రితం రహస్యంగా విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన ఎక్కడికి వెళ్లారనే విషయాన్ని కూడా అత్యంత గోప్యంగా ఉంచారు.

తెలంగాణ సీఎం ప్రకటనపై ప్రభుత్వం స్పందించాలి

రాయలసీమ నీటి హక్కులను కాపాడాలి

రాయలసీమ మేధావుల ఫోరం విజ్ఞప్తి

తిరుపతి అర్బన్: రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే నిలిపివేయించినట్టు తెలంగాణ సీఎం శాసన సభ వేదికగా ప్రకటించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించాలని రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయకర్త మాకిరెడ్డి పురుషోత్తమరెడ్డి ప్రభుత్వానికి ఆదివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి మాట్లాడాల్సిన సీఎం అందుకు భిన్నంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి, రాయలసీమ నీటి హక్కుల గురించి అభ్యంతరకరంగా మాట్లాడారన్నారు. తాను చెబితేనే ఏపీ సీఎం చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని ప్రకటన చేయడంతో పాటు రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది రాయలసీమ నీటి హక్కులపై దాడిగా చూడాల్సి ఉందని స్పష్టం చేశారు. వెంటనే ఏపీ ప్రభుత్వం అధికారికంగా స్పందించాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శ్రీశైలం ప్రాజెక్టులో 800 అడుగులు నుంచే రోజూ 3 టీఎంసీల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారని వివరించారు. రాయలసీమ ప్రధాన ప్రాజెక్టులకు నీటిని సరఫరా చేసే పోతిరెడ్డిపాడుకు రాయలసీమ ఎత్తిపోతల పథకం చాలా కీలకమని అలాంటి ప్రాజెక్టును తానే నిలిపివేయించానని తెలంగాణ సీఎం ప్రకటించడం ఆందోళన కలిగిస్తుందన్నారు.

పురుషోత్తమరెడ్డి

బచావత్ ప్రకారం కృష్ణా నదిలో ఏపీకి 512 టీఎంసీలు నీటి కేటాయింపులు ఉంటే తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపు మాత్రమే ఉందని, అదనంగా మిగులు, వరద జలాలపై పూర్తి హక్కు దిగువ రాష్ట్రమైన ఏపీకి మాత్రమే ఉందని చెప్పారు. అలాంటిది తెలంగాణ సీఎం ఏపీకి షరతులు పెట్టడం హాస్యాస్పదమన్నారు. కృష్ణా నదీ క్యాచ్‌మెంట్ ఏరియా ఎక్కువ తెలంగాణలో ఉన్న నేపథ్యంలో సమీక్ష చేయాలని కేంద్రాన్ని కోరడం అందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ మార్గదర్శకాలు విడుదల చేయడం రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. రాయలసీమ నీటి ప్రయోజనాలకు తీవ్ర విఘాతం ఏర్పడుతుందని తెలిపారు. ఒకసారి ట్రిబ్యునళ్లు నీటి కేటాయింపులు చేసిన తర్వాత మార్పులు చేసే అధికారం సుప్రీంకోర్టుకు కూడా ఉండదని, అలాంటిది కేంద్ర ప్రభుత్వం సమీక్షకు అనుమతించడం దుర్మార్గమన్నారు. బచావత్ కేటాయింపుల నుంచి ఒక్క టీఎంసీ కోల్పోయినా రాయలసీమకు తీవ్ర నష్టమన్న సంగతి ఏపీ ప్రభుత్వం గుర్తించాలన్నారు.

రాయలసీమకు అడుగడుగునా ద్రోహం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటేశు

కర్నూలు సిటీ: రాయలసీమకు అడుగడుగునా తీరని అన్యాయం, ద్రోహం జరుగుతున్నాయని హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ ప్రొఫెసర్ ఇ.వెంకటేశు అన్నారు. రాయలసీమ విద్యావంతుల వేదిక 5వ రాష్ట్ర మహాసభలు ఆదివారం సిల్వర్‌జూబ్లీ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో ఆ వేదిక కన్వీనర్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యవక్తగా వెంకటేశు మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం మొదలు.. శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణ కమిటీల సూచనలతోపాటు ఏపీ విభజన చట్టంలోని హామీలు ఏమీ అమలు కాలేదని, ఫలితంగా రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమలో ఏటేటా కరువుతో వలసలు పెరిగిపోతున్నాయని, రైతుల ఆత్మహత్యలు అధికమవుతున్నాయని, ప్రజలు పాలకులను నిలదీయాలని, తమ హక్కుల సాధన కోసం సమైక్య ఉద్యమాలను చేయాలని వెంకటేశు పిలుపునిచ్చారు. రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమకు ప్రభుత్వ చర్యల వల్ల చాలా

మన రాయలసీమ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యావంతుల వేదిక నాయకులు, తదితరులు

అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జలరంగ నిపుణులు రిటైర్డ్ ఇంజినీర్ సుబ్బరాయుడు సంస్మరణ సభ నిర్వహించారు. రాయలసీమ పుస్తకం, పశ్చిమ ప్రాంతం రాజకీయ సామాజిక విశ్లేషణ పుస్తకం ‘గవి గట్టు కథలు’ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాయలసీమ నిరుద్యోగం–ఉపాధి అవకాశాలు అనే అంశంపై చర్చ నిర్వహించారు. రాయలసీమ విద్యా వంతుల వేదిక సభ్యులు అరుణ్, న్యాయవాది నాగలక్ష్మీదేవి, సామాజికవేత్తలు చంద్రశేఖర్ కల్కూర, వైద్యులు డాక్టర్ శంకర శర్మ, రిటైర్డ్ ఆచార్యులు మన్సూర్ రెహ్మాన్, విద్యార్థి సంఘాల నాయకులు భాస్కర్, సీమకృష్ణ, రాహుల్ పాల్గొన్నారు.

రేవంత్ ప్రకటనపై చంద్రబాబు బదులివ్వాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్



సాక్షి, అమరావతి: రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చంద్రబాబుతో మాట్లాడి తాను నిలిపివేయించినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన ప్రకటన ఆశ్చర్యానికి గురిచేసిందని, దీనిపై చంద్రబాబు బదులివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. కర్నూల్ జిల్లా సంగమేశ్వరం వద్ద నిర్మిస్తోన్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 40 టీఎంసీల నీరు రాయలసీమకు అందిస్తామని ఇంత కాలం చంద్రబాబు ప్రజలను భ్రమపెడుతూ వచ్చారని, ఇప్పుడా పథకాన్ని ఆపేయడానికి చంద్రబాబు అంగీకరించినట్లు రేవంత్ చేసిన ప్రకటన అసలు నిజాలను బయటపెట్టిందని పేర్కొన్నారు. అదే జరిగితే ఏపీకి చంద్రబాబు తీరని అన్యాయం చేసినవారవుతారన్నారు. ఈ రకమైన నిగూఢ ఒప్పందాలు ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తాయన్నారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

క్లుప్తంగా...

న్యాయవాదులకు మార్గదర్శి ఎంకేఎస్

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ కితాబు

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

విశాఖ లీగల్: నేటితరం న్యాయవాదులకు ఎంకే సీతారామయ్య (ఎంకేఎస్) మార్గదర్శి అని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ అన్నారు. విశాఖలోని జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాది సీతారామయ్య చిత్రపటాన్ని ఆదివారం ఆవిష్కరించిన అనంతరం జస్టిస్ నరసింహ మాట్లాడుతూ.. పనిలో నిబద్ధత, రాజీలేని పోరాటం, సామాజిక సేవ లక్షణాలుగా ఎంకేఎస్ నేటి తరానికి ఓ నిఘంటువుగా మారారన్నారు. 200 మందికి పైగా జూనియర్లు కలిగిన న్యాయవాది ఎంకేఎస్ అంటే ఆయన పనితనం ఇతరుల పట్ల సహనశీలత గుర్తుంచుకోవాలన్నారు. సమాజంలో ఎందరికో కనీస అవసరాలను తీర్చేవిధంగా ఎదిగిన సీతారామయ్య వృత్తి, కుటుంబం, సమాజం మూడింటిని సమపాళ్లలో నడిపించిన వ్యక్తిగా కొనియాడారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్ విశాఖలో ఎంకేఎస్‌తో తన అనుభవాలను పంచుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ రవి చీమలపాటి, జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ పి.వెంకట జ్యోతిర్మయి, జస్టిస్ వి.వెంకట గోపాలకృష్ణారావు, జస్టిస్ అవధానం హరిహరనాథశర్మ, జస్టిస్ గేదెల తుహిన్‌కుమార్, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, వీఆర్‌కే కృపాసాగర్, విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చలమలశెట్టి రాజు, ఎంకేఎస్ కుమారుడు, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎంకే శ్రీనివాస్, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఎస్ నాయుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ పూర్వ ఉపాధ్యక్షుడు వి.రామజోగేశ్వరరావు, సీనియర్ న్యాయవాది ఎంకే వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ నరసింహను సత్కరించారు.

కొత్త 'ఉపాధి' చట్టంపై నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

సాక్షి, అమరావతి: కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (వీబీ– జీ రామ్ జీ) పథకంపై కూలీలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రభుత్వం అవగాహన కల్పించనుంది. ఇందులో భాగంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ సోమవారం అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించనుంది. ఇదివరకు ఉన్న ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి గరిష్టంగా 100 పనిదినాలకు మాత్రమే అవకాశం ఉండగా, మారిన పథకంలో ఏడాదికి గరిష్టంగా 125 పనిదినాలకు అవకాశం ఉండటం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనుంది. కూలీలకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన కరపత్రాలను ఈ సభల్లో పంపిణీ చేయనుంది. కాగా, ఈ గ్రామ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వీటి నిర్వహణకు ఉపాధి హామీ పథకం నిర్వహణ ఖర్చుల నుంచి ప్రతి గ్రామ పంచాయతీలో రూ.2,000 చొప్పున ఖర్చు చేసుకునే వీలు కల్పిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులిచ్చింది.

ప్రమాదాలు జరుగుతున్నా చర్యలు తీసుకోరా?

కార్మిక శాఖ కార్యదర్శికి సైంటిస్ట్స్ ఫర్ పీపుల్ లేఖ

సాక్షి, అమరావతి: అనకాపల్లి జిల్లా ఎస్‌వీఎస్ ఫార్మాలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ సంస్థ డిమాండ్ చేసింది. వరుస ప్రమాదాలు జరుగుతున్నా స్పందించరా? అని ప్రశ్నించింది. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ కార్యదర్శికి శాస్త్రవేత్తలు డాక్టర్ కె.బాబూరావు, కె.వెంకట్‌రెడ్డి, డి.రాంబాబు, అహ్మద్ ఖాన్, పీజీ రావు, ఎం.బాపూజీ ఆదివారం లేఖ రాశారు. ఎస్‌వీఎస్ ఫార్మాలో నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట భారీ స్థాయిలో సాల్వెంట్స్‌ను నిల్వ ఉంచినట్లు తెలిసిందన్నారు. ప్రమాద తీవ్రతకు ఇదే కారణమన్నారు. కార్మికుల భద్రతను గాలికొదిలేసిన కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

11న రాష్ట్ర పండుగగా ఓబన్న జయంతి: మంత్రి సవిత



సాక్షి, అమరావతి: స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈ నెల 11న రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్టు మంత్రి ఎస్.సవిత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓబన్న జయంతిని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, అనంతపురం పట్టణంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నామని మంత్రి తెలిపారు. ఈ విషయమై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లేశ్వరరావు, డైరెక్టర్లు, వడ్డెర సామాజిక వర్గీయులు కృతజ్ఞతలు తెలిపారు.

విజన్ వైజాగ్‌లో కీలక అడుగు

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండింగ్

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ హర్షం

సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు సాధించడంతో పాటు ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయిందన్నారు. 'విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఒక మైలు రాయి. విజన్ వైజాగ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కీలక అడుగు పడింది. మా పాలనా కాలంలో వేగవంతమైన అనుమతులు సాధించడమే కాదు.. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారి పునరావాసం కోసం, భూసేకరణ కోసం సుమారు రూ.960 కోట్లు ఖర్చు చేశాం. తద్వారా ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశాం. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషి.. ఇవాళ్టి ఈ కీలక మైలు రాయిని చేరుకునేందుకు ముఖ్య కారణంగా నిలిచింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు నా హృదయ పూర్వక అభినందనలు. అలాగే, విశాఖపట్నం పోర్టును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే భోగాపురం ఎయిర్‌పోర్ట్ బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్ట్‌కు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారం, కృషి నాకు గుర్తుంది' అని వైఎస్ జగన్ ఆదివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

జగన్ విజన్.. దటీజ్ భోగాపురం

ఉత్తరాంధ్ర మణిహారంగా వైజాగ్‌లో భోగాపురం విమానాశ్రయ నిర్మాణం

అన్ని అనుమతులు సాధించి 2023 మే 3న వైఎస్ జగన్ శంకుస్థాపన

- నిర్దేశించిన లక్ష్యంలోగా 2026లో అందుబాటులోకి ఎయిర్‌పోర్ట్
- 2019 ఎన్నికల ముందు ఎలాంటి అనుమతులు లేకుండా హడావిడిగా బాబు శంకుస్థాపన
- భూ సేకరణ కూడా చేయకుండా చేతులెత్తేసిన బాబు సర్కారు
- 2022లో కోర్టు కేసులు తొలగించి భూ సేకరణ పూర్తి చేసిన జగన్ సర్కారు..
- అదే ఏడాదిలో విమానాశ్రయ నిర్మాణానికి ఎన్‌వోసీ ఇచ్చిన కేంద్రం

2023 మే 3న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం విమానాశ్రయ నమూనాను పరిశీలిస్తున్న నాటి సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి : భూ సేకరణ పూర్తి చేయలేదు.. కనీసం కోర్టు కేసులు తేల్చలేదు.. కేంద్రం నుంచి ఎన్‌వోసీ తీసుకోలేదు.. అయినా భోగాపురం ఎయిర్‌పోర్టును మేమే కట్టేశామంటూ డప్పులు కొట్టుకోవడం ఒక్క చంద్రబాబు సర్కారుకే చెల్లుతుంది. భోగాపురం విమానాశ్రయం నిర్మాణం విషయంలో 2014–2019 మధ్య సీఎంగా ఉన్న చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం, కాలయాపన చేశారు. అప్పట్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా టీడీపీకే చెందిన అశోక్ గజపతి రాజు ఉన్నప్పటికీ కనీసం భూసేకరణ చేయలేకపోయారు. అనుమతులు తీసుకురాలేకపోయారు. 2,703 ఎకరాలకు గాను 377 ఎకరాలు మాత్రమే చంద్రబాబు హయాంలో సేకరించారు. కనీసం ఎన్‌వోసీ కూడా లేదు. అయినా ఎన్నికల ముందు హడావిడిగా భూసేకరణ, ఎటువంటి అనుమతులు లేకుండానే 2019 ఫిబ్రవరిలో టెంకాయ కొట్టి మమా అనిపించేశారు. 2019లో వైఎస్ జగన్ అధికారం చేపట్టాక ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. ఉత్తరాంధ్ర మణిహారంగా వైజాగ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం 2,200 ఎకరాల్లో నిర్మించేలా నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో జీఎంఆర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ తర్వాత భూమిని సేకరించడంతోపాటు నిర్వాసితులకు పునరావాసం కల్పించడం, అనుమతులు పొందడం వంటి కీలక వ్యవహారాలను పూర్తి చేశారు. హైకోర్టు, ఎన్జీటీల్లో ఉన్న కేసులను అధిగమించి పనులు మొదలు పెట్టడానికి మార్గం సుగమం చేశారు. కేంద్రం కూడా ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 2022 నవంబర్‌లో నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేసింది. దీంతో 2023 మే 3న వైఎస్ జగన్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి వాయు వేగంతో పనులు జరుగుతున్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే భోగాపురం ఎయిర్‌పోర్టు తానే నిర్మిస్తున్నట్లు బాబు డబ్బా కొట్టుకోవడం ప్రారంభించారు. త్వరలో వాణిజ్యపరంగా అందుబాటులోకి రానున్న జీఎంఆర్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై ఆదివారం తొలిసారిగా విమానాన్ని ల్యాండ్ చేసి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఈ క్రమంలో అప్పటి వైఎస్ జగన్ సర్కారు నిర్దేశించిన విధంగానే 2026 జూన్‌లోగా నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వాణిజ్య పరంగా కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

సామాజిక మాధ్యమాల్లో క్రెడిట్ చోరీ ట్రెండింగ్

వైఎస్ జగన్ హయాంలో వచ్చిన ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, అదానీ డేటా సెంటర్.. ఇలా అన్ని ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకొని అభాసుపాలైనప్పటికీ మరోసారి నిస్సిగ్గుగా భోగాపురం ఎయిర్‌పోర్టును తన ఖాతాలో వేసుకోవడానికి చంద్రబాబు విశ్వప్రయత్నం చేస్తున్నారు. బాబు క్రెడిట్ చోరీపై ప్రజలు సామాజిక మాధ్యమాల్లో ఆధారాలతో సహా పెట్టి ఉతికి ఆరేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, భోగాపురం ఎయిర్‌పోర్టులు వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్ చేతులు మీదుగా ప్రారంభమయ్యాయంటూ జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు చెప్పిన మాటల వీడియోను తెగ వైరల్ చేస్తున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ, టీడీపీకి చెందిన కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు కానీ ఒక్క అనుమతిని కూడా తీసుకు రాలేదని, ఎకరం భూమి కూడా సేకరించలేదని, ఒక్క రూపాయి భూ పరిహారమూ చెల్లించలేదని గుర్తు చేస్తున్నారు. అయినా క్రెడిట్ తీసుకోవడానికి ఎలా సిద్ధమయ్యారంటూ సామాజిక మాధ్యమాల్లో దుమ్మెత్తిపోస్తున్నారు.

క్రెడిట్ తండ్రీ తనయులదే..

మా ఫస్ట్ ఎయిర్‌పోర్ట్‌కు హైదరాబాద్‌లో వైఎస్సార్ శంకుస్థాపన చేశారు. ఆయన సీఎంగా ఉండగానే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారు. ఆ తర్వాత ఢిల్లీ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో కూడా వైఎస్సార్ పాల్గొన్నారు. ఇది భగవంతుడి నిర్ణయమో.. ఏమో తెలియదు కానీ, ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన చేయడం చాలా సంతోషం.

– 2023 మే 3న భోగాపురం ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనలో జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు

భోగాపురం కల సాకారమిలా..

వివరం	సమయం
నిర్మాణ ఒప్పందం	2020 ఏప్రిల్
భూమి స్వాధీన పనులు ప్రారంభం	2021 మే
కోర్టు కేసుల పరిష్కారం	2022 నవంబర్
ఎన్‌వోసీ జారీ	2022 నవంబర్
భూసేకరణ పూర్తి	2023 జనవరి
శంకుస్థాపన	2023 మే 3
నిర్మాణ పూర్తి లక్ష్యం	2026 జూన్

భోగాపురంలో ల్యాండ్ అయిన తొలి విమానం

విజయనగరం రూరల్: అల్లూరి సీతారామరాజు జిల్లా భోగాపురంలో నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి కమర్షియల్ వ్యాలిడేషన్ (టెస్ట్) విమానం ఆదివారం విజయవంతంగా ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో భోగాపురం చేరుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇది ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న చారిత్రక క్షణమని చెప్పారు. ఈ విమానాశ్రయం వల్ల విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకు అంతర్జాతీయ కనెక్టివిటీ లభించడంతోపాటు ఉద్యోగాలు, వాణిజ్యం, కార్గో, టూరిజం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయం తరహాలో భోగాపురం కూడా ప్రపంచస్థాయి అభివృద్ధి కేంద్రంగా మారనుందని తెలిపారు. విమానాశ్రయంతో పాటు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్(ఎంఆర్‌వో), ఏరో ఇండస్ట్రీస్ కోసం 500 ఎకరాలు, యువతకు నైపుణ్య శిక్షణ అందించే ఎడ్యూ సిటీ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. వచ్చే నాలుగైదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విమానాశ్రయ ప్రారంభోత్సవం నిర్వహించాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, ఎం.భరత్, ఎమ్మెల్యేలు లోకం మాధవి, అదితి గజపతిరాజు, గొండు శంకర్, గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఎస్.దామోదర్, జేసీ సేధు మాధవన్, మార్క్‌ఫెడ్ ఎండీ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

'నేతన్న భరోసా' ఏమైంది బాబూ!

- చేనేతకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే
- చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి
- చేనేత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్
- డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి 23న చలో మంగళగిరి

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

సాక్షి, అమరావతి: చేనేత రంగానికి చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని చేనేత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఏడాదికి రూ.25 వేల చొప్పున నేతన్న భరోసా పథకం కింద చంద్రబాబు ప్రభుత్వం అందించాలని, చేనేత కార్మికులకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరింది. చేనేత రంగానికి సంబంధించి 18 ప్రధాన డిమాండ్ల సాధన కోసం 15 చేనేత సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. చేనేత రంగాన్ని ఆదుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని సమావేశానికి హాజరైన నాయకులు డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.203 కోట్ల బకాయిలు విడుదల చేయాలని, రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టుగానే నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, జీఎస్టీని రద్దు చేయాలని, చిలప నూలు, పట్టు, రంగులు, రసాయనాలు సబ్సిడీ ధరలకు అందించాలని, చేనేత రంగానికి పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలని, నేతన్నలకు 3 సెంట్ల చొప్పున భూమి ఇచ్చి ఇళ్లు నిర్మించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

ఫిబ్రవరి 23న చలో మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగానికి సంబంధించిన ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి ఫిబ్రవరి 23న చలో మంగళగిరి నిర్వహించాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించింది. దీనికోసం రాష్ట్ర చేనేత సంఘాల జేఏసీ ఏర్పాటు చేసింది. జేఏసీ కో–కన్వీనర్లుగా బండారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బుధవారపు బాలాజీ, కట్టా దుర్గారావు ఎంపికయ్యారు. సమావేశంలో చేనేత సంఘాల జాతీయ, రాష్ట్ర నేతలు నమాల శివరామప్రసాద్, పిల్లలమర్రి బాలకృష్ణ, దామెర్ల శ్రీకృష్ణ, ముప్పన వీర్రాజు, వీరభద్రేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, చింతా శ్రీనివాసులు, సాయి ఓంకారయ్య, సమతం రమణ మహేష్ మాట్లాడారు.

రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు గంగలో కలిపారు

- రాయలసీమ ఎత్తిపోతలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం
- దీంతో చంద్రబాబు నిజస్వరూపం మరోసారి బట్టబయలు
- బాబు సర్కార్‌తో రాష్ట్రంలోని రైతులు, ఉద్యోగులు, కార్మిక వర్గాలకు తీవ్ర ఇబ్బందులు

విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ తదితరులు

ఎంవీపీ కాలనీ: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను గంగలో కలిపే తీరును మరోసారి బట్టబయలు చేశాయని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. విశాఖలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం బొత్స విలేకరులతో మాట్లాడుతూ, 'చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించినట్లు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్ర ప్రయోజనాలను సీఎం చంద్రబాబు తన స్వార్థం కోసం ఎలా తాకట్టుపెడుతున్నారో స్పష్టమవుతోంది. పైగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అబద్ధమంటూ ఏపీ ప్రభుత్వం లేఖ విడుదల చేయడం సిగ్గుచేటు. సూపర్ సిక్స్ హామీలు కొండెక్కడంతో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం సంక్షోభంలో పడింది. రాష్ట్రంలో రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు పడుతున్న కష్టాలే ఇందుకు నిదర్శనం' అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ చొరవతోనే వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం

సీఎంగా వైఎస్ జగన్ చొరవలు, విజ్ఞప్తి ప్రకారమే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులను జీఎంఆర్ సంస్థ వేగంగా పూర్తిచేసిందన్నారు. ఇందుకు ఆ సంస్థకు అభినందనలు తెలిపారు. 'ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే ఇచ్చింది. శంకుస్థాపన సమయంలో తొలుత 2026 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామని జీఎంఆర్ ప్రకటించారు. అయితే అప్పటి సీఎం జగన్ కలుగజేసుకుని మరింత త్వరగా పనులు పూర్తిచేయ్యాలని విజ్ఞప్తి చేశారు. దానికి జీఎంఆర్ అంగీకారం తెలిపింది. ఎయిర్‌పోర్టు పనులు పూర్తిచేయించే విషయంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిందేమీ లేదు' అని బొత్స వివరించారు. సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కేకే రాజు పాల్గొన్నారు.

ఈ ప్రశ్నలకు బదులేది?: ప్రభుత్వానికి బొత్స సూటి ప్రశ్నలు

- భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం తానే పూర్తిచేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న బాబు ప్రభుత్వం గంగవరం ఎయిర్‌పోర్ట్ ఆధునీకరణ పనులను ఎందుకు చేయించలేకపోతోంది?
- భోగాపురం ఎయిర్‌పోర్ట్–విశాఖ సిటీ మధ్య కనెక్టివిటీ పనులు ఎందుకు వేగంగా జరగడంలేదు? పోర్ట్ టు ఎయిర్‌పోర్ట్ పేరుతో జగన్ ప్రభుత్వం బీచ్‌రోడ్డు అభివృద్ధికి ప్రణాళికలు వేసింది. ఆ డీపీఆర్‌కు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారీ ఆమోదం తెలిపారు. అయినా ఆ పనులను ఈ ప్రభుత్వం ఇప్పటికీ ఎందుకు చేపట్టలేకపోయింది?
- కనీస సమాచారం ఇవ్వకుండా విదేశాల కెళ్లిన సీఎం దేశ చరిత్రలో చంద్రబాబు మినహా మరెవ్వరూలేరు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఆయన రహస్య పర్యటనకు కారణమేమిటి?
- జగన్ జన్మదినోత్సవాన్ని వేడుకగా జరుపుకున్న పార్టీ కార్యకర్తలపై 'జంతుబలి' అంటూ కేసులు పెట్టి రోడ్డుపై నడిపించి చిత్రహింసలు పెట్టిన పోలీసు యంత్రాంగం, గతంలో బాలకృష్ణ సినిమా రిలీజ్ పోస్టర్ల ఎదుట ఇదే తీరుగా వ్యవహరించిన వారిని ఎందుకు పట్టించుకోలేదు?

గంజాయి 'కూటమి'

రాష్ట్రంలో అధికార పార్టీల పెద్దలే డ్రగ్ డాన్‌లు

- మత్తు పదార్థం స్మగ్లింగ్‌కు గేట్ వేగా ఏపీ
- దక్షిణాది రాష్ట్రాలతో పాటు గోవాకూ సరఫరా
- అల్లూరి జిల్లాలో ఏజెంట్ల వ్యవస్థ
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా దిగుమతి
- ఏపీ మీదుగా ఇతర రాష్ట్రాలకు సరఫరా
- ఏటా రూ.25వేల కోట్ల దందా

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు, జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే, ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి గంజాయి తాగుతూ అడ్డంగా దొరికాడు.

- **భీమవరం జనసేన** ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కుమారుడు ప్రశాంత్ కూడా గత ఏడాది డ్రగ్స్ గ్యాంగ్‌తో దొరికినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది.
- **ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు** చెందిన టీడీపీ సీనియర్ నేత కుటుంబ సభ్యులు అల్లూరి జిల్లాలో గంజాయి అక్రమ సాగు, స్మగ్లింగ్ దందా సూత్రధారులు.. చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో గంజాయి మాఫియా జడలు విప్పుతున్న తీరుకు ఇవి కొన్ని ఉదాహరణలు.

కూటమి కీలక నేతల కుటుంబ సభ్యులు, వారసులే రింగ్ మాస్టర్లుగా భారీస్థాయిలో మత్తు దందా సాగుతున్న వైనానికి **నిదర్శనాలు.** వెరసి బాబు సర్కారు.. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు రాజధానిగా మార్చివేసింది. మొత్తమ్మీద పచ్చ మాఫియా ఏటా రూ.25 వేల కోట్ల దందాకు పాల్పడుతోందని అంచనా. టీడీపీ కూటమిలోని కీలక నేతల కుటుంబసభ్యులు గంజాయి డాన్‌లుగా చెలరేగుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, గోవా... ఇలా ఎక్కడ మత్తు బాగోతం బయటపడినా వీరి పాత్ర బట్టబయలవుతోంది. ఓవైపు కూటమి నేతల కుటుంబ పెద్దల ఆధ్వర్యంలో రాష్ట్రం నుంచి గంజాయి స్మగ్లింగ్ సాగుతుంటే, మరోవైపు ఆ కీలక నేతల వారసులు హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాల్లో మకాం వేసి రవాణా చానెల్‌ను పర్యవేక్షిస్తున్నారు. పనిలోపనిగా 'దమ్ మారో దమ్' అంటూ గంజాయి, డ్రగ్స్‌తో జల్సా చేస్తున్నారు.

దక్షిణాది రాష్ట్రాలు దాటి..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) దెబ్బకు గంజాయి సిండికేట్ తోకముడిచి పరారైంది. కానీ, 2024లో చంద్రబాబు ప్రభుత్వం రాగానే టీడీపీ గంజాయి మాఫియా అడుగుపెట్టింది. 2014–19లో టీడీపీ ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ దందా సాగించిన టీడీపీ నేతలు మళ్లీ రంగంలోకి దిగారు. ఈ ముఠా అల్లూరి జిల్లాలో గంజాయి సాగును పునఃప్రారంభించింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా మత్తు పదార్థం తెప్పిస్తూ ఎంపిక చేసిన మార్గాల్లో రాష్ట్రంలోని జిల్లాలు, దక్షిణాది రాష్ట్రాలు, గోవాకు సరఫరా చేస్తోంది. అంటే... బాబు సర్కారు గంజాయి రవాణాకు రాష్ట్రాన్ని గేట్‌వేగా మార్చేసింది.

కేంద్రం సూచనలు బేఖాతరు

సరిహద్దు రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు ఆంధ్రా–ఒడిశా బోర్డర్ (ఏవోబీ) లోని 18 ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ సూచించింది. కానీ, దీనిని చంద్రబాబు ప్రభుత్వం 8 చెక్‌పోస్టులతో సరిపెట్టింది. మిగిలిన పది కీలక ప్రాంతాల గుండా అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు తలుపులు బార్లా తెరిచింది. పోలీసు వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం టీడీపీ మాఫియా అల్లూరి జిల్లా నుంచి దక్షిణాది రాష్ట్రాలకు భారీగా గంజాయి రవాణా చేస్తున్న 3 ప్రధాన మార్గాలు... ఏవోబీ–ఏఎస్ఆర్ జిల్లా–అనకాపల్లి జిల్లా (చెన్నై–కోల్‌కతా హైవే)– చెన్నై/బెంగళూరు–కేరళ, ఏవోబీ–ఏఎస్ఆర్ జిల్లా సీలేరు–భద్రాచలం–హైదరాబాద్–పుణె/ముంబై, ఏవోబీ–రంపచోడవరం– రాజమహేంద్రవరం– చెన్నై.

గంజాయి దందాను పెకలించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

2019–24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) ఏర్పాటు చేసి గంజాయి మాఫియా ఆటకట్టింది. ఆంధ్రా–ఒడిశా సరిహద్దున... మన రాష్ట్ర పరిధిలో దశాబ్దాలుగా సాగిన గంజాయి సాగును సమర్థంగా కట్టడి చేసింది. ఆపరేషన్ పరివర్తన్ పేరిట ప్రత్యేక కార్యాచరణను రెండు దశల్లో విజయవంతంగా నిర్వహించింది. 2019 నాటికి రాష్ట్రంలో దాదాపు 12వేల ఎకరాల్లో గంజాయి సాగయ్యేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆపరేషన్ పరివర్తన్ ద్వారా 11,800 ఎకరాల్లో గంజాయి సాగును పెకలించి వేసింది. రూ.150 కోట్లతో గిరిజనులను ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సహించింది. 2024 నాటికి గంజాయి సాగు కేవలం 50 ఎకరాలలోపునకు పరిమితం కావడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.

ఏడాదికి రూ.25 వేల కోట్లు.. టీడీపీ గంజాయి మాఫియా దోపిడీ

కేంద్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) వర్గాలు అనధికారికంగా వెల్లడించిన ప్రకారం 2024–25లో ఏవోబీ నుంచి రూ.8 వేల కోట్ల విలువైన గంజాయిని దేశంలోని వివిధ ప్రాంతాలకు స్మగ్లింగ్ చేశారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ రూ.25 వేల కోట్లు. ఇక 2025–26లో రాష్ట్రం నుంచి సగటున నెలకు రూ.2 వేల కోట్ల విలువైన 'సరుకు' స్మగ్లింగ్ చేస్తున్నారని అధికారవర్గాలు చెబుతున్నాయి. దీనికోసం టీడీపీ గంజాయి మాఫియా అల్లూరి జిల్లాలో ఏజెంట్ల వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించింది. కేరళ, కర్ణాటక, తమిళనాడు వారిని ఎంపిక చేసుకుని ఏజెన్సీలో అద్దె ఇళ్లు, ఇతర సౌకర్యాలు సమకూర్చింది. ఈ ఏజెంట్లు అల్లూరి జిల్లాతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో గంజాయి పండించే వారిని సంప్రదించి భారీగా కొనుగోలు చేసి, దక్షిణాది రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక, గోవాలలో పోలీసులు అరెస్టు చేసిన పెడ్లర్లు అందరూ వారికి ఏపీ నుంచే గంజాయి వస్తోందని చెప్పడం గమనార్హం. వీరిచ్చిన వివరాలతో ఏఎస్ఆర్ జిల్లా కేంద్రంగా సాగుతున్న వ్యవస్థీకృత మాఫియా బాగోతం బట్టబయలైంది.

విద్యా సంస్థలకు గంజాయి ముప్పు

ఏపీలో గంజాయి మార్కెట్ విస్తరణపై టీడీపీ మాఫియా దృష్టిపెట్టింది. ఇందుకోసం ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన టీడీపీ నేతల ప్రధాన అనుచరులు ఇతర జిల్లాల్లోని వారి పార్టీ ద్వితీయ శ్రేణి నేతలతో నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలతో పాటు ఇతర ఉన్నత విద్యా సంస్థలను గంజాయి విక్రయాలకు మార్కెట్‌గా చేసుకున్నారు. విశాఖ, విజయనగరం, విజయవాడ, రాజమహేంద్రవరం తదితర జిల్లా కేంద్రాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇక ప్రత్యేకంగా వెండర్లను ఎంపిక చేసుకున్నారు. పాన్‌షాపులు, చిన్నచిన్న హోటళ్లు, సంచార వర్తకులు... ఇలా పలువురిని నెట్‌వర్క్‌లో భాగం చేసుకుని గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు.

నువ్వు విచారంగా ఉండాలనుకుంటే, ప్రపంచంలో ఎవరూ నిన్ను సంతోషపెట్టలేరు.
– పరమహంస యోగానంద

సాక్షి
సోమవారం, 5 జనవరి 2026

నూటా నలబై

‘నేను బూడిదగానైనా మిగులుతానుగానీ మట్టిగొట్టుకుపోను’ అన్నాడు జాక్ లండన్. బతికినన్నాళ్లూ అగ్నిజ్వాలలా బతికాడు. లోకాన్ని మెరుపులా చుట్టాడు. చేయగలిగిన పనులన్నీ చేశాడు. యాక్టివిస్టు, సాహస యాత్రికుడు, యుద్ధక్షేత్రంలో విలేఖరి; నావికుడు, పేపర్ బాయ్, బొగ్గు గని కార్మికుడు, ఐసు బండి డ్రైవరు, వలస కూలీ, ఫొటోగ్రాఫర్, గోల్డ్ డిగ్గర్ లాంటి రెండు డజన్ల పనులు చేశాడు. నియమంగా రోజుకు వెయ్యి పదాలైనా రాసేవాడు. నవలలు, జ్ఞాపకాలు, కథలు, నాటకాలు, కవిత్వం, వ్యాసాలతో సుమారు 50 పుస్తకాలు వెలువరించాడు. తన కాలంలో అత్యంత ప్రభావశీల అమెరికా రచయితగా వెలిగాడు. కానీ నలబై ఏళ్లకే మరణించాడు. నిండు నూరేళ్లు జీవించాల్సిన మనిషి నలబై ఏళ్లకే కాలగర్భంలో కలిసిపోవడమేమిటి? కాలానికి ఏ కనికరమూ ఉండదేమో! లేదా, దాని లెక్కలు మనకు అర్థం కావేమో! ఏ లెక్కలూ పాటించని కాలాన్ని మన లెక్కల్లోకి తీసుకునే ప్రయత్నంలో దానికి లేని లక్షణాలను ఆపాదిస్తామేమో! ఫ్రాంజ్ కాఫ్కా, ఎడ్గార్ అలెన్ పో, కాథరీన్ మాన్స్‌ఫీల్డ్; జాన్ కీట్స్, ఎమిలీ బ్రాంటే, పి.బి.షెల్లీ, లార్డ్ బైరన్; స్వామి వివేకానంద; అలెగ్జాండర్; మొజార్ట్; బ్రూస్ లీ, మార్లిన్ మన్రో; మాల్కమ్ ఎక్స్, మార్టిన్ లూథర్ కింగ్; త్రిపురనేని శ్రీనివాస్, నాగప్ప గారి సుందర్రాజు, చిత్రకొండ గంగాధర్– వీళ్లంతా కూడా నలబై ఏళ్లు దాటకుండానే ఈ అవనీ తీరం దాటేసినవారు!

నలబై ఏళ్లంటే మనిషి సరిగ్గా పక్వానికి వచ్చే వయసు. అన్ని బాల్య, యవ్వన చాపల్యాలను అధిగమించి నింపాదితనాన్ని సంతరించుకునే వయసు. జీవితాన్ని అత్యంత సమీపంగా దర్శించే వయసు. స్వీయ అనుభవాల వెలుతురులో గత చీకట్లను తరచి చూసుకునే వయసు. తాను నేర్చుకున్నదానికీ, తన జీవిత పాఠాలకూ మధ్యగల తేడాను నిశితంగా పట్టుకుని, తనదైన చింతనకు రూపు కట్టుకునే వయసు. ఉరుకులాటలు, వెంపర్లాటలు తగ్గి తనదైన స్థిమితాన్ని నెలకొల్పుకునే వయసు. అవసరం రీత్యా వేసుకున్న అన్ని మేకప్పులనూ కరిగించుకునే వయసు. స్పష్టమైన, స్థిరమైన గొంతును ఏర్పరుచుకునే వయసు. లోకానికి ఏదైనా కచ్చితంగా చెప్పగలిగే వయసు. కానీ వీళ్లెవరూ ఈ వయసుకు చేరకుండానే అంతకుమించిన పరిణతిని చూపారు, మహాద్భుతాలు చేశారు. కాలం కఠినాత్మురాలే కాదు, కరుణామయి కూడానేమో. వాళ్లకు పుట్టుకతోనే నూరేళ్ల వివేకాన్ని ఆశీర్వదించింది. అట్లా వాళ్లు నూటా నలబై ఏళ్లు బతికేసి వెళ్లారు.

‘ద కాల్ ఆఫ్ ద వైల్డ్’, ‘ద సీ–వూల్ఫ్’, ‘వైట్ ఫాంగ్’, ‘ది ఐరన్ హీల్’ లాంటి నవలలు రాసిన జాక్ లండన్ 1876లో జన్మించాడు. ఈ జనవరి 12తో 150 ఏళ్లు పూర్తవుతున్నాయి. కిడ్నీ ఫెయిలై, స్కర్వీతో ముందటి నాలుగు పళ్లు కోల్పోయి, ఇష్టపడి కట్టుకున్న ఇల్లు తుదిదశలో అగ్ని ప్రమాదంలో కాలిపోయి, డిసెంట్రీ, యురేమియా లాంటి అనారోగ్యాలతో బాధపడుతున్నప్పటికీ తాను చేయగలిగింది చేసిపోయాడు లండన్. గొగోల్, చెకోవ్, డి.హెచ్.లారెన్స్, ఎఫ్. స్కాట్ ఫిట్జ్‌గెరాల్డ్, సాదత్ హసన్ మంటో లాంటివాళ్లంతా కూడా నలబైల్లోనే వెళ్లిపోయారు. ఇంకా యుద్ధ క్షేత్రాల్లో, విప్లవ రణరంగంలో, సామాజిక కార్యాచరణలో తమ నిండు యవ్వనాల్ని బలిచ్చిన జ్ఞాత, అజ్ఞాత తేజోదివ్వెలు ఎన్నో! వీళ్లు ఇంకా కొన్నేళ్లు బతికి వుంటే మరింత వెలుగు కురిసేదా? అసలు, కురిసినదే చాలినంతా? ఏ కారణాల వల్లయినా వీళ్లు లోకం వీడొచ్చుగాక! ఈ వెళ్లిపోవడంలో బాధతో పాటు, అబ్బురం కలగలిసి ఉండటం ఒక వైచిత్రి. పాతుకుపోతున్నకొద్దీ అంటే ఈ లోకపు మకిలిని పులుముకోకుండానే, ఇంకా లోకం వారిపట్ల సంభ్రమంగా కళ్లు విప్పార్చుతున్నప్పుడే వెళ్లిపోవడం ఇందులోని మరో పార్శ్వం. డాట్ బాల్స్ ఆడుతూ విసుగెత్తించకుండా, సిక్సులతో మైదానాన్ని హోరెత్తిస్తూ రిటైర్ కావడం లాంటిదది. పుట్టుటయు నిజము, పోవుటయు నిజము, నట్టనడిమిది నాటకము అని అన్నమయ్య ఏ అర్థంలో పాడినా, నాటకం లాంటి ఈ జీవిత రంగస్థలం మీద ఉజ్జ్వలంగా, ధగద్ధగాయమానంగా తమ పాత్రను వెలిగించి నిష్క్రమించారు. సెల్యూట్!

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.విదియ ప.12.51 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** పుష్యమి సా.4.44 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** తె.5.16, నుండి 6.50 వరకు (తెల్లవారితే మంగళవారం), **దుర్ముహూర్తం:** ప.12.26 నుండి 1.12 వరకు, తదుపరి ప.2.40 నుండి 3.24 వరకు, **అమృత ఘడియలు:** ఉ.10.34 నుండి 12.23 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం: 5.35
రాహుకాలం : ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుండి 12.00 వరకు

సోషల్ టాక్

అడ్డుపడవు!

మీరు 42 ఏళ్ల వారైనా, మీరు చీర కట్టకపోయినా, మీరు పెళ్లి చేసుకోకపోయినా, మీకు పొడవాటి జుట్టు లేకపోయినా, పిల్లలు లేకున్నా ఫర్వాలేదు. మీరు అవదలచుకున్నది ఏదైనా అవొచ్చు. ఇవేవీ మీకు అడ్డుపడేటంతటి శక్తిమంత మైనవి కావు.
– సప్నా భవ్నానీ, సెలబ్రిటీ హెయిర్‌స్టైలిస్ట్

ఐడెంటిటీ

మానవ గుర్తింపు ఒక సంఖ్యలా ఐపోయింది! ఒక వ్యక్తి నిజమైన గుర్తింపు వారి పేరు, చిరునామా, వారు ఏం చేస్తూ ఉంటారన్నదే! సాంకేతికత అనేది సమాజంలోకి పరాన్నజీవిలా ప్రవేశించింది. దానికి అందకుండా, ఆ ఫలాలు మాత్రమే మనం స్వీకరించాలి.
– మురళీ మనోహర్ జోషీ (92), రాజకీయ దిగ్గజం

గౌరవాలు

అందరూ మనల్ని గౌరవించాలంటే, మనకు ఇష్టం లేకున్నా వాళ్లందరి అభిప్రాయాలనూ మనం గౌరవించాలి. అలా లేకుంటే తక్షణమే మనల్ని వదిలేస్తారు. మనం మనలా ఉంటే ఈ తలనొప్పంతా ఉండదు. మన ప్రపంచంలో మనం స్వేచ్ఛగా ఉండొచ్చు.
– ఉదయ్ చోప్రా, సినీ నిర్మాత

పెట్టుబడి

గుడ్లన్నీ ఒకే బుట్టలో పెట్టకండి. వేర్వేరు బుట్టలలో ఉంచండి. ఊహించనిది ఏదైనా జరిగితే నష్టం తక్కువగా ఉంటుంది. ప్రపంచ మార్కెట్లు అస్థిరంగా ఉన్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడుల విషయంలోనూ మీరు ఈ ‘గుడ్ల సూత్రాన్ని’ పాటించాలి.
– రంజన్ భారతి మిత్తల్, వ్యాపారవేత్త

పంచుకోండి!

ఆందోళన, నిరాశ, భయాందోళనలు బలహీనతకు సంకేతాలు కావు. బలంగా ఉండటానికి దీర్ఘకాలంగా మనం చేస్తున్న ప్రయత్నాలకు అవి సూచనలు. దుర్బలంగా ఉండటంలో తప్పేమీ లేదు. బాధలను బయటి వారితో పంచుకుంటున్నారంటే మీరు మనోబలంతో ఉన్నట్లు.
– దీపికా పడుకోణె, నటి

సైనికుడు



శత్రువులను దీటుగా ఎదుర్కొన్నప్పుడు యుద్ధంలో గెలుపొందేది ఆయుధం మాత్రమే కాదు. దాని వెనుక ఉన్న గుండె ధైర్యం కూడా. ఎవరు ధైర్యం చేస్తే వారే విజయం సాధిస్తారు. పరిస్థితులు కఠినంగా మారవచ్చు. సైనికుడు మరింత కఠినంగా మారిపోవాలి.
– యోగేశ్ కుమార్ జోషీ, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్

ఒక అజేయ స్ఫూర్తి సంకేతం

సందర్భం

నరేంద్ర మోదీ
భారత ప్రధాని,
శ్రీ సోమనాథ్ ట్రస్టు ఛైర్మన్

సోమనాథ్... ఈ పదం చెవినబడగానే మన హృదయాంతరాళం పులకాంకితమై, మదిలో సగర్వ భావన మెదలుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం ప్రభాస్ పటాన్ అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12 జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని ‘ద్వాదశ జ్యోతిర్లింగ’ స్తోత్రం ప్రస్తుతిస్తుంది. ‘‘సౌరాష్ట్రే సోమనాథం చ...’’ అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది: ‘‘సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపైః ప్రముచ్యతే। లభతే ఫలం మనోవాంఛితం మృతః స్వర్గం సమాశ్రయేత్’’ అంటే– ‘‘సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు’’ అని అర్థం.

కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విధ్వంసమే ఏకైక ధ్యేయంగా విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు. ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఐతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు సుసంపన్న ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు. అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షాన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.

అఖండ ధైర్యానికి నిర్వచనం

సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, అక్కడి దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. వాటిని చదివే ప్రతి పాఠకుడి గుండె విలవిలలాడుతూ లిప్తపాటు విచలితమవుతుంది. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి. భారత దేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోగల సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. అన్నింటినీ మించి సోమనాథ్‌కు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు.

తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ్ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవకపోవడంపై నిస్సందేహంగా నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం ఈనాడు భరతమాత కోట్లాది బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది. ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు ‘ప్రేరేపించింది.’ దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది.

ఎందరో మహానుభావులు

కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీరపుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు. దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్ప నాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి హోల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన అవిరళ కృషి వెలకట్టలేనిది. అటువంటి మహానుభావులు జీవించిన నేలపై నడయాడగలగటం నిజంగా మన అదృష్టం.

స్వామి వివేకానంద 1890 దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నయ్ నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా– ‘‘దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతోపాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు. ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవన చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగా నిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి రీవితో ఎంత శక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావనం జాతీయ జీవన స్రవంతి. అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన స్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ప్రభావం ఆత్మనాశనం, వినాశమే!’’

స్వాతంత్ర్యానంతరం సమర్థుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్... అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలుగన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఎంతో విశిష్టమైన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో నిలిచే ఉన్నాయి.

సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది. ‘సోమనాథ: నిత్య క్షేత్రం (సోమనాథ: ద ష్రైన్ ఎటర్నల్)’ గ్రంథంతోపాటు... సోమనాథ్‌పై ఎన్నో సమాచారభరిత, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు. నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్టు... ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. ‘నైనం ఛిందన్తి శస్త్రాణి’ అని గీతలో చెప్పినట్టు – అది ధ్వంసం చేయ శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలనూ, ఆటుపోట్లనూ ఎదుర్కొని వైభవోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు?

సహస్రాబ్ద అఖండ విశ్వాసం... సోమనాథ్ ఆలయం (1026-2026)

◆ ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. ‘నైనం ఛిందన్తి శస్త్రాణి’ అని గీతలో చెప్పినట్టు – అది ధ్వంసం చేయ శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు.

ఒక ఆశాగీతం

వందల ఏళ్ల దాడులనూ, వలసవాద దోపిడీనీ తట్టుకొని నిలబడి... నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందంటే... మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్కృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది.

అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకం చేస్తోంది. శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్యులు సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం ... ‘భవబీజాంకురజననా రాగాద్యాః క్షయముపగతా యస్య’ అనే శ్లోకాన్ని ఆయన చెప్పాడంటారు. అంటే – ‘‘లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ... రాగద్వేషాలనూ, సమస్త క్లేశాలనూ తుడిచిపెట్టే వాడికీ వందనాలు’’ అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది.

1026లో మొదటిసారి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా... సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. ఆటంకాలెన్ని ఎదురైనా... ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ అభ్యుదయం తథ్యం. నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు. వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. వారంతా చరిత్ర గ్రంథాల్లో పాదసూచికలు మాత్రమే. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026 నాటి దాడితో ఏమాత్రమూ చెక్కుచెదరని ఆ అజేయమైన, చిరతరమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

సోమనాథ్ ఒక ఆశా గీతం. ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసే శక్తి ఉండవచ్చు. కానీ సత్యమూ, ధర్మంపై అచంచలమైన విశ్వాసమూ అమరత్వాన్ని సృజించగలవని సోమనాథ్ చాటుతోంది. వెయ్యేళ్ల కిందట దాడికి గురై, తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్టే... మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న, వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. శ్రీ సోమనాథ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవ సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వ కల్యాణమే పరమావధిగా... మన నాగరికతా స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తోంది. జై సోమనాథ్!

సాక్షి ఎడిటోరియల్ పేజీ ఈ–మెయిల్: editpage@sakshi.com ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

వాళ్లే ఆదర్శ నాయకులు!

ఇన్ బాక్స్

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో గ్రామ పంచాయతీలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలు ఎన్ని ఉన్నా, క్షేత్రస్థాయిలో పాలన సమర్థవంతంగా లేకపోతే ప్రగతి సాధ్యం కాదు. ఎన్నికల సమయంలో తాము ఎన్నుకోబోయే వారు తమ సమస్యలు తీరుస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారు. అయితే గెలిచినవారికి తగిన నాయకత్వ సామర్థ్యాలు ఉన్నప్పుడే ప్రజల ఆశలు తీరే అవకాశం ఉంటుంది.

గ్రామాల్లో మనం మూడు రకాల నాయకత్వ శైలులను గమనించవచ్చు. మొదటి రకం నాయకులు ప్రభుత్వం ఇచ్చే పథకాలను అమలు చేయడానికే పరిమితమవుతారు. రెండవ రకం నాయకులు ఆ పథకాలు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చేలా చూస్తారు. ఇక మూడవ రకం నాయకులు అత్యంత ప్రతిభావంతులు. వీరు ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక వనరులు, ప్రజల భాగస్వామ్యం, దాతలు, ఎన్ఆర్ఐలు, సీఎస్ఆర్ నిధులను సమీకరిస్తారు. ఇలాంటివారు అదనపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతారు. వీరే నిజమైన ఆదర్శ నాయకులుగా నిలుస్తారు. ఇటువంటి నాయకులే కావాలి.

గ్రామ ప్రగతే ఒక నాయకుడి సామర్థ్యానికి నిజమైన కొలమానం. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే శిక్షణలు ఎక్కువగా పంచాయతీరాజ్ చట్టాలు, విధులకు మాత్రమే పరిమితమవుతున్నాయి. కానీ, ఒక నాయకుడిగా ఎదగడానికి అవసరమైన వ్యక్తిత్వ నైపుణ్యాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ అభివృద్ధిలో ప్రణాళికల రూపకల్పన, వనరుల సమీకరణ, సిబ్బంది సమన్వయం, సమస్యల పరిష్కారం వంటి ఎన్నో బాధ్యతలు ఉంటాయి. ఈ నైపుణ్యాలలో లోపం ఉంటే ఎంతటి మంచి ఆశయాలు ఉన్నా ఫలితం ఉండదు. అందుకే వీరికి నిరంతర శిక్షణ అందించాలి. ప్రభుత్వ శిక్షణ కేంద్రాలతో పాటు అనుభవం గల స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా వేల సంఖ్యలో ఉన్న నాయకులను సమర్థులుగా మార్చవచ్చు.

ప్రస్తుతం మహిళలు, యువత పెద్ద సంఖ్యలో గ్రామ పాలనలోకి రావడం ఒక శుభపరిణామం. నాయకత్వ నైపుణ్యాలు లేకపోవడం తప్పు కాదు, కానీ వాటిని పెంపొందించుకోక పోవడం నష్టదాయకం. ఈ నష్టాన్ని నివారించి సరైన మార్గంలో గ్రామ అభివృద్ధిని పెంపొంచించడానికి ప్రభుత్వం సహకారం, నాయకుల స్వయం కృషి కూడా అవసరం. అప్పుడే ప్రతి గ్రామం ఒక ఆదర్శ స్వరాజ్యంగా మారుతుంది.

– సింగారెడ్డి శౌరి రెడ్డి | ‘బాల వికాస’ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

అప్పులు భళా... పొదుపు డీలా

డేటా పాయింట్

దేశంలో కుటుంబాల మొత్తం పొదుపు ఏటా తగ్గుతుంటే, అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. 2024–25లో జీడీపీలో పొదుపు మొత్తం 10.8 శాతమనీ, అప్పులు 4.7 శాతమనీ ఆర్బీఐ అంచనా వేసింది.

అంశాల వారీగా ఆయా సంవత్సరాల్లో శాతం

	2020-21	2021-22	2022-23	2023-24
జీడీపీలో పొదుపు శాతం	15.4	11.1	10.9	11.4
జీడీపీలో అప్పుల శాతం	3.7	3.8	5.9	6.2

ఆధారం: కేంద్ర గణాంక శాఖ, ఆర్బీఐ

సులభ సందేశం

జ్యోతిర్మయం

ఓ రోజు ఓ యువకుడు భగవాన్ రమణ మహర్షి వద్దకు వచ్చాడు. ‘స్వామీ, మోక్షంపై కోరిక కలిగి, ఆత్రుతతో అనేక గ్రంథాలు చదివాను. అనేకమంది పండితులను కలిశాను. కానీ ఏకైక మార్గం ఏమిటో తెలుసుకోలేకపోయాను’ అన్నాడు యువకుడు. భగవాన్ చిరునవ్వుతో ‘సరే అయితే, నువ్వు వచ్చిన దారినే వెళ్ళు’ అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎంతో శ్రమకోర్చి భగవాన్ దగ్గరకు వస్తే ఇలా చిన్న మాట చెప్పి వెళ్ళిపోయారేమిటి అన్నాడా యువకుడు అక్కడున్న వారితో.

‘‘ఇది మీ ప్రశ్నకు అత్యంత సరైన సమాధానం. ‘నేను ఎవరు?’ అనే విచారణే మోక్షానికి సులభమైన మార్గం అని భగవాన్ బోధన. ‘నేను’ ఏ మార్గంలో వెళ్ళాలి అని మీరు ఆయనను అడిగారు, దానికి ఆయన ‘నువ్వు వచ్చిన దారినే వెళ్ళు’ అని చెప్పడంలో అర్థం ఏమిటంటే, ఆ ‘నేను’ ఎక్కడి నుండి వచ్చిందో ఆ మార్గాన్ని మీరు విచారించి అనుసరిస్తే, మీకు మోక్షం లభిస్తుంది’ అని వివరించాడు అక్కడున్న ఓ పెద్దాయన. మహాత్ముల మాటలు వినడానికి తేలికగా అనిపించవచ్చు. కానీ ఆ మాటలు సత్యాన్నే సూచిస్తాయి. అది గ్రహించాలి. భగవాన్ సాధారణంగా తన బోధనలను హాస్యంగానో, మామూలుగానో లేదా ఓదార్పు రూపంలోనో చెప్పేవారు.

ఒక ఆశ్రమవాసి ఆశ్రమానికి వచ్చిన తొలినాళ్లలో, తనకు ఇంటికి వెళ్ళాలని అనిపించినప్పుడల్లా, ఎవరూ లేని సమయంలో భగవాన్ వద్దకు వెళ్లి, ‘భగవాన్, నేను ఇంటికి వెళ్లాలనుకుంటున్నాను, కానీ మళ్ళీ కుటుంబ చిక్కుల్లో పడిపోతానేమోనని భయంగా ఉంది’ అని చెప్పేవారు. దానికి భగవాన్ ‘అన్నీ మనలోకి వచ్చి పడుతున్నప్పుడు, మనం దేనిలోనైనా పడిపోయే ప్రశ్న ఎక్కడ ఉంది?’ అని సమాధానం ఇచ్చేవారు. మరొక సందర్భంలో ఒకరు, ‘స్వామీ, నేను ఇంకా ఈ బంధాల నుండి విముక్తి పొందలేదు’ అని అన్నాడు. అప్పుడు భగవాన్ ‘వచ్చేది రానివ్వు, పోయేది పోనివ్వు. నువ్వెందుకు చింతిస్తావు’ అని అన్నారు. ఆ ‘నేను’ అంటే ఏమిటో మనం గ్రహించగలిగితే, మనకు ఈ చింతలన్నీ ఉండవు కదా!

– యామిజాల జగదీశ్

క్లుప్తంగా...

రూ.2 కోట్లు విలువజేసే స్వర్ణ భగవద్గీత

యశవంతపుర: కర్ణాటకలోని ప్రఖ్యాత ఉడిపి శ్రీకృష్ణ ఆలయానికి ఢిల్లీకి చెందిన ఓ భక్తుడు రూ.2 కోట్ల విలువగల బంగారం పేపర్లతో రూపొందించిన భగవద్గీత గ్రంథాన్ని కానుకగా ఇవ్వనున్నారు. విశ్వగీతా పర్యాయ ముగింపు రోజున మఠాధిపతి విద్యాధీశతీర్థ స్వామికి అందజేయనున్నారు. శ్రీకృష్ణ మఠం చరిత్రలో ఇది అపురూపమైన కానుకగా చెప్పుకోవచ్చు. ఈ నెల 8న బంగారు రథంలో ఊరేగింపుగా తీసుకొచ్చి మఠానికి బహూకరిస్తారు.

త్రిపుర, గోవా గవర్నర్లకు స్వాగతం

త్రిపుర గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న ఆర్డీవో

విమానాశ్రయం (గన్నవరం): త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. వీరికి గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం, పలువురు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్లు రోడ్డు మార్గంలో విజయవాడ బయలుదేరివెళ్లారు.

'వికేంద్రీకరణ'తోనే సమగ్రాభివృద్ధి

'సెస్' రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సి.రామచంద్రయ్య

అనంతపురం: 'వికేంద్రీకరణ అనేది ఆధునిక ప్రజాస్వామ్య సూత్రం. అభివృద్ధి ఒకే చోట గంపగుత్తగా పోగుపడటం అనేది ప్రాంతాల మధ్య అసమానతలను పెంచుతుంది. అభివృద్ధి వికేంద్రీకరణతోనే ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది'అని సెంటర్ ఫర్ ఎకనమిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్–హైదరాబాద్) రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సి.రామచంద్రయ్య అన్నారు. అనంతపురం సెంట్రల్ లైబ్రరీలో 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనా' పై ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. 10 లక్షల జనాభా దాటిన గుంటూరు, విజయవాడలకు సంబంధం లేకుండా, రెండు నగరాలకు 30–40 కిలోమీటర్ల దూరంలోనే మరో కొత్త నగరం అనేది ఊహకు అందదన్నారు. 2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం అమరావతిని గ్రాఫిక్స్‌లో చూపించి ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు క్వాంటం వ్యాలీ అంటూ మళ్లీ గుప్పిస్తున్నారని మండిపడ్డారు. శివరామకృష్ణన్ కమిటీ సిఫారసులను పరిగణనలోకి తీసుకోవాలని, రాష్ట్రంలో 3 ప్రాంతాలకు చెందిన నగరాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాలనా సౌలభ్యం ఉండాలనే లక్ష్యంతో వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయాలు దేశానికే తలమానికంగా నిలిచాయని ప్రశంసించారు. మానవ హక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త చంద్రశేఖర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బన్న, అభివృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక సభ్యుడు సతీష్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో స్వర్ణ సంక్రాంతి ఆఫర్లు

సాక్షి, అమరావతి: ఆరు దశాబ్దాలకు పైగా జీఆర్‌టీ జ్యువెలర్స్ ఎన్నెన్నో మైలురాళ్లు అధిగమిస్తూ వేడుక, మధుర జ్ఞాపకాల్లో భాగమవుతోందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ అనంత్ అనంత పద్మనాభన్ ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మకం, సంప్రదాయం, నాణ్యమైన హస్తకళలే పునాదులుగా గౌరవనీయమైన ఆభరణాల సంస్థగా వెలుగొందుతున్న తమ సంస్థ సంక్రాంతి సందర్భంగా 'స్వర్ణ సంక్రాంతి ఆఫర్లు' ప్రకటించిందన్నారు. దక్షిణ భారతదేశంలో 65 షోరూమ్‌లు, సింగపూర్‌లో ఒక షోరూమ్‌లో బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి, రత్నాలతో అలంకరించుకుంటూ రూపుదిద్దిన విభిన్న సేకరణలను ఖాతాదారులకు అందుబాటులో ఉంచిందన్నారు. స్వర్ణ సంక్రాంతి వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాలపై వేస్టేజీ (వీఏ)పై 20 శాతం, డైమండ్, అన్‌కట్ డైమండ్ ఆభరణాలపై (సాలిటైర్లు మినహాయించి) డైమండ్ విలువపై 25 శాతం, వెండి వస్తువులపై వేస్టేజీ (వీఏ)పై 25 శాతం, వెండి ఆభరణాలపై ఎమ్మార్పీపై 10 శాతం తగ్గింపు ఇస్తున్నట్టు వివరించారు. ప్లాటినం ఆభరణాల మేకింగ్ చార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు వర్తిస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభేందు సమంత దంపతులకు స్వామి వారి జ్ఞాపికను అందజేస్తున్న ఈవో

జస్టిస్ హరిహరనాథశర్మకు అప్పన్న చిత్రపటాన్ని అందిస్తున్న సూపరింటెండెంట్

కప్పస్తంభానికి మొక్కుకుంటున్న జస్టిస్ జ్యోతిర్మయి దంపతులు

మల్లన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభేందు సమంత దంపతులు ఆదివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద ఉన్న ఆశీర్వచన మండపంలో హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు, అర్చకులు ఆశీర్వదించగా, ఈవో స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. – శ్రీశైలం టెంపుల్

అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జ్యోతిర్మయి దంపతులు, జస్టిస్ హరిహరనాథ శర్మ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. వేద ఆశీర్వచనం అనంతరం, ఆలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. – సింహాచలం

జస్టిస్ శ్రీనివాస్‌కు అప్పన్న చిత్రపటాన్ని అందిస్తున్న ఇన్‌చార్జి ఈవో

వెంకన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల శ్రీవారిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. – తిరుమల

తిరుమలలో కొనసాగుతున్న
అపచారాల పర్వం

కౌస్తుభం అతిథిగృహం సమీపాన ప్రత్యక్షమైన ఖాళీ మద్యం బాటిళ్లు

బట్టబయలైన నిఘా వైఫల్యం

తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు

తిరుమల: అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు వెలిసిన తిరుమలలో అపచారాల పర్వం కొనసాగుతోంది. ఓ మందుబాబు గోవిందరాజస్వామి గుడి గోపురం ఎక్కిన ఘటన మరువకముందే, తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు కలకలం సృష్టించాయి., కౌస్తుభం అతిథిగృహం సమీపంలో పదుల సంఖ్యలో ఖాళీ మద్యం బాటిళ్లు దర్శనమివ్వడం తీవ్ర చర్చకు దారితీసింది. సర్వదేవతల నిలయంగా భావించే తిరుమలలో ఈ తరహా దృశ్యాలు కనిపించడంపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం అయిన తిరుమలలో మద్యం వినియోగం నిషేధించినప్పటికీ, ఈ స్థాయిలో బాటిళ్లు బయటపడటం టీటీడీ విజిలెన్స్ పనితీరుపై అనుమానాలను పెంచుతోంది. టీటీడీ విజిలెన్స్ ఏం చేస్తోందన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా తిరుమలలో మద్యం విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా అనేక సందర్భాల్లో తిరుమలలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఘర్షణలకు దిగిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. అలాంటి ఘటనలు తిరుపతి పవిత్రతను దెబ్బతీసేలా ఉండటంతో పాటు భక్తుల భద్రతపై కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకొని నిత్యం మద్యం తిరుమలకు ఎలా చేరుతోందన్నది అనుమానం. ఇక నడక మార్గాల్లో భద్రతా నిబంధనలు ఎంతవరకు కఠినంగా ఉన్నాయనే అనుమానాలకూ తావు ఇస్తోంది. తనిఖీలు ఉన్నా మద్యం లోపలికి రావడం వెనుక లోపాలు, నిర్లక్ష్యం ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తిరుమల పవిత్రతను కాపాడేందుకు టీటీడీ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాలాజీ నగర్ ఆనుకొని ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ప్రత్యక్షమైన మద్యం బాటిళ్లు వినియోగించిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటామని టీటీడీ సీపీఆర్‌వో విభాగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

శ్రీవారి కొండపై మద్యం సీసాలా?



టీటీడీ నిఘా వ్యవస్థ ఏం చేస్తోంది?

చంద్రబాబు పాలనలో కొండపై రోజుకో అపచారం జరుగుతోంది

తన ప్రైవేట్ సైన్యంతో బీఆర్ నాయుడు తిరుమలను భ్రష్టుపట్టిస్తున్నారు

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ధ్వజం

తిరుమల: 'కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల మీద ఈ కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం బాధ్యత లేదు. స్వామి వారి సేవలో ఉండాల్సిన టీటీడీ నిత్యం వీఐపీల సేవలో తరించిపోతోంది. అక్కడ భద్రతా వ్యవస్థ డొల్లగా మారిపోయింది. కొండ మీదే పదుల సంఖ్యలో మందు బాటిళ్లు, ఖాళీ మద్యం సీసాలు దొరికాయంటే అక్కడ నిఘా వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది' అని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..తిరుమలలో ప్రతిరోజూ ఏదో ఒక అపచారం జరుగుతూనే ఉందన్నారు. ఆదివారం కౌస్తుభం విశ్రాంతి గృహం పక్కన, పోలీస్ గెస్ట్ హౌస్‌కు అతి సమీపంలో పదుల సంఖ్యలో మందు బాటిళ్లు, ఖాళీ మద్యం సీసాలు దొరికాయని, దీనిబట్టీ అసలు కొండ మీద ఏం జరుగుతోందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. తిరుమల కొండ మీద టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకుని తిరుమలను భ్రష్టు పట్టిస్తున్నారని, ఆ ప్రైవేట్ సైన్యం తాగి పడేసిన మద్యం సీసాలు అవేనేమో అని అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలపై ఏదో ఒక చిన్న పత్రికా ప్రకటన ఇచ్చేసి చేతులు దులిపేసుకోవడం టీటీడీకి రివాజుగా మారిందని మండిపడ్డారు. కొండ మీద బెల్ట్ షాపు నడుస్తున్నట్లు ఈ ఘటనతో స్పష్టమైందన్నారు. కొండపై ఏడెనిమిది నెలల నుంచి మందు బాటిళ్లు అమ్ముతున్నారని ఆరోపించారు. కొండ మీద తాగుబోతుల గొడవలు, బిర్యానీ పొట్లాలతో భోజనం చేస్తున్నటువంటి ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువగా చూశామని గుర్తుచేశారు. ఇప్పుడు పోలీస్ గెస్ట్ హౌస్‌కు అతి సమీపంలోనే మందు బాటిళ్లు, ఖాళీ మద్యం సీసాలు అది కూడా వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా దొరకటం అత్యంత దారుణమన్నారు. బీఆర్ నాయుడు తన ప్రైవేట్ సైన్యంతో తిరుమలను తమ అధీనంలో ఉంచుకొని, విచ్చలవిడిగా దర్శనం టికెట్లు అమ్ముకుంటూ సామాన్య భక్తులను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు.

తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

- నిర్విఘ్నంగా వైకుంఠ ద్వార దర్శనాలు
- 12 గంటల్లోపు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు పూర్తి
- టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి

ప్రణయ కలహోత్సవంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం ప్రణయ కలహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఏటా వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం 4 గంటలకు మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై ప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూర హారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీనమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఏఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ప్రణయ కలహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయన్నారు.

'సర్'.. రక్తపాతం లేని రాజకీయ నరమేధం

నోటీసులు ఇవ్వకుండానే ఓట్ల తొలగింపు

సదస్సులో వక్తల ఆందోళన

హాజరైన ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజిని

సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైదరాబాద్): 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)'ను రక్తపాతం లేని రాజకీయ నరమేధంగా పలువురు వక్తలు అభివర్ణించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'సర్–సిటిజన్ ఓటింగ్ రైట్స్' అనే అంశంపై రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకుడు కామేశ్ బాబు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజిని మాట్లాడుతూ... సర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 354, 357 ప్రకారం ఓటును తొలగించే క్రమంలో వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, కానీ ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఓట్లను విచ్చలవిడిగా తొలగిస్తున్నారని చెప్పారు.

బిహార్‌లో తేట తెల్లం: పరకాల ప్రభాకర్

గతంలో యూరప్‌లోని కొన్ని దేశాల్లో కొన్ని వర్గాలను దేశం నుంచి తరిమేయడమో లేదా చంపేయడమో చేశారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. కానీ నేడు భారత్‌లో అలాంటి చర్యలు కుదరని నేపథ్యంలో పొలిటికల్ సొసైటీ సభ్యులుగా ఉండకూడదని, వారి పౌరసత్వాన్ని చంపేందుకు సర్ పేరుతో ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లో వారి కుట్ర తేట తెల్లమైందని తెలిపారు. బిహార్‌లో మొత్తం 8.22 కోట్లకు గాను సర్ పేరుతో సుమారు 80 లక్షల ఓట్లను తొలగించారని గుర్తుచేశారు. తమిళనాడులో 93 లక్షలు, గుజరాత్‌లో 72 లక్షలు, పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షలు, రాజస్తాన్‌లో 43 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 30 లక్షలు, కేరళలో 21 లక్షల ఓట్లను తొలగించేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల సంస్కరణ పేరుతో..: తెలకపల్లి రవి

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి మాట్లాడుతూ... ఓట్ల తొలగింపు, చేర్పుల కోసం చేపట్టిన సర్‌ను రిమూవల్‌గా అభివర్ణించారు. పార్లమెంట్‌లో సర్ పేరుతో కాకుండా ఎన్నికల సంస్కరణ పేరుతో మాత్రమే చర్చ జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు డీజీ నరసింహారావు, అయిలు ప్రధాన కార్యదర్శి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కోసం మరో ఉద్యమం తప్పదు

కోకో గింజలకు ప్రైస్ పాలసీ ప్రకటించాలి | కోకో రైతుల సంఘ సమావేశం హెచ్చరిక

కోకో గింజలకు గిట్టుబాటు ధర కోసం నినదిస్తున్న రైతులు

పెదవేగి (ఏలూరు జిల్లా): కోకో గింజలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రైస్ పాలసీ ప్రకటించాలని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేకుంటే కోకో గింజలకు గిట్టుబాటు ధర కోసం మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆదివారం ఏలూరు జిల్లా పెదవేగి మండలం విజయరాయి గాంధీనగర్‌లోని సీతారామ కళ్యాణ మండపంలో కోకో రైతుల రాష్ట్ర సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కోకో రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రాలు అందజేసి ఈనెల 12న కలెక్టర్ కార్యాలయాలకు కోకో రైతుల రాయబార కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కోకో గింజల సీజన్ ప్రారంభమైందని, కంపెనీలు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నష్టపరిచే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర సమస్య పరిష్కారం చేయకపోతే కోకో రైతు ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయించకుండా కొనుగోలు వ్యవహారం కంపెనీల చేతిలో పెడితే సహించేది లేదన్నారు. కిలో కోకో గింజలను కంపెనీలు ప్రస్తుతం రూ.350కు కొనుగోలు చేస్తున్నాయని, అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.550కు పైగా ధర ఉందని చెప్పారు.

ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్

బాలిక కుటుంబ సభ్యులపై దాడి చేసి మరీ తీసుకెళ్లిన యువకుడు

మంగళగిరి టౌన్: పట్టపగలే ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్‌కు గురైన ఘటన శనివారం గుంటూరు జిల్లా మంగళగిరిలో కలకలం రేపింది. దీనిపై బాలిక తల్లిదండ్రులు మంగళగిరి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా.. మంగళగిరి పట్టణ పరిధిలోని గండాలయపేటకు చెందిన భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. ఒక కుమార్తె విజయవాడలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. ఈనెల 2వ తేదీ అనుమతి లేకుండా మీ కుమార్తె బయటకు వెళ్లిందని కాలేజీ యాజమాన్యం బాలిక తండ్రికి ఫోన్ చేసి చెప్పారు. విచారించగా కురగల్లుకు చెందిన రవితేజ అనే అబ్బాయితో వెళ్లినట్లు తేలింది. అదేరోజు రాత్రి బాలిక తల్లిదండ్రులు కురగల్లులోని రవితేజ ఇంటికి బాలికను తీసుకెళ్లారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం రవితేజ కొంతమంది యువకులతో బాలిక ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకువెళ్లాడు. అడ్డుకునేందుకు యత్నించిన తమపై దాడి చేశారని విద్యార్థిని తల్లి ఫిర్యాదు చేసింది.

బాలికను కిడ్నాప్ చేసేందుకు వచ్చిన యువకులు

నిందితులపై కేసులు

విద్యార్థిని కిడ్నాప్‌కు గురైన ఘటనపై కేసు నమోదు చేసిన పట్టణ సీఐ వీరాస్వామి పలు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. విద్యార్థినిని తీసుకువెళ్లిన రవితేజను వెలగపూడి సచివాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఉన్న కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సీఐ తెలిపారు. రవితేజతో పాటు వెళ్లిన యువకులు విజయవాడకు చెందిన వారని, అందులో కొంతమందిని గుర్తించామని, మరో వ్యక్తి కురగల్లుకు చెందిన వ్యక్తి అని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. రవితేజపై పోక్సో యాక్ట్‌తో పాటు కిడ్నాప్, మహిళలపై దాడి కేసు నమోదు చేశామని, అతనికి సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేశామన్నారు. అయితే తల్లిదండ్రులతో వెళ్లేందుకు విద్యార్థిని నిరాకరించడంతో మేయర్స్ హోంకు తరలించారు.

దళిత మహిళపై సీఐ దౌర్జన్యం

చికిత్స పొందుతున్న బంక విక్టోరియా

వేమూరు(చుండూరు): దళిత మహిళపై బాపట్ల జిల్లా చుండూరు సీఐ దౌర్జన్యం చేశాడు. ఆమెను దుర్భాషలాడడంతోపాటు తీవ్రంగా కొట్టాడు. బాధితురాలు తెనాలి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. బాధితురాలు శనివారం ఆస్పత్రిలోని అవుట్‌పోస్టులో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. బాపట్ల జిల్లా చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన బంక శారద తన భర్త చంద్రకాంత్, అత్త విక్టోరియాపై గత నెల 18న బంగారం చోరీ కేసు పెట్టింది. చుండూరు సీఐ ఆనందరావు 19న శారద, చంద్రకాంత్, విక్టోరియాలను స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారు. చంద్రకాంత్‌పై సీఐ చేయిచేసుకున్నారు. భార్యాభర్తలు సక్రమంగా కాపురం చేసుకోవాలని హెచ్చరించి పంపించారు. శారద ఇంటికి రాకుండా పుట్టింటికి వెళ్లిపోయింది. బ్రాహ్మణకోడూరు నుంచి తన బంధువులను 10 మందిని తీసుకొని శనివారం చుండూరు పోలీసుస్టేషన్‌కు వచ్చింది. దీంతో సీఐ ఆనందరావు బంక విక్టోరియా, చంద్రకాంత్‌లను స్టేషన్‌కు పిలిపించారు. వారిని ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టారు. విక్టోరియాను పొత్తి కడుపులో పొడిచి, చేతులపై కొట్టారు. తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో విక్టోరియాను తెనాలిలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు. ప్రభుత్వ వైద్య శాలల్లో చికిత్స పొందుతున్న ఆమె అవుట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

సీఐ ఇష్టారాజ్యంగా ప్రవర్తించాడు

నా భార్య తప్పుడు కేసు పెట్టింది. సీఐ ఆనందరావు విచారణ చేయకుండా శనివారం పోలీసు స్టేషన్‌లో నా తల్లిని దుర్భాషలాడి ఇష్టారాజ్యంగా కొట్టారు. నన్ను కూడా కొట్టారు. మాకు న్యాయం చేయాలి.
– బంక చంద్రకాంత్, ఆలపాడు గ్రామం

మండలాన్నే రద్దు చేస్తారా.. మా ఊరికి రాకండి

ఆదోనిలో హెచ్చరిక బోర్డు

ఆదోని రూరల్: తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించేంతవరకు ఏ రాజకీయ పార్టీ నాయకులకు ప్రవేశం లేదని పెద్దహరివాణం గ్రామ ప్రజలు ఆదోని–సిరుగుప్ప ప్రధాన రహదారిలోని పెద్దహరివాణం ప్రవేశంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆరు రోజులుగా పెద్దహరివాణం మండలాన్ని ప్రకటించాలని రిలే దీక్షలు చేస్తున్న తరుణంలో ఆదివారం వినూత్నంగా ఈ బోర్డును ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆదినారాయణరెడ్డి, మెడికల్ నాగరాజ్, గ్రామ సర్పంచ్ రాముడు, వైస్ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, నాయకులు మధుసూదన్, వీరేష్, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం కొంతమంది వేరే గ్రామాల నాయకుల స్వార్థం కారణంగా మండలంగా రద్దు చేసి ఆదోని–1, ఆదోని–2గా ప్రకటించి తమ మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించేంతవరకు ఏ రాజకీయ పార్టీ నాయకులను గ్రామంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సైతం బహిష్కరిస్తున్నట్లు చెప్పారు.

గ్రామస్తులు ఏర్పాటుచేసిన బోర్డు

న్యూయార్క్ జైలుకు మదురో

చేతులకు బేడీలతో మదురోను తీసుకొచ్చిన అమెరికా డీఈఏ అధికారులు

డ్రగ్స్ టెర్రరిజం కేసులో నేడు మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టు ముందుకు..

- వెనెజువెలా మధ్యంతర అధ్యక్షురాలిగా రోడ్రిగ్స్ ప్రమాణ స్వీకారం
- నికోలస్ మదురోను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్
- మరో దేశానికి వలస కాలనీగా ఉండలేమని తేల్చిచెప్పిన రోడ్రిగ్స్
- అమెరికా దాడిలో తమ పౌరులు, సైనికులు మరణించారని వెల్లడి
- అమెరికా చర్యలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నేడు చర్చ

అమెరికా దాడిలో కటియాలామార్‌లో ధ్వంసమైన ఇళ్లు

వెనెజువెలాలో ఎగసిన జ్వాలలు

శత్రుదేశ సైన్యం అమాంతం అధ్యక్షభవనంపై దాడి చేసి మదురోను ఎత్తుకెళ్లడంతో వెనెజువెలా వాసుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అమెరికా దమనకాండను నిరసిస్తూ వేలాది మంది స్థానికులు దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఆందోళనలు చేపట్టారు. నిరసన ర్యాలీలు ఆదివారం పెద్ద ఎత్తున కొనసాగాయి. మదురోను పదవీచ్యుతుడిని చేయడంపై ఆయన మద్దతుదారులు, అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా నినదించారు. మదురోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే మదురోను అమెరికా నిర్బంధించడం పట్ల కొందరు సంతోషం వ్యక్తంచేయడం గమనార్హం. కొందరు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. నియంతృత్వపాలన ముగిసిపోయిందని ఆనందం వ్యక్తంచేశారు. వెనెజువెలాలో అమెరికా చర్యలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సోమవారం చర్చ జరుగనున్నట్లు తెలిసింది.

కరాకస్: ఏళ్ల తరబడి వెనెజువెలాను ఏకఛత్రాధిపత్యంగా ఏలిన ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ చిట్టచివరకు అమెరికా జైలులో విచారణ ఖైదీలుగా మారిపోయారు. అమెరికాలోకి మాదక ద్రవ్యాలను పోటెత్తిస్తున్నారన్న ప్రధాన ఆరోపణలతో అపహరించి బందీలుగా పట్టుకొచ్చిన ట్రంప్ ప్రభుత్వం వీళ్లిద్దరినీ న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ ప్రాంతంలోని మెట్రోపాలిటన్ నిర్బంధ కేంద్రంలో ఉంచింది. శనివారం తెల్లవారుజామున వెనెజువెలా రాజధాని కారకాస్‌పై అమెరికా సైన్యం మెరుపు దాడులు చేసి మదురో దంపతులు బంధించి రాత్రి కల్లా విమానంలో న్యూయార్క్ శివారు ఎయిర్‌పోర్టుకు తరలించారు. అక్కడి నుంచి హెలికాప్టర్ మన్‌హట్టన్‌కు తీసుకెళ్లారు. తర్వాత డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్(డీఈఏ) ఆఫీసుకు చేర్చారు. అక్కడ కొద్దిసేపు ఆయనను ప్రశ్నించారు. ఇద్దరు డీఈఏ ఏజెంట్లు మదురో చేతులు పట్టుకొని తీసుకెళ్తున్న వీడియోను వైట్‌హౌస్ విడుదల చేసింది. ఇందులో మదురో నవ్వుతూ కనిపిస్తున్నారు. డ్రగ్స్ టెర్రరిజం కేసులో సోమవారం ఆయనను మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టులో హాజరుపర్చబోతున్నారు.

వెనెజువెలాపై దాడి చట్టవిరుద్ధం

అమెరికాలోకి మాదక ద్రవ్యాలను చేరవేసినందుకు తమ దేశ చట్టాల ప్రకారమే మదురోను విచారించి, శిక్షిస్తామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మదురో దంపతులపై త్వరలో విచారణ ప్రారంభించనున్నారు. ట్రంప్‌పై అమెరికాలోనూ ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలా అధ్యక్షుడిని నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ వైట్‌హౌస్ బయట నిరసనకు దిగారు.

తాత్కాలిక అధ్యక్షురాలిగా రోడ్రిగ్స్ ప్రమాణం

వెనెజువెలా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ ఆదివారం తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రమాణంచేశారు. అధ్యక్షురాలిగా ఆమెతో సుప్రీంకోర్టు ప్రమాణ స్వీకారం చేయించింది. అమెరికాను తామే పాలిస్తామంటూ ట్రంప్ ప్రకటించినప్పటికీ కొత్త అధ్యక్షురాలు ప్రమాణం చేయడం గమనార్హం. మరో దేశానికి తమ దేశం ఒక వలసకాలనీగా ఉండబోదని ఆమె కరాఖండీగా తేల్చి చెప్పారు. అమెరికా దాడిలో తమ పౌరులు, సైనికులు మరణించారని రోడ్రిగ్స్ ఆగ్రహంగా మాట్లాడారు. ఎంత మంది అనేది ఇప్పుడే చెప్పలేమని అన్నారు. అమెరికా ఆధిపత్యం తమపై చెల్లదని వెనెజువెలా రక్షణ మంత్రి జనరల్ వ్లాదిమిర్ పాడ్రినో స్పష్టంచేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కచ్చితంగా కాపాడుకుంటామని వ్లాదిమిర్ చెప్పారు.

సమష్టిగా పాలన: ట్రంప్

మదురోను అదుపులోకి తీసుకొని, పదవి నుంచి దించేయడం ద్వారా ప్రమాదకరమైన డ్రగ్స్ రవాణాను కట్టడి చేసే విషయంలో ముందడుగు వేశామని ట్రంప్ చెప్పారు. ''వెనెజువెలా ప్రభుత్వ పగ్గాలను మరొకరికి భద్రంగా అప్పగించేదాకా సమష్టిగా ఆ దేశాన్ని పరిపాలిస్తాం. ఇందుకు మదురో సన్నిహితుల సాయం కూడా తీసుకుంటాం. పాలనలో వారి భాగస్వామ్యం ఉంటుంది'' అని అన్నారు. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన రోడ్రిగ్స్‌కు ట్రంప్ అభినందనలు తెలియజేయడం విశేషం.

ముప్పుగా మారిన వారిని శిక్షించక తప్పదు

ఇతర దేశాలకు పెద్ద ఎత్తున చమురు సరఫరా చేయబోతున్నామని ట్రంప్ ప్రకటించారు. వెనెజువెలాలోని అపారమైన చమురు నిల్వలపై పెత్తనం చెలాయించబోతున్నట్లు సంకేతాలిచ్చారు. వెనెజువెలా ఇప్పటికే తమ అధీనంలో ఉందని వెల్లడించారు. అమెరికా సార్వభౌమత్వానికి, ప్రజల జీవితాలకు ముప్పుగా మారిన వారిని శిక్షించి తీరుతామని తేల్చిచెప్పారు. అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్న లాటిన్ అమెరికా దేశాలకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.

సవాలు విసిరి దొరికిపోయాడు

'దమ్ముంటే పట్టుకో' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు బహిరంగంగా సవాలు విసిరిన నికోలస్ మదురో అదే అమెరికా సేనలకు దొరికిపోయాడు. ఆయన గత ఏడాది ఆగస్టులో తన అధికారిక నివాసంలో ట్రంప్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ''రా.. నిజంగా దమ్ముంటే వచ్చి నన్ను అరెస్టు చేసుకో. నీకు కోసం ఇక్కడ ఎదురు చూస్తున్నా. ఇంకా ఆలస్యం చేయకు.. 'పిరికిపంద' అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. దాంతో ట్రంప్ సైన్యం అనుకున్నంత పని చేసి చూపించింది. శనివారం మదురోను, ఆయన భార్యను వారి నివాసంలోనే అరెస్టు చేసి, న్యూయార్క్‌కు తరలించింది. మదురోపై అమెరికాలో సెటైర్లు పేలుతున్నాయి. మదురోపై వ్యంగ్యాస్త్రాలు విసురుతూ వైట్‌హౌస్ ఆదివారం 'ఎక్స్'లో ఒక వీడియో పోస్టుచేసింది. ట్రంప్‌కు మదురో విసిరిన చాలెంజ్‌తోపాటు అమెరికా సైనిక ఆపరేషన్, ట్రంప్ ప్రెస్ కాన్ఫరెన్స్ దృశ్యం ఇందులో ఉంది. 'చివరకు ఏం జరిగిందో చూశారుగా, అరెస్టయ్యే అవకాశం మదురోకు దక్కింది' అంటూ వైట్‌హౌస్ ముక్తాయింపునిచ్చింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

హ్యాపీ న్యూ ఇయర్

యూఎస్ అధికారులకు మదురో విషెస్

'హ్యాపీ న్యూ ఇయర్'! అమెరికా నిర్బంధంలో ఉన్న కొలంబియా తాజా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో అమెరికా అధికారులతో పలికిన మాటలివి. శనివారం రాత్రి పొద్దుపోయాక యూఎస్ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనను న్యూయార్క్‌లోని తమ సంస్థ ప్రధాన కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వారికి మదురో న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. తన జైలు గదికి చేరుకున్నాక వారికి గుడ్‌నైట్ సైతం చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అందులో మదురో నలుపు రంగు హుడీ షర్టు వేసుకుని చేతులకు బేడీలతో ఓ హాల్ గుండా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి నడుస్తూ కన్పిస్తున్నారు.

దక్షిణ ఫ్లోరిడాలో మిన్నంటిన సంబరాలు

మదురోను బంధించిన వార్త తెలిసి అమెరికాలోని దక్షిణ ఫ్లోరిడాలో స్థానికులు ఆనందంలో మునిగిపోయారు. వీరంతా ఒకప్పుడు వెనెజువెలా నుంచి వలసవచ్చిన వాళ్లే. వెనెజువెలా జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. హింసకు తాళలేక స్వదేశం వీడామని, ఇకపై నిర్భయంగా స్వదేశం చేరుకుని బంధువులను కలుస్తామని వాళ్లు ఆనందంతో చెప్పారు. మదురో పతనాన్ని కళ్లారా చూడాలని ఎప్పటినుంచో నిరీక్షిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు తమ కల నెరవేరిందన్నారు. తన పాలనను వ్యతిరేకించేవారిపై మదురో ఉక్కుపాదం మోపారు. దాంతో చాలామంది ప్రాణభయంతో విదేశాలకు వెళ్లిపోయారు.

భయంకరమైన కారాగారం

మదురోను నిర్బంధించిన మెట్రో పాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు భయంకరమైన కారాగారంగా పేరుంది. కరడుగట్టిన నేరగాళ్లు ఇక్కడ శిక్ష అనుభవిస్తుంటారు. ప్రస్తుతం 1,336 మంది ఖైదీలు ఉన్నారు. వీరందరి మధ్యనే మదురో కాలం గడపాల్సి ఉంది. ఈ జైలులో పరిస్థితులు దారుణంగా ఉంటాయి. శుభ్రత, మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే. ఖైదీల పట్ల సిబ్బంది రాక్షసంగా ప్రవర్తిస్తుంటారు. ఖైదీల మధ్య ఘర్షణలు జరగడం సర్వసాధారణం. హంతకులు, రేపిస్టులు, డ్రగ్స్ స్మగ్లర్లను ఈ జైలులో నిర్బంధిస్తుంటారు.

కరెంటు లేదు.. ఆహారం దొరకదు

- వెనెజువెలాలో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్న ప్రజలు
- నిలిచిపోయిన విద్యుత్ సరఫరా, మూతపడిన దుకాణాలు

ఫార్మసీ ముందు బారులుతీరిన జనం

కరాకస్: వెనెజువెలా రాజధాని కరాకస్‌తోపాటు సమీప నగరాలు, పట్టణాల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అమెరికా సైన్యం వైమానిక దాడులకు పాల్పడడం, అధ్యక్షుడు మదురోను అరెస్టు చేసి విదేశానికి తరలించడంతో ఎప్పుడేం జరుగుతుందో తెలియక జనం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సూపర్ మార్కెట్లు, దుకాణాలు మూతపడ్డాయి. ఆహారం, నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమెరికా దాడుల్లో విద్యుత్ గ్రిడ్లు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. మళ్లీ విద్యుత్ సరఫరా ఎప్పుడు ప్రారంభమవుతుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. అధికారులు చేతులెత్తేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయడం లేదు. రాత్రయితే అంధకారంలో జీవించాల్సి వస్తోంది. వీధులు నిర్మానుష్యంగా మారాయి. కొన్నిచోట్ల సరకులు, మందుల దుకాణాలు తెరవడంతో ఆహారం, ఔషధాల కోసం జనం బారులు తీరారు. ఎక్కడ చూసినా అనిశ్చితి, భయాందోళన కనిపించాయి. ప్రజా రవాణా వ్యవస్థ సేవలను రద్దు చేశారు. జనజీవనం స్తంభించింది. విద్యుత్ సదుపాయం ఉన్నచోట సెల్‌ఫోన్లను చార్జింగ్ చేసుకొనేందుకు జనం ఎగబడుతున్న దృశ్యాలు కనిపించాయి. చార్జింగ్ కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందడం లేదని, అంతటా గందరగోళం నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరాకస్‌లో నివసిస్తున్న భారతీయుల కోసం భారత రాయబార కార్యాలయం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసింది. వారి సూచనలు జారీ చేస్తోంది. అందరూ అప్రమత్తంగా ఉండాలని చెబుతోంది. నిత్యం రాత్రి, పగలు జనంతో కిటకిటలాడే రాజధాని కరాకస్ సిటీలో ఆదివారం నిశ్శబ్దం, గందరగోళం రాజ్యమేలాయి.

యూఎస్ మీడియాకు ముందే తెలుసు!

వాషింగ్టన్: వెనెజువెలా రాజధాని కరాకస్‌పై ట్రంప్ ప్రభుత్వం సైన్యంతో చేయించిన రహస్య మెరుపు దాడి విషయం అమెరికా మీడియాకు ముఖ్యంగా వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ వార్తా సంస్థలకు ముందే తెలుసని వార్తలొచ్చాయి. తమకు ముందే తెల్సిపోయిందన్న అత్యుత్సాహంలో విషయాన్ని లీక్‌చేసి కథనాలు ప్రచురించి అందరికీ బహిరంగపరిస్తే ఆ రహస్య ఆపరేషన్‌లో పాల్గొనే అమెరికా సైనికుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని గ్రహించాయి. అందుకే మీడియా సంస్థలు ఈ విషయంలో గోప్యత పాటించినట్టు సమాచారం. అమెరికా అధ్యక్షభవనం వర్గాలకు, మీడియా సంస్థలకు ముందే తెలుసు అని అమెరికా న్యూస్ వెబ్‌సైట్ 'సెమఫర్' ఘటన తర్వాత ఒక కథనంలో పేర్కొంది. ఈ విషయాన్ని బయట పెట్టడమా, లేదా అనే విషయంలో రెండు వార్తా సంస్థల్లో సీనియర్ ఎడిటర్ల స్థాయిలో గట్టి చర్చలే జరిగాయట. చివరికి గుట్టుగానే ఉంచాలని నిర్ణయం తీసుకున్నట్టు సెమఫర్ చెప్పుకొచ్చింది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో అమెరికా మీడియా సాంప్రదాయికంగా ఈ వైఖరినే పాటిస్తూ వస్తోందని సెమఫర్ గుర్తు చేసింది. ట్రంప్‌కు, ప్రధాన మీడియా సంస్థలకు నడుమ పచ్చగడ్డి వేసినా భగ్గుమంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ 'ఆపరేషన్ రిజాల్వ్' విషయంలో సంయమనం పాటించడం గొప్ప విషయమేనని ఇతర మీడియా సంస్థలు వ్యాఖ్యానించాయి.

ఇక కొలంబియా వంతు!

ఆ దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రోకు ట్రంప్ వార్నింగ్ • సైన్యంతో బదులిస్తామన్న కొలంబియా

వాషింగ్టన్: లాటిన్ అమెరికాలో దుమారం రేపేందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించుకున్నట్టు కన్పిస్తోంది. 'తర్వాత నీ వంతే కావచ్చు, జాగ్రత్త!' అని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోకు ట్రంప్ ఓ బూతు మాట ప్రయోగించి మరీ వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ''గుస్తావోపెట్రో విచ్చలవిడిగా కొకైన్ తయారు చేయిస్తున్నారు. దాన్ని నేరుగా అమెరికాలోకి తరలిస్తున్నారు. కాబట్టి ఆయన కూడా జాగ్రత్తగా ఉండాల్సిన సమయం వచ్చింది'' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ అంతటితో ఆగలేదు. మెక్సికో, క్యూబా దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. అవి కూడా విచ్చలవిడిగా మాదకద్రవ్యాలు తయారు చేస్తూ అమెరికాలోకి సరఫరా చేస్తున్నాయంటూ మండిపడ్డారు. '' పలు నేరగాళ్ల ముఠాలకూ ఆ దేశాలు ఆశ్రయమిస్తున్నాయి. తీరు మార్చుకోకుంటే వాటికీ వెనిజువెలా గతే పడుతుంది'' అంటూ అల్టిమేటమిచ్చారు. అవసరమైతే ఆ దేశాల్లోని డ్రగ్ ల్యాబ్స్‌పై దాడులకు వెనుకడుగు వేయబోనని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఖండాల్లో తమ దేశ ఆధిపత్యాన్ని ఎవరూ వేలెత్తి చూపేందుకు కూడా వీల్లేకుండా చేస్తామన్నారు. ''మా చుట్టూ మంచి మిత్రులుండాలి. స్థిరత్వం, శక్తియుక్తులుండాలి. వెనిజువెలాలో అమితమైన శక్తిసామర్థ్యాలున్నాయి. వాటిని కాపాడాల్సిన అవసరముంది. మా ప్రయోజనాలు తీరాలంటే అవి కావాలి'' అంటూ కుండబద్దలు కొట్టారు.

వెనెజువెలాలో మా సైన్యం..

వెనిజువెలా చమురు కంపెనీలపై తమ నిషేధం ఇకపై కూడా కొనసాగుతుందని ట్రంప్ తెలిపారు. ''వెనిజువెలాలో మా సైనిక మోహరింపులు కొనసాగుతాయి. అక్కడ మా డిమాండ్లు పూర్తిగా నెరవేరేదాకా, మేం పూర్తిగా సంతృప్తి చెందేదాకా అక్కణ్నుంచి వైదొలగేదే లేదు'' అని స్పష్టం చేశారు.

సైన్యంతో మేం సిద్ధం: పెట్రో

ట్రంప్ బెదిరింపులపై కొలంబియా అధ్యక్షుడు పెట్రో తీవ్రంగా స్పందించారు. అమెరికా చర్యలను లాటిన్ అమెరికా సార్వభౌమత్వంపైనే దాడిగా ఆయన అభివర్ణించారు. ''ఇది కచ్చితంగా మానవతా సంక్షోభానికి దారి తీయగల పరిణామం . ట్రంప్ తీరు చూసి మేమిప్పటికే అప్రమత్తమయ్యాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వెనిజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నాం'' అని ఆయన ప్రకటించారు. మదురోకు పెట్రో అత్యంత సన్నిహితుడు.

క్యూబా పని పడతాం

రూబియో సంకేతం

వెనిజువెలా తర్వాత ఇక క్యూబాయే తమ లక్ష్యం కావచ్చని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంకేతాలిచ్చారు. 'నేనే గనక క్యూబా ప్రభుత్వంలో ఉంటే, ఆ దేశ రాజధాని హవానాలో నివసిస్తూ ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో కొంత ఆందోళన చెంది తీరతా' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా మరో సార్వభౌమ దేశంపై సైనిక చర్యకు దిగనుందన్న అనుమానాలు బలపడుతున్నాయి. మెక్సికోకు ట్రంప్ శనివారం హెచ్చరికలు జారీ చేయడం తెలిసిందే. ''మెక్సికో విషయంలో కూడా ఏదో ఒకటి చేయాల్సిందే. అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బాం మంచి వ్యక్తే. కానీ దేశాన్ని ఆమె పాలించడం లేదు. డ్రగ్ ముఠాలే నడుపుతున్నాయి'' అని ఆరోపించారు.

వెనెజువెలాపై చర్య అనైతికం

మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆగ్రహం

వాషింగ్టన్: వెనెజువెలాపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన సైనిక ఆపరేషన్‌ను అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు, రిపబ్లికన్ పార్టీ నేత కమలా హారిస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆపరేషన్ చట్టవిరుద్ధం, అనైతికం అని తేల్చిచెప్పారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలతో అమెరికాకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దేశం భద్రంగా, సౌభాగ్యవంతంగా, బలంగా ఉండాలంటే వైఖరి మార్చుకోవాలని ట్రంప్‌కు సూచించారు. నికోలస్ మదురో నిరంకుశ పాలకుడే అయినప్పటికీ ఆయనను పదవి నుంచి తొలగించడం సరైంది కాదన్నారు. వెనెజువెలాలో ఉన్న చమురు కోసమే మదురోను నిర్బంధించారని ఆరోపించారు. డ్రగ్స్ నియంత్రణ, ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ సాకులు చెబుతున్నారని ఆక్షేపించారు. ఇతర దేశాల్లో బల ప్రయోగంతో ప్రభుత్వాలను మార్చేయడం, చమురు దోచుకోవడం అమెరికాకు నష్టం కలిగిస్తాయన్నారు. అంతిమంగా అమెరికా ప్రజలే మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కమలా హారిస్ స్పష్టంచేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడం, వెనెజువెలాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడం అనే ఆశయాలు ట్రంప్ అజెండాలో లేవన్నారు. ఆయన మనసంతా చమురుపై ఉందని ఆక్షేపించారు. వెనెజువెలాపై సైనిక చర్యను అమెరికా ప్రజలు కోరుకోలేదన్నారు. అబద్ధాలు వినీవినీ వారు అలసిపోయారని పేర్కొన్నారు. తనను తాను బలమైన నాయకుడిగా నిరూపించుకోవాలని ట్రంప్ ఆరాటపడుతున్నారని విమర్శించారు. ప్రాంతీయంగా అస్థిరత సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని ట్రంప్‌కు సూచించారు. అమెరికా సైనిక దళాలను ప్రమాదంలోకి నెట్టొద్దని కోరారు. వారి ప్రాణాలను బలి పెట్టాలనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇతర దేశాల్లో ఆపరేషన్ల కోసం కోట్లాది డాలర్లు ఖర్చు వృథా చేయడం ఏమిటని ప్రశ్నించారు.

తమిళనాట '20% కమీషన్ల' పాలన

- విచ్చలవిడిగా అవినీతి రాజ్యమేలుతోంది
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేదే విజయం
- బీజేపీ అగ్రనేత అమిత్ షా ధీమా

ప్రసంగిస్తున్న అమిత్ షా

పుదుకొట్టై: తమిళనాడులో డీఎంకే పాలనలో అవినీతి విచ్చలవిడిగా రాజ్యమేలుతోందని కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా మండిపడ్డారు. రాష్ట్రంలో '20 శాతం కమీషన్ల' పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రతి పనిలో 20 శాతం కమీషన్లు నొక్కేస్తున్నారని, ఇదొక నిబంధనగా మారిపోయిందని షా దుయ్యబట్టారు. తమిళనాడుతోపాటు పశ్చిమ బెంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నయనార్ నాగరత్నన్ చేపట్టిన యాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం పుదుకొట్టైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం తమిళనాడులో ఉందన్నారు. తమిళ భాషను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. తమిళాన్ని మరింత ప్రోత్సహించడానికి పలు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో హిందుమతాన్ని, హిందువులను డీఎంకే తరచుగా కించపరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరియాణా, ఢిల్లీ, బిహార్ తరితర రాష్ట్రాల్లో ఎన్డీయే ఘన విజయం సాధించిందని, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లోనూ అదే ఫలితం పునరావృతం కాబోతోందని స్పష్టంచేశారు.

కుటుంబ రాజకీయాలకు ఇక చరమగీతం

తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ దారుణంగా విఫలమైందని అమిత్ షా మండిపడ్డారు. ఆ పార్టీ అవినీతికి మారుపేరుగా మారిందన్నారు. క్యాష్ ఫర్ జాబ్స్‌తోపాటు మనీ లాండరింగ్ కేసుల్లో డీఎంకే నాయకుల పేర్లు తెర పైకి వచ్చాయని గుర్తుచేశారు. అవినీతి నేతలుండగా రాష్ట్రం ప్రగతి సాధించడం సాధ్యం కాదని అన్నారు. అప్పులు, మద్యం ఆదాయంతోనే ప్రభుత్వం నడిచే పరిస్థితి ఏర్పడిందన్నారు. కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సీఎం స్టాలిన్ ఆరాటపడుతున్నారని, ఆయన ఆశ నెరవేరే ప్రసక్తే లేదని అమిత్ షా పేర్కొన్నారు. కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించని స్టాలిన్ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. డీఎంకే నాయకులు సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగ్యూతో పోలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హిందువుల పండుగలకు సైతం అనుమతి ఇవ్వడం లేదన్నారు. హిందువులపై దాడులు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి స్టాలిన్ రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తున్నారని అమిత్ షా ధ్వజమెత్తారు.

విమాన ప్రయాణంలో పవర్ బ్యాంక్స్ వాడొద్దు

ఎయిర్‌లైన్స్‌కు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ: విమాన ప్రయాణ సమయంలో పవర్ బ్యాంక్‌లను వాడొద్దన్న నిబంధనను పూర్తిస్థాయిలో అమలు చేయాలని పౌర విమానయాన శాఖ ఆదివారం ఆదేశించింది. దాంతో ఇకపై విమానంలో వాటితో మొబైల్స్ తదితరాలను ఎత్తి పరిస్థితుల్లోనూ చార్జ్ చేయకూడదని విమానయాన సంస్థలు ప్రయాణికులకు స్పష్టం చేస్తున్నాయి. ఈ మేరకు విమానాశ్రయాలతో పాటు విమానంలో అనౌన్స్‌మెంట్లు చేస్తున్నాయి. ఈ నిబంధనకు పవర్ బ్యాంక్స్‌లో ఉండే లిథియం అయాన్ బ్యాటరీలే కారణం. పాడైనా, ఎక్కువగా వేడైనా పేలిపోయే, మండిపోయే స్వభావం వాటికి ఉంది. గాల్లో ఉండగా విమానంలో అలాంటిది జరిగితే ఊహించలేని ప్రమాదానికి దారి తీయవచ్చు.

హ్యాండ్ బ్యాగుల్లోనే ఉంచాలి..

ఇకపై పవర్ బ్యాంక్‌లను చెకిన్ లగేజీలో అనుమతించబోరు. ప్రయాణికులు తమతో పాటు క్యాబిన్‌లోకి వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. అది కూడా హ్యాండ్ బ్యాగుల్లోనే ఉంచుకోవాలి తప్ప ఓవర్‌హెడ్ లగేజ్ అరల్లోని బ్యాగుల్లో పెట్టడానికి వీల్లేదు. కేంద్రం తాజా ఆదేశాల నేపథ్యంలో ఈ విషయాలన్నింటినీ విమానాశ్రయాల్లో పదేపదే అనౌన్స్ చేయడంతో పాటు బోర్డింగ్ అనంతరం విమానంలో చెప్పే జాగ్రత్తలో కూడా విధిగా ప్రస్తావించేలా ఎయిర్ లైన్స్ చర్యలు తీసుకుంటున్నాయి.

తమిళనాడు సీఎం స్టాలిన్ 'పొంగల్' కానుక

- రేషన్ కార్డుదారులకు రూ.3,000 నగదు బహుమతి
- బియ్యం, చక్కెర, చెరకుగడ సైతం..

చెన్నై: పంట చేతికొచ్చేవేళ తమిళ ప్రజలు ఆనందోత్సవాల నడుమ జరుపుకునే 'పొంగల్' పండుగను పురస్కరించుకుని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రజలకు శుభవార్త తెలిపారు. ప్రతి రేషన్ కార్డు కుటుంబానికి రూ.3,000 నగదు బహుమతిని ఇవ్వనున్నట్లు స్టాలిన్ శనివారం ప్రకటించారు. బియ్యంకార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి రూ.3,000 నగదుతోపాటు ఒక కేజీ బియ్యం, ఒక కేజీ చక్కెర, ఒక చెరకుగడను ఉచితంగా పంపిణీచేయనున్నారు. ప్రజాపంపిణీ సేవా కేంద్రాల ద్వారా ఒక ధోతీ, ఒక చీర సైతం ఉచితంగా పంపిణీచేయనున్నారు. దీంతో 2.22 కోట్ల రేషన్ కార్డు కుటుంబాలతోపాటు శ్రీలంక తమిళుల పునరావాస శిబిరాల్లోని కుటుంబాలు కూడా లబ్ధి పొందనున్నాయి. ఈ మొత్తానికి సుమారు రూ. 6,936.17 కోట్లు ఖర్చు అవుతుందని డీఎంకే సర్కార్ ఒక ప్రకటనలో పేర్కొంది. తమిళనాడులో పొంగల్ సందర్భంగా ప్రతి ఏటా నిత్యావసర సరుకులు, కొంత నగదును బహుమతిగా ఇస్తోంది. 2011–16 కాలంలో అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో ఇది కేవలం రూ. 100గా ఉండేది. ఆ తరువాత ఈ మొత్తాన్ని రూ.1,000కి పెంచింది. కొన్నేళ్లు నగదు బహుమతిని నిలిపేశారు. అయితే ఎన్నికల సంవత్సరం 2021లో ముఖ్యమంత్రి పళనిస్వామి నగదు సాయాన్ని ఒకేసారి రూ.2,500కి పెంచారు. ప్రస్తుత డీఎంకే ప్రభుత్వం ఆ సాయాన్ని రూ.3,000కి పెంచింది.

సతీశన్‌పై సీబీఐ విచారణ జరిపించాలి

తిరువనంతపురం: కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్‌పై విజిలెన్స్ అండ్ యాంటీ–కరప్షన్ బ్యూరో (వీఏసీబీ).. సీబీఐ విచారణకు సిఫార్సు చేసింది. పునరావాస గృహనిర్మాణ ప్రాజెక్టు 'పునర్జని' నిధుల సేకరణలో అవకతవకలకు పాల్పడ్డారని, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ)ను ఆయన ఉల్లంఘించారని నివేదిక పేర్కొంది. ఈ మేరకు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు నివేదికను వీఏసీబీ అందజేసింది. సొంత నియోజకవర్గం ఉత్తరపరవూర్‌లో 2018 వరదల్లో ఇళ్లు కోల్పోయిన కుటుంబాల కోసం గృహనిర్మాణ ప్రాజెక్టు 'పునర్జని' పేరుతో సతీశన్ విదేశాల నుంచి నిధులు సేకరించారు. అయితే సతీశన్ వ్యక్తిగత పర్యటన కోసం విదేశాలకు వెళ్లి, అక్కడ నిధులు సేకరించి, వాటిని కేరళలోని ఖాతాలకు బదిలీ చేశారని ఆరోపణలు వచ్చాయి. మనప్పాట్ పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్‌కు విదేశాల నుంచి డబ్బు అందిందని, యూకేలోని వివిధ వ్యక్తుల నుంచి 22,500 పౌండ్లు వసూలు చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. భారత పౌరులు విదేశీ విరాళాలు స్వీకరించడాన్ని నిషేధించే ఎఫ్‌సీఆర్‌ఏ చట్టం–2010ని సతీశన్ ఉల్లంఘించారని వీఏసీబీ ఆరోపించింది. అయితే ఈ వార్తల్లో నిజం లేదని వీడీ సతీషన్ తెలిపారు. నాలుగైదేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసు నిలబడదని గ్రహించే విజిలెన్స్ వదిలేసిందన్నారు. తన చర్యలు వంద శాతం సరైనవని, అందుకు తగ్గ ఆధారాలున్నాయని, ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమని సతీశన్ స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలోనే తనపై కేసు పెట్టారని, దాన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

'ఎంజీనరెగా బచావో సంగ్రామ్' కన్వీనర్‌గా మాకెన్

సభ్యురాలిగా సీతక్క

న్యూఢిల్లీ: ఈ నెల 10వ తేదీ నుంచి 45 రోజులపాటు కొనసాగే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజీఎన్ఆర్ఈజీఏ) బచావో సంగ్రామ్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ నేత అజయ్ మాకెన్‌ను కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో సంగ్రామ్ ఆందోళన కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, పరిశీలన కోసం సమన్వయ కమిటీని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఏర్పాటు చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది' అని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ సారథ్యంలోని కమిటీలో సీనియర్ నేతలు జైరాం రమేశ్, సందీప్ దీక్షిత్, ఉదిత్ రాజ్, ప్రియాంక్ ఖర్గే సభ్యులుగా ఉంటారు. ఇందులో తెలంగాణ నాయకురాలు డి. అనసూయ సీతక్క, దీపికా పాండే సింగ్, సునీల్ పన్వర్, మనీశ్ శర్మలను ఖర్గే నియమించారు. ఏఐసీసీలోని ఓబీసీ, ఎస్సీ, మైనారిటీ, ఆదివాసీ విభాగాల చైర్‌పర్సన్లు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కమిటీలో సభ్యులేనని వేణుగోపాల్ వివరించారు. ఉపాధి హామీని తిరిగి అమలు చేయడంతోపాటు కేంద్రం తీసుకువచ్చిన వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ జనవరి 10 నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు దేశవ్యాప్త నిరసనలను చేపట్టనున్నట్లు ప్రకటించడం తెల్సిందే.

నిత్యాన్నదానానికి విరాళం

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర ఆలయ అన్న ప్రసాద వితరణకు ఒంగోలుకు చెందిన ప్రసాద్, లక్ష్మి, శివకృష్ణలు ఆదివారం రూ.లక్ష విరాళమిచ్చారు.

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 3,900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 40.3045 టీఎంసీలు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 560.50 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి సాగర్‌కి 18,678 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

న్యూస్‌రీల్

నేడు మంగళగిరికి మారిషస్ అధ్యక్షుడు



మంగళగిరి టౌన్: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ సోమవారం మంగళగిరి రానున్నారు. ఆయన ఉదయం లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థాన ఎగువ, దిగువ సన్నిధిలోని స్వామివార్లను దర్శించుకోనున్నట్లు ఆ లయ కార్యనిర్వహణాధికారి కె.సునీల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ధరమ్ బీర్ గోకుల్ ఆలయానికి రానున్నారని, సంబంధిత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

చందన అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో గల అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీవారిని చందనంతో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు చిత్రకవి శ్యాము ఆచార్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీవారిని ముత్యాల పందిరిపై కూర్చోబెట్టి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తైక్వాండో పోటీల్లో 8 మందికి బంగారు పతకాలు

తెనాలిఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ తైక్వాండో చాంపియన్ షిప్‌లో ఎనిమిది మందికి బంగారు పతకాలు లభించాయని కోచ్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో 25 మంది పాల్గొన్నారని, 10 మందికి వెండి, నలుగురికి కాంస్య పతకాలు లభించినట్లు చెప్పారు. పోటీలను గత నెల 28, 29 తేదీల్లో తెనాలిలో నిర్వహించినట్లు వివరించారు. పతకాలు సాధించిన వారిని ఆదివారం తైక్వాండో కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో అంగలకుదురు సర్పంచ్ కె.నాగభూషణం, గణేష్ యూత్ కన్వీనర్ వీర వల్లి మురళి, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం కార్యదర్శి జీవీ నారాయణ, ముప్పవరపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అమృత వర్షిణిగా బగళాముఖి

చందోలు(కర్లపాలెం): చందోలు గ్రామంలో కొలువై ఉన్న బగళాముఖి అమ్మవారు ఆదివారం అమృత వర్షిణి అలంకారంలో పూజలందుకున్నారు. అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

పశ్చిమ డెల్టాకు నీటి విడుదల



దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజ్ నుంచి పశ్చిమ డెల్టాకు 2,304 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యాంక్ కెనాల్‌కు 106 క్యూసెక్కులు, తూర్పు కాలువకు 306, పశ్చిమ కాలువకు 126, నిజాంపట్నం కాలువకు 168, కొమ్మూరు కాలువకు 1,271 క్యూసెక్కులు విడుదల చేసినట్లు తెలిపారు.

భాష, సంస్కృతులే కీలకం

- వాటి మేళవింపుతోనే లోక కల్యాణం
- ఉత్తరాఖండ్ ఆది శంకరాచార్య పీఠం ఉత్తరాధికారి
- మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో అనుగ్రహ భాషణం

ధరమ్ బీర్ గోకుల్‌కు భారత మిత్ర పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న గజల్ శ్రీనివాస్, రామచంద్రరాజు

గుంటూరు ఎడ్యుకేషన్: భాష, సంస్కృతుల మేళవింపుతో లోక కల్యాణానికి కృషి చేయాలని ఉత్తరాఖండ్‌లోని జగద్గురు ఆది శంకరాచార్య పీఠం ఉత్తరాధికారి స్వామి ప్రత్యక్ చైతన్య ముకుందానంద గిరి శంకరాచార్య మహారాజ్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో నిర్వహిస్తున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో భాగంగా రెండో రోజైన ఆదివారం సభలో ఆయన దివ్య అతిథిగా పాల్గొన్నారు. జగద్గురు ఆది శంకరాచార్య ధర్మ పరిరక్షణ కోసం దేశమంతా పర్యటించారని అన్నారు. సంస్కృతి, సంప్రదాయం, భాష ఎక్కడైతే మనుగడ సాగిస్తాయో అక్కడ జీవన విధానం వెల్లివిరుస్తుందన్నారు. వసుదైక కుటుంబ భావనతో ప్రజలు కలిసిమెలిసి ఉండాలని చెప్పారు. అప్పుడే లోక కల్యాణం సాధ్యపడుతుందన్నారు. దేశంలో ఎక్కడ పుట్టినా అంతా ఏకమనే భావన రావాలని చెప్పారు. కేరళలోని కాలడిగిలో జన్మించిన జగద్గురు ఆది శంకరాచార్య దేశం మొత్తం ఒక్కటనే భావన తెచ్చేందుకు నాలుగు దిశల్లో నాలుగు పీఠాలను స్థాపించారని అన్నారు. ధర్మ సంరక్షణ కోసం నడుం బిగించి, ముందుకు వెళ్లే వారికి దైవం అండగా ఉంటుందని చెప్పారు. భాషను రక్షించుకోవడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. దేశం ఆధ్యాత్మికంగా విశ్వగురువుగా నిలిచిందని, గోవులను రక్షించుకోవడం మన జీవన విధానంలోనే ఉందన్నారు. తల్లిని దైవంగా భావించుకునే గొప్ప సంస్కృతి, ఋషుల ద్వారా వారసత్వంగా వచ్చిన సంప్రదాయం, గొప్ప పుణ్యనదులు దేశానికి తరగని సంపద అని అన్నారు.

శ్రీకృష్ణదేవరాయ సభ నాటికరూపం

మారిషస్‌లో తెలుగువారు భేష్

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మారిషస్‌లో తెలుగు ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను చాటుతున్నారని చెప్పారు. ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో తెలుగు మాధ్యమంలో బోధన కోసం పోరాటం చేస్తుండగా, మారిషస్‌లో కేజీ నుంచి పీజీ వరకు తెలుగు మాధ్యమంలో బోధన ఉందని చెప్పారు. మాతృభాష పరిరక్షణపై ప్రజలతోపాటు ప్రభుత్వాల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరమ్ బీర్ గోకుల్‌కు భారత మిత్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉగాది ఊసే లేదు

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఆంగ్ల నూతన ఏడాది వేడుకలను జరుపుకొన్నంత ఆనందంగా ఉగాదిని జరుపుకోవడం లేదని అన్నారు. గ్రామాల్లో ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలను ఘనంగా నిర్వహించడంపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలుగులో విద్యాబోధన చేయించాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్రరాజు, తెనాలికి చెందిన శిల్పి రామలింగేశ్వరరావు, మెట్రో ఇండియా చైర్మన్ సీఎల్ రాజమ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వివిధ దేశాల నుంచి వచ్చిన తెలుగు ప్రముఖులు, భాషావేత్తలు, అభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుగ్రహ భాషణం చేస్తున్న స్వామి ముకుందానందగిరి శంకరాచార్య మహారాజ్

సీఎం వస్తే మొక్కల ఖర్చే రూ.లక్షలు!

సీఎం పర్యటన నేపథ్యంలో సత్యసాయి ట్రస్టు వద్ద ఏర్పాటు చేసిన అలంకరణ మొక్కలు

అరండల్‌పేట పాత కమిషనర్ బంగ్లా వద్ద లారీలో తీసుకొచ్చిన మొక్కలు

నెహ్రూ నగర్: గుంటూరు నగరానికి సీఎం చంద్రబాబు నాయుడు వస్తున్నారంటే చాలు.. నగర పాలక సంస్థ రూ.లక్షలు ఖర్చు చేసి మొక్కలు తీసుకురావడం పరిపాటిగా మారింది. గత సంవత్సరం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి గుంటూరు వచ్చిన సీఎంకు గుంటూరులో పచ్చదనం కనిపించేలా రోడ్లమీద, డివైడర్ల మీద ప్రత్యేకంగా రూ.లక్షలు ఖర్చు చేసి మొక్కలు పెట్టారు. వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తెచ్చిన కొద్ది రోజులకే ఎండిపోయిన విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగింది. దీనికి సంబంధించిన బిల్లు సుమారు రూ. 30 లక్షలు ప్రాసెస్ చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. ప్రస్తుతం గుంటూరు నగర పరిధిలో ఉన్న శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. దీంతో మళ్లీ పలు రోడ్లు మెరిసిపోతున్నాయి. రోడ్డుకు రెండు పక్కల మొక్కలు కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశారు. అరండల్‌పేటలోని పాత కమిషనర్ బంగ్లాలో లారీల్లో మొక్కలు దింపడంపై ప్రజలు విస్తుపోతున్నారు. మొక్కలు తీసుకురావడంపై ఉన్న శ్రద్ధ వాటిని పరిరక్షించడంపై కూడా చూపాలని నగరవాసులు కోరుతున్నారు.

అవినీతి మరక లేని వ్యక్తి అటల్‌జీ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాధవ్, ప్రజాప్రతినిధులు

గుంటూరు మెడికల్: సమైక్య వాదంతో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి రాజకీయాలు చేశారని, ఆయన అవినీతి మరక లేని వ్యక్తి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. గుంటూరు లక్ష్మీపురం కూడలిలో ఏర్పాటు చేసిన వాజపేయి విగ్రహావిష్కరణ ఆదివారం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ సర్కిల్‌ను వాజ్‌పేయ్ సర్కిల్‌గా నామకరణం చేస్తున్నామని చెప్పారు. విభిన్న సిద్ధాంతాలున్న పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారని వెల్లడించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పేయి దేశం గర్వించే మహోన్నత నాయకుడని కొనియాడారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం మంచి పరిణామన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ,అటల్ మోదీ సుపరిపాలన యాత్ర రాష్ట్ర కన్వీనర్ నాగోతు రమేష్ నాయుడు, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

- అరకు నుంచి తీసుకొచ్చి అమ్మకాలు
- 4.95 కిలోల గంజాయి స్వాధీనం
- 150 గ్రాముల ప్యాకెట్లతో విక్రయాలు
- క్రయ, విక్రయాలు చేసిన 14 మంది నిందితులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్ జిందాల్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: గంజాయి క్రయ విక్రయాలకు సంబంధించి 14 మందిని అరెస్ట్ చేసి, 4.95 కిలోల గంజాయిని పెదకాకాని పోలీసులు సీజ్ చేశారు. గుంటూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని హాల్‌లో ఆదివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో ఆదివారం పెదకాకాని గ్రామ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ సమీపంలోని పాత రేకుల షెడ్‌లో తనిఖీలు నిర్వహించారు. షెడ్‌లో ఉన్న నలుగురు ఉడాయించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నలుగురిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. గంజాయి క్రయ విక్రయాలతోపాటు తాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ మేరకు మంగళగిరి పెదవడ్లపూడి రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉంటున్న ముత్యాల రమణారావు అలియాస్ రాకీ, ప్రస్తుతం పెదకాకాని ఎన్టీఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రకాశం జిల్లా పుల్లలచెరువు వాసి నూనె యోహాన్, పెదకాకాని తక్కెళ్లపాడు గ్రామ ఎస్టీకాలనీ వాసి పేరం ఓంకార్, నంబూరు గ్రామం విజయభాస్కర్‌నగర్ ఆర్‌సీఎం చర్చి సమీపంలో ఉంటున్న వేమూరి షారోన్ అలియాస్ రాకేష్‌తోపాటు మంగళగిరి రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉండే షేక్ సిద్ధయ్య అలియాస్ సిద్ధు, నంబూరు అలీరఫత్ కాలనీ వాసి మొక్కాల సుధాకర్ అలియాస్ జాన్సన్, తక్కెళ్లపాడు ఎస్టీ కాలనీకి చెందిన కాట్రగుంట సువర్ణరాజు, పేరం గోపీ, పెదకాకాని పాతూరు వాసి షేక్ సమీర్, నంబూరు గ్రామం విజయభాస్కర్ నగర్ వాసి కొలకలూరి రాకేష్, కేసాని వెంకటేశ్వరరావు అలియాస్ వెంకి, నంబూరు నాగేశ్వరరావు అలియాస్ అబ్బు, కుంబ సాయికిరణ్, శృంగారపాటి విశాల్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వారి నుంచి 4.95 కిలోల గంజాయి సీజ్ చేశారని చెప్పారు.

కూలీ పనులకు వెళ్తూ..

30 ఏళ్ల ముత్యాల రమణారావు అలియాస్ రాకీ పూల మార్కెట్‌లో కూలీ పనులకు వెళ్లేవాడని ఎస్పీ తెలిపారు. అతనే అరకు నుంచి గంజాయి తీసుకొచ్చి, పెదకాకానిలో ఉండే నూనె యోహాన్, పేరం ఓంకార్, వేమూరి షారోన్‌లకు సరఫరా చేసేవాడని అన్నారు. రాకీపై పెదకాకాని, తాడేపల్లి పీఎస్‌లో నాలుగు గంజాయి కేసులు, మంగళగిరి రూరల్ పీఎస్‌లో డెకాయిటీ కేసు, సూర్యారావుపేట పీఎస్‌లో చోరీ కేసు ఉందన్నారు. రాకీ వద్ద కొనుగోలు చేశాక యోహాన్ చిన్న ప్యాకెట్లలో గంజాయి పెట్టి విక్రయించేవాడని అన్నారు. అతనిపై అరండల్‌పేట పీఎస్‌లో కొట్లాట కేసు ఉందన్నారు. 23 ఏళ్ల ఓంకార్‌పై నగరంపాలెం పీఎస్‌లో గొలుసు చోరీ, కొట్లాట కేసులు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్ వేమూరి షారోన్ అలియాస్ రాకేష్ గంజాయి విక్రయాల్లో సహకరించేవాడని, అతనిపై కూడా పెదకాకాని పీఎస్‌లో ఒక గంజాయి కేసు ఉందన్నారు. సుమారు 150 గ్రాముల గంజాయి ప్యాకెట్లను విక్రయించే వారని అన్నారు. ఈ కేసుని ఛేదించిన పెదకాకాని పీఎస్ సీఐ టీపీ.నారాయణస్వామి, ఎస్‌ఐలు షేక్ ఎండీ.మీరాజ్, డి.రామకృష్ణ, హెచ్‌సీలు ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ సుబ్బారావు, కానిస్టేబుళ్లు ఎండీ ఇర్ఫాన్, వి.సుధాకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందించారు. సమావేశంలో డీఎస్పీలు మురళీకృష్ణ (ఉత్తర సబ్ డివిజన్), జి.శ్రీనివాసులు (ఎస్‌బీ), సీఐ అలహరి శ్రీనివాస్ (ఎస్‌బీ) తదితరులు పాల్గొన్నారు.

రోగాలూ ఎంతో ఫాస్ట్

- నాణ్యతలేని ఫాస్ట్‌ఫుడ్‌తో అనారోగ్యం
- చిన్న వయస్సులోనే గ్యాస్ట్రబుల్ సమస్యలు
- జంక్ ఫుడ్‌తో పెరుగుతున్న వ్యాధులు
- కనీసం పట్టించుకోని అధికారులు

నేడు ఎంతో మంది బయటి ఆహారం ఎక్కువగా తింటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు సైతం ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడి రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. సకాలంలో వ్యాధులను గుర్తించి చికిత్స అందించని పక్షంలో తీవ్రంగా అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కన్నవారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

గుంటూరు మెడికల్: పిల్లలకు చిరుతిళ్లపై ఉన్న ఇష్టం మాటల్లో చెప్పలేనిది. స్కూల్‌కు వెళ్లాలంటే ఏదో ఒకటి కొనిస్తే తప్ప వెళ్లబోమని మారాం చేస్తారు. ఇంటర్‌వెల్ సమయంలో తప్పనిసరిగా చిరుతిళ్లు కొనుక్కునేందుకు డబ్బులు ఇవ్వాల్సిందే. కంప్యూటర్ కాలంలో పిల్లల చిరుతిళ్లు సైతం మారిపోయాయి. ఒకప్పుడు చాక్లెట్, బిస్కెట్, వేరుశనగ ఉండలు, జీడీలు, పుల్ల ఐస్‌తోపాటుగా జామ, రేగిపండు లాంటి సీజనల్ పండ్లు పిల్లలు తినేవారు. పాఠశాలల వద్ద పిల్లల తినుబండారాలు అమ్మే దుకాణాల్లో సైతం ఇవే ఉండేవి. నేడు పరిస్థితి మారిపోయింది. రంగుల రంగుల ప్యాకెట్స్‌లో జంక్‌ఫుడ్‌ను దండలుగా వేలాడదీసి పిల్లలను ఆకర్షించేలా షాపుల వద్ద పెడుతున్నారు. రంగుల ప్యాకెట్లతో విషతుల్యమైన ఆహారం ఉంటుందని, వాటిని తింటే రోగాలు వస్తాయని తెలియక చిన్నారులు ఆరగిస్తున్నారు. వ్యాధుల బారిన పడుతున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల తిండి విషయంలో శ్రద్ధ చూపించని పక్షంలో తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో వెయ్యికిపైగా షాపులు...

జిల్లాలో చిరుతిళ్ల విక్రయాలు చేసే దుకాణాలు వెయ్యికిపైగా ఉన్నాయి. తయారీ దుకాణాలు వంద వరకు ఉన్నాయి. కేవలం ఒక్క గుంటూరు నగరంలోనే 40 హోల్‌సేల్ షాపులు ఉండగా, రీటైల్‌గా 100 షాపుల వరకు ఉన్నాయి. వీటిల్లో ఫుడ్‌సేఫ్టీ కంట్రోల్ అధికారుల వద్ద అనుమతులు తీసుకుని నిబంధనల ప్రకారం విక్రయాలు చేసేవారి సంఖ్య వందకు మించి లేవు. కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాసిరకం బియ్యం, గోధుమ, మైదా, శనగపిండి, పామాయిల్‌తో ఇళ్లలోనే చిరుతిళ్లు తయారు చేస్తూ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఇలాంటి ఆహారం తినడం వలన పిల్లలు చిన్న వయస్సులోనే గ్యాస్ సంబంధిత సమస్యలతో వైద్యులను సంప్రదిస్తున్నారు.



జీర్ణవ్యవస్థను సూచించి చిత్రం

వ్యాధులకు కారణాలు

పిల్లలు ఎక్కువగా పిజ్జా, బర్గర్లు, నూడిల్స్, కుర్కురేలు, ఫాస్ట్‌ఫుడ్ వంటివి తినడం వల్లల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోయి వ్యాధుల బారిన పడుతున్నారు. పాఠశాలల్లో, ఇళ్ల వద్ద వారికి వ్యాయామం లేకపోవడం, ర్యాంకుల కోసం పాఠశాలలు కూడా పిల్లలపై విపరీతమైన ఒత్తిడి చేయడం, పరీక్షలంటే పిల్లల్లో తీవ్ర ఆందోళన ఉండటం వల్ల గ్యాస్ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. 5–17 ఏళ్ల వారు ఎక్కువగా వ్యాధుల బారిన పడుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ వలన వ్యాధుల బారిన పడిన వారిలో తేన్పులు ఎక్కువ రావడం, అల్సర్లు ఏర్పడడం, లూజు మోషన్స్, రక్తపు విరోచనాలు వంటి లక్షణాలు ఉంటున్నాయి.

బాధితుల వివరాలు ఇవీ..

గుంటూరు జీజీహెచ్‌లో 2022లో 744 మంది, 2023లో 900, 2024లో 1204 మంది, 2025లో 1604 మంది 5–17 ఏళ్లలోపు వారు ఫాస్ట్‌ఫుడ్ తిని వివిధ అనారోగ్య సమస్యలతో గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య విభాగంలో చికిత్స పొందారు.

జంక్‌ఫుడ్‌తో రోగాలు



జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్ వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఎక్కువగా జీర్ణకోశ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎక్కువ సార్లు కాచిన వంటనూనెతో పిల్లల చిరుతిళ్లు తయారు చేయటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తున్నాయి. బాల్యంలోనే స్థూలకాయం బారిన పడుతున్నారు. ఒక్కసారి తింటే వారానికి సరిపడా ఉప్పు పిల్లల శరీరంలోకి వెళ్లిపోతోంది. చిన్నవయస్సులోనే బీపీ, షుగర్‌లకు కూడా ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లు కారణం. రక్తహీనత, పోషకాహారలోపం వంటివి ఏర్పడతాయి.

– డాక్టర్ షేక్ నాగూర్‌బాషా, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, గుంటూరు

పీఏసీఎస్ నిధుల దుర్వినియోగంలో ముగ్గురు అరెస్టు

నగరంపాలెం: మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నిధుల దుర్వినియోగంలో మరో ముగ్గురు ఉద్యోగులను ఆదివారం గుంటూరు సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నిధుల దుర్వినియోగంపై చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి గతేడాది నవంబర్ 28న మంగళగిరి పట్టణ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళగిరి పట్టణ పీఎస్‌లో నమోదైన కేసును గుంటూరు సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదనరావు దర్యాప్తు చేపట్టారు. నిధుల దుర్వినియోగం వ్యవహారంలో చిర్రావూరి శ్రీనివాస్, తమ్మ ఉమాశంకర్ రెడ్డి, మొగళ్ల నాగవెంకటసాయి దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేసి, కోర్టు ముందు హాజరుపరిచారు. న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు రిమాండ్ విధించారు. ఈ వ్యవహారంలో ఈ ముగ్గురు ఉద్యోగులు ఒక పథకం ప్రకారం పీఏసీఎస్ నిధులు రూ.1,16,65,283 దుర్వినియోగం చేశారని చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఆ రోడ్డు.. రెండు జిల్లాలది..!

బల్లికురవ: సిమెంట్ రోడ్డు రెండు జిల్లాలకు హద్దుగా మారింది. ఈ రోడ్డు ఉత్తరం వైపు ప్రకాశం జిల్లా.. దక్షిణం వైపు బాపట్ల జిల్లాలోకి చేరడంతో అయోమయం నెలకొంది. బల్లికురవ నుంచి నక్క బొక్కలపాడు– కొణిదన– రాజుపాలెం మీదుగా ఎన్‌హెచ్ 16ను కలిపే లింకు రోడ్డు ఉంది. బల్లికురవ మండలంలోని కె.రాజుపాలెం రోడ్డు ఉత్తర భాగంలో.. మార్టూరు మండలంలో ఉన్న రాజుపాలెం దక్షిణ భాగంలోకి చేరింది. కె.రాజుపాలెంలో 920 మంది ఓటర్లు, రాజుపాలెంలో 2,400 మంది ఓటర్లున్నారు. మొన్నటి వరకు రెండు మండలాలు బాపట్ల జిల్లా పరిధిలోనే ఉన్నాయి. అంటే మార్టూరు మండలంలోని రాజుపాలెం పర్చూరు నియోజకవర్గంలో.. బల్లికురవ మండలంలోని కె.రాజుపాలెం అద్దంకి నియోజకవర్గంలో చేరి ఉన్నాయి. ఇటీవల జిల్లాల పెంపు సర్దుబాటులో భాగంగా బల్లికురవ మండలంలోని కె.రాజుపాలెం ప్రకాశం జిల్లాలోకి.. రెవెన్యూ డివిజన్ అద్దంకిలో చేరింది. మార్టూరు మండలంలోని రాజుపాలెం బాపట్ల జిల్లాలోకి.. రెవెన్యూ డివిజన్ చీరాల్లోకి వెళ్లింది. అయితే కె.రాజుపాలెం వాసులకు పొలాలన్నీ మార్టూరు మండల పరిధిలోకి చేరడంతో.. రెవెన్యూ పనులకు చీరాల వెళ్లక తప్పదని రైతులు చెబుతున్నారు. అధికారులు తికమక పడుతున్నారు. కాగా కె.రాజుపాలెంలో టీ దుకాణాలు కూడా లేకపోవడంతో రోడ్డు దాటి పక్క జిల్లా అయిన బాపట్లకు వెళ్లాల్సి రావడం కొసమెరుపు.

రాజుపాలెం- కె. రాజుపాలెం గ్రామాలకు హద్దుగా ఉన్న సీసీ రోడ్డు

క్లుప్తంగా

ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నెహ్రూనగర్: ఆంధ్రప్రదేశ్‌లో ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణు వర్ధన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సంపత్‌నగర్‌లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజధానిలో ముదిరాజ్ కమ్యూనిటీ భవన్ కోసం ఐదెకరాల స్థలం ఇవ్వాలని కోరారు. బీసీ డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలన్నారు. జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి బొమ్మన సుబ్బారాయుడు, గౌరవ అధ్యక్షుడు జయరాం, జిల్లా అధ్యక్షుడు గొడుగు శంకర్, రాజు, సాంబశివరావు, రాంబాబు, శేఖర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రీస్తు సాక్షాత్కార మహోత్సవం

ఫిరంగిపురం: మండలకేంద్రంలోని బాల ఏసు కథెడ్రల్ దేవాలయంలో ఆదివారం శ్రీసభలో క్రీస్తు సాక్షాత్కార (ముగ్గురు రాజుల పండుగ) మహోత్సవం నిర్వహించారు. దివ్యపూజాబలి నిర్వహించారు. బాల ఏసు కథెడ్రల్ దేవాలయ విచారణ గురువులు మాలపాటి ఫాతిమా మర్రెడ్డి వాక్యోపదేశం చేశారు. దేవుని కుమారుడు మానవుడిగా జన్మించాడని చెప్పారు. ఆదినుంచి భగవంతుడు తన పవిత్రగంథం ద్వారా తన కుమారుడు భూమిపై లోక రక్షకుడిగా జన్మిస్తాడని తెలిపారన్నారు. పరలోక రాజ్యం యూదులకే కాదని ప్రతి ఒక్కరికి ఉందని.. అందుచేతనే దీనిని ముగ్గురు రాజుల పండుగగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భగవంతుడు భూమిపై ప్రతి ఒక్కరిని రక్షించేందుకు జన్మించాడన్నారు. సత్యం తెలియజేసేందుకు గాను మానవుడిగా క్రీస్తు జన్మించి దానిని ప్రతి ఒక్కరికీ తెలియజేసినట్లు చెప్పారు. అనంతరం దివ్యపూజాబలి నిర్వహించారు. సహాయ విచారణ గురువులు సాగర్, మఠకన్యా స్త్రీలు, సోడాలిటీ సభ్యులు, ప్యారిష్ కౌన్సిల్, గుడిపెద్దలు, కథోలిక క్రైస్తవులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరుద్యోగి మృతి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారి, కుంచనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. జరిగిన సంఘటనపై తాడేపల్లి పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం... దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామానికి చెందిన కామినేని భవానీశంకర్ (33) కుటుంబ జీవనోపాధి కోసం విజయవాడలోని ఓ వస్త్రదుకాణంలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి స్టాక్ రావడంతో వాటిని చూసుకొని 12 గంటల తరువాత ఇంటికి వెళుతుండగా 16వ నెంబర్ జాతీయ రహదారిపై వెనుక నుంచి వస్తున్న కారు భవానీశంకర్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో భవానీ శంకర్‌కు తీవ్ర గాయాలుకాగా, కారులో వైద్య నిమిత్తం దగ్గరలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలో అతను మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ఖాజావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. తాడేపల్లి పోలీసులు అక్కడి నుండి తీసుకువచ్చి విచారణ చేపట్టారు.

రంగవల్లులు సాంస్కృతిక ప్రతీకలు

సంపత్‌నగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలను సన్మానించిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

- సంబరంగా ముగ్గుల పోటీలు
- ప్రారంభించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

శ్యామలానగర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన రంగవల్లుల పోటీలకు విశేష ఆదరణ లభించింది. ఆయా చోట్ల జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ నెల 4వ తేదీ నుంచి 7వరకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో నాలుగైదు డివిజన్‌లు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించనున్నారు. ఈక్రమంలో ఒక క్లస్టర్ పరిధిలోని 18, 19, 20, 22 డివిజన్‌లకు సంబంధించి వైఎస్సార్ సీపీ నేతలు గేదెల రమేష్, కలపాల సత్యం, పల్లపు మహేష్, వెంకటేష్, పల్లపు దుర్గామహేష్, ఖాజామొహిద్దీన్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేటలోని శ్రీ రామనామక్షేత్రంలో ఆదివారం జరిగిన ముగ్గుల పోటీల్లో అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. పోటీల్లో 78 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు.

■ మరో క్లస్టర్ పరిధిలోని 28, 29, 30, 31డివిజన్‌లకు సంబంధించి కార్పొరేటర్‌లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తోట వెంకటేష్ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీలోని మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపం జరిగిన ముగ్గుల పోటీలను అంబటి రాంబాబు పర్యవేక్షించారు. మొత్తం 127 మంది మహిళలు హాజరై ముగ్గులు వేశారు.

పోటీల్లో ముగ్గు వేస్తున్న యువతి

■ బ్రాడీపేటలోని ఒక క్లస్టర్ పరిధిలో జరిగిన 32, 33,34, 37, 52 డివిజన్ పరిధిలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, గోపి వాసు, బూసి రాజలత, పార్టీ నేతలు వెంకాయమ్మ, రెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ప్రారంభించారు. 56 మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. వారికి స్థానికంగా నేతలు ఏర్పాటు చేసుకున్న బహుమతులు అందజేశారు.

■ చుట్టుగుంట వికలాంగుల కాలనీలో 21, 23, 24, 25 కార్పొరేటర్ కాండ్రుకుంట గురవయ్య, పార్టీ నేతలు యాపర్తి కోటి, యూనస్ పాషా, బాలిరెడ్డి, కాశిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు 116 మంది హాజరయ్యారు. అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. నాలుగు క్లస్టర్‌ల పరిధిలోని 17 డివిజన్‌ల ప్రజలకు జరిగిన ముగ్గుల పోటీలకు మొత్తం 377 మంది హాజరైయ్యారు.

గ్రామీణ సంప్రదాయాలకు ఊపిరి

ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో అంబటి రాంబాబు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయటంతో పాటు, ముగ్గుల పోటీల ద్వారా గ్రామీణ సంప్రదాయాలకు ఊపిరి పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించే ఈ పోటీల్లో ప్రతి గీత వెనుక ఓ కథ, ప్రతి రంగు వెనుక ఓ విశ్వాసం దాగి ఉంటుందన్నారు. మహిళలు తమ సృజనాత్మకతను, సహనాన్ని, సంప్రదాయాలపై ఉన్న అభిమానాన్ని ఈ పోటీల్లో ప్రతిబింబిస్తారన్నారు. అమ్మమ్మల దగ్గర నేర్చుకున్న నమూనాలు, తల్లుల చేతిలో మెరుగుపడిన శైలులు, నేటి తరం ఆలోచనలతో కొత్త రూపు దాల్చి ముగ్గులుగా రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు.

సామాజిక ఐక్యతకు ప్రతీకలు

ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు మహిళలకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా మాత్రమే కాక, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఒకే ముంగిట్లో కలిసిన రంగులు, ఒకే ఆకాశం కింద పోటీపడే మనసులు మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ముగ్గుల పోటీలు అంటే రంగుల పండుగే కాదని, మన మూలాలను గుర్తు చేసే సాంస్కృతిక సంబరమేనని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా తెలుగుదనం ఉట్టి పడుతుందని, భవిష్యత్తు తరాలకు మన సాంప్రదాయాలను చాటి చెప్పగలమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నగర, జిల్లా కమిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన పురుషుల బ్యాడ్మింటన్ పోటీలు

బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో జరుగుతున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్ 2026 పోటీలు ఆదివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ అసోసియేషన ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ రెండవ రోజు పోటీలలో రెండు, మూడు రౌండ్లు పూర్తయ్యాయని, రెండవ రౌండ్‌లో మొత్తం 64 జట్లు పోటీ పడ్డాయని, వాటిలో 30 జట్లు గెలుపొందాయని పేర్కొన్నారు. రెండవ రౌండ్‌లో గెలుపొందిన 30 జట్లు ఆదివారం మధ్యాహ్నం మూడవ రౌండ్‌లో తలపడ్డాయని, 3వ రౌండ్‌లో ఆంధ్రాకు చెందిన జెఎన్‌టీయూ కాకినాడ జట్టు కర్ణాటకకు చెందిన గార్డెన్ సిటీ యూనివర్సిటీపై విజయం సాధించిందని వివరించారు. సోమవారం సెమీ ఫైనల్ అనంతరం మంగళవారం ఫైనల్ పోటీలు జరుగుతాయని హరికిషోర్ పేర్కొన్నారు.

ఏపీఆర్ఎస్ఏ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఏపీఆర్ఎస్ఏ నూతన కార్యవర్గం

గుంటూరు వెస్ట్: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా పీఏ కిరణ్ కుమార్ మరోసారి ఎన్నికయ్యారు. కిరణ్ కుమార్ ప్యానెల్‌కు వ్యతిరేకంగా ఎవరూ పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం గెలుపొందిన ప్యానెల్ 2029 వరకు పని చేస్తుందని తెలిపారు. ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కోటంరాజు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎండీ గౌస్, వి.సర్వేశ్వర రెడ్డి, ఎస్.హీనా ప్రియ, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకట రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.భాస్కర రావు (డిప్యూటీ తహసీల్దార్), స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఎస్‌కే దరియా వలి, జాయింట్ సెక్రటరీలుగా డి.దివ్య దుర్గాదేవి (డిప్యూటీ తహసీల్దార్), కె.రాజీవ్ కుమార్, జె.రవికుమార్, ట్రెజరర్‌గా కె.గోపి ఎన్నికయ్యారు.

నేడు పోలీస్ గ్రీవెన్స్ తాత్కాలిక రద్దు

నగరంపాలెం: ఈనెల ఐదో తేదిన గుంటూరు నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో నిర్వహించనున్న పీజీఆర్ఎస్ (గ్రీవెన్స్) అనివార్య కారణాలతో తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆదివారం జిల్లా పోలీస్ కార్యాయలం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని అన్నారు.

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు విశేష స్పందన



మాట్లాడుతున్న మా-ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా

తెనాలిటౌన్: ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి విశేషస్పందన లభించిందని మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్‌రాజా చెప్పారు. ఈనెల 11న నిర్వహించనున్న ఈ పోటీల వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మా-ఏపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్‌రాజా వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలనే భావనతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు మొత్తం 203 ఎంట్రీలు వచ్చాయని తెలిపారు. ఆయా షార్ట్ ఫిలింస్ జ్యూరీ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. పోటీలకు ఎంట్రీలు పంపిన ఔత్సాహికులు అందరికీ జనవరి 11న తెనాలిలో జరిగే షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ సంబరాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కో- కన్వీనర్, సినీదర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ కోరారు. సమావేశంలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే, నటుడు మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధురాలిపై విచక్షణారహితంగా దాడి

- గేదెలు కాసుకునేందుకు వెళ్లగా కర్రతో దాడి.. మెడలోని బంగారు గొలుసు అపహరణ
- సాయంత్రం వరకు ముళ్ల కంపల్లోనే కదల్లేని స్థితిలో బాధితురాలు
- గుర్తించి, ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

ముళ్ల కంపలో పడిఉన్న వృద్ధురాలు

తాడికొండ: రాజధాని ప్రాంతం తుళ్లూరు మండలం వడ్డమానులో దారుణం చోటు చేసుకుంది. గ్రామ శివారులో వృద్ధురాలిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన ఘటన శనివారం జరిగింది. గేదెలు కాసుకునేందుకు వెళ్లగా కర్రతో విచక్షణా రహితంగా దాడిచేసిన గుర్తు తెలియని వ్యక్తి పరారీ కాగా రక్తపు మడుగులో స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలిని ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. వివరాల ప్రకారం.. వడ్డమాను గ్రామానికి చెందిన మేళం కోటేశ్వరమ్మ గేదెలు కాసుకునేందుకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తి కర్రతో విచక్షణరహితంగా దాడి చేయడంతో స్పృహ కోల్పోయింది. దీంతో దుండగుడు ఆమె మెడలో ఉన్న బంగారు మంగళ సూత్రం లాక్కెళ్లాడు. గేదెలు కాసేందుకు వెళ్లిన ఆమె సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో వెతికేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలిని గుర్తించి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందించి ఇంటికి తీసుకొచ్చిన అనంతరం తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఘటనపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వృద్ధురాలికి తలకు 30 కుట్లు పడ్డాయని, ఘటన అనంతరం ఆమె మానసిక స్థితి సైతం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

కౌండిన్య ఎడ్యుకేషన్ సేవలు ప్రశంసనీయం

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- రెండు తెలుగు రాష్ట్రాల్లో 459 మంది పేద విద్యార్థులకు రూ. 19 లక్షలు ఉపకార వేతన ప్రదానం
- ఘనంగా 20వ ఉపకార వేతన ప్రదానోత్సవం

విద్యార్థులతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ, ఫౌండర్ ఈవీ నారాయణ

పెదకాకాని: ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు పోటీ పరీక్షలకు తీర్చిదిద్దుతున్న కౌండిన్య అకాడమీ సేవలు ప్రశంసనీయమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్‌శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెదకాకాని మండలం వెనిగండ్ల కౌండిన్యపురంలో ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యనభ్యసిస్తున్న 459 మంది విద్యార్థులకు 20వ ఉపకార వేతన(ఉత్తమ పురస్కారాలు) ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఫౌండర్, గౌడ జన సేవా సమితి చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అధ్యక్షత వహించారు. పెమ్మసాని మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు రూపుమాపడం విద్య ద్వారానే సాధ్యమని భావించి సేవా దృక్పథంతో పనిచేస్తున్న ట్రస్టు నిర్వాహకులను కొనియాడారు. మతాలకు, కులాలకు, ప్రాంతాలకతీతంగా పనిచేస్తున్న ట్రస్టుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్‌లో చదివిన విద్యార్థితో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పోటీ పడలేకపోతున్నాడన్నారు. చదువులో ప్రతిభ కనపరుస్తున్న పేద విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనాలు ఇవ్వడం, అలానే నిరుద్యోగులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దుతున్న కౌండిన్య అకాడమీ సేవలను కొనియాడారు. ఎడ్యుకేషనల్ ట్రస్టు ఫౌండర్, గౌడ జన సేవా సమితి చైర్మన్ డాక్టర్ ఈవి నారాయణ ట్రస్టు స్థాపన, ఉపకార వేతనాల పంపిణీ, నిరుద్యోగులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దుతున్న తీరును వివరించారు. ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌లు ట్రస్టు సేవలను కొనియాడారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సెక్రటరీ అద్దంకి శ్రీధర్ బాబు, సిక్కిం విశ్రాంత డీజీపీ అత్తిలి సుధాకర్‌లు హాజరు కాగా ప్రత్యేక అతిథిగా కళారత్న అవార్డు గ్రహీత బొర్రా గోవర్ధన్‌లు హాజరయ్యారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 459 మంది విద్యార్థులకు రూ.19 లక్షలు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పామర్తి సాంబశివరావు, వాకా రాంగోపాల్‌గౌడ్, బొబ్బిళ్ల వెంకటేశ్వరరావు, కారంకి లక్ష్మీనారాయణ, బెల్లంకొండ సదాశివరావు, డాక్టర్ సేవాకుమార్, జల్లెడ శ్రీనివాసరావు, వీరంకి రంగారావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, పీతా సుబ్బరామయ్య, డాక్టర్ కృష్ణ, పలువురు విరాళ దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీజీఓ జిల్లా అధ్యక్షుడిగా ఘంటసాల

ప్రమాణ స్వీకారం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, ఇతర సభ్యులు

మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(ఏపీఎన్‌జీజీఓ) గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఘంటసాల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గుంటూరులోని ఏపీఎన్‌జీజీఓ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో సహా మొత్తం 17 పోస్టులకు గాను కేవలం 17 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి, ఎన్‌జీజీఓ సంఘ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు తెలిపారు. ఎన్నికలకు సహాయ అధికారిగా ఆనందనాథ్, పరిశీలకులుగా వి. సుబ్బారెడ్డిలు వ్యవహరించారు. మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికై ఘంటసాల రికార్డు సృష్టించారు. ఘంటసాల శ్రీనివాసరావు, ఆరాధ్య శ్యామసుందర్‌ల నాయకత్వంలో నామినేషన్లు సమర్పించిన అనంతరం భారీ సంఖ్యలో ఉద్యోగులతో ర్యాలీ జరిగింది. ఎన్నికల ఫలితాలు ప్రకటించగానే ఎన్నికైన అభ్యర్థులతో ఎన్నికల అధికారి కె.జగదీశ్వర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 'రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డి.వి.రమణల నాయకత్వంలో ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికలు విజయవంతంగా జరిపించిన ఎన్నికల అధికారులు కె.జగదీశ్వరరావు, ఆనందనాథ్, వి.సుబ్బారెడ్డిలను సంఘం తరపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్ ఘనంగా సన్మానించారు. సంఘం నేతలు సూరి, సిహెచ్ కళ్యాణ్ కుమార్, రమేష్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సేవా నాయక్, పాపారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

నూతన కార్యవర్గం వివరాలు...

జిల్లా అధ్యక్షుడిగా ఘంటసాల శ్రీనివాసరావు, సహాధ్యక్షుడిగా సిహెచ్ రాంబాబు, ఉపాధ్యక్షులుగా డి.డి నాయక్, కె.వి.వి కిషోర్, జి.సి.హెచ్ కోటేశ్వరరావు, డి.దుర్గారావు, సి.హెచ్ అనిల్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వి.శ్రీవాణి, జిల్లా కార్యదర్శిగా ఎ.శ్యామసుందర్ శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కే.ఎన్.సుకుమార్, సంయుక్త కార్యదర్శులుగా సయ్యద్ జానీబాషా, కె.విజయ బాబు, డి. శ్రీనివాస్, కె.నరసింహారావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం.విజయలక్ష్మి, కోశాధికారిగా ఎల్.శ్రీధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■6 నెలల్లో any డిగ్రీ, PG, డిప్లొమా, B.tech, BAMS, BHMS, D. ఫార్మసీ, B. ఫార్మసీ, LLB, U.G.C యూనివర్సిటీస్ నుండి పూర్తిచేయండి. ✆ 99895 30727

SERVICES

BUSINESS OFFER

■వ్యాపార భాగస్వాములు కావలెను, తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85959 24917.

GOLD FINANCE

■Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nr Dt. 9150011538, 9750497504

■బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 8333833368

WANTED

■గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9100069089

■Montessori School, Gnt. Wanted Qualified Primary Teachers, P.E.T, Receptionist మరియు వాచ్ మాన్ ఫ్యామిలీ కావలెను. 8121400100

■శ్రీ శాంతి హోమ్‌కేర్ తెనాలి, గుంటూరు, రేపల్లె, నందు పనిచేయుటకు ఆయాలు కేర్ టేకర్స్, నర్సులు(M/F) కావలెను. 7995123705, 7893145549

■ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ, వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ప్రముఖబ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSOక్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F): 9032590579

■Wanted B or D Pharmacy Candidates to work in a pharmacy Guntur City, pci registration mandatory. 6300975241

■యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అకౌంటెంట్ 2 సం॥ అనుభవం కలిగి హిందీ మాట్లాడే (స్త్రీ) కావలెను, జీతం 25,000/-, టైమింగ్ 9.30 AM to 8 PM, అడ్రస్ : అరండల్‌పేట 3/3, గుంటూరు-02. సంప్ర॥ 77028 34555

■గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10,000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9100024059

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18K-20K.Ph: 9640400073, 9160900024

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు

7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటి విశ్వసనీయతను పరిశీలించి పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే రీతి క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఏపీ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 23.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 23.01.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 23.01.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 23.01.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయుడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ లిఖిత్ సాయి కృష్ణ ఏజెన్సీస్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ మండల సంజీవ రెడ్డి, తండ్రి: మోహన రెడ్డి మరియు హామీదారు: శ్రీమతి మండలం సునీత, భర్త: మండల సంజీవ రెడ్డి తేది 31.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 5,43,78,322/- + వడ్డీ + ఇతర ఖర్చులు.	ఆస్తి నెం.1: (భౌతిక స్వాధీనం ఇంకా తీసుకోవలసి ఉంది) : గుంటూరు జిల్లా, కొల్లిపార తాలూకా, మున్నంగి గ్రామం, ప్రైమ్ రెసిడెన్షియల్ లొకాలిటీ, డి నెం.365/2, 365/3, 366, డోర్ నెం.1-105, డాక్యుమెంట్ నెం.1238/2011 తేది 27.10.2011 ప్రకారం శ్రీమతి మండల సునీత, భర్త: మండల సంజీవ రెడ్డి పేరున గల 2045 చ॥గు॥ల విస్తీర్ణం భూమి (ప్రహరీ గోడతో విస్తీర్ణం 1665 చ॥గు॥), అందులోని గ్రౌండ్ & ఎసిసి షీట్ రూఫ్ బిల్డింగ్ అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో; హద్దులు డీడ్ ప్రకారం	రూ. 60,00,000/-	రూ. 6,00,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 19.01.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 02.01.2026, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

క్లుప్తంగా

రోడ్డుపై వృథాగా తాగునీరు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని గణేష్ కళామందిర్ వద్ద సీసీ రోడ్డు కింద తాగునీటి పైపులైన్ పగిలిపోయింది. దీంతో గత నాలుగు రోజుల నుంచి తాగునీరు వృథాగా డ్రైనేజీలోకి కలుస్తోంది. ప్రతిరోజు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది అటు వైపుగా తిరుగుతున్నా పైపులైన్ లీకేజీ మరమ్మతులు నిర్వహించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తాగునీరు వృథా కాకుండా మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

తాడేపల్లి రూరల్: మార్చి 5వ తేదీన నిర్వహించనున్న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పిలుపునిచ్చారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల అంబేడ్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జలీల్ మాట్లాడుతూ.. కేంద్రం నుంచి చంద్రబాబు ప్రభుత్వం వేల లక్షల రూపాయలను అమరావతి పేరుతో తీసుకువచ్చారని, కానీ ఇంతవరకు అమరావతి రాజధానికి ఖర్చు పెట్టింది ఏమీ లేదని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింలపై జరిగే దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 5న భారత్ బంద్‌కు పిలుపునిచ్చామని, బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మహిళ మృతదేహం

తాడికొండ: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన తాడికొండ మండలం లాం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబరు 12వ తేదీన రాత్రి 7:30 గంటల సమయంలో అమరావతి గుంటూరు రహదారిపై లాం చలపతి కళాశాల ఎదురుగా సుమారు 55 ఏళ్ల మహిళ నడుస్తూ వెళుతుంది. ఈ క్రమంలో గుర్తు తెలియని కారు మహిళను ఢీకొట్టి వెళ్లిపోయింది. మహిళకు తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఆమె చికిత్స పొందుతూ 30వ తేదీ మరణించింది. ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎవరో తెలియరాలేదు. దీంతో వీఆర్వో మధుసూదనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వాసు తెలిపారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

దుగ్గిరాల: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ఈమని గ్రామంలో ఆదివారం ఉదయం పారిశుద్ధ్య పనులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో పరిశీలించామని డిప్యూటీ ఎంపీడీవో కె.జె.నెహ్రూ అన్నారు. దుగ్గిరాల మండలం ఈమని గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని చెత్త, ఖాళీ స్థలాల్లో పెరిగిన కలుపు, పిచ్చి మొక్కలను కార్మికులతో తొలగించామని వివరించారు. మురుగు కాలువలను శుభ్రపరిచామని.. మురుగు నిల్వ లేకుండా పూడిక తీయించామని అన్నారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి ఘటనలో 20 మందిపై కేసులు

తెనాలిరూరల్: పరస్పర దాడి ఘటనలో 20 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మండలంలోని గుడివాడ గ్రామంలో ఈనెల 1న జనవరి పండుగ నిర్వహించారు. ఓ ఇంటి వద్ద పాట వేసే విషయమై ఘర్షణ జరిగింది. తిరిగి శనివారం ఒకే సామాజికవర్గానికి చెందిన రెండు వర్గాలు పరస్పర దాడికి దిగాయి. దీనిపై ఆదివారం కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలిఅర్బన్: లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ సభ్యులు మారా భ్రమరాంబ 9వ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యుల సహకారంతో నాజర్‌పేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భారీ వాహనాలపై నిఘా కరువు

భారీ వాహనాలు తిరగడంతో గుంతలు పడ్డ రోడ్డు

మంగళగిరి రైల్వే ఓవర్ బ్రిడ్జిపై గుంతలు

- దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- రేయింబవళ్లు లారీల రయ్ రయ్‌లు

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని రాజధాని ప్రాంతాల గ్రామాల ప్రజలు ఒకవైపు దుమ్ము ధూళితో.. మరోవైపు భారీ వాహనాల రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయితే 40 నుంచి 50 టన్నుల బరువుతో మట్టి, ఇసుక లారీలు ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకుండా రయ్.. రయ్ అంటూ తిరుగుతూ పెద్ద పెద్దగా హారన్లు మోగించడంతో ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు. రాజధానిలో కొండవీటి వాగు వరద ముంపును నివారించి ఆ నీటిని తాగునీరుగా ప్రజలకు అందించేందుకు పెనుమాక, కృష్ణాయపాలెం మధ్యలో 190 ఎకరాల్లో చెరువును ఏర్పాటు చేస్తున్నారు. ఆ చెరువుకు సంబంధించిన నల్లమట్టి కొంత అనుమతులతో బయటకు వెళ్లగా మరికొంత నిల్వ చేస్తున్నారు. బయటకు వెళుతున్న లారీలపై ఎటువంటి నిఘా లేకపోవడంతో ఆ చెరువు మట్టితో పాటు వివిధ ప్రాంతాల్లో నల్లమట్టిని మట్టి మాఫియా తవ్వకాలు నిర్వహిస్తూ తమ జేబులు నింపుకొంటున్నారు. ఆ లారీలను త్వరగా గమ్యానికి చేర్చాలనే ఉద్దేశ్యంతో రోడ్డుపై డ్రైవర్లు హారన్లు ఉపయోగిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.

రోడ్డుపై తిరుగుతున్న భారీ వాహనాలు

రేయింబవళ్లు మట్టి తరలింపు..

వాహనాలు అతివేగంగా వెళ్లడంతో లారీలోని మట్టి కింద పడుతోంది. రహదారుల్లో నల్లమట్టి పడడంతో పగలు, రాత్రి తేడా లేకుండా ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయపాలెం, యర్రబాలెం, నవులూరు, బేతపూడి, కాజా, నిడమర్రు, నీరుకొండ గ్రామాల్లో మట్టి లేచి అక్కడ నివసించే ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. చిన్న పిల్లల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంటుంది. చిన్నారులు హారన్‌లకు ఉలిక్కి పడుతున్నారు. ఇదిలా ఉండగా ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతంలో ఎన్టీఆర్ జిల్లా గన్నవరం నుంచి గుంటూరు జిల్లా కాజా వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు. విజయవాడ గొల్లపూడి నుంచి ఉద్దండరాయపాలెం, కృష్ణాయపాలెం వరకు ఈ రోడ్డు పూర్తి కావడంతో హైదరాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్లే భారీ వాహనాలన్నీ ఈ రోడ్డులోనే తిరుగుతున్నాయి. ఉద్దండరాయపాలెం వద్ద ఆ జాతీయ రహదారిలో భారీ వాహనాలు కిందకు దిగి మందడం శివారు నుంచి కృష్ణాయపాలెం మీదుగా యర్రబాలెం, డాన్‌బాస్కో స్కూల్, మంగళగిరి, పెనుమాక, ఉండవల్లి మీదుగా తాడేపల్లి బైపాస్ రోడ్డుకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. చిన్న లారీల దగ్గర నుంచి 30 మీటర్ల పొడవు గల భారీ వాహనాలు కూడా ప్రయాణిస్తుండడంతో ఈ రహదారిలో ప్రయాణించేవారందరూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

రాత్రి సమయంలో మట్టి, ఇసుక..

రాత్రి సమయంలో మట్టి, ఇసుక లారీలు, పగటి పూట భారీ వాహనాలు ప్రయాణించడంతో అవి చేసే సౌండ్లకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పూర్తి చేసే వరకూ ఈ రహదారిలో భారీ వాహనాలను నిషేధించాలని, రాజధాని పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బయటకు మట్టిని పంపించే వాహనాలకు కూడా జీపీఎస్ ఏర్పాటు చేసి, నిబంధనలకు అనుగుణంగా లారీలను నడిపితే ప్రజల ఇక్కట్లు కొంత వరకు తగ్గవచ్చని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇతర ప్రభుత్వ పెద్దలు ఈ విషయాన్ని పరిశీలించి రాజధాని గ్రామ ప్రజలకు రక్షించాలని కోరుకుంటున్నారు.

రహదారిని కమ్మేసిన పొగమంచు

గుంటూరు-కర్నూలు రాష్ట్ర రహదారిపై దట్టంగా ఏర్పడిన పొగమంచు

వాహనదారుల ఇక్కట్లు

ఫిరంగిపురం: గుంటూరు-కర్నూలు రాష్ట్ర రహదారి ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. కొద్ది రోజులుగా పొగమంచు దట్టంగా ఏర్పడుతుండటంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటల వరకు కూడా రహదారి పొడవునా ఏర్పడిన పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. రహదారిపై కొద్ది దూరంలో ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం కనపడని పరిస్థితి నెలకొంది. బాట కూడా సరిగా కనపడక వాహనదారులు ప్రమాదాల బారిన పడాల్సి వస్తుంది. వాహనాలు హెడ్‌లైట్లు వేసుకుని వెళుతున్నా పూర్తిస్థాయిలో కనిపించకపోవడం, దగ్గరగా వచ్చిన సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఉదయం పొలం పనులకు వెళ్లే కూలీలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం పొగమంచుతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటువంటి సందర్భాల్లో కూడా పలు కారణాలతో భారీ వాహనాలను రోడ్డుకు ఒక వైపుగా నిలిపివేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వాహనాలు రోడ్డు మార్జినులో ఏర్పాటు చేయకుండా చూడాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

భారీ వాహనాలను అడ్డుకున్న స్థానికులు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం యర్రబాలెంలో స్థానికులు ఆదివారం భారీ వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. యర్రబాలెం గ్రామం మీదుగా ఇసుక, మట్టి రవాణా వాహనాలు, ఆయిల్, గ్యాస్ ట్యాంకర్ల రాకపోకల వల్ల రోడ్లు ఛిద్రం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లు దాటాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, వాహనాల వల్ల వచ్చే కాలుష్యం కారణంగా రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. అధికారులు స్పందించి భారీ వాహనాలను వేరే మార్గంలోకి మళ్లించాలని డిమాండ్ చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు ఇంటికి వచ్చే సమయంలో మంగళగిరి నుంచి ఏపీ సచివాలయానికి వెళ్లే ఆయా ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని కోరారు.

పౌర హక్కుల సంఘం సభల పోస్టర్ ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: తిరుపతిలో ఈనెల 10, 11 తేదీల్లో జరగనున్న పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పౌర హక్కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ.. గత 50 ఏళ్లుగా పౌరహక్కుల సంఘం కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తోందన్నారు. పౌర హక్కుల సంఘం కార్యకర్తలపై అక్రమ కేసులు, బెదిరింపులు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేసి ప్రజల హక్కుల కోసం పోరాడిన వారిపై కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పౌరహక్కుల సంఘం నాయకులు

18న ఖమ్మంలో వలంటీర్ల కవాతు

మంగళగిరి టౌన్: సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో లక్ష మంది రెడ్‌షర్ట్ వలంటీర్లతో భారీ కవాతు నిర్వహించనున్నట్లు సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో జనసేవాదళ్ శిక్షణ శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ.. కార్మికులు, రైతులు పేదల హక్కుల కోసం సీపీఐ పార్టీ శతాబ్దకాలంగా పోరాటాలు చేస్తోందన్నారు. విపత్తులు, అకాల వరదలు, ప్రమాదాల సమయంలో జనసేవాదళ్ వలంటీర్లు ముందుండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. 18 నుంచి 45 ఏళ్ల వారికి శారీరక ధారుఢ్యం, సేవా భావం కలిగేలా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కోట మాల్యాద్రి, కంచర్ల కాశయ్య, జాలాది జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకులను వెంటనే శుభ్రం చేయండి

తెనాలిఅర్బన్: పట్టణంలోని రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన ట్యాంకులను వెంటనే శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ జెఆర్ అప్పలనాయుడు ఆదేశించారు. వీఎస్సార్ కళాశాల సమీపంలోని హెడ్ వాటర్ వర్క్స్‌లోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ట్యాంక్‌లో మట్టి, మురుగు ఉండటాన్ని గమనించిన ఆయన అసహనం వ్యక్తం చేశారు. అనంతరం 30వ వార్డులో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి సంక్రాంతి పండుగ లోపు వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఐతానగర్‌లోని పైకెస్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 10వ తేదీ లోపు పనులని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయన వెంట డీఈ శ్రీనివాసులు, ఏఈ జానీబాషా, శ్రీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

ట్యాంకులను పరిశీలిస్తున్న కమిషనర్ అప్పలనాయుడు

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

తెనాలి: స్థానిక నాజర్‌పేట సంకావారి కొట్ల బజారులోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో శ్రీ లలిత అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. మాలధారులకు 35వ రోజు సందర్భంగా ఈ సేవను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ నాయకుడు కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ.. డిసెంబర్ ఒకటి నుంచి జనవరి 10వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మానవ హక్కుల జాతీయ నాయకులు పల్నాటి నాగరాజు మాట్లాడుతూ ఆర్గనైజర్ కుంభ రవితేజ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ కుంభ రవితేజ, ఆకుల సుదీర్ కుమార్, సీహెచ్ మల్లికార్జునరావు, కారుమంచి బసవరాజు, పిల్లి బుజ్జి పాల్గొన్నారు.

పూజల్లో మురళీకృష్ణ, నాగరాజు

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంచాలి

సభలో మాట్లాడుతున్న హనుమంతరావు

పొన్నూరు: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కనీస పెన్షన్ రూ.7500 ఇవ్వాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఓ కల్యాణమండపంలో పి.కోటేశ్వరరావు అధ్యక్షతన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం వార్షిక సభ నిర్వహించారు. రీజనల్ సెక్రటరీ రాజు మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లపాటు చేసిన ఉద్యోగంతో చేసి విరమణ అనంతరం వచ్చే అతి తక్కువ పెన్షన్‌తో జీవనం భారంగా మారిందన్నారు. సభలో సెక్రటరీ మురళి, అంకారావు, జగపతి, కెవి.రమణారావు, ఎం.ఉమ పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇంట్లో చోరీ!

తాడేపల్లి రూరల్: తాళాలు వేసిన ఇంట్లో దొంగలు చొరబడి నగలు, నగదు దొంగిలించిన సంఘటన తాడేపల్లి పట్టణ పరిధి నులకపేటలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. ఎస్‌కే మాబూ మస్తాన్‌వలి మూడు వారాల కిందట పని మీద కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టి ఉన్నాయి. పరిస్థితిని గమనించి ఆయన ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాతో పాటు ఇతర అరమరాలు సైతం పగులగొట్టి ఉన్నాయి. వెంటనే తాడేపల్లి పోలీసులను సంప్రదించగా ఎస్ఐ సాయి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రూ.4 లక్షల విలువైన బంగారపు చెవిదిద్దులు, ఉంగరాలు, రూ.30 వేల నగదు, వెండి పట్టీలు, విలువైన ఆస్తి పత్రాలు దొంగిలించారని మస్తాన్ వలి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగిలించిన వారు నగదు, నగల కోసం వచ్చారా.. లేక ఆస్తి పత్రాల కోసమా అని బాధితుడు తెలుపగా పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాలి

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అనుకూలంగా కోర్టులు తీర్పులు ఇచ్చినా కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించడం లేదని యూనియన్ నాయకులు కె.స్టీవెన్ అన్నారు. ఆదివారం బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని స్టీవెన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 397 రోజులుగా కార్మికులు తమకు రావాల్సిన పరిహారం కోసం దీక్షలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వై.సాంబశివరావు, షేక్ సుభాని, తుపాకుల నాగేశ్వరరావు, బి.సూర్యప్రకాష్, అంకయ్య, ఆశీర్వాదం, నవనీతమ్మ, విజయశ్రీ, అన్నమ్మ, సుబ్బారావు పాల్గొన్నారు. దీక్షల్లో యహోషువా, నారదాసు సుబ్బారావు, ముసలా సాంబశివరావు, హగ్గయ్య, ఆదినారాయణలు కూర్చున్నారు.

కార్మికులకు మద్దతు తెలియజేస్తున్న నాయకులు

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తాడేపల్లి పట్టణ కమిటీ ఎన్నిక

తాడేపల్లి రూరల్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తాడేపల్లి పట్టణ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తొలుత ఉండవల్లి సెంటర్ నుంచి సలాం సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. మహిళలకు విద్యావకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా ఉప్పుతోళ్ల ప్రభురాజు, కార్యదర్శిగా గంజి వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా గొర్ల వెంకటలక్ష్మి, మండల ఉపాధ్యక్షులుగా గుండబోయిన సంధ్యారాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలిగా ఇనపనూరి నవ్య, మహిళా కార్యదర్శిగా పెరికల్ గీత, మండల యువజన అధ్యక్షులుగా వేముల శివ, అధ్యక్షులుగా కిలారి నూకరాజు, 6వ వార్డు మెంబర్‌గా దేరంగుల వెంకటేశ్వరమ్మ, 7వ వార్డు మెంబర్‌గా ఉప్పు పద్మావతిని ఎన్నుకున్నారు. 300 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పారేపల్లి మహేష్, సంఘం మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆళ్ల శివాజీ, నియోజకవర్గ అధ్యక్షులు డోకపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్

తనిఖీలు చేస్తున్న తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, సీఐలు, సిబ్బంది

తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు

తాడికొండ: తుళ్లూరు మండలం మందడం గ్రామంలో డీఎస్పీ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో టిడ్కో గృహాలలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఐదుగురు సీఐలు, 65 మంది సిబ్బందితో తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల వరకు తనిఖీలను జరిపారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ మహమ్మారి ఎక్కువ అవుతున్న నేపథ్యంలో జిల్లాలో డ్రగ్స్ నివారణ ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. తెల్లవారుజామున రెండు గంటల పాటు నిర్వహించిన ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్ చేసామని, సరైన పత్రాలు చూపిస్తే వాహనాలు తిరిగి ఇస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి, లేదా డ్రగ్స్ ఉన్నాయని సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముస్లిం సంస్థల భూముల సేకరణకు యత్నం

తెనాలి: గతంలో ఎన్నడులేని విధంగా రాష్ట్రంలోని ముస్లిం ధార్మిక సంస్థల భూములు, వక్ఫ్ భూములు ప్రస్తుత ప్రభుత్వం భూసేకరణ చట్టం కింద సేకరించేందుకు శ్రీకారం చుట్టడం తమ మనోభావాలను గాయపరచడమేనని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ కలీం అన్నారు. ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నియోజకవర్గ నాయకుల సమావేశం ఆదివారం స్థానిక కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ కాన్ఫరెన్స్ హాలులో గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ షేక్ ఖలీల్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ కలీం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చూస్తానని, అల్లాహ్ పేరిట ఉన్న భూములు అల్లాహ్ అడిగిన ఇచ్చేది లేదని గతంలో రాష్ట్ర వక్ఫ్ సంస్థ చైర్మన్ చేసిన వ్యాఖ్యలకు ఆయన కట్టుబడి ఉండాలన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి..

అధ్యక్షత వహించిన షేక్ ఖలీల్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వంలో ముస్లింలకు అన్ని రంగాల్లో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. గత 18 నెలల్లో ముస్లింలకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఎంత శాతం ఖర్చు చేసిందీ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ ప్రధాన కార్యాలయంలో ముతవల్లీల నియామకాల పేరిట బేరసారాలు జరుగుతున్నట్టు ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు అంజుమన్ భూములకోసం జిల్లా కలెక్టర్ జారీచేసిన ప్రాథమిక ప్రకటనపై రాష్ట్ర వక్ఫ్ పాలకవర్గం అభ్యంతరం వ్యక్తపరచాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కరీముల్లా ఖాన్, షేక్ సలామ్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ బాబారహిమ్ ఖాన్, నాగూర్, దావూద్, బాజీబాయ్, మస్తాన్ షరీఫ్, గుంటూరు ఈస్ట్, ప్రత్తిపాడు ఇన్‌చార్జులు షేక్ గౌస్ బాషా, షేక్ కరిముల్లాతో పాటు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షేక్ ఖలీల్

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

యూపీ వారియర్స్ కెప్టెన్‌గా మెగ్ లానింగ్

ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2026లో యూపీ వారియర్స్ జట్టుకు ఆస్ట్రేలియా దిగ్గజం మెగ్ లానింగ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుంది. లానింగ్‌ను సారథిగా ఎంపిక చేసినట్లు టీమ్ మేనేజ్‌మెంట్ శనివారం ప్రకటించింది. వేలంలో లానింగ్‌ను యూపీ రూ.1.90 కోట్లకు సొంతం చేసుకుంది. 2025 సీజన్‌లో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పాటు ఇటీవల వన్డే వరల్డ్ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచి అద్భుత ఫామ్‌లో ఉన్న భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మను కెప్టెన్‌గా నియమిస్తారని ఇప్పటి వరకు అంతా భావించారు. వేలంలో దీప్తిని రూ.3.20 కోట్లతో యూపీ సొంతం చేసుకోవడం కూడా అందుకు కారణం. అయితే చివరకు ఆమెను కాదని లానింగ్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. లానింగ్ నాయకత్వంలో ఆస్ట్రేలియా ఒక వన్డే వరల్డ్ కప్, 4 టి20 వరల్డ్ కప్‌లు గెలిచింది. డబ్ల్యూపీఎల్ మూడు సీజన్లలో 27 మ్యాచ్‌లు ఆడి 952 పరుగులు చేసిన లానింగ్ కెప్టెన్సీలోనే ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్‌కు చేరి మూడు సార్లూ రన్నరప్‌గా నిలిచింది. 2025 సీజన్‌ను యూపీ వారియర్స్ చివరి స్థానంతో ముగించింది. ఈ నెల 9న డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

'2036లో ఒలింపిక్స్ నిర్వహిస్తాం'

ప్రధాని నరేంద్ర మోదీ ధీమా ● జాతీయ సీనియర్ వాలీబాల్ షురూ



వారణాసి: ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నామని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2036లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించే సత్తా భారత్‌కు ఉందన్నారు. ఇప్పటికే 2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణ హక్కులు లభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆదివారం వారణాసిలో సీనియర్ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ మొదలు కాగా...వర్చువల్‌గా ప్రధాని దీనిని ప్రారంభించారు. ప్రధాన వేదికపై జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. అనంతరం ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వర్ధమాన అథ్లెట్లు ఒలింపిక్స్‌లో రాణించేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. 'ఖేలో ఇండియా'లాంటి క్రీడలు, పథకాలు ప్రతిభావంతులైన ఆటగాళ్లకు ఒక గేమ్ చేంజర్ అని మోదీ పేర్కొన్నారు. '2030 కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యమిస్తోంది. అలాగే 2036 విశ్వక్రీడల ఆతిథ్యం కోసం గట్టిగానే కృషి చేస్తున్నాం. దీనివల్ల మన భారత అథ్లెట్లు ఒలింపిక్స్ లాంటి మెగా ఈవెంట్లలో సత్తా చాటుకునే అవకాశం లభిస్తుంది. మేం ఇదివరకే ప్రారంభించిన ఖేలో ఇండియా సత్ఫలితాలను ఇస్తోంది. ప్రతిభ గల క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా విస్తృత అవకాశాల్ని కల్పించింది' అని ప్రధాని వివరించారు. టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) ఎంతోమంది అథ్లెట్లు అంతర్జాతీయ పోటీల్లో పతకాలు తెచ్చేందుకు తోడ్పడిందన్నారు. గత దశాబ్ద కాలంగా భారత్‌లో 20కి పైగానే మేజర్ క్రీడా ఈవెంట్లు జరిగాయని గుర్తుచేశారు. 'పదేళ్లుగా వివిధ నగరాల్లో చెప్పుకోదగిన స్థాయిలో అంతర్జాతీయ ఈవెంట్లు ఎన్నో జరిగాయి. ఫిఫా అండర్-17 ప్రపంచకప్, హాకీ ప్రపంచకప్, అంతర్జాతీయ చెస్ టోర్నీలు, ప్రపంచకప్ చెస్ ఈవెంట్లు జరిగాయి. కేంద్రం కూడా ప్రతీ ఏటా క్రీడల బడ్జెట్‌ను పెంచుతూ పోతోంది. క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల ప్రదర్శన మెరుగుపరిచేందుకు బడ్జెట్ కేటాయింపులు పెంచాం. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం' అని ప్రధాని మోదీ వివరించారు. సీనియర్ జాతీయ వాలీబాల్ పోటీలు ఆదివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగుతాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, సర్వీసెస్‌కు చెందిన 58 పురుషులు, మహిళల జట్లు ఇందులో పాల్గొంటున్నాయి. సుమారు వేయికి పైగా ఆటగాళ్లు ఈ పోటీల్లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ముందుగా ఇరు విభాగాల్లో లీగ్ దశ పోటీలు జరుగుతాయి. గ్రూప్ దశ అనంతరం నాకౌట్ దశ మొదలవుతుంది. 11న జరిగే ఫైనల్స్‌తో ఈవెంట్ ముగుస్తుంది.

'మేం భారత్‌లో ఆడలేం'

● ప్రపంచ కప్ మ్యాచ్‌లు శ్రీలంకకు మార్చండి ● ఐసీసీకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విజ్ఞప్తి

న్యూఢిల్లీ: భారత్, బంగ్లాదేశ్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బ తిన్న నేపథ్యంలో క్రికెట్‌కు సంబంధించి మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్న కారణంగా ఆ దేశపు పేస్ బౌలర్ ముస్తఫిజుర్ రహమాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించాలని డిమాండ్ రాగా...శనివారం కోల్‌కతా నైట్‌రైడర్స్ దీనిని అంగీకరిస్తూ ముస్తఫిజుర్‌ను తమ జట్టునుంచి తొలగించింది. అనంతరం బీసీబీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. భారత్‌లో మ్యాచ్‌లు ఆడితే తమ ఆటగాళ్లకు భద్రతా సమస్యలు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత స్థితిలో తాము భారత్‌లో ప్రయాణించలేమని స్పష్టం చేసింది. కాబట్టి టి20 వరల్డ్ కప్‌లో భాగంగా బంగ్లా ఆడాల్సిన 4 లీగ్ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే టి20 వరల్డ్ కప్‌లో భాగంగా బంగ్లాదేశ్ తమ తొలి మూడు లీగ్ మ్యాచ్‌లను కోల్‌కతాలో, చివరి మ్యాచ్‌ను ముంబైలో ఆడాల్సి ఉంది. 'బంగ్లాదేశ్ ప్రభుత్వం సూచన మేరకు మా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించరాదని నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితుల మధ్య అన్నింటి కంటే ఆటగాళ్ల భద్రతే మాకు ముఖ్యం. కాబట్టి ఇక్కడ మేం ఆడాల్సిన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరుతున్నాం. బీసీసీఐ ఒక్క ఆటగాడికే భద్రత కల్పించలేకపోతోంది. ఇక మొత్తం జట్టుకు ఎలాంటి సెక్యూరిటీ ఇస్తుంది. ఒక్క క్రికెటర్ల గురించే కాకుండా మేం అభిమానులు, సహాయక సిబ్బంది, మీడియా గురించి కూడా ఆలోచిస్తున్నాం' అని బీసీబీ ప్రకటన జారీ చేసింది.

తరలింపు కష్టమే!

బంగ్లా బోర్డు ఎన్ని డిమాండ్‌లు చేసినా ఇప్పటికిప్పుడు మ్యాచ్‌లను తరలించడం సాధ్యం కాదని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ ప్రారంభానికి మరో నెల రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే ఏర్పాట్లన్నీ జరిగిపోయాయి. ఇలాంటి స్థితిలో బీసీబీ వాదన సహేతుకం కాదని భారత బోర్డు అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. 'ఎవరో ఒకరి ఇష్టానుసారం మ్యాచ్‌లను మార్చడం సాధ్యం కాదు. ఏర్పాట్లపరంగా ఎన్నో సమస్యలు ఉంటాయి. బంగ్లాతో ఆడే ప్రత్యర్థి జట్లు ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ బుక్ చేసుకున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఒక్కో రోజు మూడు మ్యాచ్‌లు ఉండే వాటిలో ఒకటి శ్రీలంకలో జరుగుతుంది. ప్రసారకర్తలు మ్యాచ్‌లకు ఎలా సిద్ధమవుతారు. కాబట్టి మాటలు చెప్పినంత సులువు కాదు చేసి చూపించడం' అని ఆయన అన్నారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయరాదని తమ దేశ ప్రభుత్వానికి బంగ్లా మాజీ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు.

కెప్టెన్‌గా లిటన్ దాస్

ఢాకా: టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే బంగ్లాదేశ్ జట్టును ఆదివారం సెలక్టర్లు ప్రకటించారు. 15 మంది సభ్యుల ఈ టీమ్‌కు లిటన్ దాస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. సీనియర్ బ్యాటర్ జాకీర్ అలీపై వేటు పడగా...పేసర్ తస్కీన్ అహ్మద్ జట్టులోకి పునరాగమనం చేశాడు. ఐదుగురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లకు టీమ్‌లో చోటు దక్కింది.

జట్టు వివరాలు: లిటన్ దాస్ (కెప్టెన్), సైఫ్ హసన్ (వైస్ కెప్టెన్), తన్‌జీద్ హసన్, పర్వేజ్ హుస్సేన్, తౌహీద్ హృదయ్, షమీమ్ హుస్సేన్, నూరుల్ హసన్, మెహదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ హసన్, తస్కీన్ అహ్మద్, సైఫుద్దీన్, షరీఫుల్ ఇస్లామ్.


జో రూట్, హ్యారీ బ్రూక్

ఇంగ్లండ్ 211/3

'యాషెస్' చివరి టెస్టు

సిడ్నీ: 'యాషెస్' సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో మొదలైన ఐదో టెస్టులో ఇంగ్లండ్ తొలి రోజు మెరుగైన ప్రదర్శన కనబర్చింది. వెలుతురులేమి, వర్షం కారణంగా 45 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఆదివారం మ్యాచ్‌ను నిలిపివేసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ (92 బంతుల్లో 78 బ్యాటింగ్; 6 ఫోర్లు, 1 సిక్స్), జో రూట్ (103 బంతుల్లో 72 బ్యాటింగ్; 8 ఫోర్లు) అర్ధ సెంచరీలు పూర్తి చేసుకొని క్రీజ్‌లో ఉన్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను ఆరంభంలో ఆసీస్ బౌలర్లు దెబ్బ తీశారు. డకెట్ (27), క్రాలీ (16), బెతెల్ (10) తక్కువ వ్యవధిలో వెనుదిరగడంతో 57 పరుగులకే ఇంగ్లండ్ 3 వికెట్లు కోల్పోయింది. స్టార్క్, నెసర్, బోలండ్ తలా ఒక వికెట్ తీశారు. అయితే రూట్, బ్రూక్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు అభేద్యంగా 154 పరుగులు జోడించారు. స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌పై ఆస్ట్రేలియా ఒక్క స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను కూడా తుది జట్టులోకి తీసుకోకపోవడం చర్చనీయాంశం. 1888 తర్వాత ఆసీస్ ఇలా ఆడటం ఇదే మొదటిసారి కావడం విశేషం!

బెంగాల్ టైగర్స్ శుభారంభం

3-1తో సూర్మ క్లబ్‌పై గెలుపు ● పురుషుల హెచ్ఐఎల్

చెన్నై: డిఫెండింగ్ చాంపియన్ శ్రాచి బెంగాల్ టైగర్స్ పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)లో శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో బెంగాల్ 3-1తో సూర్మ హాకీ క్లబ్‌పై ఘన విజయం సాధించింది. మొదటి రెండు క్వార్టర్లు ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. మూడో క్వార్టర్ మొదలైన మూడు నిమిషాలకే బెంగాల్ టైగర్స్ స్ట్రయికర్ సుఖ్‌జీత్ సింగ్ (33వ ని.) గోల్‌తో ఖాతా తెరిచాడు. ఈ క్వార్టర్ ముగిసే దశలో మళ్లీ అభిషేక్ (45వ ని.) గోల్ చేయడంతో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖరి క్వార్టర్‌లో ఎట్టకేలకు సూర్మ క్లబ్ తరపున ప్రభ్‌జోత్ సింగ్ (54వ ని.) గోల్ కొట్టి 1-2తో బెంగాల్ ఆధిక్యానికి గండికొట్టినప్పటికీ ఆఖరి నిమిషంలో గుర్‌సేవక్ సింగ్ (60వ ని.) గోల్ చేయడంతో శ్రాచి బెంగాల్ టైగర్స్ 3-1తో విజయం సాధించింది. తర్వాత జరిగిన రెండో మ్యాచ్‌లో కళింగ లాన్సర్స్ 4-2తో రాంచీ రాయల్స్‌పై నెగ్గింది. అంతకు ముందు జరిగిన మహిళల హెచ్ఐఎల్‌లో శ్రాచి బెంగాల్ టైగర్స్ 1-0తో రాంచీ రాయల్స్‌పై నెగ్గింది. నేడు జరిగే అమ్మాయిల మ్యాచ్‌లో సూర్మ క్లబ్... రాంచీ రాయల్స్‌తో, పురుషుల ఈవెంట్‌లో ఎస్‌జీ పైపర్స్... హెచ్ఐఎల్ జీసీ జట్టుతో తలపడతాయి.


గుర్‌సేవక్ సింగ్

హక్కులనే కాదు.. విధులనూ తెలుసుకోవాలి

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): దేశంలోని ప్రతి పౌరుడూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధుల గురించి తెలుసుకుని ఆచరించాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సూచించారు. విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం ఆవరణలో జరుగుతున్న 36వ విజయవాడ పుస్తక మహోత్సవంలో రామ్ మాధవ్ ఆంగ్లంలో రచించిన 'ముక్కలైన స్వాతంత్ర్యం', 'మన రాజ్యాంగం-మన ఆత్మగౌరవం' తెలుగు అనువాద పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎవరి కర్తవ్యాన్ని వారు సక్రమంగా ఆచరించడమే నిజమైన దేశ భక్తి అని అన్నారు. యువతకు సులభంగా అర్థమయ్యే భాషలో రామ్ మాధవ్ రచనలు ఉన్నాయని అభినందించారు.

ఐఏఎస్ అధికారి భార్య అనుమానాస్పద మృతి

పటమట (విజయవాడ తూర్పు): అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఐఏఎస్ అధికారి భార్య చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఐఏఎస్ అధికారి జీకే కిషోర్‌కుమార్ భార్య సత్యదీపిక (42) ఇద్దరు పిల్లలతో విజయవాడ మొగల్రాజపురంలో ఉంటున్నారు. గొంతు ఇన్ఫెక్షన్ రావడంతో డిసెంబరు 31న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్నారు. ఈనెల 3న సత్యదీపిక తన సోదరి సరితకు ఫోన్‌చేసి 'గొంతు ఇన్ఫెక్షన్ వల్ల మాట్లాడలేకపోతున్నాను. డిశ్చార్జ్ అయ్యాక మీ ఇంటికొస్తాను' అని చెప్పారు. కానీ, చికిత్స పొందుతూ సత్యదీపిక అదేరోజు అర్ధరాత్రి మృతిచెందారు. దీంతో.. ఆస్పత్రి వైద్యులు పటమట పోలీసులకు మెడికో లీగల్ కేసు కింద సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరిపారు. సత్యదీపిక మృతిపై కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయకపోవటంతో ముందుగా పోలీసులు మెడికో లీగల్ కేసుగా నమోదు చేశారు. అనంతరం మృతురాలి సోదరి ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశామని పటమట సీఐ పవన్ కిషోర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి, ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

'రీ సర్వే'పై దోబూచులాట!

ఒక్క గ్రామంలోనూ పక్కాగా జరగని భూముల రీ సర్వే



సాక్షి, అమరావతి: భూముల తల రాతను మార్చేలా గత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన భూముల రీ సర్వేను చంద్రబాబు ప్రభుత్వం సక్రమంగా చేయలేక సతమతమవుతోంది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ఒక్క గ్రామంలోనూ రీ సర్వే పూర్తి చేయలేకపోయింది. గత జగన్ ప్రభుత్వం 8 వేలకుపైగా గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, అక్కడ డిజిటల్ రికార్డులను అందుబాటులోకి తెచ్చింది. అధికారంలోకి రాకముందు ఆ రీ సర్వేపై ఇష్టానుసారం ఆరోపణలు చేసి.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన చంద్రబాబు, ఆ తర్వాత యూటర్న్ తీసుకున్న విషయం తెలిసిందే. రీ సర్వే మంచిదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో తాను అభాండాలు వేసిన దాన్ని రద్దు చేయలేక కొన్నాళ్లు డ్రామాలతో కాలక్షేపం చేశారు. ఈ నేపథ్యంలోనే జగన్ హయాంలో జరిగిన రీ సర్వే దేశానికే రోల్ మోడల్‌గా ఉన్నట్లు చెప్పడం, రీ సర్వే చేసిన రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని కేంద్రం ప్రకటించడంతో.. రీ సర్వేలో తప్పులు సరి చేస్తామంటూ చంద్రబాబు కొత్తపాట పాడారు. మరోవైపు జగన్ హయాంలో 8 వేలకుపైగా గ్రామాల్లో పూర్తయిన రీ సర్వేను చూపించి కేంద్రం నుంచి ప్రత్యేక ప్రోత్సాహకంగా రూ.400 కోట్ల నిధులు తెచ్చుకున్నారు. అయినా ఆ నిధులను రీ సర్వే కోసం ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు మళ్లించారు. కనీసం రెవెన్యూ శాఖకు కొన్ని నిధులైనా ఇవ్వాలని ఆ శాఖ కోరినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదు.

సౌకర్యాలు లేవు.. సిబ్బందికి ఇతర పనులు

రీ సర్వే చేసే బృందాలకు అవసరమైన కంప్యూటర్లు, రోవర్లు ఇవ్వకుండా రీ సర్వే చేయాలని ఒత్తిడి చేశారు. రెవెన్యూ యంత్రాంగానికి సర్వే చేయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించకుండానే సర్వే చేయాలంటూ మొక్కుబడి తంతు నడిపారు. మరోవైపు వీఆర్‌ఓలు, సర్వేయర్లకు ఇతర పనులు అప్పగించడంతో రీ సర్వే ముందుకు సాగలేదు. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ద్వారా నిరంతరం చేపట్టే అభిప్రాయ సేకరణ సర్వేలు, పింఛన్ల పంపిణీ తదితర పనుల కోసం వారిని పెద్ద ఎత్తున వినియోగించారు. ప్రధాని పర్యటనలు, యోగా డే ఇతర కార్యక్రమాల పనులన్నీ వారికే అప్పగించారు. ఆ పనుల్ని ఎంపీడీఓలు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వారిపై ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో రీ సర్వే చేయాలని రెవెన్యూ శాఖ చెప్పినా దాంతో తమకు సంబంధం లేదని, తాము చెప్పిన పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. తహశీల్దార్లకు సైతం రెవెన్యూ పనులు చాలా ఉండడంతో రీ సర్వే గురించి పెద్దగా పట్టించుకోలేదు. ఫలితంగా ఏడాదిన్నరలో ఒక్క గ్రామంలో కూడా రీ సర్వే పూర్తి చేయలేకపోయారు.

రీ సర్వేలో మొదటి స్థానం ఎవరి ఘనత?

గతంలో రీ సర్వే ప్రారంభమైన వెంటనే 19 నోటిఫికేషన్ ఇచ్చే ముందే ఆయా భూములకు సంబంధించిన రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించే వారు. వారి రికార్డులు చూసేవారు. ఇప్పుడు అలా కాకుండా సర్వే అయిపోయాక రైతుల అభిప్రాయాలు తీసుకోవాలనే విధానాన్ని తెచ్చారు. దీంతో తప్పులు వస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు లబోదిబోమంటున్నారు. దీంతో ఇటీవలే తప్పులు సరి చేయడానికి అవకాశం కల్పించారు. ఈ క్రమంలో రీ సర్వేలో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వం ఒక్క గ్రామంలో కూడా సర్వే పూర్తి చేయకుండా ఏపీ ఎలా నంబర్ వన్‌గా నిలిచిందన్న దానికి ఆయన వద్ద సమాధానం లేదు. వైఎస్ జగన్ హయాంలో విజయవంతంగా రీ సర్వే జరగడం, 8 వేలకుపైగా గ్రామాల్లో సర్వే పూర్తయి కొత్త డిజిటల్ రికార్డులు అందుబాటులోకి రావడం వల్లే ఇది సాధ్యమైంది. రీ సర్వేకు ప్రోత్సాహకంగా వచ్చిన రూ.400 కోట్లు ఇతర అవసరాలకు ఖర్చు పెట్టిన చంద్రబాబు ప్రభుత్వం రీ సర్వేను మాత్రం వైఎస్ జగన్ ప్రభుత్వ తరహాలో విజయవంతంగా కొనసాగించలేకపోతోంది.

మావోళ్లు.. ఎక్కడున్నట్టు?

- తెలంగాణ నుంచి 17 మంది మావోయిస్టులు ఉన్నట్టు ప్రకటించిన పోలీసులు
- అందులో బెజ్జారపు కిషన్, నిజాముద్దీన్‌ల పేర్లు లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన


బెజ్జారపు కిషన్ (ఫైల్)

నిజాముద్దీన్ (ఫైల్)

'మా అన్న నక్సల్స్‌లోకి వెళ్లాడు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు చాలాసార్లు మా ఇంటికి వచ్చారు. లొంగిపోవాలని చెప్పారు. నిన్న డీజీపీ చెప్పిన లిస్టులో మా అన్న పేరు లేదు. ఎక్కడున్నాడో కనీసం మావోయిస్టు బాధ్యులు కూడా చెప్పడం లేదు. అన్నలు, పోలీసులు ఎవరు ఆచూకీ చెప్పకుంటే ఎలా'అని కోరుట్ల నుంచి 44 ఏళ్ల క్రితం మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లిన బెజ్జారపు కిషన్ తమ్ముడు ఆంజనేయులు ప్రశ్న. కిషన్ భార్య కూడా తన భర్త ఎక్కడున్నాడో తెలపాలని వేడుకుంటోంది.

జగిత్యాల జిల్లా కోరుట్ల నుంచి 44 ఏళ్ల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లిన నిజాముద్దీన్ కుటుంబ పరిస్థితి కూడా దాదాపు ఇదే. మావో టెక్ విభాగ ఇన్‌చార్జ్‌గా పనిచేసినట్టు చెప్పుకున్న నిజాముద్దీన్ ఆచూకీ ఎక్కడా దొరకడం లేదు. ఇలా ఉత్తర తెలంగాణ నుంచి నక్సల్స్ ఉద్యమంపై ఆసక్తితో అజ్ఞాతంలోకి వెళ్లి జాడ లేకుండా పోయిన వారు పదుల సంఖ్యలో ఉంటారని అంచనా.

కోరుట్ల: కోరుట్ల నుంచి ప్రస్తుత మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లడానికి మూడేళ్ల ముందే అంటే.. 1982లో కోరుట్లకు చెందిన బెజ్జారపు కిషన్, మహ్మద్ నిజాముద్దీన్ నక్సల్స్‌లో చేరి దళాల్లో వివిధ హోదాల్లో ఉన్నట్టు ప్రచారం జరిగింది. ప్రస్తుతం పోలీసులు ప్రకటించిన లిస్టులో ఈ ఇద్దరి వివరాలు లేవు.

- కోరుట్ల నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన ముక్కా వెంకటేశం డీసీఎం స్థాయిలో 1998లో యాదగిరిగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు.
- పసుల రాంరెడ్డి తెలంగాణ పశ్చిమ డివిజన్ దళానికి డీసీఎంగా పనిచేస్తూ సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట వద్ద 2000 సంవత్సరంలో జరిగిన మద్దిమల్ల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు.

ఈ లెక్కన కోరుట్ల నుంచి నక్సల్స్‌లోకి వెళ్లిన బెజ్జారపు కిషన్, నిజాముద్దీన్, తిప్పిరి తిరుపతి, ముక్కా వెంకటేశం, పసుల రాంరెడ్డిల్లో ఇద్దరు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా.. మరో ఇద్దరు జాడ లేకుండా పోయారు. ఏడాది క్రితం వరకు తెలంగాణ నుంచి 55 మంది వరకు మావోయిస్టుల్లో ఉన్నారని పోలీసు రికార్డులు చెబుతుండగా, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని..వారి పేర్లు ప్రకటించడం గమనార్హం. దీంతో ఇప్పటి వరకు 'మావో'ల్లోనే మావారు ఉన్నారని అనుకొని వారి కోసం ఆశగా ఎదురుచూస్తున్న కుటుంబాలు ఒక్కసారిగా ఆందోళనకు గురవుతున్నాయి. పౌరహక్కుల సంఘాలు, ఇతర మార్గాల ద్వారా మావోయిస్టు ప్రతినిధులకు సమాచారం పంపినా ఫలితం దక్కలేదు. ఆచూకీ లేకుండా పోయిన వారు ఉద్యమంలో ఉన్నారా? జైళ్లలో ఉన్నారా ? లేకుంటే చనిపోయారా? అన్న విషయంలో మావోయిస్టులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

టీడీపీ బెదిరింపులతో రియల్ ఎస్టేట్ వ్యాపారికి గుండెపోటు

రియల్ ఎస్టేట్ వెంచర్‌కు అనుమతులున్నా తనిఖీకి వచ్చి బెదిరించిన ఉడా ఛైర్మన్, టీడీపీ నేత

కరీముల్లాబేగ్

యర్రగొండపాలెం: టీడీపీ నాయకుల బెదిరింపులకు రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైఎస్సార్‌సీపీ ముస్లిం నాయకుడు సయ్యద్ కరీముల్లాబేగ్ గుండెపోటుతో కుప్పకూలిన ఘటన మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కరీముల్లాబేగ్, సురేష్ అనే వ్యాపార భాగస్వాములు స్థానిక పుల్లలచెరువు రోడ్డులోని పార్కుకు సమీపంలో 13.50 ఎకరాల్లో వెంచర్ వేసుకోవటానికి 2021లో చలానా కట్టి ల్యాండ్ కన్వర్షన్ చేయించారు. అందులో 4 ఎకరాలను విక్రయించి.. మరో ఎకరంలో భవనం నిర్మించి ప్రైవేటు స్కూల్‌కు అద్దెకు ఇచ్చారు. మిగిలిన భూమిలో రియల్ ఎస్టేట్ వెంచర్ వేయడానికి, పక్కా భవనాలు నిర్మించే నిమిత్తం ఉడాకు రూ.4.70 లక్షలు చలానా చెల్లించారు. వారికి ఆ స్థలంపై అన్ని హక్కులు ఉన్నప్పటికీ టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచీ ఆ పార్టీ వర్గీయులు వారిని వేధింపులకు గురి చేస్తూ వచ్చారు. సంక్రాంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఎడ్ల పందేలు నిర్వహించేందుకు ఆ స్థల యజమానుల అనుమతులతో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనిని సహించని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్‌ను రంగంలోకి దించారు. ఎరిక్షన్‌బాబు, రియాజ్ మరి కొంతమంది టీడీపీ నేతలు కరీముల్లాబేగ్‌కు చెందిన భూముల్లోకి వెళ్లి వివరాలు అడిగారు. ఆ స్థలాలకు సంబంధించి తాను అన్ని అనుమతులు తీసుకునే భవన నిర్మాణం చేశానని కరీముల్లాబేగ్ వివరించారు. సంతృప్తి చెందని టీడీపీ నేతలు రూ.1 కోటి విలువైన కట్టిన భవనాన్ని కూల్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో కరీముల్లాబేగ్ తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. ఉడా ఛైర్మన్‌తోపాటు టీడీపీ వర్గీయులు అక్కడి నుంచి వెళ్లిన వెంటనే అక్కడే ఉన్న సిమెంట్ బల్లపై కూలబడిపోయాడు. ఆ సమయంలో ఎడ్ల పందెం నిర్వహించే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంటనే తన కారులో స్థానికంగా ఉన్న ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యులు మెరుగైన చికిత్స కోసం వెంటనే గుంటూరులోని ఆస్పత్రికి తరలించాలని సూచించడంతో హుటాహుటిన గుంటూరు తీసుకెళ్లారు.

ధన దాహంతోనే వేధింపులు

ఈ ఘటనపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అన్ని అనుమతులతో పనులు చేపడుతున్న విషయం టీడీపీ ఇనచార్జి ఎరిక్షన్ బాబుకు తెలిసినా ధనదాహంతో ఆ భూములపై దాడులు చేయించి కరీముల్లా బేగ్‌ను భయాందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారుల ప్రమేయం లేకుండా ఉడా ఛైర్మన్ తనిఖీలు ఏ విధంగా చేపట్టారని. ఆయన టీడీపీ నాయకులను వెంటేసుకుని రావడం ఏమిటని ప్రశ్నించారు. ధనదాహంతో ఎరిక్షన్ బాబు జనాలను పీడిస్తున్నాడని చెప్పారు.

వైద్యరంగంలో పీపీపీ విధానాన్ని రద్దుచేయాలి

అఖిల భారత మహాసభల్లో అభివాదం చేస్తున్న సీఐటీయూ నాయకులు

సీఐటీయూ అఖిల భారత అధ్యక్షుడు సుదీప్ దత్తా

జగదాంబ/డాబాగార్డెన్స్: వైద్యరంగంలో పీపీపీ విధానం రద్దుచేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) అఖిల భారత అధ్యక్షుడు సుదీప్ దత్తా డిమాండ్ చేశారు. విశాఖలో సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు ఆదివారం ముగిశాయి. సభలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించాలనడం సరికాదన్నారు. వైజాగ్ స్టీల్‌లో వేతనాల మీద ఆంక్షలు పెట్టి, ఉత్పత్తికి లింక్ పెట్టడం దారుణమని చెప్పారు. కార్మికసంఘాలు ఎందుకు.. వాటిని అణచివేస్తాం అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు వింటే.. ఆయన కార్పొరేట్ శక్తులకు ఎంతగా కొమ్ముకాస్తున్నారో తెలుస్తోందని విమర్శించారు.

కార్యవర్గం ఎన్నిక

సీఐటీయూ అఖిల భారత అధ్యక్షుడిగా సుదీప్ దత్తాను, ప్రధాన కార్యదర్శిగా ఎలమరం కరీం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తపన్‌సేన్, కె.హేమలత, టి.పి.రామకృష్ణన్, ఎ.సౌందరరాజన్, జె.మెర్సికుట్టి అమ్మ, అనాది సాహూ, పి.నందకుమార్, డి.ఎల్.కరాద్, మాలతి చిట్టిబాబు, కె.చంద్రన్ పిళ్లై, బిష్ణు మహంతి, చుక్క రాములు, జి.బేబిరాణి ఎన్నికయ్యారు.

MATHEMATICS..

Get 100 Marks Easily

The S.S.C. public exams are the first major milestone in a student's life. With only 60 days remaining, time is limited, and students must quickly prepare for every subject. Mathematics is often considered the most important part of these exams compared to other topics. However, if 10th class students follow a perfect study plan, they can easily achieve a full score of 100 marks.

There are 14 chapters included in the 10th-class mathematics syllabus. These are Real Numbers, Polynomials, Pair of Linear Equations in Two Variables, Quadratic Equations, Arithmetic Progressions, Triangles, Coordinate Geometry, Introduction to Trigonometry, Some Applications of Trigonometry, Circles, Areas Related to Circles, Surface Areas and Volumes, Statistics, and Probability.When you look at all 14 chapters, Statistics, Probability, Coordinate Geometry, and Real Numbers are the easiest ones to understand. These topics are very simple even for students who find math difficult, so these four chapters should be studied very well. This is because each of these chapters is worth an 8-mark question in the final public exam.

- From pair of Linear Equations in two variables chapter two 8 Marks questions are asked, but one is to be attempted. There is internal choice so, the students have to prepare all the graph questions thoroughly from this chapter.
- These are certain difficult topics like Some applications of Trigonometry, Circles, Areas, Areas related to circles, very few questions are seen here according to the syllabus. So it is better to practice very important sums.
- Arithmetic Progressions, Triangles, Introduction to Trigonometry, Surface Areas and volumes chapters are also difficult and according to the syllabus they have many sums. So here also, only important sums are to be practiced.

QUESTION WISE ANALYSIS

Forms of Questions	E/LA	SA	VSA	MCQ	Total
No. of Questions	5	8	8	12	33
Marks Allotted	8	4	2	1	100
Estimated Time	70m	60 m	30 m	20m	180m+15m 3h+15m

- The question paper is for 100 marks and to be completed in 3 Hrs 15 minutes.
- 8 Marks questions have internal choice.
- 4M, 2M, I Mark questions don't have choice. They are to be answered all.

CHAPTERWISE MARKS ANALYSIS

S.No	Unit / Sub Unit	Marks
1.	Real Numbers	1+8 = 9
2.	Polynomials	1+1+2+4 = 8
3.	Pair and linear Equations in two variables	1+8 = 9
4.	Quadratic equations	1+2+4 = 7
5.	Arithmetic Progressions	1+ 4+8 = 13
6.	Triangles	1+2+8 = 11
7.	Coordinate Geometry.	2+8=10
8.	Introduction to Trigonometry	1+2+4 = 7
9.	Some Applications of Trigonometry	1+2+8 = 11
10.	Circles	1+2+4 = 7
11.	Areas Related to circles	8
12.	Surface Areas and Volumes	1+2+4 =7
13.	Statistics	4+8 = 12
14.	Probability	1+4+8 = 13
	Total	**100**

- Statistics (12 Marks), Probability (13 Marks), Coordinate Geometry (10 Marks), Real numbers (9 marks). These are easy chapters and can be understood by even an average student (Rising stars). A total of 44 marks is allotted to these chapters and so all the Students are advised to practice all the problems from these 4 chapters. More over an 8 marks question is asked from every chapter of the above chapters.
- 9 Marks are allotted to 'pair of Linear equations in two variable' from this chapter 2 Eight marks questions (As Graph Problems) are asked with internal choice. So, all the graph problems are to be Prepared well thoroughly. 2 marks or 4 marks questions may not be asked from this chapter.
- No 8 Marks questions appear in the QP from Polynomials, Quadratic equations, Introduction to Trigonometry. Circles, Surface areas and volumes chapters. So, the students are advised to practice 8 marks question chapters, 4 marks question chapters and finally 2 and 1 mark. Question chapters accordingly.
- Only a few problems appear in Real numbers, Polynomials, Some applications of Trigonometry, Circles and Areas related to Circles. So, it is better to practice as many no. of problems from these chapters.

Questions as per Objectives

In the present preparation of Maths question Paper, questions appear based on knowledge, Understand, Application, Analysis, evaluation and Creation. So prepare for the exam by following the above objectives.

Weightage to objectives

Objective	knowledge	Understand	Application	Analysis	Evolution	Creation	Total
% of Marks	20	25	20	15	10	10	100
Marks	20	25	20	15	10	10	100

PREPARATION TIPS

- 8 Marks questions will appear from the following chapters under internal choice.
  Real numbers – Triangles
  Coordinate geomery – Areas related to circles
  Probability – Some applications of trigonometry
  Statistics – Arithmetic progressions
- Real Numbers, Coordinate geometry, Probability, Statistics chapters are easy to the students. So, it is good to prepare for 8 Marks questions from these chapters thoroughly.
- Triangles, Areas related to circles, some applications of Trigonometry, Arithmetic progressions chapters are difficult and So students can Omit these questions under choice. But students can practice 2 marks and 4 marks questions from these chapters.
- Graph question is asked from Pair of Linear Equations in two variables for 8 Marks. If the students prepare well here, they need not prepare for anything except for I mark questions from this chapter.
- It is better to prepare for Five 8 mark questions from Real Numbers, Coordinate Geometry, Probability, Statistics, and Pair of Linear Equations in two variables (Graph Problem).
- Then in the remaining 7 chapters you need not prepare for the 8 marks questions.
- Observe 4 marks question from polynomials, such type of questions are also in the previous Question papers. Observe them (Q.No.28)
- From Mean, Medium, Mode a formula is asked among one of them and the students are asked to explain the terms in the formula. So prepare the formulas thoroughly (Q. No 22)
- No 21 question for 4 marks from Probability and 26 Question from Arithmetic Progression are easy to prepare. Please follow SCERT Blueprint for these questions.
- Please find out the chapters which give us 4 marks, 2 Marks and 1 mark questions and follow the BLUE PRINT to practice those questions from the Text Book. It is better to practice as many number of questions from the previous papers and SCERT model papers.

PREPARATION FOR 100 MARKS

- Students are advised to review previous papers to understand the questions.
- Prepare well for all the sums in all the chapters and revise twice are thrice.
- Time bound preparation is necessary while solving the problems from the previous paper and model papers.
- To Score 100 marks, 1 mark questions play very important role. So practice all the 1 mark, 2 marks questions from the text book.
- So the students are advised to prepare an action plan for 60 days and prepare thoroughly. Then they Can Score 100 marks easily. The students are also suggested not to neglect this 60 days time and utilise, then only they succeed.

REAL NUMBERS

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1 p_2 \ldots p_n$, where $p_1, p_2, \ldots p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le \ldots \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$
$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$

LCM

LCM: The LCM of two positive integers is defined as the product of the greatest power of each prime factor, involved in the numbers.

Ex: LCM of 336, 54.
$336 = 2^4 \times 3^1 \times 7^1$
$54 = 2 \times 3^3$

LCM of 336, 54 = product of the greatest power of each prime factors of the numbers
$2^4 \times 3^3 \times 7^1 = 3024$

HCF

The HCF of two positive integers is defined as the product of the smallest power of each common prime factor in the numbers.

Ex: HCF of 336, 54
$336 = 2^4 \times 3^1 \times 7^1$, $54 = 2 \times 3^3$

HCF of 336, 54 = product of the smallest power of each common prime factors of the numbers
$2^1 \times 3^1 = 6$

- If a, b are any two positive integers, then HCF (a, b) × LCM (a, b) = a×b.

Rational numbers (Q): A number which can be written either in the form of terminating decimal or non-terminating, repeating decimal is called a rational number.

Set of Rational no.s

$$Q = \left\{ \frac{p}{q} / p, q \in z, q \ne 0, p, q \text{ are co} - \text{primes} \right\}$$

Irrational numbers (Q1): A number which cannot be written in the form of non-terminating, non-repeating is called irrational number.

Ex: √2 = 1.414..., √3 = 1.732..., π = 3.14... etc.

- An irrational number between a, b is $\sqrt{ab}$ where a, b are not perfect square numbers
- √P is irrational, where p is prime.
  Ex: √2, √3, √5, ...
- Sum (or difference) of a rational, an irrational number is irrational.
- The product (or quotient) of a non-zero rational, irrational number is irrational.
- The sum (or product) of the two irrational numbers need not be irrational.
- We will prove the irrationality of numbers by using the 'method of contradiction'.

Model Questions

1 Mark Questions

1. **If prime factorisation of 864 = $2^m \times 3^n$, then m – n —— (A)**
   A) 2 B) 3
   C) 5 D) 8
2. **Statement - A: √2 is irrational**
   Statement - B : All non terminating and non- repeating decimals are irrational (A)
   A) Both statement A, B are true
   B) Only statement A is true
   C) Only statement B is true
   D) Both statement A, B are false
3. **Two positive integers A and B are written as A = $x^3 y^2$ and B = xy^3, where *x*, y are prime numbers then LCM (A, B) = — (D)**
   A) xy B) x^2y^3
   C) x^3y^2 D) x^3y^3
4. **The unit digit of 5^{2026} is —— (A)**
   A) 5 B) 6
   C) 0 D) none of the above
5. **HCF of 17, 23, and 29 is —— (D)**
   A) 17 × 23 × 29 B) 17
   C) 17 × 29 D) 1

2 Marks Questions

1. **Check whether 6^n can end with digit '0' for any natural number n.**

Sol: If the number 6^n, for any n, where to end with the digit zero, then it would be divisible by 5. This is not possible because $6^n = (2\times3)^n = 2^n \times 3^n$; 2, 3 are primes in the factorization of 6n
∴ 6^n does not end with the digit zero for any natural number

2. **Find the LCM, HCF of 12, 15 and 21 by the prime factorization method.**

Sol: We have
12 = 2 × 2 × 3
15 = 3 ×5
21 = 3 × 7
HCF (12, 15, 21) = product of the smallest power of each common prime factor in the number = 3
LCM (12, 15, 21) = product of the greatest power of each prime factor, involved in the numbers
$= 2^2 \times 3 \times 5 \times 7 = 420$

3. **Express each of the following number as a product of it's prime factors.**
   i) 5005 ii) 7429

Sol: i) 5005 = 5 × 7 × 11 × 13
ii) 7429 = 17 × 19 × 23

4. **Find the value of x, y, z in the given factor tree**



Sol: From the factor tree.
z = 5 × 7 = 35
y = 2 × z = 2 × 35 = 70
x = 2 × y = 2 × 70 = 140

5. **Express 156 as a product of its Prime factors.**

Sol: 156 = 2 × 78 = 2 × 2 × 39
$= 2 \times 2 \times 3 \times 13 = 2^2 \times 3 \times 13$

6. **Explain why 3 × 5 × 7 + 7 is a composite number?**

Sol: 3 × 5 × 7 + 7 = (3 × 5 × 1 + 1) × 7
$= 16 \times 7 = 2^4 \times 7$
Given number can be expressed as a product of primes.
∴ By fundamental theorem of Arithmetic it is a composite number.

7. **What is the last digit of 6^{2025}**

Sol: $6^1 = 6$
$6^2 = 6 \times 6 = 36$
$6^3 = 6 \times 6 \times 6$
$= 216$
for any positive integer n, 6^n can end with 6.
∴The last digit of 6^{2025} is 6.

8. **"The sum of the two irrational numbers need not be irrational". Give example.**

Sol: If a = √3, b = – √3 are irrational.
but a + b =0, which is rational.

9. Given that HCF (306×657) = 9, find LCM (306,657)

Sol: we know that
LCM × HCF = product of two numbers
LCM × 9 = 306×657

$$LCM = \frac{306 \times 657^{73}}{9_1} = 306 \times 73 = 22338$$

Y. Vanamraj
Subject Expert
Kurnool

Daily Quiz 5

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. **If a and b are co-primes, then find the HCF (a,b)**
   1) a 2) b
   3) 1 4) 2
2. **The degree of a constant polynomial is ( )**
   1) 0 2) 1
   3) 2 4) 3
3. **Number of zeroes of a cubic polynomial ———**
   1) atmost 1 2) atmost 2
   3) atmost 3 4) atmost 4
4. **The most frequently used measure of central tendency is ( )**
   1) Mean 2) Mode
   3) Median 4) None
5. **If the height and length of the shadow of a man are the same, then the angle of elevation of the sun is ( )**
   1) 30° 2) 60°
   3) 45° 4) 15°

ప్రార్థన అంటే నోటితో అనేదీ కాదు. లోపల్లోపల అనుకునేదీ కాదు. మనసుతో చేయాలి ప్రార్థన. ప్రార్థన మనసులో మెదలి నప్పుడు ప్రేమ జాలువారాలి. ఆర్ద్రమైన మనసులో భక్తి వెల్లువై కన్నీరు కాల్వలు కట్టాలి. గుండెగూడులో నుంచి చీకటి పారిపోవాలి. దివ్య కాంతితో నిండిపోవాలి. ఆ దివ్య ప్రభువు స్మృతితో, ఆయన కురిపించే కరుణామృత కాంతివర్షంతో నీ చిన్ని గుండె పులకించి నిండిపోవాలి. పండిపోవాలి.

సముద్ర తీరాన నిలబడినప్పుడు ఒక్కొక్కరి స్పందన ఒక్కోలా ఉంటుంది. ఒకరు అలల హోరును చూసి భయపడితే, మరొకరు పాదాలను తడిపే అలల స్పర్శతో పరవశిస్తారు, ఇంకొకరు నీటిపై తేలే రంగురాళ్లను ఏరుకుంటారు. కొందరు విలువైన రత్నాల కోసం లోతుకు వెళ్తారు. తీరాన స్థిరంగా నిలబడి, దేనితోనూ అంటుకోకుండా సముద్ర గమనాన్ని గమనించేవాడే నిజమైన 'ద్రష్ట'.

● మంచిమాట

ప్రశాంత జీవన సూత్రం

మన ఆలోచనల నుండి మనం విడివడి, వాటిని కేవలం ఒక సాక్షిగా గమనించినప్పుడు, ఆ ఉద్వేగాల తీవ్రత క్రమంగా క్షీణించి మనసు ప్రశాంత నిర్మల సాగరమవుతుంది. నదిలో కొట్టుకుపోయేవాడు ప్రవాహ వేగాన్ని కొలవలేడు, తీరాన నిలబడేవాడే దాని లోతును గ్రహించగలడు. జీవితంలో సంభవించే పరిణామాలు కూడా అలల వంటివే; అవి మనల్ని తాకవచ్చు గానీ ముంచేయకూడదు. ఈ నిరంతర జాగరూకతే మనల్ని నిలబెడుతుంది. నిశ్చలత్వమే నిత్య సత్యమని గ్రహించినప్పుడే మానవుడు పరిపూర్ణుడు కాగలడు.

విశ్వజనీన ధర్మం కేవలం పూజాది క్రతువుల సముచ్చయం కాదు; అది అనంతమైన చైతన్య రహస్యాల నిధి. ముండకోపనిషత్తు ఉద్ఘాటించిన 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా...' అనే దివ్య మంత్రం మానవ మనస్తత్వానికి ఒక అద్భుత భాష్యం. ఒకే వృక్షంపై నివసించే రెండు పక్షులలో ఒకటి భౌతిక ఫలాలను భుజిస్తూ సుఖదుఃఖాలకు లోనవుతుంటే, రెండవది కేవలం 'సాక్షి'గా వీక్షిస్తూ ఆనందమయంగా ఉంటుంది. లోకంలోని ద్వంద్వాలను అనుభవించేది ఒక పక్షి అయితే, ఆ అనుభవాన్ని నిర్లిప్తతతో గమనించేది మరో పక్షి. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, ఒత్తిడి కోరల్లో చిక్కుకున్న ఆధునిక మానవుడికి ఈ సాక్షీభావమే అత్యంత ఆవశ్యకమైన సంజీవని. ఆ దివ్య దృష్టిలోనే జగత్తు అసలైన పరమార్థం నిబిడీకృతమై ఉంది. ఈ నిరంతర ఎరుక కలిగిననాడు మనిషి సామాన్య జీవి నుండి దైవత్వపు అంచులకు చేరుకుంటాడు. జ్ఞానాగ్నితో అజ్ఞానాన్ని దహించి, ఆత్మజ్ఞాన సౌరభాన్ని పొందడమే ఆర్ష సంస్కృతి మనకు బోధించే పరమ రహస్యం. మానవ జన్మ ధన్యమవ్వడానికి ఇటువంటి తాత్విక చింతన ఎంతో అవసరం.

భగవద్గీతలో కృష్ణ పరమాత్మ బోధించిన 'అసంగత్వమే' ఈ సాక్షీభావం. తామరాకుపై నీటిబొట్టులా సంసారంలో ఉంటూనే, దేనికీ అంటకుండా ఉండటం ఒక దివ్య కళ. 'నేను కోపంగా ఉన్నాను' అని కాకుండా, 'నా మనసులో కోపం అనే తరంగం ఉద్భవించింది' అని గమనించడం ప్రారంభించిన క్షణమే ఆ వికారం ఆవిరైపోతుంది. ఇది పలాయన వాదం కాదు; పరిపూర్ణమైన అవగాహనతో కూడిన ప్రశాంత స్థితి. సుఖం వచ్చినప్పుడు అది ఒక అతిథి అని, దుఃఖం సంభవించినప్పుడు అది ఒక తాత్కాలిక మేఘమని భావించాలి.

వైదిక విజ్ఞానం మనకు అందించిన ఈ అమోఘమైన దృక్పథం, వ్యక్తిని సమర్థుడిగా, సమాజాన్ని సలక్షణంగా తీర్చిదిద్దుతుంది. ఎక్కడైతే ద్వేషం ఉండదో, ఎక్కడైతే మమకారపు సంకెళ్లు ఉండవో, అక్కడ నిరతిశయమైన శాంతి విరాజిల్లుతుంది. సాక్షీభావంతో జీవించడం నేర్చుకుంటే, ప్రతి రోజూ ఒక ఉత్సవమే, ప్రతి క్షణం ఒక పరమపదమే. చీకటిని నిందించడం కంటే చిన్న దీపాన్ని వెలిగించడం మేలు అన్నట్లు, కల్లోల ప్రపంచంలో మనశ్శాంతి అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఆ పరమాత్మ స్వరూపం! లోకాః సమస్తాః సుఖినో భవంతు!

మేఘాలు వస్తుంటాయి, పోతుంటాయి; ఆకాశం మాత్రం ఎప్పుడూ నిర్మలంగానే ఉంటుంది. మన ఆత్మ ఆ ఆకాశం వంటి నిర్లిప్త స్థితి. ఇటువంటి మానసిక సంస్కారం అలవడినప్పుడు మనిషి ఏ పరిస్థితిలోనూ చెక్కుచెదరని ధైర్యంతో, ప్రశాంతతతో వ్యవహరించగలడు. అంతిమంగా, మన జీవిత నాటకంలో మనం కేవలం పాత్రధారులమే కాదు, ఆ నాటకాన్ని తిలకించే ప్రేక్షకులం కూడా అని గుర్తించడమే పరమ సత్యం. ఈ జ్ఞానమే మనల్ని బంధవిముక్తులను చేసి మోక్షమార్గాన నడిపిస్తుంది. నిష్కామ కర్మ ద్వారానే సిద్ధి కలుగుతుందని పెద్దల మాట.

– కె. భాస్కర్ గుప్తా
వ్యక్తిత్వ వికాస నిపుణులు

● ఆధ్యాత్మికథ

తిరగలి చూడాలి!

ఓ ఉదయం పాండిచ్చేరి పట్టణం నుంచి కారులో ఒక జంట తిరుమల కొండకు దర్శనానికి బయలుదేరింది. వారిది పాండిచ్చేరి స్వంత పట్టణమైనా, ప్రస్తుతం వారు అమెరికాలో నివసిస్తూ ఉన్నారు. దారి మధ్యలో తిరువళ్ళూరు వద్ద కారు పంక్చర్ అయ్యింది. కారును రోడ్డు పక్కన ఆపి టైరు మార్చుకోవడానికి అవస్థలు పడుతూ ఉన్నారు.

అదే దారిలో తిరువళ్ళూరు నుంచి తిరుమలకు మరో జంట వెళ్తూ ఉన్నారు. ఆ తిరువళ్ళూరు జంట, పాండిచ్చేరి జంటను చూసి కారు ఆపింది. సమస్య తెలుసుకుని టైరు మార్చడంలో సహాయం చేయసాగారు. మాటల్లో రెండు జంటలూ దేవుని దర్శనానికి తిరుమలకు వెళ్తున్నట్లు తెలుసుకుని సంతోషపడ్డారు.

పాండిచ్చేరి జంట కొంచెం ఒత్తిడితో ఉన్నట్లు గుర్తించింది తిరువళ్ళూరు జంట. దర్శనానికి ఇంకా చాలా సమయం ఉంది కదా, ఎందుకు ఆదుర్దా పడుతున్నారని అడిగింది. ''మేము దారిలో ఉన్న నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అక్కడ శ్రీ పద్మావతీ శ్రీనివాసుల దర్శనం చేసుకుని తిరగలి చూసి ఆపైన కొండకు రావాలి'' అని సమాధానమిచ్చింది పాండిచ్చేరి జంట.

''అవునా... నారాయణవనం అనేది స్వామివారికి కళ్యాణం జరిగిన ప్రదేశమని తెలుసు. కానీ తిరగలి గురించి తెలియదు. అక్కడి తిరగలి అంత విశేషమైనదా?'' అని ఎదురు ప్రశ్న వేశారు.

''ఎంతో విశేషమున్న తిరగలి అది. తప్పకుండా చూసి తీరాలి. గుడిలోని పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన ఉంటుంది. స్వామివారి పరిణయోత్సవ వేడుకల్లో నలుగుపిండి, వడియాల పిండి, పసుపును విసరిన తిరగలి అది. వేల సంవత్సరాలైనా అది చెక్కు చెదరలేదు. మనవారు దాన్ని భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు'' అని వివరించారు.

''అయ్యో... మేము ఇంత దగ్గర ఉండి కూడా ఇన్నాళ్ళూ చూడలేకపోయామే. మీరు అమెరికానుంచి వచ్చి దాన్ని చూస్తున్నారు'' అని ఆశ్చర్యపోయారు.

ఇంతలో టైరును మార్చే పని పూర్తయ్యింది.

అందరూ కలిసి నారాయణవనం వెళ్ళారు. ఏడుకొండలస్వామి ఎరుకలసాని వేషంలో ఆ పుర వీధుల్లోనే తిరిగినాడని తెలుసుకుని పులకరించిపోయారు. ఆకాశరాజు పుత్రిక పద్మావతిగా అవతరించిన శ్రీ మహాలక్ష్మిని శ్రీనివాసుడు వివాహమాడిన పుణ్యక్షేత్రాన్ని కనులారా చూశారు. అమ్మవారు విహారం చేసే విమాన ప్రదక్షిణ మార్గంలో పసుపు కుంకుమలు పెట్టి ఉన్న తిరగలి కనిపించింది.

అంత పెద్ద తిరగలిని తామెప్పుడూ చూడలేదని ఆశ్చర్యపోతూ ముక్కుమీద వేలు వేసుకున్నారు.

తిరగలిని భక్తిభావంతో తాకిన ఆ నలుగురూ పరవశించిపోయారు. తిరగలిని చూస్తూ ఎంతో బలవంతులైతే కానీ దాన్ని తిప్పలేరని అనుకున్నారు. అప్పట్లో మనుషులు అంత బలంగా ఉండేవారు కాబట్టి అది సాధ్యమయిందని తిరగలికి దణ్ణం పెట్టుకుని తిరుమల ప్రయాణం కొనసాగించారు.

– ఆర్.సి. కృష్ణస్వామి రాజు

● ముగ్గు ముచ్చట

మాన్యపు సింధు
రామంతాపూర్,
హైదరాబాద్

23 చుక్కలు, 3 వరసలు
సరి చుక్క, 3 వచ్చే వరకు

జ్యోతి మారెల్లి
కవిరాజ్‌నగర్,
ఖమ్మం

17 చుక్కలు
3 వచ్చే వరకు

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com



మంచు తెరలను కప్పుకున్న పచ్చని కొండ కోనలు.. మేఘాల మధ్య దోబూచులాడుతూ ఆకాశాన అద్భుతమైన భానోదయాన్ని తిలకించాలంటే అది వంజంగిలోనే సాధ్యం.

వంజంగిపై ట్రావెలర్ ఎం.జి. కిశోర్ ప్రత్యేక కథనం సాక్షి ట్రావెల్ ఈపేపర్‌లో..

సాక్షి సినిమా

● మోహన్‌లాల్, మమ్ముట్టి

దేశభక్తితో...

మమ్ముట్టి, మోహన్‌లాల్ లీడ్ రోల్స్‌లో నటించిన మలయాళ చిత్రం 'పేట్రియాట్'. నయనతార, ఫాహద్ ఫాజిల్, కుంచకో బోబన్, రేవతి ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. మహేశ్ నారాయణన్ దర్శకత్వంలో ఆంటో జోసెఫ్, కేజీ అనిల్‌కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. దాదాపు 150 రోజుల పాటు ఈ మూవీ చిత్రీకరణ జరిగిందని సమాచారం. హైదరాబాద్, విశాఖపట్నం, లండన్, శ్రీలంక, అజర్‌బైజాన్ వంటి లొకేషన్స్‌లో షూటింగ్ చేశారు. దేశభక్తి నేపథ్యంతో సాగే ఈ చిత్రంలో ఆర్మీ ఆఫీసర్‌గా మోహన్‌లాల్ నటించగా, ఓ సీక్రెట్ మిషన్‌ను టేకప్ చేస్తున్న వ్యక్తి పాత్రలో మమ్ముట్టి నటించారు. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే ఓ స్పష్టత రానుంది. ఇక 2008లో వచ్చిన 'ట్వంటీ 20' చిత్రం తర్వాత మోహన్‌లాల్, మమ్ముట్టి లీడ్ రోల్స్‌లో నటించిన 'పేట్రియాట్' పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి.

● కల్యాణి

యాక్షన్‌కు వేళాయె

హీరో ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్). ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా కొత్త షెడ్యూల్ హైదరాబాద్ శివార్లలోని ఓ స్టూడియోలో ప్రారంభమైందని ఫిల్మ్‌నగర్ సమాచారం. ఎన్టీఆర్ పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట ప్రశాంత్ నీల్. ఈ షెడ్యూల్‌లోనే ఓ యాక్షన్ సీక్వెన్స్‌ని కూడా ప్లాన్ చేశారట దర్శకుడు. హైదరాబాద్ షెడ్యూల్ తర్వాత విదేశాల్లో షూట్ చేయనున్నారని, ఈ దిశగా ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కల్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న పాన్ ఇండియా సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ మూవీని ఈ ఏడాదే రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు మేకర్స్.

● ఎన్టీఆర్

మాస్ ఎంట్రీలు ఇస్తున్నావేంటి!

● వెంకటేశ్ ● చిరంజీవి

'ఇంటెలిజెన్స్ బ్యూరో, రా ఏజెంట్, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్... ఎలాంటి క్రిమినల్‌ని అయినా ఉతికి పిండి ఆరేస్తారు', 'తప్పు చేసినోడ్ని కోసి కారం పెడతాడు'.. 'మన శంకరవరప్రసాద్‌గారు' వంటి డైలాగులతో 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ ఆరంభమైంది. చిరంజీవి హీరోగా నటించిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ట్యాగ్‌లైన్. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో హీరో వెంకటేశ్ ముఖ్య పాత్ర పోషించారు. అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్‌పై సుష్మిత కొణిదెల నిర్మించారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ ట్రైలర్‌ని ఆదివారం విడుదల చేశారు. ''శశి.. వేలు చూపించి మాట్లాడతావేంటి? ఏమనుకుంటున్నావ్? నువ్వు అంతగా తిట్టాలనుకుంటే లోపలికి వచ్చి తిట్టవా అందరూ చూస్తున్నారు ప్లీజ్', 'నా వాట్సాప్ నంబరు కొంచెం అన్‌బ్లాక్ చేయవా ప్లీజ్', 'మనల్ని టార్చర్ పెట్టే పెళ్లాం తరపు బంధువుల్ని.. మరీ ముఖ్యంగా అత్తగార్ని, మావగార్ని ఆడుకుంటుంటే ఉంటదయ్యా పిచ్చ హై వస్తుంది' అంటూ చిరంజీవి చెప్పే డైలాగులు నవ్వులు పూయించాయి. 'చూడ్డానికి మాంచి ఫ్యామిలీమేన్‌లా ఉన్నావ్.. ఇలా మాస్ ఎంట్రీలు ఇస్తున్నావేంటి?' అని చిరంజీవి అంటే.. 'మాస్ కే బాస్‌లా ఉన్నావ్.. నువ్వు ఫ్యామిలీ సైడ్ రాలేదా ఏంటి' అంటూ వెంకటేష్ చెప్పడం ట్రైలర్‌లో ఆసక్తిగా నిలిచింది.

బాలీవుడ్ ఎంట్రీ?

మలయాళ సినిమా 'లోక చాప్టర్ 1: చంద్ర'తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు కల్యాణీ ప్రియదర్శన్. ఈ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. దీంతో కల్యాణికి బాలీవుడ్ నుంచి కబురొచ్చిందట. 'ధురంధర్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత హీరో రణ్‌వీర్ సింగ్ 'ప్రళయ్' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే మూవీ చేయనున్నారనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తోంది. జాంబీల నేపథ్యంతో సాగే ఈ సర్వైవల్ థ్రిల్లర్ సినిమాకు జై మెహతా దర్శకత్వం వహిస్తారని, ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌పాత్రకు కల్యాణీ ప్రియదర్శన్‌ను సంప్రదించారట మేకర్స్. త్వరలోనే ఈ విషయంపై ఓ స్పష్టత రానుంది. అన్నీ కుదిరి ఈ ప్రాజెక్ట్‌లో కల్యాణి భాగమైతే ఆమె నటించబోయే తొలి స్ట్రయిట్ హిందీ ఫిల్మ్ 'ప్రళయ్' అవుతుంది. మరి.. బాలీవుడ్‌లో కల్యాణి ఎంట్రీ గురించి అధికారిక ప్రకటన వస్తుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

● 'దశావతార్' పోస్టర్

ఆస్కార్ బరిలో..

మరాఠి సినిమా 'దశావతార్ (2025)' అరుదైన ఘనత సాధించింది. ఆస్కార్ అవార్డుల పోటీలో నిలిచిన తొలి మరాఠీ చిత్రంగా నిలిచింది. దిలీప్ ప్రభావాల్కర్, మహేష్ మంజ్రేకర్, సిద్ధార్థ్ మీనన్, ప్రియదర్శిని ఇందాల్కర్, భరత్ జాదవ్ లీడ్ రోల్‌లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా 'దశావతార్'. సుబోద్ ఖనోల్కర్ దర్శకత్వంలో ఓషన్ ఫిల్మ్ కంపెనీ, ఓషన్ ఆర్ట్ హౌస్ సంస్థలు నిర్మించిన ఈ చిత్రం గత ఏడాది సెప్టెంబరులో విడుదలైన ఈ మూవీ సూపర్‌హిట్‌గా నిలిచి, దాదాపు రూ.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. తాజాగా 'దశావతార్' 98వ ఆస్కార్ అవార్డ్స్‌లోని మెయిన్ ఓపెన్ ఫిల్మ్ విభాగంలో పోటీలో నిలిచింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా చిత్ర దర్శకుడు సుబోద్ తెలిపారు. అలాగే ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో హిందీ చిత్రం 'హోమ్ బౌండ్' నామినేషన్ పోటీలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ నెల 22న ఆస్కార్ నామినేషన్స్ దక్కించుకున్న చిత్రాల జాబితాను అధికారికంగా ప్రకటిస్తారు. మార్చి 15న అమెరికాలో ఈ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది.

● అభిరామి

మధురై నేపథ్యంలో

యువన్ కృష్ణ, రిదాన్ కృష్ణాస్, అమ్ము అభిరామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జాకీ'. డా.ప్రగభల్ దర్శకత్వం వహించారు. పీకే 7 స్టూడియోస్‌పై ప్రేమ కృష్ణదాస్, సి.దేవదాస్, జయ దేవదాస్ నిర్మించిన ఈ తమిళ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ మూవీ టీజర్‌ని హీరో విజయ్ సేతుపతి రిలీజ్ చేసి, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ''మధురై నేపథ్యంలో సాగే 'జాకీ' కథ గ్రామాల్లో జరిగే సంప్రదాయ పొట్టేలు పోటీ చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమా ద్వారా గ్రామీణ జీవితం, ప్రజల భావోద్వేగాలు, సంప్రదాయ క్రీడను సహజంగా ప్రేక్షకులకు చూపించనున్నాం. నటీనటులు నిజమైన పొట్టేలుతో శిక్షణ తీసుకొని నటించారు'' అని చిత్ర యూనిట్ తెలిపింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగింది?

● రాహుల్ సిప్లిగంజ్

అజయ్ వేద్ హీరోగా, వ్రజన హీరోయిన్‌గా హేమ సుందర్ సుందర్ దర్శకత్వం వహించిన చిత్రం 'రిమ్ జిమ్'. రాహుల్ సిప్లిగంజ్, రాజ్ తిరందాస్ ఇతర పాత్రలు పోషించారు. ఏవీ సినిమాస్, సి విజువల్స్ బ్యానర్లపై జి. సచేతన్ రెడ్డి, డాక్టర్ మానస, శ్రీనివాసరావు నిర్మించిన ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ మూవీ నుంచి రాహుల్ సిప్లిగంజ్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా హేమ సుందర్ మాట్లాడుతూ– ''1990ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో రూపొందిన చిత్రం 'రిమ్ జిమ్'. స్నేహం, ప్రేమ, గ్యాంగ్‌స్టర్ వంటి అంశాలతో ప్రేక్షకులకు నచ్చేలా మా సినిమాను తీర్చిదిద్దాం'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: కొక్కిలగడ్డ ఇఫ్రాయిం, కెమెరా: వాసు పెండం.

నాలో అణువణువు...

● మహేంద్రన్, శ్రద్ధాదాస్

మహేంద్రన్, శ్రద్ధా దాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'త్రికాల'. మణి తెల్లగూటి దర్శకత్వంలో రిత్విక్ వేట్సా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. 'యానిమల్' మూవీ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు. ఈ సినిమాలోని 'యాలో ఈ గుబులే ఏలో..' అనే పాటను రిలీజ్ చేశారు మేకర్స్. ''నాలో అణువణువు లోలో నిండావు ఇట్టా గుట్టుగా సరే.. పిండావ్ ఇల్లా ఊపిరే..' అంటూ సాగే ఈ పాటకు రాకేందు మౌళి లిరిక్స్ అందించగా, అనురాగ్ కులకర్ణి, ఆర్తి గోవిందరాజన్ ఆలపించారు. ఈ సినిమాకు సహ నిర్మాతలు: శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి.

వర్క్ ఫ్రమ్ హోమ్

● త్రిగుణ్, పాయల్

త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, అనీష్ కురువిల్లా, శివాజీరాజా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని దర్శకత్వంలో సీహెచ్‌వీఎస్ఎన్ సమర్పణలో అరవింద్ మండెం నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో త్రిగుణ్ మాట్లాడుతూ–''పాత పద్ధతిలో ఉన్న వ్యవసాయాన్ని, మోడ్రన్ లైఫ్‌ని ఎలా కలపొచ్చు? అని చెప్పేదే మా సినిమా. వ్యవసాయం గురించి ముఖ్యమైన అంశాలను మాట్లాడుతూనే, ఎంటర్‌టైనింగ్‌గా ఈ సినిమాను తీశాం. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తాం'' అని తెలిపారు. ''వ్యవసాయం చేసే విధానంలో మార్పు రావాలనే ఆలోచనను రేకెత్తించేలా, ప్రేక్షకును అలరించేలా మా సినిమా ఉంటుంది'' అని మధుదీప్, అరవింద్, బాబ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దామోదర్ ప్రసాద్, రచయిత బీవీఎస్ రవి, పాయల్, అనీష్ కురివిల్లా, సత్యకృష్ణ, అశోక్ కుమార్ మాట్లాడారు.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

గతవారం (29-12-25 నుంచి 2-1-26 వరకు)

	సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
మార్పు	721	286
ముగింపు	85,762	26,329

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	23,222	▽	19
డోజోన్స్	48,321	▲	258
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,951	▲	20
డాక్స్	24,539	▲	49
హాంగ్‌సెంగ్	3,968	▲	4
నిక్కాయ్	50,339	▽	187

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.50	90.52
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.60	122.54
€	యూరో	ఎస్‌బీఐ	104.20	107.02
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.69	58.07
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	58.89	61.20
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.62	71.37
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.09	24.60
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.60	24.86
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.99	13.81

మీ 'లైఫ్' పాలసీ సరైనదేనా..?

ఇన్సూరెన్స్‌ను పెట్టుబడి సాధనంలా చూస్తున్నారా?

- మెచ్యూరిటీ తరువాత వచ్చే డబ్బులకు ఆశపడుతున్నారా? బంధుమిత్రుల ఒత్తిడితో బీమా పాలసీ తీసుకున్నారా? ఎండోమెంట్ ప్లాన్ ఎంతో బెటరనుకుంటున్నారా?
- ఈ కోణంలో చూస్తే డబ్బు వేస్ట్ చేసినట్లే... మన దేశంలో చాలామంది ధోరణి ఇదే
- పూర్తి టర్మ్ పాలసీతో జీవితానికి రక్షణ.. దీనికి కొన్ని రైడర్లు జోడిస్తే మంచిదే
- టర్మ్ ప్లాన్‌లో అయితేనే తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ
- ప్రీమియంలో మిగిలే మొత్తాన్ని ఎక్కడ ఇన్వెస్ట్ చేసినా మంచిదే

గుడ్డివాళ్లు ఏనుగును తాకితే...? తోక పట్టుకున్నవారికి అదో తాడులా... తొండం తాకిన వారికి అదో పాములా... నడుము భాగాన్ని తాకినవారికి అదో గోడలా అనిపించింది. అంతేతప్ప ఎవ్వరికీ అదో ఏనుగులా అనిపించలేదు. దేన్నయినా సమగ్రంగా చూడాలి తప్ప ఒకే కోణంలో చూడొద్దని చెప్పేటపుడు పురాణాల్లోని ఈ తత్వాన్ని గుర్తు చేస్తుంటారు. ప్రస్తుతం మనవాళ్లు కొంటున్న బీమా పాలసీలకూ ఇదే తత్వం వర్తిస్తోంది. ఎందుకంటే నూటికి 90 శాతం మంది బీమా అవసరాన్ని అర్థం చేసుకుని కొనటం లేదు. రకరకాల కోణాల్లో దాన్ని చూసి డబ్బులు వృథా చేస్తున్నారన్నది తాజా సర్వేల సారాంశం. ఈ సర్వేల ప్రకారం... కొందరేమో బంధుమిత్రులు బలవంతపెట్టారనో, ఏజెంట్ల ఒత్తిడి తట్టుకోలేకో మొహమాటానికి బీమా పాలసీ తీసుకుంటున్నారు. మరికొందరేమో దీన్నో పెట్టుబడి సాధనంగా, పన్ను ఆదా చేసే పాలసీగా భావించి కొంటున్నారు. ఇంకొందరేమో గడువు తీరిన తరువాత తమ చేతికి ఎంత వస్తుందన్నదానిపైనే దృష్టి పెడుతున్నారు. నిజానికి ఈ మూడూ సరికాదు. బీమా అవసరాన్ని అర్థం చేసుకుని, ఆ అవసరం కోసమే దాన్ని తీసుకోవాలి. ప్రతి ఒక్కరికీ బీమా తప్పనిసరిగా ఉండాలి కూడా. అసలు బీమా అవసరమేంటో... డబ్బులు ఎలా వృథా అవుతున్నాయో... వీటినెలా నివారించాలో వివరించే 'వెల్త్' స్టోరీ ఇది...

పన్ను మినహాయింపు చూడొద్దు

ఎండోమెంట్ ప్లాన్లలో మెచ్యూరిటీ గడువు తీరాక చేతికి అందే మొత్తంపై ఆదాయపు పన్ను ఉండదు. పైపెచ్చు చెల్లించే ప్రీమియాన్ని సెక్షన్ 80సీ కింద (పాత పన్ను విధానం) చూపించుకుని పన్ను ఆదా చేసుకోవచ్చు. చాలా మంది ఈ ప్రయోజనం కోసం ఎండోమెంట్ ప్లాన్ కొనుగోలు చేస్తుంటారు. వాస్తవానికి టర్మ్ ప్లాన్‌కు చెల్లించే ప్రీమియంపైనా ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. కాకపోతే ఎండోమెంట్ ప్లాన్లతో చివర్లో వచ్చే మొత్తాన్ని చూసుకుంటే అది మనం చెల్లించిన ప్రీమియానికి సరిపడా ఉంటుంది. దీనికి బదులు తక్కువ ప్రీమియంతో వచ్చే టర్మ్ ప్లాన్ తీసుకుని, మిగతా మొత్తాన్ని ఈక్విటీ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం వల్ల పన్ను పోను నికర రాబడి.. ఎండోమెంట్ ప్లాన్లలో కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలంలో ఇంకా పెరుగుతుంది.

రైడర్లూ అవసరమే..

జీవిత బీమాలో అదనపు రైడర్లూ మంచివే. ఎందుకంటే దేశంలో జీవిత బీమా క్లెయిమ్‌లలో 70 శాతం ప్రమాద మరణాలు లేదా ప్రమాదం కారణంగా వైకల్యానికి సంబంధించినవే ఉంటున్నాయి. అయినాసరే చాలామంది ఈ రైడర్లను తీసుకోవడానికి ఆసక్తి చూపించడం లేదు. వీటి కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయక్కర్లేదు. ఏటా రూ.200 నుంచి 1,000కే రైడర్‌లను పొందొచ్చు.

- యాక్సిడెంటల్ డెత్, యాక్సిడెంటల్ టోటల్ అండ్ పర్మనెంట్ డిజేబిలిటీ (ప్రమాద మరణం లేదా అంగ వైకల్యం) రైడర్‌లను తప్పకుండా జోడించుకోవాలి.
- వేవర్ ఆఫ్ ప్రీమియం రైడర్ కూడా అవసరమే. దీనికి ప్రీమియం రూ.100–200 వరకే ఉంటుంది. ప్రమాదాల్లో వైకల్యం పాలైన సందర్భాల్లో భవిష్యత్తు ప్రీమియం చెల్లించాల్సిన అవసరాన్ని ఈ రైడర్ తప్పిస్తుంది.
- జీవిత బీమా అయినా, ఆరోగ్య బీమా అయినా, చివరికి హోమ్ ఇన్సూరెన్స్ అయినా.. కనీసం రెండేళ్లకోసారి సమీక్షించుకోవాలి. ఆదాయంతో పాటు కుటుంబ బాధ్యతలూ పెరుగుతుంటాయి. తీసుకున్న కవరేజీ, అందులోని సదుపాయాలు తమ అవసరాలకు అనుగుణంగా ఉన్నాయా? అన్నది పరిశీలించుకోవాలి. అవసరమైతే, అదనపు కవరేజీ తీసుకోవాలి.

'ఎండోమెంట్' ఇష్టమైతే... కష్టమే

జీవిత బీమా తీసుకోవాలనుకున్నవారు ఎక్కువగా ఎండోమెంట్ ప్లాన్‌లను ఇష్టపడుతుంటారు. ఎందుకంటే ఇందులో పాలసీదారు మరణించినట్టయితే ఎంపిక చేసుకున్న కవరేజీ (సమ్ అష్యూర్డ్) మేర పరిహారం లభిస్తుంది. అలాకాకుండా

పాలసీ గడువు ముగిసే వరకు పాలసీదారు జీవించి ఉన్నా సరే... ఈ ప్లాన్‌లో ఇస్తామని చెప్పిన అంతిమ ప్రయోజనాన్ని అందిస్తారు. చాలా మందికి నచ్చేది ఇదే. ఎందుకంటే భారతీయ భావనలో 'మనం లేకపోతే' అనే పదం చాలామందికి నచ్చదు. మనం జీవించి ఉంటామన్న ఆశే అందరికీ ఉంటుంది. దానివల్లే... జీవించి ఉంటే ఇంత మొత్తం వస్తుందని ఎండోమెంట్ ప్లాన్లలో చెబుతుంటారు. చాలామంది దీన్ని చూసే కొంటుంటారు. కానీ ఇది సరికాదన్నది నిపుణుల మాట.

తప్పనిసరిగా 'టర్మ్' ఉండాలి...

అసలు లైఫ్ ఇన్సూరెన్స్ అనే పేరులోనే ఉంది కదా... అది జీవితానికిచ్చే బీమా అని. మరి జీవితానికి బీమా చేసుకుంటే చాలు కదా! ఆ బీమా మొత్తం నుంచి కూడా పెట్టుబడి తరహాలో లాభాన్ని ఆశించటమెందుకు? లైఫ్ ఇన్సూరెన్స్ టర్మ్ ప్లాన్లు అన్నవి కేవలం రక్షణ కల్పించడానికే పనికొస్తాయి. పాలసీ కాల వ్యవధిలో పాలసీదారు మరణించిన సందర్భాల్లోనే ఇవి పరిహారాన్ని చెల్లిస్తాయి. ఒకవేళ పాలసీ

గడువు తీరాక కూడా పాలసీదారు జీవించి ఉంటే చేతికి రూపాయి కూడా రాదు. చాలా మందికి ఇదే నచ్చదు. ఒక్కసారి తేడా చూద్దాం!. 30 ఏళ్ల ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఏడాదికి రూ.10–12 వేల ప్రీమియాన్ని చెల్లించడానికి సిద్ధపడతే... ఎండోమెంట్ ప్లాన్‌ను ఎంపిక చేసుకున్న సందర్భంలో రూ.2 లక్షల సమ్ అష్యూర్డ్‌తో కవరేజీ లభిస్తుంది. కాకపోతే టర్మ్ ఇన్సూరెన్స్ అయితే ఇంతే ప్రీమియానికి రూ.50 లక్షల వరకూ కవరేజీ లభిస్తుంది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి దురదృష్టవశాత్తూ మరణిస్తే రూ.2 లక్షలు సరిపోతుందా? రూ.50 లక్షలయితే కొన్నాళ్లయినా ఆ కుటుంబం నిలదొక్కుకోగలదు కదా? పాలసీ గడువు ముగిశాక కూడా బతికి ఉంటే ఆ 2 లక్షలు వెనక్కి వస్తాయన్న ఉద్దేశంతో కంటే ఎండోమెంట్ పాలసీ మంచిదా? లేక పాలసీ గడువు ముగిశాక రూపాయి రాకపోయినా... ఈ మధ్యలో ఏదైనా జరిగితే కుటుంబాన్ని ఆదుకోగల రూ.50 లక్షల పాలసీ మంచిదా? ఇదిగో... ఈ కోణంలో సమగ్రంగా ఆలోచిస్తే బీమా విషయంలో డబ్బులు వృథా కావు.

తక్కువ కాలం... తక్కువ కవరేజీ వద్దు

కొంతమంది జీవిత బీమా పాలసీలను 5 ఏళ్ల కాలానికి, పదేళ్ల కాలానికి, 15 ఏళ్ల కాలానికి కూడా తీసుకుంటూ ఉంటారు. చాలామంది ఇన్సూరెన్స్ ఏజెంట్లు వీటినే అంటగట్టడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ఎందుకంటే ఇలాంటి పాలసీలు అమ్మితే వారికి వచ్చే లాభం ఎక్కువ. ఎందుకంటే ఐదేళ్లు తిరిగేసరికి మీరు మళ్లీ ఇంకో పాలసీ తీసుకోక తప్పదు కదా... అందుకని!. ఇది

కూడా డబ్బు వృథా చేయటమే. ఎందుకంటే పాలసీదారుకు కనీసం 70 ఏళ్లు వచ్చేవరకైనా కవరేజీ ఉండాలి. అది 30 ఏళ్ల వయసులో తీసుకున్నా... లేక 40 ఏళ్ల వయసులో తీసుకున్నా సరే!. ఎందుకంటే సాధారణ అంచనాల ప్రకారం పాలసీదారుకు , 70 ఏళ్లు వచ్చేసరికి తన పిల్లలు కూడా పెద్దవాళ్లయి ఉంటారు. 70లోగా ఏమైనా జరిగితే... బీమా కవరేజీ మొత్తం కుటుంబాన్ని ఆదుకుంటుంది. ఒకవేళ 70 ఏళ్లు పూర్తయినా తను జీవించి ఉంటే పాలసీగడువు ముగిసిపోయినా పెద్దగా ఇబ్బంది ఉండదు. ఎందుకంటే అప్పటికే కుటుంబం ఎంతో కొంత సెటిలై ఉంటుంది. ఈ కోణంలో ఆలోచించి దీర్ఘకాలానికి జీవితబీమా తీసుకోవాలి తప్ప... స్వల్ప కాలానికి తీసుకుంటే అది డబ్బులు వృథా చేయటమే. దీనికితోడు చిన్నచిన్న కవరేజీ కుటుంబానికి సరిపోదని గుర్తుంచుకోవాలి. కుటుంబ పెద్ద వార్షిక సంపాదనకు కనీసం 10 నుంచి 20 రెట్ల వరకు కవరేజీ ఉంటే మంచిది. ఈ స్థాయి కవరేజీకి ప్రీమియం కట్టడం కేవలం టర్మ్ ప్లాన్లలోనే సాధ్యం.

యులిప్‌లూ ఎండోమెంట్ లాంటివే...



యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ (యులిప్స్) కూడా ఒక రకంగా ఎండోమెంట్ లాంటివే. ఎండోమెంట్‌లో బీమా చార్జీలు పోను మిగిలిన మొత్తాన్ని డెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేసి, వచ్చిన రాబడిని పాలసీదారులకు చెల్లిస్తారు. యులిప్‌లలో మోర్టాలిటీ, ప్రీమియం అలోకేషన్ తదితర చార్జీలు మినహాయించుకుని, మిగిలిన మొత్తాన్ని ఈక్విటీ సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తారు. దీంతో ఎండోమెంట్ కంటే యులిప్‌లలో కొంచెం అదనపు రాబడి (8 శాతం వరకు) ఆశించొచ్చు. కానీ, వీటిల్లో మొదటి ఐదేళ్లు లాకిన్ పీరియడ్ ఉంటుంది. బీమా సంస్థలు చార్జీల రూపంలో ఎక్కువ మినహాయించుకుంటూ ఉంటాయి. పైగా ఇది కూడా బీమా, పెట్టుబడి కలిపిన సాధనం. కనుక కవరేజీ మెరుగ్గా ఉండదు.

కోటి ఆశలతో కొత్త ఏడాది

- స్టాక్ మార్కెట్లలో బుల్ దౌడుకు చాన్స్
- కార్పొరేట్ల క్యూ3 ఫలితాలపై ఆశలు
- రూపాయి, టారిఫ్‌లు ప్రతికూలం
- మార్కెట్ విశ్లేషకుల అంచనాలు



కొత్త కేలండర్ ఏడాదిలో దేశీ స్టాక్ మార్కెట్లు బుల్ దౌడు తీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకూ రికార్డ్ స్థాయిలో అమ్మకాలు చేపట్టిన విదేశీ ఇన్వెస్టర్లు యూటర్న్ తీసుకోవచ్చనే అంచనాలు, క్యూ3 ఫలితాలపై ఆశలు, ఊపందుకుంటున్న వినియోగం ఇందుకు దోహదపడచ్చని అంచనా. గత వారం సాంకేతిక అంచనాలకు అనుగుణంగా మార్కెట్లు సరికొత్త గరిష్టాలకు చేరడం దీనిని బలపరుస్తోంది! వివరాలు చూద్దాం..

– సాక్షి, బిజినెస్ డెస్క్

ఈ వారం ప్రధానంగా భారత్‌సహా యూఎస్, చైనా పీఎంఐ ఇండెక్సుల గణాంకాలు వెలువడనున్నాయి. ఇప్పటికే ఆశావహ ఆటోరంగ విక్రయాలు, జోరుమీదున్న ఆర్థిక పురోగతి, పెరుగుతున్న ప్రభుత్వ వ్యయాలు సెంటిమెంటుకు ప్రోత్సాహాన్నివ్వనున్నాయి. అయితే డాలరుతో మారకంలో రూపాయి బలహీనతలు, వాణిజ్య టారిఫ్‌లు కొంత మేర ప్రతికూల ప్రభావానికి కారణంకానున్నాయి.

దేశీయంగా చూస్తే

- గత నెల హెచ్ఎస్‌బీసీ సర్వీసుల పీఎంఐ, కాంపోజిట్(తయారీ) పీఎంఐ తుది గణాంకాలు వెలువడనున్నాయి.
- వచ్చే వారం ప్రారంభంకానున్న క్యూ3 కార్పొరేట్ ఫలితాల సీజన్‌పై ఆశావహఅంచనాలున్నాయి. 12న ఐటీ దిగ్గజాలు టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అక్టోబర్–డిసెంబర్(క్యూ3) పనితీరును వెల్లడించనున్నాయి.
- 2025లో దేశీ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అత్యధికంగా విదేశీ ఇన్వెస్టర్లు 18.9 బిలియన్ డాలర్ల(రూ. 1.66 లక్షల కోట్లు) పెట్టుబడులు వెనక్కి తీసుకున్నారు. ఈ బాటలో 2026 తొలి రెండు రోజుల్లో సైతం నికరంగా రూ. 7,608 కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించారు. అయితే గతంలో ఇలా జరిగిన తదుపరి ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోళ్ల యూటర్న్ తీసుకున్న అంశాన్ని నిపుణులు ప్రస్తావిస్తున్నారు.

విదేశీ అంశాలు ఇలా

- ఈ వారం 2025 డిసెంబర్ నెలకు చైనా తయారీ, సర్వీసుల రంగ పీఎంఐ ఇండెక్సుల వివరాలు విడుదలకానున్నాయి. విదేశీ నిల్వలు, ద్రవ్యోల్బణ గణాంకాలు సైతం వెల్లడికానున్నాయి. మరోవైపు వివిధ యూఎస్ గణాంకాలు వెలువడనున్నాయి.

సరికొత్త రికార్డ్

గత వారం నిఫ్టీ ఇంట్రాడేలో 26,340 పాయింట్లను తాకింది. సరికొత్త గరిష్టానికి చేరి రికార్డ్ నెలకొల్పింది. గత వారం నికరంగా సెన్సెక్స్ 721 పాయింట్లు(0.84%) పుంజుకుని 85,762 వద్ద నిలవగా.. నిఫ్టీ 286 పాయింట్లు(1.1%) ఎగసి 26,329 వద్ద స్థిరపడింది.

బుల్లిష్ వేవ్‌లో..

యూఎస్ వెనెజువెలా ప్రెసిడెంట్‌ను బందీగా పట్టుకుని స్వదేశానికి తరలించిన నేపథ్యంలో ఈ వారం అంతర్జాతీయంగా ఆందోళనకర పరిస్థితులు తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఈ వారం సైతం స్టాక్ మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనుకావచ్చని అంచనా వేస్తున్నారు. అయితే జీడీపీ వృద్ధి, క్యూ3 ఫలితాలపై అంచనాలు, ప్రభుత్వ వ్యయాలు వంటి అంశాలు సెంటిమెంటుకు ప్రోత్సాహాన్నివ్వనున్నట్లు చెబుతున్నారు. వెరసి మార్కెట్లు బలాన్ని పుంజుకునేందుకే అధికంగా వీలున్నట్లు సాంకేతిక నిపుణులు భావిస్తున్నారు.

- గత వారం అంచనాలకు అనుగుణంగా నిఫ్టీ 26,000 స్థాయికి ఎగువన నిలుస్తూ 26,340 వద్ద కొత్త గరిష్టాన్ని అందుకుంది. దీంతో ఈ వారం నిఫ్టీ 26,720– 26,900 పాయింట్ల వరకూ బలపడవచ్చు. ఒకవేళ బలహీనపడితే 26,000– 25,750 పాయింట్ల స్థాయిలో మద్దతు లభించే వీలుంది.
- గత వారం 85,350 పాయింట్లను దాటి 85,762కు ఎగసింది. వెరసి ఈ వారం 86,800, 87,200 పాయింట్లవరకూ పురోగమించవచ్చు. ఇలాకాకుండా నీరసిస్తే 84,800– 84,000 పాయింట్ల స్థాయిలో సపోర్ట్ కనిపించే అవకాశముంది.

స్టాక్స్ వ్యూ

బెర్జర్ పెయింట్స్ | **బ్రోకరేజ్: జియోజిత్ ఈక్విటీ రీసెర్చ్** | **కొనొచ్చు**

ప్రస్తుత ధర: రూ. 524 **టార్గెట్: రూ. 628**

ఎందుకంటే: దేశీ పెయింట్ల మార్కెట్లో రెండో పెద్ద కంపెనీగా బెర్జర్ పెయింట్స్ నిలుస్తోంది. వ్యూహాత్మకంగా కీలకమైన 12 ప్రాంతాలలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకుంది. దేశ్యాప్తంగా 25,000కుపైగా పంపిణీదారులతో విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికం (జూలై–సెప్టెంబర్)లో ఆదాయం 2 శాతం స్వల్ప వృద్ధితో రూ. 2,827 కోట్లను తాకింది. ఇందుకు రుతుపవనాలు, పోటీ తీవ్రత ప్రభావం చూపాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులు కొనసాగినప్పటికీ వార్షిక ప్రాతిపదికన అమ్మకాల పరిమాణంలో 9 శాతం పురోగతిని సాధించింది. టైల్స్ అథెసివ్స్ నుంచి అధిక అమ్మకాలు నమోదుకావడంతో విలువపరంగా 1.1 శాతం వృద్ధిని అందుకుంది. అయితే అమ్మకపు వ్యయాలకుతోడు ఇతర వ్యయాలు పెరగడంతో నిర్వహణ లాభం(ఇబిటా) 19 శాతం క్షీణించి రూ. 352 కోట్లకు పరిమితమైంది. దీంతో ఇబిటా మార్జిన్లు సైతం 3.1 శాతం బలహీనపడి 12.5 శాతానికి చేరాయి. కాగా.. ఈ ఏడాది ద్వితీయార్థం(అక్టోబర్–మార్చి)లో పటిష్ట పనితీరు చూపే వీలున్నట్లు కంపెనీ యాజమాన్యం విశ్వసిస్తోంది. మందగించిన ముడిసరుకుల ధరలు, విభిన్న ప్రొడక్టుల విడుదల కారణంగా ద్వితీయార్థంలో స్థూల మార్జిన్లు బలపడే అవకాశముంది. మరోపక్క కొత్త స్టోర్ల ఏర్పాటు ద్వారా రిటైల్ కార్యకలాపాల విస్తరణకు కంపెనీ చర్యలు తీసుకుంటోంది. రానున్న నెలల్లో పెయింట్లకు డిమాండ్ పుంజుకోవచ్చని అంచనా. ఇందుకు సానుకూల వాతావరణ పరిస్థితులు, గతంలో నిలిచిపోయిన కొనుగోళ్లు తిరిగి ప్రారంభంకావడం వంటి అంశాలు ప్రభావం చూపే వీలుంది. వెరసి ఇకపై కంపెనీ అమ్మకాలు, లాభదాయకత, మార్జిన్లు మెరుగుపడనున్నట్లు భావిస్తున్నాం.



వోల్టాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్ | **బ్రోకరేజ్: ఎమ్‌కే గ్లోబల్** | **కొనొచ్చు**

ప్రస్తుత ధర: రూ. 7,874 **టార్గెట్: రూ. 10,000**

ఎందుకంటే: ప్రధానంగా ఇండస్ట్రియల్ విభాగంలో 15 శాతం మార్కెట్ వాటా సాధించడం.. కంపెనీ కార్యకలాపాల పటిష్టతను ప్రతిబింబిస్తోంది. వివిధ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో విస్తృతి, డిజైన్, విభిన్న ప్రొడక్టుల పోర్ట్‌ఫోలియో ద్వారా డైవర్సిఫైడ్ కస్టమర్లకు సర్వీసులు అందిస్తోంది. దీంతో ఆదాయంలో 85 శాతంవరకూ ప్రయివేట్ రంగ కస్టమర్ల నుంచి సమకూర్చుకుంటోంది. ఈ విభాగంలో కొన్నేళ్లుగా కనిపిస్తున్న డిమాండ్ సైకిల్‌ను అందిపుచ్చుకోవడంలో కంపెనీ వ్యూహాత్మకంగా ముందుంది. తద్వారా అత్యధికస్థాయిలో లబ్ధిని పొందనుంది. ఇందుకు ప్రయివేట్ రంగంలో పుంజుకోనున్న పెట్టుబడులు, తయారీ రంగానికి దన్నుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం(పీఎల్ఐ) తోడ్పాటునివ్వనున్నాయి. ప్రస్తుతం వృద్ధిలో నున్న సోలార్ ఎనర్జీ, రైల్వే రంగ పెట్టుబడులు, ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ మౌలిక సదుపాయాలకు పెరుగుతున్న డిమాండ్, గ్రీన్ హైడ్రోజన్, డేటా సెంటర్లు కంపెనీకి మరిన్ని అవకాశాలకు తెరతీయనున్నాయి. వెరసి రానున్న కాలంలో కంపెనీ రెండంకెల స్థాయిలో ఆదాయ వృద్ధిని సాధించనున్నట్లు భావిస్తున్నాం. ఇందుకు సామర్థ్య విస్తరణసహా.. పటిష్ట బ్యాలెన్స్‌షీట్ సహకరించనున్నాయి. అయితే ఈ విభాగంలో పలు కంపెనీలు తయారీ సామర్థ్య విస్తరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయి. దీంతో ప్రొడక్టు సరఫరాలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో మార్జిన్లు కొంతమేర బలహీనపడే వీలుంది. అయితే కంపెనీ నిరంతరంగా ఆర్డర్లు సాధిస్తోంది. అంతేకాకుండా కంపెనీ ప్రొడక్టులపట్ల పెరుగుతున్న కస్టమర్ల ఆసక్తితో అధిక ఆదాయాన్ని యాజమాన్యం అంచనా వేస్తోంది. రూ. 1,400 కోట్ల విలువైన ప్రస్తుత ఆర్డర్‌బుక్ దీనికి నిదర్శనంగా ప్రస్తావిస్తోంది.

గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

పాఠకుల ప్రశ్నలు.. నిపుణుల సమాధానాలు

మీ సందేహాలకు నిపుణుల ద్వారా సమాధానాలు కావాలంటే business@sakshi.comకు మెయిల్ చేయండి.

రియల్టీ..

ఆదాయంతో పోల్చితే గృహ రుణంపై చెల్లించే ఈఎంఐ ఎంతవరకూ ఉండాలి?

సాధారణంగా అయితే గృహ రుణంపై చెల్లించే ఈఎంఐగా మీ ఆదాయంలో 30 శాతాన్ని మించకపోతే మంచిది. 35–40 శాతమైతే కాస్త రిస్కే. ఎందుకంటే నెలవారీ క్యాష్ ఫ్లో తక్కువగా ఉంటుంది. ఇక 40 శాతం దాటితే వద్దనే చెప్పాలి. ఇంటి ఖర్చులకు డబ్బులు మిగలటం చాలా కష్టమవుతుంది. మెడికల్, ఉద్యోగ ఎమర్జెన్సీలు తలెత్తితే మేనేజ్ చేయటం కష్టం. అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇరుక్కుపోయే ప్రమాదముంటుంది. ఒకవేళ ఎక్కువ మంది సంపాదిస్తుంటే, 6–12 నెలల ఎమర్జెన్సీ నిధి చేతిలో ఉన్నపుడు, ఇతరత్రా రుణాలేవీ లేనప్పుడు మాత్రం 40 శాతానికి అటూ ఇటుగా ఉన్నా మేనేజ్ చేయొచ్చు.

బ్యాంకింగ్..

నా భార్యతో జాయింట్‌గా ఎఫ్‌డీలను ఓపెన్ చేయొచ్చా? పన్ను ప్రయోజనాలు?

ఇద్దరూ కలిసి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఓపెన్ చేయటానికి ఇబ్బందులుండవు. పన్ను ప్రయోజనాలు ఫస్ట్ హోల్డర్‌కే వర్తిస్తాయి. ఎఫ్‌డీ తెరిచేటపుడు దాన్ని విత్‌డ్రా చేయటం, రెన్యూవల్ చేయటం వంటి హక్కులు ఇద్దరిలో ఏ ఒక్కరికైనా ఉండేలా స్పష్టంగా పేర్కొనాలి. అలాకాని పక్షంలో ఫస్ట్ హోల్డర్‌కే ఆ హక్కులుంటాయి. తన మరణం తరువాతే మిగిలిన వ్యక్తికి వస్తాయి. ఇద్దరు కలిసి ఎఫ్‌డీ తెరిటేపుడు ఒకరు సీనియర్ సిటిజన్ అయితే వారినే ఫస్ట్ హోల్డర్‌గా పేర్కొంటే వడ్డీ కాస్త ఎక్కువ వస్తుంది. లేని పక్షంలో ఇద్దరిలో ఎవరు తక్కువ ట్యాక్స్ బ్రాకెట్లో ఉంటారో వారి పేరిట తెరిస్తే... వడ్డీపై పన్ను తక్కువ చెల్లించాల్సి వస్తుంది.

బంగారం



బంగారం ఆన్‌లైన్లో కొన్నాను. దీన్ని తనఖా పెట్టవచ్చా?

ఆన్‌లైన్లో కాయిన్లు, ఆభరణాల రూపంలో కొంటే దాన్ని తనఖా పెట్టవచ్చు. స్వచ్ఛతకు సంబంధించిన కొన్ని నిబంధనలున్నాయి. వాటికి లోబడి బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు తనఖా పెట్టుకుంటాయి. ఒరిజినల్ బిల్లు తప్పనిసరిగా ఉండాలి. బంగారం 22 లేదా 24 క్యారెట్ల స్వచ్ఛతను కలిగి ఉండాలి. హాల్‌మార్క్ ఉంటే ఈజీగా అంగీకరిస్తారు. కొన్ని బ్యాంకులైతే ప్రయివేటు మింట్‌ల నుంచి వచ్చిన కాయిన్లను 50 గ్రాములకన్నా ఎక్కువ తీసుకోవటం లేదు. అలాంటి పక్షంలో ముత్తూట్, మణప్పురం వంటి ఎన్‌బీఎఫ్‌సీలు బెటర్. మీకు బంగారంపై రుణం సత్వరం కావాలంటే ఎన్‌బీఎఫ్‌సీలే నయం. బ్యాంకులు నిబంధనల విషయంలో కఠినంగా ఉంటాయి.

స్టాక్ మార్కెట్...

ట్రేడింగ్ ఖాతా ఓపెన్ చేయడానికి నిబంధనలేంటి? సిబిల్ స్కోరు అవసరమా?

ట్రేడింగ్ ఖాతా తెరవటానికి సిబిల్ స్కోరు అవసరం లేదు. కాకపోతే 18 ఏళ్లు నిండి ఉండాలి. పాన్ కార్డు, ఆధార్ నంబరు, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబరు, ఈమెయిల్ ఉండాలి. షేర్లలో ఇన్వెస్ట్ చేయటం వరకూ పర్వాలేదు గానీ... ఎఫ్అండ్ఓ, కమోడిటీ–కరెన్సీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ చేయాలంటే మాత్రం ఆదాయపు ధ్రువీకరణ పత్రం అవసరం. దీనికోసం ఐటీఆర్, 3 నెలల శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్, నెట్‌వర్త్ సర్టిఫికెట్ వంటివాటిలో ఏదైనా సరిపోతుంది. షేర్లను హోల్డ్ చేయడానికి డీమ్యాట్ ఖాతా తప్పనిసరి. మనకైతే మామూలు కేవైసీ సరిపోతుంది. ఎన్ఆర్ఐలకు ప్రత్యేక ఎన్ఆర్ఈ ఖాతా అవసరం.

మ్యూచువల్ ఫండ్స్...



సిప్‌లలో ఎంతశాతం రాబడిని ఆశించవచ్చు?

సిప్‌లలో రాబడులనేవి అది ఏ తరహా ఫండ్.. ఎంతకాలం ఇన్వెస్ట్ చేశారన్నదానిపై ఆధారపడి ఉంటుంది. పదేళ్లకు మించి చూస్తే... లార్జ్‌క్యాప్ ఫండ్లు 10–012 శాతం, మిడ్ క్యాప్ ఈక్విటీ 12–15 శాతం, స్మాల్ క్యాప్ ఈక్విటీ 14–18 శాతం, హైబ్రిడ్ ఫండ్లు 8–10 శాతం, డెట్ ఫండ్లు 5–7 శాతం రాబడులను అందించిన పరిస్థితి ఉంది. సిప్‌లు కనీసం ఏడేళ్లకు పైబడి చేస్తేనే మంచి ఫలితాలొస్తాయి. స్వల్పకాలానికైతే ఒకోసారి నెగెటివ్ రాబడులూ ఉండొచ్చు. మార్కెట్లలో ఎగుడుదిగుళ్లు సహజం. వాస్తవ రాబడులనేవి మార్కెట్ సైకిల్స్, మీరు ఎంచుకున్న ఫండ్ నాణ్యత, మీ క్రమశిక్షణపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా.. దీర్ఘకాలమైతేనే 'సిప్' చెయ్యండి.

ఇన్సూరెన్స్

హెల్త్ ఇన్సూరెన్స్‌కు టాప్–అప్ చేయించడం మంచిదేనా?

హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీ తక్కువగా ఉందని భావిస్తే టాప్–అప్ మంచిదే. మీ అవసరాలు, బడ్జెట్ కూడా చూసుకోవాలి. టాప్–అప్ మీ ఇన్సూరెన్స్ మొత్తం సరిపోని పక్షంలో మాత్రమే అక్కరకొస్తుంది. అంటే మీకు రూ.5 లక్షల బీమా ఉందనుకుందాం. రూ.10 లక్షలకు టాప్–అప్ తీసుకుంటే... మీకు అవసరం వచ్చినపుడు రూ.5 లక్షలు పూర్తయిపోయాక ఈ టాప్ అప్ మొత్తం అక్కరకొస్తుంది. అందుకని మీకు ప్రస్తుత ఇన్సూరెన్స్ సరిపోదని భావిస్తున్నపుడే టాప్–అప్ వైపు చూడాలి. మీరు యువకులై ఉండి, మీకు కవరేజీ గనక రూ.10 లక్షల వరకూ ఉందనుకుందాం. అపుడు టాప్–అప్ అవసరం చాలా తక్కువపడుతుంది.

మీది రిస్క్ తీసుకునే స్వభావం కాకపోతే,
మీరు వ్యాపారం నుంచి బయటపడడం ఉత్తమం
- రే క్రోక్,
మెక్‌డొనాల్డ్స్ వ్యవస్థాపకుడు

కొద్ది రోజులేగా... అద్దె చెల్లిద్దాం..!

తరచూ ప్రాంతాలు మారే వారికోసం రెంటల్ విధానం

- ఫర్నిచర్ నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకూ అద్దెకు
- కొనటంతో పోలిస్తే గణనీయంగా ఆదా
- గిగ్ వర్కర్లు, ఐటీ, స్టార్టప్ ఉద్యోగుల్లో కొత్త ట్రెండ్
- సామగ్రిని కొని... ప్రతిసారీ తరలించాలంటే సమస్యే
- విక్రయిద్దామన్నా 30–50 శాతం వరకూ నష్టపోయే చాన్స్
- శాశ్వతంగా ఒకేచోట ఉండేవారికి మాత్రం కొనుగోలే బెటర్

మెయింటెనెన్స్ భారం ఉండదు..

సొంతంగా కొనుక్కున్న ఫర్నిచరుకు, ఉపకరణాలకు సమస్యలేవైనా వస్తే రిపేర్లు చేయించేందుకు కంపెనీలు, టెక్నీషియన్ల వెంట పడాల్సి వస్తుంది. వాళ్లు వచ్చే దాకా నమ్మకం ఉండదు. వారు తీరా వచ్చి, ఎస్టిమేషన్ చెబితే, రిపేరు కోసం పెట్టే ఖర్చుతో పోలిస్తే పాత దాన్ని ఎంతో కొంతకు ఎక్స్చేంజీకి పెట్టేసి, కొత్తదే కొనుక్కోవచ్చు కదా అనే ఫీలింగూ కలుగుతుంది. అంటే ఒక రకంగా వేలు పోసి కొనుక్కున్న వస్తువుకు రిపేరు వస్తే మనశ్శాంతి లేకుండా పోవడంతో పాటు పర్సుకూ ఫ్రెష్‌గా చిల్లుపడే పరిస్థితి ఉంటోంది. ఇలా కొనుక్కునే బదులుగా అద్దెకే తీసుకుంటే.. ఈ రిపేర్లు గట్రా వచ్చినప్పుడు, సమాచారం ఇస్తే, బాదరబందీ అంతా సదరు కంపెనీయే చూసుకుంటుంది. ఏసీ బ్రేక్‌డౌన్ అయ్యిందా. కంపెనీయే మారుస్తుంది. వాషింగ్ మెషీన్ సమస్య వచ్చిందా. ఉచితంగా సర్వీస్ అందిస్తుంది. మరమ్మత్తుల తలనొప్పి గానీ రీసేల్ గురించి ఆందోళన గానీ చెందనక్కర్లేదు.

రవి ఏడాది కిందటే బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చాడు. మళ్లీ ఇపుడు రవి కంపెనీ బెంగళూరుకు వెళ్లమంటోంది. మరి ఇలా మారినపుడల్లా ఇల్లు మారాలి సరే...! ఇంటితో పాటు మొత్తం సామగ్రిని తరలించుకోవాలా? ఇలా ఫర్నిచర్‌ను, ఎలక్ట్రానిక్ వస్తువుల్ని తీసుకెళ్లటం తలకుమించిన పని. పైపెచ్చు కొన్ని పాడవుతాయి. పోనీ ఇక్కడే కొన్నింటిని విక్రయించేద్దామంటే... కొన్న ధరలో కనీసం 50 శాతం కూడా రాదాయె!. పైపెచ్చు అక్కడ మళ్లీ కొత్తవి కొనుక్కోవాలి. మరి దీనికి పరిష్కారమేంటి?

అందుకేనేమో! రవి బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్‌కు వచ్చాక కూడా పెద్దగా సామగ్రి తెచ్చుకోలేదు. కావాల్సిన ముఖ్యమైన వస్తువుల్ని నెలవారీ అద్దెకు తీసుకున్నాడు. ఇంటద్దెతో పాటే వాటికీ ప్రతినెలా కొంత చెల్లిస్తున్నాడు. ఇపుడు మారేటపుడు వాటిని ఇక్కడే ఇచ్చేసి... మళ్లీ బెంగళూరులో వేరే వస్తువులు అద్దెకు తీసుకోవచ్చునని అనుకున్నాడు. అందుకే తనకు ఇలా మారటం పెద్దగా ఇబ్బంది అనిపించటం లేదు. మరి ఈ పద్ధతి ఎవరికి మంచిది? నానాటికీ ప్రాచుర్యం పొందుతున్న 'రెంటింగ్ ఫర్నిచర్' విధానం ఎవరికి అనుకూలం? ఇదంతా వివరించేదే ఈ 'వెల్త్ స్టోరీ'

నవతరం ఉద్యోగాల్లో విపరీతంగా మార్పులొస్తున్నాయి. కొన్నాళ్లు ఓ చోట ఇంకొన్నాళ్లు మరో చోట పనిచేయాల్సి వస్తోంది. ఐటీ, స్టార్టప్‌లలో పని చేసేవారు, గిగ్ వర్కర్లు ప్రతి 18– 30 నెలలకు వేరే నగరాలకు మారుతున్నారు. ఇలా మారినప్పుడల్లా పాత ఫర్నిచరును విక్రయిద్దామంటే 30–50% నష్టపోవాల్సి వస్తోంది. కొత్త ఊళ్లో సాధారణంగా ఓ డబుల్ బెడ్రూమ్ ఇంటి కోసం ఫర్నిచర్ వగైరా కొనుక్కోవాలంటే సుమారు రూ.2– 3 లక్షల వరకు అవుతోంది. అదే అద్దెకు తీసుకుంటే నెలకు రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకు కడితే సరిపోతోంది. ఇక సెక్యూరిటీగా డిపాజిట్ చేయాల్సి న మొత్తం పెద్దగా ఉండటం లేదు. ఉన్నా.. చాలా తక్కువ. పైపెచ్చు గడువు తీరాక వెనక్కి తిరిగి వస్తుంది. దీనివల్ల ముందస్తుగా పడే భారం గణనీయంగా తగ్గుతుంది.

రెంట్‌కు అందించే సంస్థలివీ...

రెంటొమోజో: గృహోపకరణాలు, వర్క్-ఫ్రం-హోమ్ సెటప్‌లు

ఫర్లెంకో: ప్రీమియం ఫర్నిచర్ ప్యాకేజీలు

రెంటికిల్: చిన్న కుటుంబాలకు, విద్యార్థుల బడ్జెట్‌కి అనుకూలం

పరిస్థితిని బట్టి నిర్ణయం..

ఫర్నిచర్, గృహోపకరణాలను అద్దెకు తీసుకోవాలా లేదా కొనుక్కుంటే మంచిదా అనేది పరిస్థితిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 24– 30 నెలలకు మించి మారే అవసరం లేకపోతే అద్దెకు తీసుకోవడం కన్నా కొనుక్కోవడమే మంచిది. ఎందుకంటే అంత సుదీర్ఘ వ్యవధిలో కొనుగోలు కోసం ఖర్చు పెట్టే దానికన్నా అద్దె రూపంలోనే ఎక్కువగా కట్టాల్సి వస్తుంది. పైగా రీసేల్ చేసే అవకాశం గానీ సొంతం చేసుకునే పరిస్థితి గానీ ఉండదు. సొంతిల్లు ఉండి, ఒకే చోట చోటే ఉద్యోగం చేస్తూ స్థిరపడిన వారికైతే అద్దెకన్నా కొనుక్కోవటమే శ్రేయస్కరం.

చూసుకోవాల్సిన విషయాలివీ..

అద్దెకు తీసుకునేటప్పుడు చూసుకోవాల్సిన విషయాలు కొన్ని ఉంటాయి. ముఖ్యంగా బయటకు చెప్పని రహస్య చార్జీలేమైనా ఉన్నాయేమో తెలుసుకోవాలి. అలాగే గడువుకన్నా ముందుగానే తిరిగి ఇచ్చేస్తే భారీగా పెనాల్టీలేవైనా ఉంటాయేమో కనుక్కోవాలి. సాధారణంగా వాడకం వల్ల పాడవడం కాకుండా ఇతరత్రా ఏవైనా కారణాలతో పాడైతే విధించే డ్యామేజీ చార్జీలు ఏ స్థాయిలో ఉంటాయనేది కూడా చూసుకోవాలి. అలాగే మొదటి విడత తర్వాత రెంటు ఎంత మేర పెరుగుతుందో తెలుసుకోవాలి. షరతులు మొదలైనవన్నీ క్షుణ్నంగా తెలుసుకుని స్మార్ట్‌గా నిర్ణయం తీసుకోవాలి.

బంగారు గృహాల భారతదేశం

సచిన్ సావ్రికర్
మేనేజింగ్ పార్ట్‌నర్, ఆర్థా భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్‌సీ ఎల్ఎల్‌పీ

ప్రముఖ వజ్రాల వ్యాపార సంస్థ డీ బియర్స్ వజ్రాలను ''స్త్రీలకు అత్యంత ప్రియమైనవిగా'' ప్రచారం చేసినా, భారత మహిళల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నది మాత్రం బంగారమే. ఆభరణాలుగా అలంకరణకు మాత్రమే కాకుండా, విలువ తగ్గని ఆస్తిగా (ఖరీదైన కారు లేదా తాజా ఐఫోన్ లాగా కాదు) బంగారం భారతీయులకు సంపద సృష్టిలో విప్లవాత్మక పాత్ర పోషించింది.

బిలియన్ డాలర్ల సంపద సృష్టి

2011 నుంచి 2024 మధ్య భారత్ భారీగా బంగారం దిగుమతి చేసుకుంది. దీనివల్ల వాణిజ్య లోటు పెరిగిందనే విమర్శలు వచ్చాయి. కానీ నేటి ధరలతో చూసుకుంటే, ఈ బంగారం భారత కుటుంబాలకు అసాధారణమైన సంపదను సృష్టించింది.

ఈ కాలంలో దిగుమతి చేసిన బంగారం విలువ సుమారు ఒక ట్రిలియన్ డాలర్లకు పెరిగింది.దాదాపు 175% పెరుగుదల. భారతదేశ ప్రస్తుత విదేశీ మారక నిల్వలకంటే ఇది ఎక్కువ కావడం గమనార్హం. అప్పట్లో వాణిజ్య లోటుపై ఆందోళన వ్యక్తం చేసిన విశ్లేషకులు, దీర్ఘకాల సంపద సృష్టిని అంచనా వేయలేకపోయారు.

ఆభరణాల రీ–ఎగుమతులు – గ్లోబల్ జువెలరీ హబ్‌గా భారత్

దిగుమతి చేసిన బంగారంలో కొంత భాగం ఆభరణాల రూపంలో మళ్లీ విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఇది ప్రపంచ ఆభరణాల తయారీ, వ్యాపార కేంద్రంగా భారతదేశానికి ఉన్న స్థానాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే దేశీయంగా నిల్వ ఉన్న అపారమైన బంగారం సంపద ప్రాధాన్యతను ఏమాత్రం తగ్గించదు.

భారత కుటుంబాల వద్ద 25,000–30,000 టన్నుల బంగారం

అంచనాల ప్రకారం భారత కుటుంబాల వద్ద 25,000 నుంచి 30,000 టన్నుల బంగారం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ నిల్వలలో ఒకటి. ప్రస్తుత ధరలతో దీని విలువ 3.4 ట్రిలియన్ డాలర్ల నుంచి 4.1 ట్రిలియన్ డాలర్ల మధ్య ఉంటుంది. ఇది భారత గృహ సంపదలో బంగారం ఎంత కీలక భాగమో స్పష్టం చేస్తోంది.

2025లో బంగారం బ్లాక్‌బస్టర్, 2026పై అంచనాలు

భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణ భయాలు, కేంద్ర బ్యాంకుల భారీ కొనుగోళ్లు ఇవన్నీ కలిసి 2025లో బంగారాన్ని బ్లాక్‌బస్టర్ ఆస్తిగా మార్చాయి. భారతదేశంలో పెళ్లిళ్లు, పండుగలు, పెట్టుబడుల కారణంగా డిమాండ్ నిలకడగా కొనసాగింది.

అయితే 2026కి చూస్తే, బంగారంపై దృక్పథం సానుకూలంగానే ఉన్నా కొంత జాగ్రత్త అవసరం. ద్రవ్య విధానాలు, వడ్డీ రేట్లు, కరెన్సీ మార్పులు బంగారం ధర విషయంలో కీలక పాత్ర పోషిస్తాయి. ద్రవ్యోల్బణం దీర్ఘకాలం కొనసాగితే బంగారం కొనుగోలు శక్తిని కాపాడే కీలక రక్షణగా నిలుస్తుంది. వడ్డీ రేట్లు తీవ్రంగా పెరిగినా, దీర్ఘకాలంలో బంగారం విలువ నిలకడగా ఉంటుంది.

పోర్ట్‌ఫోలియోలో బంగారం

ఆర్థిక నిపుణులు సాధారణంగా పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో 5–10% బంగారానికి కేటాయించమని సూచిస్తారు. ఇది ఈక్విటీల వృద్ధితో సమతుల్యతను కలిగిస్తుంది. ఇప్పటికే భౌతిక బంగారం ఎక్కువగా కలిగి ఉన్నవారు, లిక్విడిటీ కోసం గోల్డ్ ఫండ్స్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు. కొత్త ఏడాదిలో బంగారంలో పెట్టుబడులకు కొత్త మార్గాలు తెరుచుకోనున్నాయి. సావరిన్ గోల్డ్ బాండ్లు, గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్ వంటి మార్గాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వ నిబంధనల మార్పులతో, ఫండ్ మేనేజ్‌మెంట్ సంస్థలు బంగారం వంటి కమోడిటీల్లో పెట్టుబడి పెట్టే కొత్త ఫండ్స్‌ను ప్రారంభించనున్నాయి. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ కేంద్రంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో, భౌతిక బంగారం ఆధారిత, ప్రొఫెషనల్‌గా నిర్వహించే గోల్డ్ ఫండ్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇవి రెసిడెంట్ ఇండియన్లు, ప్రవాస భారతీయులకు ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశాలను కల్పిస్తాయి.

ముగింపు

ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న నేపథ్యంలో, 2026లో కూడా బంగారం భారత పెట్టుబడిదారుల వ్యూహాత్మక ఆస్తిగా కొనసాగనుంది. ధరల్లో హెచ్చుతగ్గులు సహజమే అయినా, సంస్కృతి, గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, అపారమైన నిల్వ విలువ ఇవన్నీ బంగారాన్ని సంపద రక్షణలో అనివార్య భాగంగా నిలుపుతున్నాయి. సంప్రదాయ బంగారంతో పాటు ఆధునిక పెట్టుబడి సాధనాలను కూడా వినియోగించుకుంటే, పెట్టుబడిదారులు లాభాలను పొందుతూనే ఆర్థిక ఉపద్రవాలను సమర్థంగా ఎదుర్కొగలరు.

కొత్త చట్టంలో జీతాల మీద ఆదాయం

కె.సీహెచ్. ఎ.వి.ఎస్.ఎన్ మూర్తి | **కె.వి.ఎన్ లావణ్య**
ట్యాక్సేషన్ నిపుణులు

ముందుగా ట్యాక్స్ కాలమ్ పాఠకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు... అరవై ఏళ్లు దాటిన ఆదాయపన్ను చట్టంకు బదులుగా దాని స్థానంలో కొత్త ఆదాయపు పన్ను 2025 వస్తోంది. పేరులో 2025 అని ఉన్నా అమలు మాత్రం 1.4.2026 నుంచి వస్తోంది. ఈ వారం జీతాలకు సంబంధించిన అంశాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరం 31–3–2026తో ముగుస్తుంది. దీనికి, అంటే 2025–26 ఆర్థిక సంవత్సరానికి 2026–27ని అస్సెట్‌మెంట్ ఇయర్ అంటారు. ఆర్థిక సంవత్సరం 2024–25 సంవత్సరం వరకు 1961 చట్టం వర్తిస్తుంది. 2024–25, అంతకుముందు ఆర్థిక సంవత్సరం వర్తించే 1961 చట్టంలో జీతం నిర్వచనం, దీని పరిధి, పలు అంశాలు ఉన్నాయి. ఏ పేరుతో పిలిచినా, యజమాని తన ఉద్యోగికి ఇచ్చిన డబ్బుకి ఇవి వర్తిస్తాయి. ఇక ట్యాక్సబిలిటీ విషయాకొస్తే, చేతికొచ్చినా, రాకపోయినా హక్కుగా ఏర్పడ్డా, జీతం పన్ను పరిధిలోకి వస్తుంది. డిడక్షన్ల జోలికొస్తే సాండర్డ్ డిడక్షన్‌ను, వృత్తి పన్ను డిడక్షన్ చేస్తారు. పాత పద్ధతిలో అయితే ఛాప్టర్ VI ప్రకారం మినహాయింపులు ఇస్తారు. ఇవి చాలా ఉన్నాయి. కొత్త పద్ధతి ప్రకారం డిడక్షన్లు చాలా తక్కువ. పాత పద్ధతి చూస్తే తక్కువ శ్లాబులు .. ఎక్కువ రేట్లు. కొత్త పద్ధతిలో బేసిక్ శ్లాబ్ ఎక్కువ. శ్లాబులు ఎక్కువ. రేట్లు చాలా తక్కువ.

ఇప్పుడు రాబోయే మార్పులు:

- → చట్టం సులభరీతిలో ఉంది.
- → నిర్వచనాలు, పన్ను పరిధి అంశాల్లో ఎటువంటి మార్పులేదు.
- → ఇక నుంచి అకౌంటింగ్ ఇయర్, అస్సెస్‌మెంట్ సంవత్సరం అని ఉండదు.
- → ఒకే ఒక పదం... దానిపేరే ఆదాయపు సంవత్సరం. కావున ఎటువంటి పొరబాటుకి తావు లేదు.
- → 2025–26 ఆర్థిక సంవత్సరం నుంచి మొత్తం నికర ఆదాయం .. అంటే ట్యాక్సబుల్ ఇన్‌కం .. సంవత్సరానికి రూ.12,00,000 వరకు పన్ను పడదు. ఉద్యోగస్తులకు స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేల వరకు ఉంటుంది. కాబట్టి ఉద్యోగస్తులకు రూ.12,75,000ల వరకూ ఎటువంటి పన్ను పడదు.
- → మీ ఆదాయం... నికర ఆదాయం రూ.12,00,00 లోపల ఉన్నట్లు అయితే ట్యాక్స్ పడదు.
- → దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు ప్రణాళిక చేసుకోవచ్చు. ఉదాహరణకు, ఇంటి మీద హక్కులు జాయింట్‌గా ఉంటే, ఆ అద్దెని ఇద్దరికి అకౌంటులో సర్దుబాటు చేయడం. రెండవ ఉదాహరణగా ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద వచ్చే వడ్డీ... ఒకరి పేరు మీదనే అన్ని డిపాజిట్లు ఉంచుకోకుండా ఇతర భాగస్వామి మీద బదిలీ చేయడం. అయితే ఈ రెండింట్లో ఏది చేసినా కాగితాలు ముఖ్యం. మరే, అగ్రిమెంట్లు రాసుకోకపోయినా ఓనర్‌షిప్.. టైటిల్ డీడ్స్‌లో ఇద్దరి పేరుండటం, అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఆయా వ్యక్తి పేరు మీద ఉండటం.
- → రిబేటు రూపంలో బేసిక్ లిమిట్ రూ.12,00,000 పెంచినట్లే తప్ప, ఆదాయం రూపంలో కాదు. గతంలో ఎన్నో ఉదాహరణలు ఇచ్చాం.
- → 2025–26 ఆర్థిక సంవత్సరం కొత్త పద్ధతి ప్రకారం బేసిక్ లిమిట్... శ్లాబులు... రేట్లు మీకు సుపరిచితమే.
- → అలాగే పాత పద్ధతిలో కూడా...

చివరిగా, ప్రాథమిక, మౌలిక విషయాల్లో మార్పు లేనప్పటికీ, విషయ విశదీకరణలో, సరళత్వం కన్పిస్తుంది. కొత్త పద్ధతిలో వెళ్లడానికి ప్రోత్సాహకరంగా ఉంది. అవే సర్కిళ్లు, అవే డివిజన్లు, అవే పద్ధతులు, అదే మదింపు పద్ధతి విధానం, నోటీసులు, సమన్లు, జవాబులు, వడ్డీలు, పెనాల్టీలు, అధికార్ల అభిమతం, హక్కులు, అధికారాలు, బాధ్యతలు, విధివిధానాలు మారవు. అలాగే కొనసాగుతాయి. పాతసీసాలో కొత్త నీరు. పేరు మారితే పెత్తనం పోతుందా. భాషను మార్చినా, వేషము మార్చినా అధికార్లు అలాగే ఉండాలి.



పన్నుకు సంబంధించిన సందేహాలు ఏవైనా ఉంటే పాఠకులు
business@sakshi.comకు ఈ-మెయిల్ పంపించగలరు.

అన్ని విభాగాల్లో పెట్టుబడులు

నిప్పన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్

ప్రస్తుతం మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ కంపెనీలతో పోల్చి చూస్తే లార్జ్‌క్యాప్ కంపెనీల వ్యాల్యూయేషన్లు ఆకర్షణీయంగా ఉన్నాయన్నది నిపుణుల విశ్లేషణ. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగాల్లోనూ కొన్ని కంపెనీల షేర్లు ఆకర్షణీయ వ్యాల్యూయేషన్ల వద్ద లభిస్తుంటే, చాలా కంపెనీలు అధిక విలువల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఇన్వెస్టర్లు దీర్ఘకాల లక్ష్యాల కోసం లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ ఇలా అన్ని విభాగాల మధ్య పెట్టుబడులను వైవిధ్యం చేసుకోవాలి. లార్జ్‌క్యాప్‌లో రిస్క్ తక్కువ, రాబడులు మోస్తరుగా ఉంటాయి. మిడ్, స్మాల్‌క్యాప్‌లో రిస్క్ ఎక్కువ. రాబడులూ అధికంగా ఉంటాయి. కనుక పరిస్థితులకు అనుగుణంగా వివిధ విభాగాల్లో పెట్టుబడుల కేటాయింపులను మారుస్తూ, రిస్క్‌ను పరిమితం చేసి.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడులను తెచ్చిపెట్టే మల్టీక్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసుకోవడం మెరుగైన ఆలోచన అవుతుంది. ఈ విభాగంలో నిప్పన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్ మెరుగైన పనితీరు చూపిస్తోంది.

రాబడులు

నిప్పన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్ గత ఏడాది కాలంలో (తీవ్ర అస్థిరతలు నెలకొన్న తరుణం) 4.48 శాతం రాబడి తెచ్చి పెట్టింది. మూడేళ్ల పనితీరును పరిశీలిస్తే వార్షిక రాబడి 23.17 శాతంగా ఉంది. ఐదేళ్లలో 26.29 శాతం, ఏడేళ్లలో 18.73 శాతం, పదేళ్లలో 15.89 శాతం చొప్పున వార్షిక రాబడి ఈ పథకంలో నమోదైంది. ఈక్విటీ మల్టీక్యాప్ విభాగం సగటు రాబడి కంటే ఈ పథకమే అధిక రాబడిని ఏడాది, మూడేళ్ల కాలంలో అందించింది. 2005 మార్చిలో ఈ పథకం మొదలు కాగా, నాటి నుంచి చూసినా కానీ వార్షిక రాబడి 18 శాతం స్థాయిలో ఉండడం గమనించొచ్చు.

పెట్టుబడుల విధానం

ఈ పథకం లార్జ్‌క్యాప్ కంపెనీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి, ఆ తర్వాత మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ కంపెనీల్లోనూ నిర్ణీత స్థాయిలో పెట్టుబడులు పెడుతుంటుంది. గ్రోత్, వ్యాల్యూ రెండు రకాల పెట్టుబడుల విధానాలను అనుసరిస్తుంటుంది. ప్రభుత్వ విధానాల్లో వస్తున్న మార్పులు, మౌలిక వసతులకు ప్రభుత్వం చేస్తున్న కేటాయింపులు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులను సమీక్షిస్తుంటుంది. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ, రంగాల వారీ మార్పులకు వెంటనే స్పందిస్తుంది. స్టాక్స్ ఎంపికకు టాప్ డౌన్ విధానాన్ని అనుసరిస్తుంది. అంటే రంగాలవారీ కంపెనీలను ఎంపిక చేసి పెట్టుబడులు పెడుతుంటుంది. అవసరమైతే బోటమ్ అప్ (రంగాలతో సంబంధం లేకుండా) విధానంలోనూ స్టాక్స్‌ను ఎంపిక చేసుకుంటుంది. ఒకవేళ సమీప కాలంలో ఈక్విటీల్లో దిద్దుబాటు ఉంటుందని భావించినప్పుడు, లేదా సమీప కాలంలో ఈక్విటీల పనితీరు మెరుగ్గా ఉండకపోవచ్చని అనుకుంటే అప్పుడు ఈక్విటీలకు కేటాయింపులు కొంత తగ్గించి డెట్, ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది.

టాప్ ఈక్విటీ హోల్డింగ్స్

కంపెనీ	పెట్టుబడుల శాతం
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	5.45
యాక్సిస్ బ్యాంక్	3.62
రిలయన్స్ ఇండస్ట్రీస్	3
ఇన్ఫోసిస్	2.86
జీఈ వెర్నోవా	2.76
మ్యాక్స్ ఫైనాన్షియల్	2.48
ఐసీఐసీఐ బ్యాంక్	2.36
ఎల్అండ్‌టీ	2.02
ఎన్‌టీపీసీ	1.94
ఐటీసీ	1.86

పోర్ట్‌ఫోలియో

ఈ పథకం నిర్వహణలో ప్రస్తుతం రూ.50,048 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో 98.52 శాతం ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయగా, మిగిలినది నగదు రూపంలో కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో మొత్తం 131 స్టాక్స్ ఉన్నాయి. ఈక్విటీల్లోనూ 59 శాతం మేర లార్జ్‌క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయగా, మిడ్‌క్యాప్ కంపెనీలకు 32.44 శాతం కేటాయించింది. స్మాల్‌క్యాప్ కంపెనీల్లో 8.38 శాతం పెట్టుబడులు ఉన్నాయి.

పోర్ట్‌ఫోలియోలో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ 22.83 శాతం పెట్టుబడులను ఈ రంగాల కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసింది. ఆ తర్వాత కన్జ్యూమర్ డిస్క్రీషినరీ కంపెనీలకు 19.75 శాతం, ఇండస్ట్రియల్స్ కంపెనీలకు 16.75 శాతం చొప్పున కేటాయించింది.

సాంకేతిక విద్యాశాఖలో

సర్వీస్ రూల్స్ గందరగోళం

ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన

సాక్షి, అమరావతి: ఊరందరిదీ ఒకదారి.. ఉలిపిరి కట్టెది ఒకదారి.. అన్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కొత్తపోకడలు పోతోంది. పాలనలో నాణ్యత పెంచేందుకు ఉద్యోగులు ఎలా పనిచేయాలో చెప్పే సర్వీస్ నిబంధనలుంటాయి. ఈ రూల్స్‌కు అనుగుణంగానే సంబంధిత శాఖలో వేతనాలు, బదిలీలు, పదోన్నతులు, ఉద్యోగికి సమకూరే సదుపాయాలు ఉంటాయి. ఏ స్థాయి ఉద్యోగికీ నష్టం జరగకుండా ఈ రూల్స్‌ను ఇతర శాఖల్లో నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి రూపొందిస్తారు. కానీ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారు మాత్రం తమ రూల్స్‌ను తామే రాసేసుకుంటున్నారు. ఇందుకోసం తామే కమిటీ వేసుకున్నారు. వివాదాల్లో ఉన్నవారు, సొంత శాఖపై కోర్టులో కేసులు వేసిన వారు, శాఖాపరమైన అంతర్గత కమిటీల్లో విమర్శలు ఎదుర్కొన్నవారు కూడా ఉన్న ఈ కమిటీ సర్వీస్ రూల్స్ ముసాయిదా రూపొందించేసింది. వివిధ స్థాయిల ఉద్యోగులకు అనుకూలంగా నిబంధనలు పొందుపరుస్తామని చెప్పి కమిటీలోని కొందరు లక్షల రూపాయిలు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఈ రూల్స్‌ను చట్టం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

20 ఏళ్ల కిందటి నిబంధనలు మార్చాలని..

సాంకేతిక విద్యాశాఖలో బోధన, బోధనేతర ఉద్యోగులు ఉంటారు. వీరిలో బోధన సిబ్బందికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) నిబంధనల ప్రకారం, బోధనేతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లిస్తారు. పదేళ్లకు ఒకసారి వేతన సవరణ చేస్తారు. అందుకనుగుణంగా రాష్ట్రంలో సర్వీస్ రూల్స్ మార్చాలి. పదోన్నతులు, ఇతర అంశాలు కూడా ఆ ప్రకారమే ఉంటాయి. ఏఐసీటీఈ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలకు నిబంధనలను స్వల్పంగా మార్చుకునే వెసులుబాటు కల్పించడంతో సర్వీస్ రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం జీవోల ద్వారా అమలు చేస్తుంది. వాస్తవానికి వేతన సవరణ చట్టం అమలు చేసిన ప్రతిసారి సర్వీస్ రూల్స్ మార్చాలి. ప్రస్తుతం సాంకేతిక విద్యాశాఖ 2016 వేతన సవరణ చట్టాన్ని 2022 నుంచి అమలు చేస్తోంది. దీని ప్రకారం సర్వీసు నిబంధనలు మార్చాల్సి **ఉన్నా** 2005లో ఇచ్చిన జీవో నం.178లో పేర్కొన్న**వే** అమలు చేస్తున్నారు. 2022లో జీవో నం.10 **ఇచ్చి**నప్పటికీ వేతనాల అంశాన్నే పేర్కొని, సర్వీ**స్** రూల్స్ మాత్రం జీవో నం.178లో ఉన్న**వే** వర్తిసాయని పేర్కొన్నారు. గత 20 ఏళ్లలో ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం విద్యార్హతలు ఉన్నా.. సర్వీసు నిబంధన**ల** వల్ల పలువురు నష్టపోతున్నారు.

ఇష్టారీతిన కమిటీ ఏర్పాటు

వాస్తవానికి ఒక శాఖలో సర్వీస్ రూల్స్ మార్చాలన్నా, కొత్తగా రూపొందించాలన్నా నిపుణులతో కమిటీ వేయాలి. ఆ కమిటీలో ఆ శాఖకు చెందిన ఒక్క ఉద్యోగి కూడా సభ్యుడిగా ఉండరాదన్నది నిబంధన. కానీ ఇక్కడ మాత్రం సొంత శాఖ ఉద్యోగులతోనే కమిటీని ఏర్పాటుచేశారు. ఇందులో గతంలో వివాదాలు ఎదుర్కొన్నవారు, సర్వీస్ రూల్స్ తనకు అనుకూలంగా లేవని హైకోర్టును ఆశ్రయించినవారిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఇప్పటికే సర్వీస్ నిబంధనలు రూపొందించింది. వివిధ స్థాయిల ఉద్యోగులకు అనుకూలంగా నిబంధనలు పొందుపరుస్తామని కొందరు భారీగా మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముసాయిదాలో ఏముందో ఉద్యోగులకు తెలియకుండా రహస్యంగా చట్టంగా తెచ్చేందుకు కమిటీ ప్రయత్నించింది. అయితే సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఈ ముసాయిదాను వెబ్‌సైట్‌లో పెట్టి ఉద్యోగులు అభ్యంతరాలు చెప్పాలని పేర్కొనడం కమిటీలో ఉన్నవారికి, దాని వెనుకున్న ఓ ముఖ్య అధికారికి మింగుడు పడడంలేదు. చేసేది లేక డైరెక్టర్ ఆదేశాలతో ఈ నెల 6వ తేదీలోగా అభ్యం**తరాలు** తెలపాలని ఆదేశాలు జారీచేశారు. ఇప్పటి**కే అస్త**వ్యస్థ విధానాలతో ఒకేసారి సర్వీసులో చేరిన ఉద్యోగులకు వేర్వేరు వేతనాలు చెల్లించే దుస్థితి నెలకొంది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమల్లోనూ ఎవరికి తోచినరీతిలో వారు చట్టాలకు భాష్యం చెప్పుకొంటూ అధిక వేతనాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రూపొందించిన ముసాయిదానే చట్టం చేస్తే కనీసం పదేళ్ల పాటు నష్టపోవడం ఖాయమన్న ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి ఒక్కసారి కూడా తన శాఖలో ఏం జరుగుతుందో పట్టించుకోకపోవడాన్ని ఆ శాఖ ఉద్యోగులే విమర్శిస్తున్నారు.

ఇన్ సర్వీస్ టెట్‌పై ఉమ్మడి పోరు

వచ్చేనెల 5న మార్చ్‌టు పార్లమెంట్
ఏఐఎస్టీఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మానం

సాక్షి, అమరావతి: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుంచి మినహాయింపు ఇస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్ట సవరణ చేయాలనే డిమాండ్‌తో జాతీయ స్థాయిలో ఉమ్మడి పోరాటం చేయనున్నట్టు ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు రఘునాథరెడ్డి, ఎల్. సాయి శ్రీనివాస్ తెలిపారు. జైపూర్(రాజస్థాన్)లో ఆదివారం అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య (ఏఐఎస్టీఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారు వెల్లడించారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి రాక ముందు నియమితులైన ఉపాధ్యాయులు రెండేళ్లలో టెట్ పూర్తి చేయాలని సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో పార్లమెంటులో చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని వారు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. అలాగే జాతీయ విద్యా విధానం–2020లో అనేక లోపాలు ఉన్నాయని వాటిని సవరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు 1,04,125 ఉండగా, ఏపీలో 12,912 ఏకోపాధ్యాయ పాఠశాలలతో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ప్రధాన సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఏడు ఉపాధ్యాయ సంఘాలు ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్‌గా ఏర్పడినట్టు తెలిపారు. వచ్చేనెల 5న ఢిల్లీలో వేలాది మంది ఉపాధ్యాయులతో మార్చ్ టు పార్లమెంట్ నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు కత్తి నరసింహారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేతనాల కోసం 60 వేల మంది ఎదురు చూపులు

సాక్షి,అమరావతి: ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని చంద్రబాబు అటకెక్కించేశారు. వైద్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో సుమారు 60 వేల మందికి డిసెంబర్ నెల వేతనాలు ప్రభుత్వం ఇంకా జమ చేయలేదు. ఎన్‌హెచ్‌ఎం పరిధిలో 40 వేల మంది ఆశావర్కర్లు, 10వేల మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మరో 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సేవలు అందిస్తున్నారు. వీరికి వేతనాల కోసం రూ.70 కోట్ల మేర అవసరం ఉంది. నాలుగో తేదీ గడిచినా ప్రభుత్వం వేతనాలు జమ చేయడం లేదు. అసలే పండగ కావడంతో ఉద్యోగులు జీతం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

పీఆర్సీ జాప్యంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం

గ్రాట్యుటీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలి: వైఎస్సార్‌టీఏ

సాక్షి, అమరావతి: పదకొండో పీఆర్సీ ముగిసి 30 నెలలు అవుతున్నా ప్రభుత్వం కొత్త పీఆర్సీ ప్రకటించకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డ్ అయ్యే ఉపాధ్యాయులు గ్రాట్యుటీ రూపంలో లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశవరపు జాలి రెడ్డి, షేక్ జంషీద్ ఆందోళన వ్యక్తం చేశారు. 11వ పీఆర్సీలో గ్రాట్యుటీ పరిమితిని రూ.16 లక్షలకు పెంచారని, కానీ ప్రస్తుతం రిటైర్ అవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు రూ.16 లక్షల కంటే అదనంగా కనీసం రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలు పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సకాలంలో పీఆర్సీ ప్రకటిస్తే ఇంతటి ఆర్థిక నష్టం ఉండేది కాదన్నారు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇంతటి నష్టాన్ని భరించాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించాలని, లేదా తమిళనాడు తరహాలో గ్రాట్యుటీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు.

క్లుప్తంగా...

8న ఖేలో ఇండియా క్రీడా ఎంపిక పోటీలు

సాక్షి, అమరావతి: ఖేలో ఇండియా (ట్రైబల్ గేమ్స్) రాష్ట్ర స్థాయి జట్ల ఎంపికకు ఈనెల 8న కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్టు శాప్ ఎండీ ఎస్.భరణి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు పాల్గొనాలని కోరారు. విలువిద్య, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, ఈత, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు ఫొటోలు, పుట్టిన తేదీ ధ్రువపత్రాలతో ఆ రోజు ఉదయం హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఆత్మనిర్భర్ భారత్‌లో నౌకాదళం ముందంజ

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఐఎన్‌ఎస్ హిమగిరి యుద్ధ నౌకను సందర్శిస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సాక్షి, విశాఖపట్నం: స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు తయారు చేస్తూ ఆత్మ నిర్భర్ భారత్‌లో ఇండియన్ నేవీ ముందు వరసలో ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కొనియాడారు. విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ హిమగిరి, కల్వరి క్లాస్ జలాంతర్గామిని పరిశీలించారు. దేశ భద్రత కోసం నౌకాదళం చేస్తున్న కృషి శ్లాఘనీయమని జిష్ణుదేవ్ అన్నారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ సందర్శన అనంతరం గవర్నర్ హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

'మన శంకర్ వరప్రసాద్ గారు' ట్రైలర్ రిలీజ్



ట్రైలర్ రిలీజ్‌లో దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సుస్మిత

తిరుపతి కల్చరల్: సంక్రాంతికి రానున్న 'మన శంకర్ వరప్రసాద్‌గారు' చిత్రం చిరంజీవి అభిమానుల గుండెల్లో సంతోషాన్ని నింపుతుందని ఆ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు. ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం తిరుపతిలోని ఎస్వీ సినిమా కాంప్లెక్స్ (డీఆర్ మహల్)లో చిత్రం యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. చిరంజీవి, నయనతార హీరో హీరోయిన్లుగా.. కీలక పాత్రలో వెంకటేష్ నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా అందిస్తున్నామని తెలిపారు. ఈనెల 12న సంక్రాంతికి థియేటర్‌కు రండి.. అక్కడ అందరూ ఆనందంగా నవ్వుకుందామని అనిల్ పిలుపునిచ్చారు. సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. ఘరానా మొగుడు లాంటి చిరంజీవిని మళ్లీ ఈ చిత్రంలో చూస్తామన్నారు. సినీ నిర్మాత సుస్మిత మాట్లాడుతూ.. మన శంకరవరప్రసాద్ గారు సినిమా మెగాస్టార్ మ్యాజిక్, మేనియాతో సాగుతుందని.. ఈ చిత్రం బాక్సాఫీస్ బద్దలుకొట్టడం ఖాయమన్నారు.

ఏయూలో నిరంకుశ 'గీతం'!

శతాబ్ది వేడుకల వేళ దిగజారుతున్న వర్సిటీ ప్రతిష్ట

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నియంతృత్వం రాజ్యమేలుతోంది. ఆంక్షలు, నిబంధనల పేరిట విద్యార్థులు, సిబ్బంది స్వేచ్ఛాయుత హక్కులను కాలరాస్తోంది. వర్సిటీ పాలకుల చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తోంది. శతాబ్ద చరిత్ర కలిగిన ఏయూలో ఇప్పుడు ఎన్నడూ లేనంతగా కంటికి కనిపించని కంచెలు వేసి అప్రకటిత కర్ఫ్యూ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.

- సమస్యలను ప్రశ్నించే గొంతుకల అణచివేత
- తనను ఎవ్వరూ కలవడానికి వీల్లేదంటూ వైస్ చాన్సలర్ హుకుం
- సమస్యలుంటే కింద స్థాయిలోనే పరిష్కరించుకోవాలని సలహా
- వర్సిటీలోకి ఐడీ కార్డు ఉంటేనే అనుమతి
- విశాఖ ప్రజలకు నిత్యం వర్సిటీతో విడదీయరాని అనుబంధం
- కానీ, నేడు వర్సిటీలో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం
- పండగ సెలవులు వస్తే విద్యార్థులు హాస్టల్ వీడి వెళ్లాల్సిందే!
- చంద్రబాబు బంధుప్రీతి, స్థానిక ఎంపీ మేలు కోసం ఏయూ బలి


ANDHRA UNIVERSITY

CIRCULAR

It has come to notice that students, staff and individuals visiting the University on various official or personal matters are frequently being directed to meet the Vice-Chancellor or the Registrar directly, instead of being attended by the concerned administrative offices or officers at the appropriate level. Such instances are causing serious inconvenience, disruption of scheduled meetings, and delay in the disposal of important administrative work.

In view of this, it is hereby directed that clear and strict instructions be issued to all administrative units that all enquiries, representations, and grievances from staff, students or the public shall be dealt with only through the prescribed hierarchy by the respective Dean/Director, Deputy Registrar/Assistant Registrar, or Superintendent as the case may be.

In cases where the subject matter of any enquiry, representation or grievance is found to be wholly or partly outside the purview of the officer first approached, he/she shall not decline to attend to the visitor and send them to meet the Vice-Chancellor, but shall, under proper acknowledgement, forward the representation to the appropriate section/office for necessary action, so that individuals are not put to hardship on account of their unawareness of the internal work distribution of the University.

Only in cases where further orders or decisions from higher authorities are genuinely warranted, the matter shall be submitted by file through proper channel, duly enclosing the relevant rules, reports, and specific remarks of the subordinate officers.

Any deviation from this procedure will be viewed seriously, and the matter will be reviewed further for appropriate action against those responsible for non-compliance. These instructions shall take immediate effect and must be strictly adhered to by all concerned.

REGISTRAR
ANDHRA UNIVERSITY

To
All Principals of A.U. Campus Colleges,
All Heads of Departments / Offices, A.U.
All Officers in Central Administration Office, A.U.
All Section Superintendents, C.A.O., A.U.

Copies to:
The Secretary to Vice-Chancellor, Rector's Table & P.A. to Registrar, A.U.
OOF

వీసీని ఎవరూ కలవడానికి వీల్లేదని ఏయూ రిజిస్ట్రార్ ఇచ్చిన సర్క్యులర్

సాక్షి, అమరావతి : ఒకప్పటి ఏయూను ఊహించుకుని ఎవరైనా ఇప్పుడు స్వేచ్ఛగా క్యాంపస్‌లోకి అడుగుపెడదామంటే కుదరదు. వచ్చినోళ్లను వచ్చినట్లు గేటు దగ్గరే ఆపేస్తారు. వర్సిటీ ఐడీ కార్డు ఉంటేనే ప్రవేశం. విద్యార్థుల కోసం వచ్చే తల్లిదండ్రులైనా.. సర్టిఫికెట్ల కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులైనా గేటు బయట నిలబడాల్సిందే. సీఎం చంద్రబాబు బంధుప్రీతి, రాజకీయ కార్పొరేట్ల కబంధ హస్తాల్లో బందీగా మారిన ఏయూలోని పాలకవర్గం ఈ అనిశ్చితిని ప్రేరేపించే నిబంధనలను ఇష్టారాజ్యంగా ప్రవేశ పెడుతోంది. ఇక్కడ విద్యార్థులకు స్వేచ్ఛగా బోధించే పరిస్థితిలేదు. సమస్యలను సత్వరం పరిష్కరించే యంత్రాంగం లేదు. వర్సిటీలో ఎవరైనా ఇది మంచి.. ఇది చెడు అని చెబితే ఇక వాళ్ల పని అయిపోయినట్లే!

అందరికీ దూరంగా వీసీ?

విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ అత్యున్నత స్థాయి వ్యక్తి. వర్సిటీ ప్రతి అభివృద్ధి అడుగులో వీసీ ముందుండాలి. అలాంటిది.. ఏయూ వీసీ మాత్రం వింత పోకడలను అవలంబిస్తున్నారు. తనను ఎవ్వరూ కలవడానికి వీల్లేదంటూ అధికారిక ఉత్తర్వులు జారీచేస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి.. ఇక్కడికి ఎన్నో సమస్యలు, నివేదనలు, ఫిర్యాదులు, ప్రతిపాదనలు వస్తుంటాయి. వాటిని వీసీ పరిష్కరిస్తూ మంచి మార్గం చూపించాలి. కానీ, ఏయూ వీసీ ఇందుకు విరుద్ధంగా చేతులెత్తేస్తున్నారు. తన దగ్గరకు ఎవ్వరినీ పంపొద్దని నిష్కర్షగా చెప్పేశారు. చివరికి.. రిజిస్ట్రార్ సైతం ముందస్తు అపాయింట్‌మెంట్ ఉంటే తప్ప వీసీని కలవలేని దుస్థితి. ఇక విద్యార్థులు, సిబ్బంది తమ సమస్యలు చెప్పుకుందామంటే.. వీసీనే కొత్త సమస్యలు సృష్టిస్తుండటం కలవరపెడుతోంది. నూతన సంవత్సరం వేళ వీసీ వర్సిటీ అధికారులకు, సిబ్బందికి ఇచ్చే ఆనవాయితీ 'హయ్ టీ'ని రద్దుచేయడం దుస్సాంప్రదాయానికి నిదర్శనం.

ఎవ్వరూ హాస్టళ్లలో ఉండొద్దు!

ఆంధ్ర విశ్వవిద్యాలయం కేవలం పుస్తకాల్లో పాఠాలు చెప్పే యంత్రాంగం కాదు. ఎందరో పౌరులను దేశానికి సేవ చేసేలా తీర్చిదిద్దిన విజ్ఞాన భాండాగారం. ఉన్నత విలువలు, రాజకీయం, ప్రజా ఉద్యమకారులను అందించిన మేధావుల కార్ఖానా. ఇంతటి విలువ కలిగిన ఏయూలో ఇప్పుడు పండగ సెలవులు వస్తే విద్యార్థులు, స్కాలర్లు ఎవ్వరూ క్యాంపస్‌లో కనిపించడానికి వీల్లేదు. హాస్టళ్లలో ఉంటున్న వారు సైతం పెట్టే బేడా సర్దుకుని గదులు ఖాళీచేసి వెళ్లిపోవాల్సిందే. గతంలో సెలవుల సమయంలో వర్సిటీల్లో ఉండే విద్యార్థులను బట్టి కనీసం ఒక మెస్‌ను అయినా తెరిచి ఉంచేవారు. అప్పట్లో విద్యార్థులు హాయిగా లైబ్రరీలు, వర్సిటీ ప్రాంగణాల్లో తమకు నచ్చిన అంశాలు అభ్యాసనం చేసి, ప్రాజెక్టు వర్క్స్, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు. కానీ, టీడీపీ కూటమి ప్రభుత్వ రాకతో ఇప్పుడు ఏయూ ప్రతిష్ట మసకబారుతూ పూర్తిగా భ్రష్టుపట్టిపోతోంది.

విశాఖ వాసులకు నో ఎంట్రీ!..

ఇక ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రజల ఆస్తి. ఎన్నో గ్రామాల కలయిక. అందుకే విశాఖ వాసులతో విడదీయలేని అనుబంధాన్ని పెనవేసుకుంది. వందల సంస్కృతులు, సాంప్రదాయాలకు ఏయూ నిలయంగా ఉంది. ముఖ్యంగా క్యాంపస్‌లో గ్రామ దేవతల జాతరలు, పండుగలు బలమైన ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తున్నాయి. అలాగే, నిత్యం విశాఖ వాసులు అనేక పనులపై ఏయూ క్యాంపస్‌కు వస్తుంటారు. క్యాంపస్‌లోనే కలెక్టర్ బంగ్లా ఉండటంతో ఎంతోమంది కలెక్టర్‌కు సమస్యలు మొరపెట్టుకుని, అర్జీలు ఇచ్చేందుకు వెళ్తుంటారు. ఇప్పుడు వీసీ నిర్ణయంతో వీరందరికీ తీవ్రనష్టం వాటిల్లుతోంది. బ్యాంకింగ్, పోస్టల్ సేవల కోసం వచ్చేవారికి సైతం చుక్కెదురవుతోంది. నిజానికి.. ఏయూ ఏర్పాటులో ఎందరో పేదల భాగస్వామ్యం ఉంది. వందల ఎకరాల భూములను అడిగిందే తడవుగా ఇచ్చేశారు. అలాంటి విశాఖ వాసులకు ఇప్పుడు ఏయూలోకి ప్రవేశం లేకపోవడం కలవరపరుస్తోంది.

సార్ రూల్స్ పెడతారు.. కానీ పాటించరు..

ఏయూ వైస్ చాన్సలర్ వ్యవహారశైలి ఆది నుంచి విమర్శలకు తావిస్తోంది. తన అసమర్థ చేష్టలతో వర్సిటీని భ్రష్టుపట్టిస్తున్నారనే వాదన వర్సిటీ మొత్తం వ్యాపించింది. గతేడాది నవంబరు 21న వీసీ ఆదేశాలతో రిజిస్ట్రార్ ఓ సర్క్యులర్ విడుదల చేశారు. ''వర్సిటీలో ఎవ్వరూ రాజకీయ ప్రేరేపిత మీటింగ్‌లు, కార్యక్రమాల్లో పాల్గొనకూడదు''.. అన్నది దాని సారాంశం. తీరా అదే నెల 25న.. రాజ్యాంగ దినోత్సవానికి టీడీపీకి చెందిన ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఇందులో వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనాలని సర్క్యులర్ ఇచ్చారు. దీంతో వీసీ తనకు నచ్చినట్లు రూల్ పెట్టి.. ఆయనే పాటించరనే విమర్శలను మూటగట్టుకోవాల్సి వచ్చింది.

శతాబ్ది ఉత్సవాల వేళ ఏయూ గేట్లు మూసివేత..

ఈ నేపథ్యంలో.. ఏయూ శతాబ్ది వేడుకలు నిర్వహించుకుంటున్న వేళ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చి గ్రహణం పట్టించింది. కార్పొరేట్ శక్తుల కోసం ఏయూని నిర్వీర్యం చేయాలని కంకణం కట్టుకుని ఒక్కొక్కటిగా అభివృద్ధికి గేట్లు మూసేస్తోంది. ఏయూ గేట్ల దగ్గర ఆంక్షలు విధిస్తే ఇక్కడే చదువుకుని, ఉద్యోగం చేసి రిటైరైన వ్యక్తులు. అనేకమంది నిపుణులు ఎలా వస్తారని విద్యార్థి లోకం ప్రశ్నిస్తోంది. నిజానికి.. ఏయూ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు అంకురార్పణ చేసిన రోజే స్థానిక టీడీపీ ఎంపీ, చంద్రబాబు సమీప బంధువు శ్రీభరత్ 'గీతం గొప్పోళ్లది.. ఏయూ పేదోళ్లది' అంటూ అవమానకర రీతిలో వ్యాఖ్యానించారు. అప్పటినుంచి ఏయూ ఖ్యాతికి పాలకవర్గం తూట్లు పొడుస్తూ వస్తోంది. ఇక్కడ తనను ఎవ్వరూ కలవడానికి వీల్లేదని హుకుం జారీచేసిన వీసీ.. నిత్యం స్థానిక ఎంపీ నుంచి వచ్చే ఆదేశాలనే ఏయూలో అమలుచేస్తూ స్వామిభక్తిని చాటుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బీపీసీఎల్‌కు తప్పిన ప్రమాదం

పెట్రోల్ రిఫైనరీ సమీపంలో ఎగసిపడిన మంటలు

సవకతోటల్లో మంటలు ఆర్పుతున్న పోర్టు సెక్యూరిటీ సిబ్బంది

ముత్తుకూరు (పొదలకూరు): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు సముద్ర తీర ప్రాంతంలోని బీపీసీఎల్ పెట్రోల్ రిఫైనరీ కంపెనీ సమీపంలో అగ్నికీలలు ఎగసి పడ్డాయి. ఆదివారం కావడంతో తీరానికి వచ్చిన పర్యాటకులు ఎవరో సమీపంలోని సవక తోటల్లో నిప్పు రాజేయడంతోనే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. అదానీ కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ అధికారులు మంటలను సీసీటీవీ ఫుటేజీలో పరిశీలించి అప్రమత్తమయ్యారు. మెరైన్ పోలీసులకు సమాచారం అందించి, మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. పోర్టు పరిధిలోని తీర ప్రాంతంలో బీపీసీఎల్ పెట్రోల్ రిఫైనరీ, గ్యాస్ కంపెనీలు ఉన్నాయి. వీటికి 200 మీటర్ల సమీపంలోనే మంటలు ఎగసిపడడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందారు. పర్యాటకులపై ఆంక్షలు లేకుండా పోయాయని తీరప్రాంత గ్రామస్తులు అంటున్నారు. దీనికి తోడు సెక్యూరిటీ వైఫల్యం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకుల పేరుతో కొందరు ఆకతాయిలు వచ్చి సవక తోటల్లో పార్టీలు చేసుకుంటూ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ గ్యాస్ కంపెనీలు ఉన్న తీర ప్రాంతంలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలంటున్నారు.

తెలుగు మహాసభలకు హాజరవడం మరపురాని అనుభూతి

తెలుగు ప్రజల సోదరభావం మాకెంతో ఇష్టం

ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రసంగిస్తున్న మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్

గుంటూరు ఎడ్యుకేషన్: తెలుగుభాష గొప్పతనం, సోదర భావంతో మెలిగే వారి తీరు తమకు ఎంతో ఇష్టమని మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ పేర్కొన్నారు. భారత్ తమకు అత్యంత స్నేహపూర్వకమైన దేశమని పేర్కొన్న ఆయన, 2026 ఏడాది ప్రారంభంలో తెలుగు మహాసభలకు హాజరవడం మరపురాని అనుభూతిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల రెండో రోజు కార్యక్రమానికి గోకుల్ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను చాటుతున్నారు. తెలుగుభాషకు సమున్నత స్థానం కల్పిస్తూ ఉగాది పర్వదినాన్ని జాతీయ పండుగగా పాటించి సెలవు ఇవ్వడంతోపాటు ప్రభుత్వం తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములును స్మరించుకుంటూ ప్రతి ఏడాది నవంబర్ 1వ తేదీన మారిషస్ తెలుగు సంఘం ఆధ్వర్యాన తెలుగు మహాసభ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తెలుగు ప్రజల కోసం మా దేశంలో కేజీ నుంచి పీజీ వరకు తెలుగు మాధ్యమంలో బోధన అందిస్తున్నాం' అని పేర్కొన్నారు. భారత్–మారిషస్ మధ్య ఆత్మీయానుబంధం ఉందని చెప్పారు. మారిషస్‌లోని హరిహర దేవస్థానంలో 108 అడుగుల శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించామని, ఇది ప్రపంచంలో ఎత్తైన వేంకటేశ్వరస్వామి విగ్రహమని చెప్పారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మెట్రో ఇండియా చైర్మన్ సీఎల్ రాజమ్ వివిధ దేశాల నుంచి వచ్చిన తెలుగు ప్రముఖులు, భాషావేత్తలు, అభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4వ ప్రపంచ తెలుగు మహాసభలకు మారిషస్ ఆతిథ్యం

ధరమ్ బీర్ గోకుల్ సమక్షంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2027 జనవరి 8,9,10వ తేదీల్లో 4వ ప్రపంచ తెలుగు మహాసభలను మారిషస్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దేశాధ్యక్షుడి సమక్షంలో ఈ మేరకు ఆ దేశ ప్రతినిధులతో అవగాహన కుదుర్చుకున్నారు.

ఆంగ్లభాష కోసం మాతృభాషకు దూరం కానక్కర్లేదు: జస్టిస్ జయసూర్య

ఆంగ్ల భాషపై ఇష్టం పెంచుకుంటూ మాతృభాషకు దూరమవుతున్నామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య ఆవేదన వెలిబుచ్చారు. ఆంగ్లభాషలో పరిజ్ఞానం సాధించేందుకు మాతృభాషకు దూరం కానవసరం లేదని చెప్పారు. తెలుగుభాషలో అర్థవంతంగా మాట్లాడే విధంగా పిల్లలను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.

ధరమ్ బీర్ గోకుల్‌కు భారత మిత్ర పురస్కారం

కార్యక్రమంలో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌కు భారత మిత్ర పురస్కారాన్ని ప్రదానం చేశారు. మారిషస్‌లోని హరిహర దేవస్థానం ధర్మకర్త బృందావన్ పార్థసారథికి ఆంధ్ర శ్రీ పూర్ణకుంభ పురస్కారాన్ని ప్రదానం చేశారు. తెనాలికి చెందిన శిల్పి రామలింగేశ్వరరావు పంచలోహ శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ధరమ్ బీర్ గోకుల్‌కు అందజేశారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

విద్యుత్ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

సాక్షి, అమరావతి: విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఏక తాటిపైకి వచ్చి పోరాడాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ దాసరి నాగభూషణరావు భవన్‌లో ఆదివారం ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం) రూపొందించిన రెడ్ పవర్ డైరీ–2026ను రామకృష్ణ ఆవిష్కరించారు. విద్యుత్ సవరణ చట్టం–2025ను రద్దు చేసేంతవరకు పోరాడాలన్నారు. వెనెజువెలాపై అమెరికా దాడిని రామకృష్ణ ఖండించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ నాయకుడు ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకాశి తదితరులు పాల్గొన్నారు.

వెనెజువెలాపై అమెరికా దాడి అమానుషం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: వెనెజువెలా మీద అమెరికా దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. వెనెజువెలాపై దాడి చేయడంతో పాటు అధ్యక్షుడు మదురోను నిర్బంధించడాన్ని ఖండిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయిల్ కంపెనీల ఒత్తిడికి లొంగి వెనెజువెలాపై దాడి చేయించారన్నారు. .

అదనపు చార్జీలు దుర్మార్గం

సాక్షి, అమరావతి: ఆరేళ్ల క్రితం వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు అదనపు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ చార్జీలను పెంచబోమంటూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం దారుణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో ప్రజలపై విద్యుత్ భారాల రూపంలో దాదాపు రూ.24 వేల కోట్ల గుదిబండను మోపారని ఆవేదన వ్యక్తం చేశారు.

బరి కొద్దీ సిరి!

క్యాష్ చేసుకునేందుకు కూటమి నేతల యత్నాలు

- కోడిపందేలపై ప్రజాప్రతినిధుల ఫోకస్
- డబ్బు కొట్టు.. బరి పట్టు అంటున్న నేతలు
- రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వసూళ్లకు కసరత్తు

సాక్షి, రాజమహేంద్రవరం: సంక్రాంతికి ముందే కూటమి నేతలు బరి తెగిస్తున్నారా? కోడిని క్యాష్ చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారా? కోడిపందేల కంటే బరులకే ప్రాధాన్యం ఇస్తున్నారా? ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగారా? బరి స్థాయిని బట్టి ధర నిర్ణయించేశారా? వసూళ్లకు ప్రణాళికలు రూపొందించారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. సంక్రాంతి కోడిపందేలపై కూటమి ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు. బరులు ఏర్పాటు చేయాలంటే తమ చేయి తడపాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తున్నారు. సంక్రాంతికి ఇంకా సమయం ఉన్నా.. వసూళ్లపై ఇప్పటికే ఓ నిర్ణయానికి వస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వాటాలపై క్లారిటీ

సంక్రాంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసే కోడిపందేల బరులపై చంద్రబాబు ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు. బరుల కోసం వేలం పాటలు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఒక్కో బరికి ఇంత ధర అని నిర్ణయించి మరీ వసూళ్లకు తెర తీస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బరి స్థాయిని బట్టి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలు పలుకుతున్నట్టు తెలిసింది. ఈ వ్యవహారం మొత్తం ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో నడుస్తోంది. ఎవరు బరి ఏర్పాటు చేసుకోవాలి, ఎవరికి అనుమతి ఇవ్వాలి, ఎవరి వాటా ఎంత అన్న వ్యవహారం మొత్తం దగ్గరుండి చూసుకుంటున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు, పోలీసులు ఓ ఒప్పందానికి వచ్చినట్లు తెలిసింది.

కూటమి నేతల ప్రణాళికలు

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో జరిగిన సంక్రాంతి పండగకు కూటమి నేతలు భారీగా రంగంలోకి దిగారు. ప్రతి గ్రామంలో బరి ఉండేలా చక్రం తిప్పారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా గోపాలపురం, రాజానగరం, రాజమహేంద్రవరం రూరల్, నిడదవోలు తదితర నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో బరులు ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయతీకి ఒకటి, రెండు చొప్పున కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అంతకుమించి కోడిపందేల బరులు ఏర్పాటు చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిసింది.

టీడీపీ, జనసేన మధ్య పోటీ

కోండిపందేల బరుల ఏర్పాటుపై టీడీపీ, జనసే నేతలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో తామే బరులు ఏర్పాటు చేయాలని ఓ వర్గం, కూటమిలో తామూ భాగమని, తమకూ బరులు కావాలని మరో వర్గం నేతలు పోటీపడుతున్నట్లు తెలిసింది. తమకు కావాలంటే తమకు కావాలని పట్టుబడుతున్నారు. పోటీ అధికంగా ఉండటంతో బరులకు వేలం పాటలు నిర్వహించాలని ప్రజాప్రతినిధులు నిర్ణయించినట్టు సమాచారం. ఎవరు ఎక్కువ ధరకు పాడుకుంటే వారికే బరి దక్కేలా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.

పేకాట, గుండాటపై దృష్టి

బరుల ఏర్పాటుకు పోటీ పెరుగుతుండటంతో కొందరు కూటమి నేతలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. కోడిపందేల ముసుగులో సాగే గుండాటలు, పేకాట, బొమ్మ, బొరుసు వంటి వాటిని జోరుగా నిర్వహించి సందట్లో సడేమియా అన్నట్లు క్యాష్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

రూ.కోట్లలో పందేలు

గోదావరి జిల్లాలో రూ.వందల నుంచి రూ.కోట్లలో కోడిపందేలు జరుగుతుంటాయి. పందెం రాయుళ్లను ఆకర్షించేందుకు నిర్వాహకులు బుల్లెట్లు, బైకులు బహుమతులుగా పెడుతున్నారు. ఫ్లడ్ లైట్ల వెలుతురుతో పాటు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తుంటారు.

సంక్రాంతంటే గోదావరి జిల్లాలే..

ఉమ్మడి గోదావరి జిల్లాల్లో అత్యంత వైభవంగా, ఆనందంగా జరుపుకునే పెద్ద పండగ సంక్రాంతి. ప్రబల తీర్థం, ఎడ్లబండి పోటీలు, గుర్రపు పోటీలు ఇలా ఎన్ని నిర్వహించినా.. కోడిపందేలు లేనిదే పండగ సందడి ఉండదు. ఇందులో భాగంగానే ఎవరు ఏమన్నా.. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఆంక్షలు పెట్టినా.. కోడి పందేలు ఆడి తీరుతారు. దేశ, విదేశాలు, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో గోదావరి జిల్లాలకు వస్తుంటారు. సంక్రాంతి పండగకు కుటుంబ సమేతంగా సొంతూళ్లకు వచ్చేస్తారు. కుటుంబమంతా సరదాగా గడిపేందుకే గోదావరి జిల్లాల బాట పడుతుంటారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రజాప్రతినిధులు, పోలీసులు, కోడి పందేల పేరుతో క్యాష్ చేసుకుంటున్నారు. సరదాగా, సంప్రదాయ బద్ధంగా జరగాల్సిన కోడిపందేలు డబ్బులే ప్రామాణికంగా జరుగుతున్నాయి. రూ.కోట్లల్లో పందేలు వేస్తున్నారు. సరదాగా చూసేందుకు వచ్చిన వారు సైతం అందులో పాల్గొని తమ జేబులు గుల్ల చేసుకుంటున్నారు.

వేలం పాటల ద్వారా కేటాయింపు

కోడి పందేలు నిర్వహించే బరులను వేలం పాటల ద్వారా కేటాయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. వేలం ద్వారా వచ్చే సొమ్మును ఎవరు ఎంత పంచుకోవాలన్న విషయమై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. రూ.20 లక్షల రూపాయల బరిలో ప్రజాప్రతినిధికి రూ.5 లక్షలు, పోలీస్ స్టేషన్‌కు రూ.2 లక్షలు, మిగిలిన సొమ్మును స్థానిక కూటమి నేతలు పంచుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. రూ.10 లక్షల బరిలో కూడా ఇదే తరహాలో అందరూ సమానంగా పంచుకోవాలని భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కువగా ఖర్చు పెట్టామని, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు సంపాదించుకోవాలన్న తలంపుతో అందివచ్చిన ఏ అవకాశాన్ని కూటమి నేతలు వదలడం లేదు. వేలంపాట డబ్బు తమకు వదిలేయాలని గతేడాది పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులను కోరారు. ఈసారి కూడా అదే పంథా అవలంబించాలని అనుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పెళ్లయితే ఇంటి పేరు మార్చుకోవాలా?

భారతీయ స్త్రీ పెళ్లయి అత్తారింట్లో అడుగు పెట్టిన తర్వాత ఆమె జీవితంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. కొత్త వ్యక్తులతో కలిసి నూతన జీవితం ప్రారంభించే మహిళ పేరులోనూ మార్పులు వచ్చి చేరుతాయి. నిజానికి పెళ్లైన తర్వాత తన ఇంటి పేరును మార్చి భర్త ఇంటి పేరును చేర్చుకోవాలా? చట్టాలు ఏం చెబుతున్నాయి?

– కడప సిటీ

- వివాహ రిజిస్ట్రేషన్‌పై అవగాహన అవసరం
- పేరు మార్పుతో అనేక చిక్కులకు చెక్

ఆడపిల్లగా...

అమ్మాయి పెళ్లాయ్యాక అత్తారింటికి వెళ్లి అక్కడ ఉండే పిల్లగా మారిపోతుంది. అందువల్ల మనం 'ఆడ' పిల్ల అనడం సహజం. పెళ్లైయిన తర్వాత భర్తతో కలిసి ముందుకు సాగుతుంది. వారి కుటుంబంలో ఒకరిగా భాగమై పోతుంది. అందుకే భర్త ఇంటి పేరును తన ఇంటి పేరుగా మార్చుకుంటుంది. ఈ సమాజంలో సంప్రదాయంగా ఇది అనాదిగా వస్తున్నదే. కానీ చట్టప్రకారం పెళ్లైన తర్వాత మహిళ తన ఇంటి పేరును మార్చుకోవాల్సిన అవసరం లేదు. కానీ రాజ్యాంగం ప్రకారం ఇది పూర్తిగా వారి ప్రాథమిక హక్కులోకి వస్తుంది. ఏ పేరుతో కొనసాగడమన్నది వారి ఇష్టం. అయితే పేరు మార్చుకునే విషయంలో మూడు ఆప్షన్లు ఉన్నాయి.

వివాహిత తనకు పెళ్లికాకముందు ఉన్న ఇంటి పేరునే (మెయిడెన్ నేమ్) కొనసాగించవచ్చు. పెళ్లైన తర్వాత తన ఇంటి పేరు స్థానంలో భర్త ఇంటి పేరును చేర్చుకోవడం రెండవది. మన దేశంలో అధికశాతం మంది అనుసరించే విధానం ఇదే. పెళ్లి కాకముందే ఉన్న ఇంటి పేరు మార్చుకోకుండానే పేరు చివరలో భర్త పేరును చేర్చుకోవడం మరో విధానం.

ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా?

పేరు మార్చుకోవడం వల్ల అన్నింటి కంటే ముఖ్య ప్రయోజనం చట్టపరంగా గుర్తింపు సమస్యలు ఎదురు కావు. అత్తారింటిని గౌరవించినట్లవుతుంది. ఆ కుటుంబం తనదిగా భావించినట్లు భర్త తరుపు వారిలో సానుకూలత పెరుగుతుంది. కాకపోతే పేరు మార్పునకు కొంత శ్రమించాల్సి వస్తుంది. తన తల్లిదండ్రులతో ఉన్న అనుబంధం ఆ కుటుంబంలో భాగమైన తన పేరు మారిపోతుందనే మానసిక సంఘర్షణ ఎదురవుతుంది. వీటిని మరిచిపోగలిగితే పేరు మార్చుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలతో ఆనందంగా ఉండడం సాధ్యమే.

పెళ్లి కాక ముందు..

పెళ్లికాకముందున్న పేరుతో పెళ్లయిన స్త్రీ కొనసాగితే భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు తప్పక ఎదుర్కోవాల్సి రావచ్చు. కుటుంబ పరమైన వివాదాలు తలెత్తితే ఇలాంటి సమస్యలు వస్తాయి. అప్పుడు ఆ మహిళ గుర్తింపునకు సంబంధించిన సవాలక్ష ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఏ విధంగా ఊహించని ఆస్తి, ఇతరత్రా వివాదాలు తలెత్తినా సమస్యల బారిన పడకుండా ఉండేందుకు పెళ్లయిన మహిళ తన ఇంటి పేరు స్థానంలో భర్త ఇంటి పేరును చేర్చుకోవడం మంచిదని పలువురు సూచిస్తున్నారు. ఒకవేళ పేరు మార్చుకున్నట్లయితే ఆ తర్వాత ఇతర డాక్యుమెంట్లలోనూ ఈ మేరకు మార్పులు చేసుకోవాలి. రెండు, మూడు ఆప్షన్లలో ఆ మేరకు కీలక డాక్యుమెంట్లతో పేర్లను మార్చుకోవాలి. ఈ విధానం ద్వారా ఆర్థిక, ఆస్తి లావాదేవీ విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండదు.

వీటిల్లోనూ మార్చుకోవాలి

భర్త ఇంటి పేరును స్వీకరిస్తే ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్టు వంటి వాటిల్లో కూడా ఈ మేరకు పేరు మార్చుకోవాల్సి ఉంటుంది. అలాగే బ్యాంకు ఖాతాల్లోనూ పేరు మార్పు చేసుకోవాలి. ఎందుకంటే అన్ని లావాదేవీలకు కీలకంగా బ్యాంకు ఖాతా ఉంటుంది. ఇక మ్యూచువల్ ఫండ్స్, డీమ్యాట్ ఖాతాల్లోనూ మార్పులు చేసుకోవాలి. వీటిలో పేర్ల మార్పు కోసం అఫిడవిట్ జిరాక్స్ కాపీ లేదా వివాహ నమోదు పత్రం కాపీలను ఇవ్వాలి ఉంటుంది. అప్పటికీ పాత పేరుతోనే బీమా పాలసీ కలిగి ఉంటే బీమా కంపెనీలకు పేరుమార్పు గురించి తెలియజేయాలి. అలాగే డ్రైవింగ్‌లైసెన్స్ ఉంటే ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లి మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఇంకా ఇతరత్రా ఎక్కడెక్కడ పేరు మార్చుకోవాలన్నది మీకున్న వ్యవహారాలను బట్టి తెలిసిపోతుంది. ఉద్యోగం చేస్తుంటే కార్యాలయ రికార్డుల్లోనూ మార్పులు తప్పనిసరి. మహిళను ఇంటి పేరుతో పిలువడం సర్వసాధారణం. అంతేకాదు...ఎక్కడైనా పేరు రాయాల్సి వచ్చినప్పుడు పూర్తి పేరు అడగకుండానే సర్ నేమ్‌గా భర్త తరుపు పేరును చేరుస్తారు.

ఎక్కడెక్కడ మార్చుకోవాలి

ముందుగా వివాహాన్ని రిజిష్టర్ చేయించుకోవాలి. చట్టప్రకారం మన దేశంలో ప్రతి వివాహాన్ని తప్పకుండా రిజిష్టర్ చేయించుకోవాలి. కంపల్సరీ రిజిస్ట్రేషన్ ఆఫ్ మ్యారెజెస్ యాక్టు–2005 ఇలా నిర్దేశిస్తోంది. కానీ ఈ చట్టం పటిష్టంగా అమలు కావడం లేదు. వివాహాన్ని రిజిష్టర్ చేసుకున్న తర్వాత రిజిష్టర్ కార్యాలయం ఓ ధృవీకరణ సర్టిఫికెట్‌ను జారీ చేస్తుంది. ఇది చాలా కీలకమైంది. పెళ్లయిన తర్వాత ఏ పేరుతో కొనసాగుతారో అదే పేరును కూడా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇదే సర్టిఫికెట్ అన్నింటికి ఆధారంగా పనికి వస్తుంది. ఒకవేళ గుర్తింపు, వారసత్వ హక్కుల విషయంలో సమస్యలు తలెత్తితే ఈ సర్టిఫికెట్ కీలకంగా మారుతుంది. పైగా ఇతర అన్నిచోట్ల పేర్ల మార్పునకు కీలక ఆధారంగా పనిచేస్తుంది. వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ కార్యాలయంలో పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. స్థానిక పత్రికలో గెజిట్ కార్యాలయం ప్రకటన ఇచ్చిన తర్వాత పేరు మారుతుంది. లేదంటే భర్తతో కలిసి సంయుక్తంగా అఫిడవిట్ తీసుకుంటే సరిపోతుంది.

రూ.2 లక్షల కోట్ల ఇంధన పొదుపు

కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ వెల్లడి

సాక్షి, అమరావతి: దేశంలో 2023–24లో 53.60 మిలియన్ టన్నుల చమురు సమాన (ఎంటీవోఈ) ఇంధన పొదుపును సాధించినట్లు కేంద్ర ఇంధన, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ తెలిపారు. ఇందులో 321 బిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపు అయిందని, ఫలితంగా సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన ఇంధన పొదుపు జరిగిందని వెల్లడించారు. అంతేగాక 321 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గినట్లు తెలిపారు. ఇంధన పొదుపు, సంరక్షణ చర్యలను వేగవంతం చేయడం ద్వారా సుస్థిర ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే నమూనాలను వివరిస్తూ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) దక్షిణాది రాష్ట్రాల మీడియా సలహాదారు ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఢిల్లీలో కేంద్రమంత్రికి నివేదిక ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ మార్పులను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఇంధన సామర్థ్యం, పునరుత్పాదకశక్తిని పెంపొందించడం కోసం పర్యావరణ పరిరక్షణ ఉద్యమాన్ని ప్రోత్సహించాలని అన్ని రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. పెరుగుతున్న గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు, వాయుకాలుష్యం మూలంగా పర్యావరణ క్షీణత జరుగుతోందని చెప్పారు. ఇందుకోసం ప్రధానమంత్రి కాప్–26 అంతర్జాతీయ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకమైన మిషన్ లైఫ్‌ను ప్రారంభించారన్నారు. మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేయడం ద్వారా భూతాపాన్ని 40 శాతానికి పైగా తగ్గించవచ్చని చెప్పారు. మిషన్ లైఫ్‌లో భాగంగా ఎల్ఈడీ లైటింగ్‌కు మారడం, ప్రజారవాణాను ప్రోత్సహించడం, సైక్లింగ్, కార్‌పూలింగ్, ఈవీ, సీఎన్జీ వాహనాలు, సౌర, పునరుత్పాదకశక్తిని విస్తరించడం, వ్యర్థాలను తగ్గించడం, నీటిని, విద్యుత్‌ను ఆదా చేయడం, బీఈఈ స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలను వాడటం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పట్టణ ఎల్ఈడీ వీధిదీపాలు, ఎంఎస్ఎంఈల బలోపేతం, పర్యావరణ అనుకూల పర్యాటకం, 50 శాతం నుంచి 70 శాతం విద్యుత్‌ను ఆదాచేయగల జియోథర్మల్ ఎనర్జీ టెక్నాలజీలు, అంగన్‌వాడీలకు ఇంధన–సమర్థమైన స్టవ్‌లు, బీఈఈ స్టార్–రేటెడ్ ఉపకరణాలను ప్రోత్సహించే ఉర్జావీర ప్రచారం, పీఎంఏవై లబ్ధిదారులకు స్టార్–రేటెడ్ విద్యుత్ ఉపకరణాలను అందించే ప్రక్రియ సులభతరం చేయడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.



ఎ.చంద్రశేఖర్ రెడ్డి నుంచి నివేదికను అందుకుంటున్న కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్

రథం ముగ్గు



వైకుంఠద్వారాల ముగ్గు

పన్నెండు ద్వారాల ముగ్గు

ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు

ముగ్గు.. ముచ్చట..!

- ధనుర్మాసంలో సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకర్షణీయంగా 12 ద్వారాలు, రథం ముగ్గులు

శ్రీకాకుళం కల్చరల్: ముంగిట మెరిసే ముత్యాల ముగ్గు ధనుర్మాసానికి ప్రతీక. పన్నెండు ద్వారాల ముగ్గు వైకుంఠ ద్వారాలకు సూచిక. గుమ్మడికాయ ముగ్గు నెలగంటును సూచిస్తుంది. రథం ముగ్గు సూర్యునికి స్వాగతం పలుకుతుంది. ఇలా ఒక్కొక్క ముగ్గు ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకుంటూ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి ముగ్గులోనూ అంతర్లీనంగా అర్థం ఉంటుంది. హరిదాసు బొమ్మలు వేయడం, కుండతో పొంగలి ప్రసాదం, చెరకు వంటి బొమ్మలు వేసి మన సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా రంగవల్లికలను దిద్దుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు సిక్కోలు మహిళలు.

ఈ ముగ్గులు ప్రత్యేకం..

సంక్రాంతికి ముఖ్యమైన ముగ్గులు కొన్ని ఉన్నాయి. పితృదేవతలు వైకుంఠానికి వెళ్లేందుకు వీలుగా 12 ద్వారాల ముగ్గులు వేస్తుంటారు. ఈ ముగ్గు కేవలం సంక్రాంతి రోజున మాత్రమే వేస్తారు. ఇక గొబ్బెమ్మలకు ఎంతో విశిష్టత ఉంటుంది. ముగ్గుల మధ్య పెట్టే గొబ్బెమ్మలను గోదాదేవి అంశగా, శ్రీకృష్ణ పరమాత్మకు ప్రీతిపాత్రమైనదిగా భావిస్తారు. ఈ గొబ్బెమ్మలను పసుపు, కుంకుమలతో అలంకరించడం ద్వారా సాక్షాత్తు మహాలక్ష్మీ ఇంట్లోకి ప్రవేశించి అష్ట ఐశ్వర్యాలు ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం. గుమ్మడికాయ ఆకారంలో వేసే ముగ్గు నెలగంటు నుంచి ధనుర్మాసం అంతా పెడతారు. ఇక, రథం ముగ్గు మూడు రోజుల పాటు పండగలను చేసుకొని సంక్రాంతి(పండుగ) పురుషుడిని ఆనందంగా సాగనంపేందుకు సూచికంగా వేస్తారు.

- రథం తాడును మరొక ఇంటి వారి ముగ్గుతో కలుపుతూ పోతుంటారు. ఇది సమైక్యతకు సంకేతంగా నిలుస్తుంది. ఈ ముగ్గును కనుమనాడు, ముక్కనుమనాడు వేస్తారు. మకర సంక్రాంతి నుంచి సూర్యరశ్మిలో వేడిమి పెరిగి మంచు తొలగుతుంది. ఇన్ని రోజుల పాటు తీవ్రమైన చలిని ఎదుర్కొన్న ప్రజలు సూర్యుని ఆహ్వానిస్తూ ఈ రథం ముగ్గు వేస్తారు.
- మకర సంక్రాంతి నాడు గ్రామీణ ప్రాంతాలలో తెల్లవారుజామున ఆవుపేడతో కల్లాపి చల్లి ముగ్గులు వేస్తారు. ముగ్గుల మధ్య పేడతో గొబ్బెమ్మలు పెట్టి పూలు పెడతారు. వీటివల్ల క్రిమికీటకాలు, వ్యాధులు దూరమవుతాయి. వరిపిండితో ముగ్గుపిండిని కలపడం వల్ల చిన్నచిన్న జీవులైన చీమలకు ఆహారం అందించినట్లుగా భావిస్తారు.

సంప్రదాయాలకు ప్రతీక

ముగ్గులు మన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయి. సందర్భానుసారంగా ముగ్గులు వేయడం ధనుర్మాసం ప్రత్యేకత.

– ఇప్పిలి రాధారాణి, గృహిణి, ఇప్పిలి వీధి, శ్రీకాకుళం

పర్యాటకం: వంజంగి

పాల మేఘాల కడలిపైన.. గుడ్‌మార్నింగ్ చెప్పే సూరీడు

ఆంధ్రప్రదేశ్‌లో సన్‌రైజ్ టూరిజం గురించి మాట్లాడితే వెంటనే గుర్తుకు వచ్చే పేరు వంజంగి. ఒకప్పుడు చిన్న గిరిజన గ్రామంగా ఉన్న ఈ ఊరు, ఇప్పుడు సన్‌రైజ్ టూరిజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. వంజంగి అనే పేరు వినగానే చాలా మంది మనసులో మెదిలేది మేఘాల మధ్య నుంచి వెలుగులు చిందిస్తూ ఉదయించే సూర్యుడు. కమర్షియల్ హంగులు లేని ఈ గిరిజన ప్రాంతం, ప్రకృతి సహజ అందాలతో ప్రశాంతమైన పర్యాటక అనుభవాన్ని అందిస్తోంది. తెల్లవారుజామున ఆకాశంలో మేఘాలు దోబుచులాడే విన్యాసమే వంజంగిని ప్రత్యేకంగా నిలబెడుతోంది.

అరకు దగ్గరలో.. ప్రకృతి మధ్యలో..

అరకు లోయకు సమీపంలో, అల్లూరి సీతారామ రాజు జిల్లాలో పాడేరు మండలానికి దగ్గరగా ఉన్న వంజంగి కొండ, ఇటీవలి కాలంలో పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తున్న అందమైన ప్రాంతం. ఒకప్పుడు సాధారణ గిరిజన గ్రామంగా ఉన్న ఈ ప్రాంతం, ఇప్పుడు యువ పర్యాటకులు, ఫోటోగ్రాఫర్లు, సోలో ట్రావెలర్ల మధ్య ప్రత్యేక గుర్తింపు పొందింది.

మంచు తెరలను కప్పుకున్న పచ్చని కొండ కోనలు.. మేఘాల మధ్య దోబూచులాడుతూ ఆకాశాన అద్భుతమైన భానోదయాన్ని తిలకించాలంటే అది వంజంగిలోనే సాధ్యం.

గుడ్‌మార్నింగ్

వంజంగి చేరుకోవడానికి పర్యాటకులు సుమారు రెండు గంటల పాటు ట్రెక్కింగ్ చేస్తారు. రాత్రి మొత్తం ట్రెక్కింగ్ చేసి అలసిపోయిన క్షణంలో, మేఘాలను చీల్చుకుంటూ భానుడు 'గుడ్‌మార్నింగ్' చెప్పే దృశ్యం కనిపిస్తుంది. ఆ ఒక్క క్షణమే చాలుం అలసట అంతా మరిచిపోయి, మరో ప్రపంచంలోకి అడుగు పెట్టామా అనే అనుభూతి కలుగుతుంది.

ఎటు చూసినా కొండలను దుప్పటిలా కప్పేసిన మేఘాలుం వాటి మధ్య నుంచి తన కిరణాలతో సందర్శకులను తాకే సూర్యుడు. ఈ అరుదైన దృశ్యం కోసమే పర్యాటకులు దూర దూరాల నుంచి వంజంగి చేరుకుంటారు.

రోజుకో తీరు

వంజంగిలో సూర్యోదయం ప్రతీ రోజూ ఒకేలా ఉండదు. ఇదే ఇక్కడి అసలైన ప్రత్యేకత. కొన్ని రోజులు మేఘాలు పరుపులా పరిచేసినట్టు కనిపిస్తాయి. ఆ మేఘాల మధ్య మధ్యలో సూర్యుడు క్షణకాలం దర్శనమిచ్చి మళ్లీ మాయం అవుతాడు. మరోసారి ఫోటో తీసుకుందాం అనుకునేలోపే మబ్బులు కమ్మేస్తాయి. కానీ కనిపించిన ఆ ఐదు నిమిషాలే చాలుం జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలు మిగులుతాయి.

క్లౌడ్ బెడ్ సన్‌రైజ్

వంజంగిని చాలామంది 'క్లౌడ్ బెడ్ సన్‌రైజ్' అని పిలుస్తారు. ఉదయం ఐదు గంటలకు కనిపించే సూర్యోదయాన్ని వీక్షించేందుకు చాలామంది తెల్లవారుజామున 3–4 గంటలకే ట్రెక్కింగ్ ప్రారంభిస్తారు. సాధారణంగా ఒక రోజు ముందే అరకు చేరుకుని, అక్కడి నుంచి పాడేరు దారి మీదుగా వంజంగివైపు ప్రయాణిస్తారు. సుమారు రెండు గంటల ట్రెక్కింగ్ అనంతరం వ్యూ పాయింట్ చేరుకుంటారు.

లగ్జరీ కాదు నిజజీవితం

వంజంగి పర్యాటకం అంటే లగ్జరీ కాదు. ఇక్కడ కృత్రిమ ఏర్పాట్లు, భారీ సంఖ్యలో పర్యాటకులు, గలగలా మోగే శబ్దాలు కనిపించవు. గిరిజన గ్రామం కావడంతో హోమ్‌స్టేలు కూడా పరిమితంగానే ఉంటాయి. విద్యుత్ సరఫరా, మొబైల్ సిగ్నల్స్ కొన్నిసార్లు బలహీనంగా ఉండొచ్చు. కానీ ఈ చిన్న చిన్న అసౌకర్యాలే వంజంగిని ఒక ప్యూర్ ట్రావెల్ డెస్టినేషన్‌గా మార్చాయి.

బాధ్యతాయుతమైన పర్యాటకానికి ఉదాహరణ

సోషల్ మీడియా కారణంగా వంజంగి పాపులారిటీ పెరిగినా, ఇప్పటికీ ఇది కమర్షియల్ పర్యాటక కేంద్రంగా మారలేదు. ఇది లోపం కాదు, పెద్ద ప్లస్ పాయింట్. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతిని కాపాడుకోవడం కోసం పర్యాటకులను పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తున్నారు. దీని వల్ల ఈ ప్రాంతం తన సహజ స్వరూపాన్ని ఇప్పటికీ నిలుపుకుంటోంది.

ఎప్పుడు వెళ్లాలి?

వంజంగి సందర్శించడానికి అక్టోబర్ నుంచి మార్చి వరకు సరైన సమయం. ఈ సమయంలో పొగమంచు, మేఘాల మధ్య నుంచి సూర్యుడు ఉదయించే దృశ్యం పర్యాటకులను ఆకట్టుకుంటుంది. సన్‌రైజ్ చూడాలంటే ఉదయం 4.30 నుంచి 5 గంటల మధ్య వ్యూ పాయింట్‌కు చేరుకోవాల్సి ఉంటుంది.

ఎక్కడ ఉండాలి?

విశాఖ జిల్లా నుంచి లంబసింగి లేదా అరకు చేరుకుని, అక్కడి నుంచి వంజంగి ట్రిప్ ప్లాన్ చేయవచ్చు. ఉదయం 5:00–6:30 మధ్య మబ్బుల మ్యాజిక్ షో ముగిసిన వెంటనే ఎక్కువ మంది తమ హోటల్‌కి వెళ్తారు. చాలామంది అరకును బేస్ చేసుకుని వంజంగి ట్రిప్ ప్లాన్ చేస్తారు.

వంజంగికి దగ్గరలోని పాడేరు మండలంలో కూడా నైట్‌స్టే ప్లాన్ చేయవచ్చు. అక్కడి నుంచి షేరింగ్ ఆటో లేదా జీప్ ద్వారా వంజంగి కొండ పాదం వరకు చేరుకోవడం సులభం. వంజంగి, ఒక పర్యాటక ప్రదేశం మాత్రమే కాదు ప్రకృతిని గౌరవిస్తూ, ప్రశాంతంగా ప్రయాణాన్ని ఆస్వాదించగలిగే ఒక ప్రత్యేక అనుభవం. బయటి ప్రపంచానికి దూరంగా ఒకరోజు గడపాలి అనుకునేవారికి ఇది ఒక అవసరం.

- ఎం.జి.కిశోర్, ట్రావెలర్

చలికాలం ప్రయాణం ఇలా అవ్వాలి సిద్ధం...

- ఇతర సీజన్లతో పోల్చితే చలికాలంలో ప్రయాణాలు ఎక్కువగానే ఉంటాయి. ఎండ, వానలు లేని ఈ సీజన్‌లో పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో కిటకిటలాడుతాయి. అయితే చలికాలంలో ట్రిప్ ప్లాన్ చేస్తున్నవారిలో చాలా మందికి ఎలా సిద్ధం అవ్వాలో అనే విషయంలో కాస్త కన్‌ఫ్యూజన్ ఉంటుంది. కానీ కొన్ని సింపుల్ విషయాలపై ఫోకస్ చేస్తే మీ ప్రయాణం సాఫీగా, ఎంజాయబుల్‌గా సాగుతుంది.
- చలికాలంలో దుస్తువులను లేయరింగ్ విధానంలో ఎంపిక చేసుకోవడం ఉత్తమం. ఒక లావు జాకెట్ కంటే 2–3 లేయర్స్ మెరుగైనవి. టీ–షర్ట్ లేదా థర్మర్, దాని మీద విండ్‌చీటర్ లేదా ఫ్లీస్ వేసుకుని మేనేజ్ చేయవచ్చు.
- ఇంకా చలి ఎక్కువగా అనిపిస్తే హెవీ జాకెట్ లేదా లాంగ్ కోట్స్ వేసుకోవ్చు.ఇలా చేస్తే బయట ఉష్ణోగ్రతను బట్టి డ్రెస్సింగ్‌ను సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు.
- మఫ్లర్, చేతి తొడుగులు లాంటి చిన్న యాక్సెసరీస్‌ను అస్సలు మిస్ చేయకండి. చలి ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు థర్మల్ వేర్ తీసుకెళ్లడం కూడా చాలా అవసరం. అలాగే ఒక వార్మ్ వాటర్ బాటిల్‌లోని వేడి నీటితో ఉంటే శరీర ఉష్ణోగ్రతను కాపాడుకోవచ్చు.
- బ్యాగ్‌లో డ్రై ఫ్రూట్స్, చాకొలెట్స్ లాంటి వెంటనే శక్తిని ఇచ్చే చిరుతిళ్లు ఉంచుకోవడం మంచిది. ఇవి చలికాలం ప్రయాణాల్లో నిజంగా లైఫ్ సేవర్స్‌లా పనిచేస్తాయి.
- చిన్న ప్లానింగ్, కరెక్ట్ ప్యాకింగ్ ఉంటే చలికాలంలో ఒత్తిడి లేకుండా ప్రయాణాలను ఫుల్‌గా ఎంజాయ్ చేయవచ్చు.

ఇంటర్నెట్ లేకుండా గూగుల్ మ్యాప్ వాడటం ఎలా?

కొత్త ప్రాంతాలు, వంజంగి లాంటి కొండ ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో ఉండకపోవడం సర్వసాధారణ సమస్య. కానీ కొంచెం ముందుగా ప్లాన్ చేస్తే, గూగుల్ మ్యాప్స్ ను మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా వినియోగించవచ్చు.

ప్రయాణం ప్రారంభించడానికి ముందే వెళ్లబోయే ప్రాంతాన్ని గూగుల్ మ్యాపులో వెతకండి. తరువాత "Download Offline Map" ఆప్షన్ ఎంచుకోండి. ఇలా చేస్తే ఆ ఏరియా మీ ఫోన్‌లో సేవ్ అవుతుంది. తరువాత, గూగుల్ మ్యాప్ యాప్ ఓపెన్ చేసి location ON చేసినా సరిపోతుంది. ఇంటర్నెట్ లేకుండా కూడా వెళ్లే దారి, రూట్, దూరం అన్నీ కనిపిస్తాయి. పర్వతాలు, ట్రెక్కింగ్ ప్రాంతాలు, నెట్‌వర్క్ లేని ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు, ఈ offline maps నిజంగా lifesaver అవుతాయి. చిన్న ట్రిక్ అయినప్పటికీ, మీ ట్రిప్ సాఫీగా సాగడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

ట్రావెల్ ట్రెండ్స్

ఏ కాలంలో అయినా ప్రయాణమంటే సంతోషం. ఉల్లాసం. ఉత్సాహం. అయితే కాలంతో పాటు ప్రయాణాలకు సంబంధించి అభిరుచులు, ఆసక్తులు, ట్రెండ్స్ మారుతున్నాయి. అలాంటి వాటిలో కొన్ని ట్రెండ్స్ గురించి...

రోడ్ ట్రిప్

పదిమందితో కలిసి ప్రయాణాలను ఎంజాయ్ చేసే వారు ఒక రకం. ఒంటరిగా మాత్రమే ఎంజాయ్ చేసే వారు మరొక రకం. రెండో కోవకు చెందిన వారికి నచ్చిన ట్రెండ్...రోడ్ ట్రిప్. హిల్టన్ 'ట్రెండ్స్ రిపోర్ట్' ప్రపంచవ్యాప్తంగా రోడ్ ట్రిప్‌లకు పెరుగుతున్న ఆసక్తి గురించి వెల్లడించింది. 'క్లాసిక్ రోడ్ ట్రిప్ అనేది లగ్జరీ అనుభవం' అంటున్నాడు డ్రైవింగ్ హాలిడే స్పెషలిస్ట్ హంటర్ మోస్. ఒకటి లేదా రెండు రోజుల ప్రయాణల పట్ల ఆసక్తి చూపే వారు రోడ్ ట్రిప్‌లను ఇష్టపడుతున్నారు. జెన్ జీలో ఎక్కువ మంది సోలో రోడ్ ట్రిప్‌లను ఇష్టపడుతున్నారు.

'చే గువేరా ది మోటర్‌సైకిల్ డైరీస్ పుస్తకం చదివిన తరువాత, మోటర్ బైక్‌పై ప్రయాణాలు చేయాలనే ఆసక్తి మొదలైంది. మొదట్లో కష్టం అనిపించినా ఆ తరువాత ఎలాంటి సమస్య అనిపించలేదు. రోడ్డు ట్రిప్‌లతో మనసు ఉత్సాహంగా ఉంటుంది' అంటున్నాడు హైదరాబాద్‌కు చెందిన ఇంజినీరింగ్ స్టూడెంట్ చేతన్.

'ఉత్తర అమెరికా, యూరప్‌లలో కారు అనేది వాహనం మాత్రమే కాదు. అంతకుమించి. రోడ్డు ప్రయాణాలలో అది వారికి స్నేహితుడు. రోడ్డు పొడవునా కారుతో ముచ్చట్లు చెబుతూ ప్రయాణిస్తుంటారు చాలామంది' అంటుంది ఒక ట్రావెల్ డిజిటల్ సంస్థలో చీఫ్ బిహేవియర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మిలేనా నికోలోవా.

అల్ట్రా పర్సనలైజ్‌డ్ ట్రిప్స్

ప్రయాణం అంటేనే సంతోషం. అయితే విషాద సమయాల్లో చేసే ప్రయాణాలు కూడా ఉంటాయి. విషాదం నుంచి బయటి పడి మనసును తేలిక చేసుకునే ప్రయాణాలు ఇవి. ఇలాంటి అల్ట్రా పర్సనలైజ్‌డ్ ట్రిప్స్ గత కొన్ని సంవత్సరాలుగా ఊపందుకున్నాయి.

కుటుంబ సభ్యుల మరణం, విడాకులు తీసుకోవడం... ఇలా జీవితంలోని రకరకాల విషాదాల నుంచి బయటపడడానికి ఈ స్పెషల్ టూర్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. 'గ్రీఫ్ టూర్స్ అనేవి ట్రావెల్ ఇండస్ట్రీకి సరికొత్త అవకాశం' అంటుంది కల్చరల్ ట్రెండ్స్ స్పెషలిస్ట్ జాస్మిన్ బినా.

'విషాదాల నుంచి బయటపడడానికి ప్రయాణాలు, కొత్త ప్రదేశాలు ఏ మేరకు ఉపయోగపడతాయి?' అని చెప్పడానికి సంబంధించి శాస్త్రీయ పరిశోధనలు పరిమితంగానే ఉన్నప్పటికీ 'విషాదం నుంచి బయటపడే ఒక మార్గం...ప్రయాణం' అనేదాంట్లో విభేదాలు లేవు.

న్యూరో ఇమేజింగ్‌తో దుఃఖాన్ని అధ్యయనం చేసిన శాస్త్రవేత్త మేరీ ఫ్రాన్సిస్... 'ప్రయాణం అనేది దుఃఖం నుంచి బయటపడే మార్గాలలో ఒకటి' అన్నారు. దుఃఖం నుంచి బయటపడే ఈ మార్గాన్ని 'వెల్నెస్ ట్రావెల్ ట్రెండ్' అని కూడా పిలుస్తున్నారు. 'రెండు ప్రపంచాల మధ్య మనం ఊగిసలాడుతున్నప్పుడు దుఃఖం నుంచి బయటపడడానికి ప్రయాణం ఉపకరిస్తుంది. అదుపు తప్పిన భావోద్వేగాలను నియంత్రించడానికి సహాయపడుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించడం ద్వారా దుఃఖభారాన్ని తగ్గించుకోవచ్చు' అంటున్నారు డాక్టర్ రాబర్ట్ నీమెయర్.

చమురు అంత ఈజీ కాదు

ఏళ్ల తరబడి ఎదురు చూడక తప్పదా?

- వెనెజువెలాలో పడకేసిన చమురు పరిశ్రమ
- మౌలిక వ్యవస్థల పునరుద్ధరణ తప్పనిసరి
- కనీసం పదేళ్లు పట్టొచ్చంటున్న నిపుణులు

వాషింగ్టన్: వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అనూహ్య దాడితో బంధించి పట్టితీసుకొచ్చాక ఆ దేశంలోని చమురు నిల్వలపై అమెరికా దిగ్గజ కంపెనీలన్నింటికీ అజమాయిషీ లభించేలా అన్ని చర్యలూ తీసుకుంటామని అమెరికాఅధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. కానీ ఇది ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని చమురు రంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. వెనెజువెలా చమురు పరిశ్రమ కొన్నేళ్లుగా దాదాపుగా పడకేసింది. మదురో హయాంలో చమురు వెలికితీత వ్యవస్థల్లో చాలావరకు పదేళ్లకు పైగా నిరుపయోగంగా ఉండిపోయాయి. దాంతో అవేవీ ఇప్పటికిప్పుడు చమురు వెలికితీత పనుల్లోకి దిగే పరిస్థితుల్లో లేవు. వాటిని తిరిగి ఓ రూపానికి తెచ్చి సిద్ధం చేసేందుకు చాలా సంవత్సరాల సమయం పడుతుందని అంచనా. ఈ పరిస్థితికి ఒకరకంగా అమెరికాయే కారణం కావడం విశేషం. ఈ దేశంపై అమెరికా విధించిన తీవ్ర ఆంక్షల వల్లే చాలా దేశాలకు వెనెజువెలా చమురును విక్రయించలేకపోయింది. చైనా, భారత్ తదితర కొద్ది దేశాలు మాత్రమే వెనిజువెలా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా ఆంక్షలకు జడిసి చాలా దేశాలు వెనెజువెలా చమురును కొనేందుకు సాహసించలేదు. కొనేందుకు ఎవరూ రాక, గిరాకీ లేక చమురు వెలికితీతను వెనిజువెలా భారీగా తగ్గించుకోవాల్సి వచ్చింది. అలా ప్రస్తుతం కేవలం రోజుకు 11 లక్షల బ్యారెళ్ల చమురు వెలికితీస్తోంది. అదే ఆంక్షల ఊసు లేని రోజుల్లో అంటే 1999 ఏడాదిదాకా రోజుకు ఏకంగా 40 లక్షల బ్యారెళ్ల దాకా ముడిచమురును వెలికితీసేది. వెనెజువెలా చమురు క్షేత్రాలకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలంటే కనీసం 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, పదేళ్ల శ్రమ అవసరం అవుతాయని అమెరికాలోని 'రైస్ యూనివర్సిటీ'లో లాటిన్ అమెరికా ప్రాంత ఇంధన విభాగ డైరెక్టర్ ఫ్రాన్సిస్కో మొనాల్డీ అంచనావేశారు.

కంపెనీలు ముందుకొచ్చేనా?

వెనిజువెలాలో ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో చమురు నిల్వలు ఉన్నాయి. కనీసం 303 బిలియన్ బ్యారెళ్ల మేరకు చమురు ఉందని ఒక అంచనా. యావత్ ప్రపంచ చమురు నిల్వల్లో ఇది ఏకంగా 17 శాతానికి సమానం. ఇంతటి అపార చమురు నిల్వలపై అజమాయిషీ, పూర్తిస్థాయి గుత్తాధిపత్యం సాధించేలా అన్ని చర్యలూ తీసుకునేందుకు ట్రంప్ సన్నద్ధమవుతున్నారు. అయితే నాయకత్వ సంక్షోభం తలెత్తితే మాత్రం ట్రంప్ ఎంత నచ్చజెప్పినా అమెరికా చమురు దిగ్గజాలు అక్కడ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఏ మేరకు ముందుకొస్తాయన్నది అనుమానమే. రాజకీయ అనిశ్చితి కొనసాగే పరిస్థితుల్లో బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి రిస్కు తీసుకునేందుకు అవి వెనకాడవచ్చు. ప్రస్తుతానికైతే ఈ విషయంలో అత్యంత సందిగ్ధ పరిస్థితే నెలకొని ఉంది. దీనికి ట్రంప్ ఎలాంటి పరిష్కారం చూపుతారన్నది ఆసక్తికరం. ఒకవేళ అమెరికా కంపెనీలు రంగంలోకి దిగి చమురు క్షేత్రాల పునరుద్ధరణపై భారీ మొత్తాలే వెచ్చించినా అవన్నీ సిద్ధమయ్యేందుకు చాలాకాలమే పడుతుందని ఇంధనధరల సరళిపై అధ్యయనం చేసే గ్యాస్‌బడ్డీ సంస్థలో ప్రధాన పెట్రోలియం విభాగ నిపుణుడు ప్యాట్రిక్ డీ హాన్ వ్యాఖ్యానించారు. ''చమురు వెలికితీత వ్యవస్థల పునరుద్ధణ ఒక అంశమైతే, రాజకీయ సుస్థిరత అత్యంత కీలకమైన మరో అంశం. తమ పెట్టుడులకు భరోసా కల్పించే సుస్థిరమైన ప్రభుత్వం ఉందని విశ్వసిస్తేనే బడా కంపెనీలు వెనిజువెలాలో అడుగుపెడతాయి. ఆ నమ్మకం లేనంతకాలం పెట్టుబడుల వరద పారడం చాలా కష్టం'' అని మొనాల్డీ విశ్లేషించారు. బహుశా ఈ పరిస్థితులను ఊహించే మదురోను నిర్బంధించే క్రమంలో అమెరికా చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. శనివారం నాటి క్షిపణి, బాంబు దాడుల్లో వెనిజువెలా కీలక చమురు క్షేత్రాల్లో కనీసం ఒక్కటి కూడా దెబ్బ తినకుండా జాగ్రత్త పడింది. వెనెజులా నుంచి ముడిచమురు వెలికితీతను అనూహ్యవేగంగా మొదలెడితే చమురురంగంలో గల్ఫ్ దేశాలను తోసిరాజని అమెరికాయే కింగ్‌మేకర్‌గా మారడం ఖాయంగా కన్పిస్తోంది. భారీ పరిమాణంలో చమురు అందుబాటులోకి వస్తుంది గనుక ఇప్పటికే నేలచూపులు చూస్తున్న చమురు ధరలు కనీసం మరికొన్నేళ్లపాటు చౌకగానే అందుబాటులో ఉండే అవకాశం ఉంది.

నాణ్యమైన చమురు

వెనెజువెలాలో దొరికేది హెవీ క్రూడ్‌గా పేర్కొనే అత్యంత నాణ్యమైన చమురు. దాని నుంచి డీజిల్‌తో పాటు భారీ పరికరాల కోసం వాడే అస్ఫాల్ట్ తదితర ఇంధనాలు తయారవుతాయి. అందుకే అక్కడి చమురుపై భారీ ఇంధన కంపెనీలన్నింటికీ మొదటినుంచీ ఆసక్తి. ఒకప్పట్లా మళ్లీ భారీ పరిమాణంలో అంతర్జాతీయ మార్కెట్లోకి వచ్చిందంటే ప్రధానంగా నష్టపోయేది రష్యానే. అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించినా రష్యా తట్టుకుని నిలుస్తోందంటే చమురు విక్రయాల పుణ్యమే.

చట్టపరమైన చిక్కులు

వెనిజువెలా చమురును అమెరికా చేజిక్కించుకోవడం అంత సులువేమీ కాదని న్యాయ నిపుణులు వాదిస్తున్నారు. ''ట్రంప్ చర్యను వెనిజువెలా కచ్చితంగా అంతర్జాతీయ న్యాయ వ్యవస్థల ముందు సవాలు చేయవచ్చు. చమురు ఉత్పత్తి పెరుగుదలతో ప్రధానంగా నష్టపోయే రష్యానో, లేదంటే ఏ ఇతర దేశమో కూడా మదురో నిర్బంధాన్ని సవాలు చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆస్కారం లేకపోలేదు.

ఉచిత విద్యుత్.. మహిళలకు చేయూత

- బీఎంసీ ఎన్నికలకు శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ హామీ
- ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసిన ఉద్ధవ్, రాజ్ ఠాక్రేలు

మేనిఫెస్టో విడుదల చేస్తున్న ఉద్ధవ్, రాజ్

ముంబై: కోలీ వర్గం మహిళలతోపాటు ఇళ్లలో పనులు చేసి కుటుంబాలను పోషించుకునే మహిళలకు నెలకు రూ.1,500 సాయం, గృహాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య, ప్రజా రవాణా, విద్యారంగాల్లో మౌలిక వసతుల పెంపు తదితర కీలక హామీలతో కూడిన ఉమ్మడి మేనిఫెస్టోను శివసేన(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన(ఎంఎన్ఎస్)లు విడుదల చేశాయి. ఆదివారం శివసేన ప్రధాన కార్యాలయం శివ భవన్‌కు ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే వచ్చారు. అవిభాజ్య శివసేన నుంచి వైదొలిగాక దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆదివారం ఆయన శివభవన్‌లోకి అడుగుపెట్టడం విశేషం. ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ)కి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలతోపాటు ఎన్సీపీ(ఎస్పీ) కలిసి పోటీ చేయనుండటం తెల్సిందే. శివభవన్‌లో జరిగిన కార్యక్రమంలో శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఎంఎన్ఎస్ సారథి రాజ్ ఠాకేక్రలు విడుదల చేశారు. అయితే, ఎన్సీపీ(ఎస్పీ) నేతలెవరూ వేదికపైకి రాలేదు. తమను గెలిపిస్తే ముంబైలోని ప్రధాన రహదారుల పక్కన మహిళల కోసం విశ్రాంతి గదులను ఏర్పాటు చేస్తామని, రూ.10కే నిరుపేదలకు భోజనం అందజేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వివిధ విభాగాల మున్సిపల్ ఉద్యోగులకు చౌక ఇళ్ల నిర్మాణం. యువత ఉపాధి కోసం రూ.25 వేల నుంచి రూ.లక్ష సాయం, గిగ్ వర్కర్లకు వడ్డీ లేని రూ.25 వేల రుణం వంటివీ ఉన్నాయి.

జెన్ జెడ్ ఓట్లను కొల్లగొట్టకండి

స్థానిక ఎన్నికల్లో పోటీ లేని చోట్ల అధికార మహాయుతికి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడంపై ఉద్ధవ్ అభ్యంతరం తెలిపారు. ఇలాంటి చర్య మొదటిసారిగా ఓటేసే జెన్ జెడ్ ఓటు హక్కును దోచుకోవడమేనన్నారు. అందుకే, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన 68 స్థానిక వార్డు ఫలితాలను ధైర్యముంటే రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌కు సవాల్ విసిరారు. ప్రజాస్వామ్యంపై మూకస్వామ్యం పైచేయి సాధించరాదని హెచ్చరించారు. బీజేపీ ద్వంద వైఖరిని ఈ సందర్భంగా రాజ్ ఠాక్రే ఖండించారు. బెంగాల్‌లో అధికార టీఎంసీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లిన బీజేపీ, ఇక్కడ మరోలా మాట్లాడుతోందన్నారు.

అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా ప్రియాంక

గువాహటి: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ దృష్టి సారించింది. ఈ ఏడాది ప్రథమార్థంలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసింది. అస్సాం, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఖరారు చేసేందుకు నలుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసినట్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ప్రకటించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అయిన ప్రియాంకా గాంధీ వాద్రాను అస్సాం కమిటీకి చైర్‌పర్సన్‌గా నియమించారు. ఆమె సన్నిహితులు, లోక్‌సభ ఎంపీలైన ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్ ఉలక, సిరివెళ్ల ప్రసాద్ కూడా అస్సాం స్క్రీనింగ్ కమిటీలో ఉన్నారు.

విపక్ష పార్టీలతో కలిసి...

126 మంది సభ్యులున్న అస్సాం అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది మార్చి-ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. ఇక్కడ ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉంది. సీపీఐ(ఎం), రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్(ఏజేపీ), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, జాతీయ దళ్-అసోం (జేడీఏ), కర్బీ ఆంగ్లాంగ్‌కు చెందిన ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ (ఏపీహెచ్ఎల్‌సీ) పార్టీలతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధుసూదన్ మిస్త్రీని కేరళ స్క్రీనింగ్ కమిటీకి చైర్మన్ కాగా, రాజ్యసభ ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి టిఎస్‌సింగ్ డియో తమిళనాడు, పుదుచ్చేరి కమిటీలకు నాయకత్వం వహించనుండగా, పార్టీ నాయకులు యశోమతి ఠాకూర్, జీసీ చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉంటారు. ఇక పశ్చిమ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీని పార్టీ సీనియర్ నాయకుడు బీకే హరిప్రసాద్ నాయకత్వంలో, మహమ్మద్ జావేద్, మమతా దేవీ, బీపీ సింగ్ సభ్యులుగా ఏర్పాటు చేశారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు లేదాఇన్‌ఛార్జ్‌లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నాయకులు, ఏఐసీసీ కార్యదర్శులు కూడా కమిటీల్లో సభ్యులుగా ఉంటారని ప్రకటనలో పేర్కొన్నారు.

ఐఎస్ స్థావరంపై గైడెడ్ బాంబులతో దాడి

డెమాస్కస్: సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) గ్రూప్‌నకు చెందిన భూగర్భ ఆయుధాగారంపై బ్రిటన్, ఫ్రాన్స్‌లు వైమానిక దాడులు జరిపాయి. చారిత్రక పట్టణం పాల్మీరాకు ఉత్తరాన ఉన్న పర్వతాల్లోని సొరంగాల్లో ఉన్న ఆయుధాగారంపై దాడి చేసినట్లు బ్రిటన్ రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం సాయంత్రం యుద్ధ విమానాల ద్వారా గైడెడ్ బాంబులను జారవిడిచినట్లు వెల్లడించింది. దాడిలో ఫ్రాన్స్ విమానాలు కూడా పాల్గొన్నాయని తెలిపింది. దశాబ్దానికి పైగా ఐఎస్ ఉగ్రవాదులతో పోరాడుతున్న అమెరికా నాయకత్వంలోని కూటమిలో ఈ రెండు దేశాలు భాగం. తాజా దాడులపై సిరియా ప్రభుత్వం స్పందించలేదు.

నైజీరియాలో పడవ మునక.. 25 మంది మృతి, 14 మంది గల్లంతు

యోబె: నైజీరియాలోని యోబె రాష్ట్రంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. యోబె నదిలో సామర్థ్యానికి మించి ప్రయాణికులతో వెళ్తున్న పడవ మునిగిపోయింది. ఘటనలో కనీసం 25 మంది సజీవ సమాధి కాగా, మరో 14 మంది గల్లంతయ్యారు. గర్బి పట్టణ సమీపంలో శనివారం రాత్రి ఈ ఘోరం జరిగిందని అధికారులు తెలిపారు. బాధితుల్లో అత్యధికులు స్థానిక మార్కెట్‌కు వెళ్లి వస్తున్న వారు, చేపల వేట, వ్యవసాయ పనులు ముగించుకుని వస్తున్న వారేనని వివరించారు. ఆ సమయంలో పడవలో ఉన్న 52 మందికి గాను స్థానికులు 13 మందిని కాపాడారు. సహాయ, అన్వేషణ చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు.

రైల్వే స్టేషన్ పార్కింగ్‌లో అగ్ని ప్రమాదం.. 500 ద్విచక్ర వాహనాలు బుగ్గి

కేరళలోని త్రిసూర్‌లో ఘటన

త్రిసూర్: కేరళలోని త్రిసూర్ రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో ఆదివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 6.20 గంటల సమయంలో పార్కింగ్ షెడ్‌లో చెలరేగిన మంటల్లో కనీసం 500 ద్విచక్ర వాహనాలు కాలి బూడిదయ్యాయి.పార్క్ చేసి ఉన్న ఒక ద్విచక్ర వాహనంపై విద్యుత్ తీగ తెగి పడటం వల్ల వచ్చిన నిప్పురవ్వలే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. పార్కింగ్ ఫీజు ప్రింటింగ్ మిషన్, సిబ్బందికి చెందిన రెండు సెల్‌ఫోన్లు, రూ.10 వేల నగదు సహా షెడ్డు కూడా మొత్తం కాలిపోయింది. కొంతసేపటికి అక్కడికి చేరుకున్న ఐదు ఫైరింజన్లతో అగ్ని మాపక సిబ్బంది 7.45 గంటలకల్లా మంటలను నియంత్రించగలిగారని అధికారులు తెలిపారు. మంటలు రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం దిశగా వ్యాపించకుండా, మరింత నష్టం జరగకుండా అన్ని చర్యలను తీసుకున్నారు. ప్రమాదం సమయంలో ఆ సమీపంలోని రైలు పట్టాలపై నిలిపి ఉంచిన రైలింజన్‌కు ఏమైనా నష్టం వాటిల్లిందా అనేది తెలియరాలేదని అధికారులు చెప్పారు. ఘటనను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర పోలీస్ చీఫ్ చంద్రశేఖర్.. అదనపు ఎస్పీ సారథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిన చెప్పారు.

అశ్లీల కంటెంట్ తొలగిస్తామన్న ఎక్స్

న్యూఢిల్లీ: అశ్లీల, చట్ట వ్యతిరేక కంటెంట్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ప్రముఖ సోషల్ సైట్ ఎక్స్ ఆదివారం ప్రకటించింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడంతో పాటు సదరు యూజర్ల ఖాతాను శాశ్వతంగా సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. బాలల లైంగిక వేధింపుల కంటెంట్‌కు కూడా ఇదే వర్తిస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ విషయంలో ఆయా దేశాల, స్థానిక ప్రభుత్వాలతో సమన్వయంతో పని చేస్తామని తెలిపింది. ఏఐ సర్వీస్, గ్రోక్ వంటివాటి ద్వారా వ్యతిరేక కంటెంట్ క్రియేట్ చేసేవారిపైనా ఇలాగే వ్యవహరిస్తామని ఎక్స్ యజమాని ఎలాన్ మస్క్ స్పష్టం చేశారు. ఎక్స్‌లో అశ్లీల, చట్ట వ్యతిరేక కంటెంట్ ఇష్టారాజ్యంగా అప్ లోడ్ అవుతోందంటూ కేంద్రం కన్నెర్ర జేయడం తెలిసిందే. ఎక్స్ అభివృద్ధి చేసిన గ్రోక్ వంటి ఏఐ యాప్‌ల ద్వారా జెనరేట్ చేస్తున్న అశ్లీల, చట్ట వ్యతిరేక కంటెంట్‌ను తక్షణం తొలగించాలంటూ జనవరి 2న కేంద్రం పేర్కొనడం తెలిసిందే. దీనిపై 72 గంటల్లోగా నివేదిక సమర్పించాలని కూడా ఆదేశించింది.

నైజీరియాలోని గ్రామంలో రక్తపాతం

30 మందిని పొట్టనబెట్టుకున్న సాయుధులు

మిన్నా: నిత్యం ఘర్షణలతో రక్తసిక్తమవుతున్న నైజీరియాలో సాయుధులు మరో దాడి చేశారు. నైజర్ రాష్ట్రంలోని కసువాన్-దాజీ గ్రామంపై శనివారం జరిపిన దాడిలో 30 మంది మరణించారు. మరికొంత మంది కిడ్నాప్‌కు గురయ్యారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అకస్మాత్తుగా గ్రామంలోకి ప్రవేశించిన దుండగులు ప్రజలపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని, అనంతరం మార్కెట్‌తో సహా అనేక ఇళ్లకు నిప్పు పెట్టారు.

డేరా బాబాకు మళ్లీ పెరోల్

చండీగఢ్: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీం సింగ్ అలియాస్ డేరా బాబాకు మరోసారి కోర్టు పెరోల్ ఇచ్చింది. ఇద్దరు శిష్యురాళ్లపై అత్యాచారానికి పాల్పడిన కేసులో హరియాణాలోని రోహతక్ జైలులో 20 ఏళ్ల కారాగార శిక్షను అనుభవిస్తున్న బాబాకు గతేడాది ఆగస్టులో చివరిసారిగా కోర్టు పెరోల్ ఇచ్చింది. తాజా వెసులుబాటుతో 2017లో శిక్ష పడిన తర్వాత 15వ సారి జైలు నుంచి బయటికి వచ్చినట్లవుతుంది. జర్నలిస్ట్ హత్య కేసులో దోషిగా తేలడంతో 2019లో ప్రత్యేక కోర్టు బాబాకు 16 ఏళ్ల జైలు శిక్షను విధించింది. ఈ కేసులో గతేడాది మొత్తమ్మీద రెండు నెలలకు పైగా పెరోల్‌పై జైలు బయటే గడిపారు. ఇందులో ఎక్కువ కాలం యూపీలోని బాగ్‌పట్ జిల్లాలోని తన ఆశ్రమంలోనే గడిపారు. డేరా సచ్చా సౌదాకు హరియాణాతోపాటు పంజాబ్, రాజస్తాన్ తదితర రాష్ట్రాల్లో అనుచరగణం ఉంది.

బంగ్లాదేశ్‌లో హిందూ వ్యాపారి హత్య కేసులో ముగ్గురి అరెస్టు

ఢాకా: హిందూ వ్యాపారి ఖోకన్ చంద్రదాస్ హత్య కేసులో బంగ్లాదేశ్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. ఢాకాకు 100 కిలోమీటర్ల దూరంలోని కిషోర్‌గంజ్‌లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను దాముద్యాకు చెందిన సోహగ్ ఖాన్ (27), రబ్బీ మోల్యా (21), పలాష్ సర్దార్ (25)గా గుర్తించారు. చంద్రదాస్‌పై షరియత్‌పూర్ జిల్లాలో వ్యాపారం చేస్తున్నారు. బుధవారం రాత్రి దాస్ ఆటోలో వస్తుండగా దుండగులు అడ్డగించి, పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలకు తాళలేక వెంటనే దాస్ సమీప చెరువులోకి దూకారు. అనంతరం దాస్ ఆసుపత్రిలో మరణించారు.

ఓట్లను ఏకపక్షంగా తొలగిస్తున్నారు

ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులనే దెబ్బతీస్తున్నారు

- ఎస్ఐఆర్‌ను ఆపేయాలి లేదా తప్పులను సరిదిద్దాలి
- పొరపాట్లకు ఈసీయే పూర్తి బాధ్యత వహించాలి
- సీఈసీకి రాసిన లేఖలో సీఎం మమత డిమాండ్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియపై సీఎం మమతా బెనర్జీ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగితే భారీగా ఓట్లు తొలగింపునకు గురయ్యే ప్రమాదముందన్నారు. అదే జరిగితే, ప్రజాస్వామ్య పునాదులపైనే దెబ్బకొట్టినట్లవుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏకపక్షంగా, తప్పులతడకగా కొనసాగుతున్న ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ మేరకు ఆమె తాజాగా ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు మరో లేఖ రాశారు. ఎటువంటి ప్రణాళిక, సన్నద్ధత లేకుండా ఎన్నికల కమిషన్ హడావుడిగా చేపట్టిన ఎస్ఐఆర్‌తో తీవ్రమైన అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలు, పరిపాలనాపరమైన తప్పిదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నవంబర్ 20, డిసెంబర్ 2వ తేదీల్లో రాసిన లేఖలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో మరిన్ని ఘోరమైన తప్పిదాలకు తావిచ్చినట్లయిందని మమత ఆరోపించారు.

సరైన శిక్షణ ఇవ్వలేదు

ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులకు సరైన శిక్షణ లేదని, ఓటర్ల జాబితా సవరణకు వాడుతున్న సాఫ్ట్‌వేర్, ఐటీ వ్యవస్థలు సరైనవి కావని సీఎం మమత పేర్కొన్నారు. విధుల్లో ఉన్న సిబ్బందికి సరైన, ఒకే విధమైన శిక్షణ ఇవ్వలేదని ఆరోపించారు. అంతేకాదు, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న ఆదేశాలలో స్పష్టత కూడా లేదన్నారు. పరస్పర విరుద్ధ ఆదేశాల కారణంగా క్షేత్రస్థాయి సిబ్బందిలో గందరగోళం నెలకొందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రణాళికా లోపం వల్ల ఈ కీలకమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఒక ప్రహసనంగా మారిందని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తన అభ్యంతరాలను ఇకపై అయినా పరిగణనలోకి తీసుకుంటారని ఆశిస్తూ మరోసారి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు.

ఐటీ వ్యవస్థల దుర్వినియోగం

ఓటర్ల నమోదు అధికారు(ఈఆర్వో)లకు తెలియకుండా, వారి ఆమోదం లేకుండానే ఐటి వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ముఖ్యమంత్రి మమత ఆరోపించారు. దీనివల్ల అర్హులైన ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును కోల్పోయే ప్రమాదముందని చెప్పారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం, ఓటు తొలగించాలంటే చట్టపరమైన నిబంధనలు పాటించాలి, కానీ ఇక్కడ ఆ సరైన ప్రక్రియ అమలుకు నోచుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తొలగింపులకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ చట్టపరమైన అధికారం కింద ఇవి జరుగుతున్నాయి? అని ప్రశ్నించారు. ఈ మొత్తం ప్రక్రియ ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలోనే జరుగుతోంది కాబట్టి, ఎటువంటి అక్రమ, ఏకపక్ష, పక్షపాత చర్యలకైనా ఎన్నికల కమిషనే పూర్తి బాధ్యత వహించాలని మమత స్పష్టం చేశారు.

కొత్తా చంద్రుడండీ!

యురేనస్‌కు మరో ఉపగ్రహం

మన సౌరకుటుంబంలో మరో రహస్య వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే 28 ఉపగ్రహాలున్న మంచుమయ గ్రహమైన యురేనస్‌కు మరో బుల్లి చంద్రుడున్నట్టు తేలింది. అత్యంత శక్తివంతమైన, అధునాతనమైన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ఈ కొత్త సహజ చందమామ జాడను కనిపెట్టింది. ఈ కొత్త ఉపగ్రహాన్ని ఎస్/2025 యు1గా పేరు పెట్టారు. యురేనస్ తాలూకు వలయాలను అత్యాధునిక ఇన్‌ఫ్రా రెడ్ ఇమేజింగ్ ఉపయోగించి విశ్లేషించి చూడగా ఈ ఉపగ్రహం జాడ బయట పడిందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

ఇదో మైలురాయి అన్న శాస్త్రవేత్తలు

యురేనస్ తాలూకు 29వ ఉపగ్రహం వెలుగులోకి రావడం పట్ల అంతరిక్ష శాస్త్రవేత్తల్లో చెప్పలేనంత ఉత్సాహం వ్యక్తమవుతోంది. జేమ్స్ వెబ్ టెలిస్కోప్ అంతరిక్ష ఆవిష్కరణల్లో దీన్ని మరో మైలురాయిగా వారు అభివర్ణిస్తున్నారు. నిర్‌కాం అని పిలిచే వెబ్ తాలూకు నియర్ ఇన్‌ఫ్రారెడ్ కెమెరా ఎస్/2025యు1 ఉపగ్రహ ఆనుపానులను పసిగట్టింది. ''ఇది నిస్సందేహంగా జేమ్స్ వెబ్ సాధించిన అతి గొప్ప ఘనత. ఎందుకంటే యురేనస్ మనకు అత్యంత సుదూర గ్రహాల్లో ఒకటి. అక్కడ పడే సూర్యరశ్మే అత్యంత తక్కువ. పైగా యురేనస్ నిండా నిలువు వలయాలే. ఆ మసక నీలిరంగు వలయాల గుండా చూపు నిలుపుతూ చొచ్చుకెళ్లి ఒక బుల్లి ఉపగ్రహం ఉనికిని కనిపెట్టడం సులువైన పని కాదు. ఒక భారీ లైట్‌హౌస్‌ను ఆనుకుని వెలుగుతున్న చిన్న లైట్‌ను కిలోమీటర్ల దూరం నుంచి మామూలు కంటితో కనిపెట్టడమంత కష్టం''అని సైంటిస్టులు వివరించారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

'జీ రామ్ జీ'పై కాంగ్రెస్ పోరుకు పోటీగా బీజేపీ

ఈ నెల 10 నుంచి దేశవ్యాప్త ప్రచారం • రాష్ట్రాల నేతలకు జేపీ నడ్డా ఆదేశాలు

న్యూఢిల్లీ: వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్-గ్రామీణ్ చట్టం (వీబీ జీ రామ్ జీ)పై నెలకొన్న గందరగోళాన్ని తొలగించడమే లక్ష్యంగా బీజేపీ దేశవ్యాప్త ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ ప్రకటించిన నిరసన కార్యక్రమానికి కౌంటర్‌గా జనవరి 10 నుంచి ఫిబ్రవరి 25 వరకు ఈ ప్రచారం కొనసాగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ వంటి కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బూత్ స్థాయి వరకు ఈ ప్రచారం తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రాల నేతలకు దీనిపై మార్గదర్శనం చేశారు. ఆయన సూచనలకు అనుగుణంగా ఇంటింటి ప్రచారం ద్వారా జీ రామ్ జీ చట్టంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను పాయింట్ల వారీగా ఖండించనున్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, స్థిరమైన ఉపాధిని సృష్టించడం, సంక్షేమ పంపిణీలో పారదర్శకతను మెరుగుపరచడం వంటి లక్ష్యాలను వివరించనున్నారు. కొత్త చట్టం నైపుణ్య ఆధారిత ఉపాధి, మన్నికైన ఆస్తుల సృష్టి, సకాలంలో వేతన చెల్లింపులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణపై దృష్టి సారించి లీకేజీలను తగ్గించి గ్రామీణ వర్గాలకు మెరుగైన ఫలితాలను అందించే విషయాన్ని పార్టీ తెలియజేయనుంది. ఈ ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా రైతు, కార్మికులతో సంభాషణలు, మీడియా సమావేశాలు, సెమినార్లు, బహిరంగ సమావేశాలను పార్టీ నిర్వహిస్తుంది. జీ రామ్ జీ ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకునేలా చూడటం, చట్టంపై తప్పుదారి పట్టించే కథనాలను తిప్పికొట్టడం ఈ ప్రచారం లక్ష్యమని నాయకులు తెలిపారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ప్రచారాన్ని 'భ్రష్టాచార్ బచావో సంగ్రామ్'గా అభివర్ణించారు. కాంగ్రెస్‌కు గ్రామం, పని, ప్రజల జీవనోపాధిపై నిజమైన ఆసక్తి లేదని ఆయన విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పేరుతో జరిగిన అవినీతిని అడ్డుకునేందుకే కొత్త చట్టం తీసుకొచ్చామని, దీని ద్వారా గ్రామీణ ఉపాధి హామీ వ్యవస్థ మరింత బలోపేతమైందని ఆయన స్పష్టం చేశారు.

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

- ధ్రువీకరించిన దక్షిణ కొరియా, జపాన్
- సముద్ర జలాల్లో పడ్డాయని వెల్లడి
- చర్చలకు రావాలని దక్షిణ కొరియా పిలుపు

సియోల్: ఉత్తర కొరియా ఆదివారం తన తూర్పు ప్రాంత సముద్ర జలాల మీదుగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా, జపాన్‌లు ధ్రువీకరించాయి. ఉత్తర కొరియా ఆదివారం ఉదయం 7.50 గంటల సమయంలో పలు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇవి సుమారు 900 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, సముద్ర జలాల్లో పడిపోయాయంది. ఈ ప్రయోగాలకు సంబంధించి సేకరించిన వివరాలను అమెరికాతో కలిసి విశ్లేషిస్తున్నట్లు వివరించింది. ఉత్తరకొరియా ఆదివారం కనీసం రెండు బాలిస్టిట్క్ క్షిపణులను ప్రయోగించినట్లు జపాన్ ధ్రువీకరించింది. ఉత్తరకొరియా చర్యలు తమ దేశానికి, ఈ ప్రాంతానికేకాదు, ప్రపంచానికే బెడదగా పరిణమించాయని పేర్కొంది. భద్రతా మండలి తీర్మానాలకు లోబడి, బాలిస్టిక్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమాలకు స్వస్తి చెప్పాలని, తమతో చర్చలకు ముందుకు రావాలని, కొరియా ద్వీపకల్పంలో శాంతి స్థాపనకు తోడ్పడాలని దక్షిణ కొరియా పిలుపునిచ్చింది. ఇలా ఉండగా, ఈ జనవరి లేదా ఫిబ్రవరిలో ఉత్తరకొరియా అధికార కమ్యూనిస్ట్ వర్కర్స్ పార్టీ భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలోనే కిమ్ ప్రభుత్వం మారనున్న విదేశాంగ విధానాలకు అనుగుణంగా ఈ ప్రయోగాలను చేపట్టి ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. గతవారం దీర్ఘశ్రేణి వ్యూహాత్మక క్రూయిజ్ మిస్సైళ్లను ప్రయోగించిన కిమ్ సైన్యం, అంతకుముందు నిర్మాణంలో ఉన్న అణు జలాంతర్గామికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. దీంతోపాటు, ఒక వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చలు జరిగిన పక్షంలో పైచేయి సాధించేందుకు సైతం కిమ్ వీటిని ఉపయోగించుకునే వ్యూహం కూడా ఉండి ఉంటుందని భావిస్తున్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ చైనా పర్యటనకు బయలుదేరటానికి కొద్ది గంటల ముందు కిమ్ యంత్రాంగం బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలను చేపట్టడాన్ని కూడా పరిశీలకులు కీలక పరిణామంగానే భావిస్తున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా లీ జే మ్యుంగ్ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారు. ఈ సందర్భంగా ఆయన, ఉత్తర కొరియా ఆయుధ పాటవాన్ని పెంచుకోవడంపై అభ్యంతరం తెలపడంతోపాటు, ఆ దేశాన్ని చర్చలకు ఒప్పించాలని కోరే అవకాశం ఉందంటూ మీడియాలో కథనాలు వచ్చాయి. శనివారం సియోల్ సమీపంలోని ఆయుధ కాంప్లెక్స్‌ను సందర్శించిన కిమ్.. ఆయుధాల ఉత్పత్తిని రెండున్నర రెట్లు పెంచాలని అధికారులను ఆదేశించినట్లు అధికార మీడియా తెలిపింది. వెనెజువెలా రాజధాని కారకాస్‌పై దాడి చేసి ఆ దేశాధ్యక్షుడిని అమెరికా పట్టుకెళ్లి జైలులో వేసిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.

అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

మౌర్య యుగం

1. భారతదేశంలో అత్యధిక ప్రాంతాన్ని ఒకే పాలన కిందికి తీసుకొచ్చిన మొదటి పాలకులు ఎవరు?
   ఎ) మౌర్యులు బి) నంద
   సి) హర్యాంక డి) గుప్త
2. మౌర్య వంశ స్థాపకుడైన చంద్రగుప్త మౌర్యుడి కులాన్ని గురించి ప్రస్తావించిన గ్రంథం ఏది?
   ఎ) పరిశిష్ట పర్వన్
   బి) బృహత్కథా మంజరి
   సి) ముద్రా రాక్షసం డి) కథాసరిత్సాగర
3. కౌటిల్యుడు 1000 కార్షాపణాలకు చంద్రగుప్త మౌర్యుడిని కొని, తక్షశిలలో విద్యాభ్యాసం చేయించినట్లు తెలుపుతున్న సాహిత్యం ఏది?
   ఎ) జైన సాహిత్యం బి) బౌద్ధ సాహిత్యం
   సి) వైదిక సాహిత్యం డి) పైవేవీ కావు
4. కిందివాటిలో సరైంది ఏది?
   ఎ) చంద్రగుప్తుడు చివరి నందరాజు ధననందుడిని ఓడించి, మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు
   బి) చంద్రగుప్తుడికి పర్వతకుడు అనే రాజు సహాయం చేసినట్లు పరిశిష్ట పర్వన్ అనే జైనగ్రంథం తెలుపుతోంది
   సి) వాయవ్య భారత ఆధిపత్యం కోసం చంద్రగుప్తుడికి, మాసిడోనియా రాజు సెల్యుకస్ నికేటర్‌కు మధ్య యుద్ధం జరిగింది
   డి) పైవన్నీ
5. చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానానికి సెల్యుకస్ నికేటర్ రాయబారిగా పంపిన మెగస్తనీస్ రచించిన గ్రంథం?
   ఎ) ఇండికా బి) నేచురల్ హిస్టరీ
   సి) పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ
   డి) ది అనబేసిస్ ఆఫ్ అలెగ్జాండర్
6. పశ్చిమ ప్రాంతంలో సౌరాష్ట్ర వరకు చంద్రగుప్త మౌర్యుడి రాజ్యం విస్తరించినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
   ఎ) హాతిగుంఫా బి) జునాగఢ్
   సి) అలహాబాద్ డి) విలస
7. జునాగఢ్ శాసనం ప్రకారం ఏ సౌరాష్ట్ర గవర్నర్ 'సుదర్శన తటాకం'ను నిర్మించారు?
   ఎ) పుష్య గుప్తుడు బి) బుధ గుప్తుడు
   సి) తిష్య డి) ఇంద్ర కరణుడు
8. చంద్రగుప్త మౌర్యుడు సల్లేఖన వ్రతాన్ని ఏ ప్రాంతంలో ఆచరించాడు?
   ఎ) సువర్ణగిరి బి) శ్రావణ బెళగొళ
   సి) పాటలీపుత్రం డి) వైశాలి
9. గ్రీకులు బిందుసారుడిని 'అమిత్ర ఘేట్స్' అని పేర్కొన్నారు. అంటే?
   ఎ) అమిత ప్రేమ ఉన్నవాడు
   బి) ఎన్నో విజయాలు సాధించినవాడు
   సి) శత్రువులను భయంకరంగా నాశనం చేసినవాడు
   డి) శత్రువులను క్షమించినవాడు
10. తక్షశిలలో తిరుగుబాటును అణచివేయడానికి అశోకుడిని బిందుసారుడు పంపినట్లు తెలుపుతున్న ఆధారాలు ఏవి?
    ఎ) దివ్య వదన గ్రంథం
    బి) షిర్‌కాఫ్ శాసనం సి) ఎ, బి
    డి) పైవేవీ కావు
11. ప్రఖ్యాత అజీవక పండితుడు పింగళి వత్స ఏ మౌర్యపాలకుడి ఆస్థానంలో ఉండేవాడు?
    ఎ) బిందుసారుడు బి) అశోకుడు
    సి) కునాల డి) సంప్రతి
12. బిందుసారుడి వారసుల మధ్య వారసత్వ యుద్ధం జరిగిన కాలం?
    ఎ) క్రీ.పూ. 270 – 260
    బి) క్రీ.పూ. 273 – 269
    సి) క్రీ.పూ. 267 – 265
    డి) క్రీ.పూ. 265 – 260
13. అశోకుడి శాసనాలను జేమ్స్ ప్రిన్సెస్ చదివిన సంవత్సరం ఏది?
    ఎ) 1837 బి) 1860 సి) 1875 డి) 1825
14. 'అశోక' పేరుతో కనుగొన్న మొదటి శాసనం ఏది?
    ఎ) జౌళి శాసనం బి) దొగడ
    సి) మస్కి డి) ఉడెగొళం
15. మౌర్యుల కాలంలో గూఢచారులుగా ఎవరిని నియమించేవారు?
    ఎ) వేశ్యలు బి) వితంతువులు
    సి) అనాథ బాలలు డి) పైవారందరినీ
16. పురాణాలు అశోకుడిని ఏమని పేర్కొన్నాయి?
    ఎ) ప్రియదర్శి బి) దేవానాంప్రియ
    సి) అశోకవర్ధన డి) పైవేవీ కావు
17. అశోకుడు రాజు కాక ముందు ఏ ప్రాంతానికి రాజ ప్రతినిధిగా పనిచేశాడు?
    ఎ) ఉజ్జయినీ బి) తక్షశిల
    సి) గాంధార డి) కళింగ
18. అశోకుడు తన సోదరుల్లో తిస్యను తప్ప మిగిలిన 99 మందిని హతమార్చి రాజ్యాన్ని ఆక్రమించినట్లు తెలుపుతున్న గ్రంథం?
    ఎ) దీప వంశ బి) మహా వంశ
    సి) ఛుళు వంశ డి) టిబెట్ చరిత్ర
19. శాసనాల్లో (అలహాబాద్ స్తంభ శాసనం) అశోకుడి భార్యగా ఎవరిని పేర్కొన్నారు?
    ఎ) కారువాకి బి) అసంధి మిత్ర
    సి) తిస్యరక్షిత డి) విదిశ మహాదేవి
20. కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) అశోకుని జీవితం మలుపుతిప్పిన సంఘటన కళింగయుద్ధం (క్రీ.పూ. 262 – 261)
    బి) అశోకుడు రాజ్యానికి వచ్చిన 8 ఏళ్ల తర్వాత కళింగయుద్ధం చేసినట్లు 13వ శిలా శాసనం తెలుపుతోంది
    సి) కళింగయుద్ధ పరిణామాలకు చలించి అశోకుడు బౌద్ధ మతం స్వీకరించినట్లు బబ్రూ శాసనం తెలుపుతోంది
    డి) పైవన్నీ
21. అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు?
    ఎ) ఉప గుప్తుడు
    బి) సింహళ గ్రంథాల ప్రకారం నిగ్రధ
    సి) ఎ, బి డి) ఎవరూ కాదు
22. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో అశోకుడి పెద్ద శిలాశాసనం లభించింది?
    ఎ) ఎర్రగుడి బి) రేణిగుంట
    సి) బేతంచర్ల డి) మందపల్లి
23. అశోకుడు ప్రజల్ని తన కన్నబిడ్డలుగా భావించినట్లు తెలుపుతున్న శాసనం?
    ఎ) ధౌళి బి) జౌగడ
    సి) ఎ, బి డి) పైవేవీకావు
24. ద్వి భాషల్లో ఉన్న అశోకుడి శాసనం ఏది?
    ఎ) కాందహార్ బి) బైరట్
    సి) కల్సి డి) అలహాబాద్
25. అశోకుడు బుద్ధుడి జన్మస్థలం సందర్శించి ఆ గ్రామ ప్రజలకు పన్ను మినహాయింపు ఇచ్చినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
    ఎ) రాంపూర్వ బి) రుమ్మిందై
    సి) కౌశాంబి డి) మన్‌షేరా
26. అశోకుడి శాసనాలను తరలించిన వ్యక్తులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    గ్రూప్ – ఎ
    1. అలహాబాద్ శాసనం
    2. తోప్రా, మీరట్ శాసనాలు
    3. బైరట్ శాసనం
    గ్రూప్ – బి
    a. అక్బర్
    b. ఫిరోజ్ షా తుగ్లక్
    c. కన్నింగ్ హామ్
    ఎ) 1-a, 2-b, 3-c
    బి) 1-c, 2-b, 3-a
    సి) 1-b, 2-a, 3-c
    డి) 1-a, 2-c, 3-b
27. అశోకుడి శాసనాలు ఎక్కువగా బ్రాహ్మీలిపిలో ఉన్నాయి. అయితే ఖరోష్టి లిపిలో ఉన్న శాసనం ఏది?
    ఎ) మన్‌షేరా బి) షాబాజ్ గిరి
    సి) ఎ, బి డి) ఏదీకాదు
28. అశోకుడు 250 రాత్రులు బౌద్ధ సంఘంలో గడిపినట్లు తెలుపుతున్న శాసనం?
    ఎ) ఎర్రగుడి బి) మస్కి
    సి) ఎ, బి డి) ఏదీకాదు
29. జతపరచండి.
    గ్రూప్ – ఎ
    1. యజ్ఞాలు, జంతుబలుల నిషేధం
    2. ధర్మ మహామాత్యుల నియామకం
    3. బోధివృక్షం సందర్శన
    4. పరమత సహనం
    5. కళింగయుద్ధం, సమకాలీన రాజులు
    గ్రూప్ – బి
    a. మొదటి శిలాశాసనం
    b. అయిదో శిలాశాసనం
    c. ఎనిమిదో శిలా శాసనం
    d. 7, 12వ శిలాశాసనాలు
    e. 13వ శిలాశాసనం
    ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
    బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
    సి) 1-c, 2-e, 3-b, 4-d, 5-a
    డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c
30. కింది వాటిలో అశోకుడు నిర్వహించిన బౌద్ధ సంగీతి ఏది?
    ఎ) మొదటి సంగీతి బి) రెండో సంగీతి
    సి) మూడో సంగీతి డి) నాలుగో సంగీతి
31. అశోకుడు వివిధ ప్రాంతాలకు పంపిన ప్రచారకులు, ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    గ్రూప్ – ఎ
    1. శ్రీలంక
    2. హిమాలయప్రాంతం
    3. సువర్ణభూమి (బర్మా)
    4. కశ్మీర్, గాంధార
    5. మహిష మండలం
    గ్రూప్ – బి
    a. మహేంద్ర, సంఘమిత్ర
    b. మజ్జిహిమ
    c. సోనా, ఉత్తర
    d. మజ్ హంతిక
    e. మహాదేవుడు
    ఎ) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
    బి) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
    సి) 1-c, 2-e, 3-b, 4-d, 5-a
    డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c
32. అశోకుడి తర్వాతి పాలకులు ఎవరు?
    ఎ) తూర్పు ప్రాంతం – దశరథుడు
    బి) పశ్చిమ ప్రాంతం– కునాల
    సి) ఎ, బి డి) పైవేవీ కావు
33. కింది వారిలో కశ్మీరీ చరిత్రలో ప్రముఖ స్థానం కలిగిన అశోకుడి కుమారుడు ఎవరు?
    ఎ) కునాల బి) సంప్రతి
    సి) మహేంద్ర డి) జలుక
34. మౌర్య వంశ చివరి పాలకుడు ఎవరు?
    ఎ) బృహద్రథుడు బి) దశరథుడు
    సి) సంప్రతి డి) కునాల
35. మౌర్యుల పాలనను అంతం చేసి శుంగ వంశాన్ని స్థాపించింది ఎవరు?
    ఎ) అగ్నిమిత్ర శుంగ
    బి) పుష్యమిత్ర శుంగ
    సి) దేవభూతి డి) వసుమిత్ర
36. మౌర్యవంశ పతనం గురించి తెలుపుతున్న లిఖిత ఆధారాలు ఏవి?
    ఎ) హర్ష చరిత్ర బి) విష్ణు పురాణం
    సి) ఎ, బి డి) పైవేవీ కావు
37. మౌర్యుల పాలన ఎన్నేళ్లు కొనసాగింది?
    ఎ) 150 బి) 137 సి) 100 డి) 400
38. మౌర్యుల పాలనను తెలుపుతున్న ముఖ్య ఆధారం?
    ఎ) కౌటిల్యుడు – అర్థశాస్త్రం
    బి) మెగస్తనీస్ – ఇండికా
    సి) ఎ, బి డి) పైవేవీ కావు
39. కింది వాటిలో కౌటిల్యుడు పేర్కొన్న సప్తాంగాలకు చెందినవి?
    ఎ) రాజు, రాజ్యం బి) మంత్రి, దుర్గం
    సి) దండం, మిత్రరాజ్యం, కోశం
    డి) పైవన్నీ
40. కింది వాటిలో అశోకుడి ఏ శాసనం మంత్రి పరిషత్ గురించి వివరిస్తోంది?
    ఎ) మూడో శిలాశాసనం
    బి) ఆరో శిలాశాసనం
    సి) ఎ, బి డి) పైవన్నీ
41. మౌర్యుల కాలంలో ముఖ్య విభాగాలు, అధిపతులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    గ్రూప్ – ఎ
    1. సీతాధ్యక్షుడు
    2. అకరాధ్యక్షుడు
    3. లక్షణాధ్యక్షుడు
    4. పోతువాధ్యక్షుడు
    5. గణికాధ్యక్షుడు
    గ్రూప్ – బి
    a. రాజు భూముల నిర్వహణ
    b. గనులు
    c. టంకశాల
    d. తూనికలు, కొలతలు
    e. వేశ్యలు
    ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
    బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
    సి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
    డి) 1-c, 2-a, 3-d, 4-e, 5-b
42. కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) సమాహర్త – పన్నులు వసూలు చేసే అధికారి
    బి) సన్నిదాత – ప్రభుత్వ ఆదాయాన్ని భద్రపరచే అధికారి
    సి) తీర్థులు – మంత్రి పరిషత్ ఉపాధ్యక్షుడు
    డి) పైవన్నీ
43. మౌర్యుల కాలంలో ఇతీజ్ఞ మహామాత్రులు ఏ శాఖను పర్యవేక్షించేవారు?
    ఎ) రహదారుల పర్యవేక్షణ
    బి) స్త్రీల సంక్షేమం
    సి) వృద్ధుల సంక్షేమం
    డి) దమ్మ ప్రచారం
44. మౌర్యుల నగరపాలనను విపులంగా వివరించి గ్రంథం?
    ఎ) ఇండికా బి) అర్థశాస్త్రం
    సి) కథావత్తు డి) విష్ణుపురాణం
45. మౌర్యుల సామ్రాజ్యంలో ప్రధాన భాగాలు, రాజధానులను జతపరచండి.
    గ్రూప్ – ఎ
    1. మౌర్య సామ్రాజ్యం
    2. ఉత్తరాపథం
    3. పశ్చిమ పథం (అవంతి)
    4. ప్రాచ్య పథం (కళింగ)
    5. దక్షిణా పథం
    గ్రూప్ – బి
    a. పాటలీపుత్రం
    b. తక్షశిల
    c. ఉజ్జయినీ
    d. తొసలి
    e. సువర్ణగిరి
    ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
    బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
    సి) 1-c, 2-e, 3-b, 4-a, 5-d
    డి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
46. పాటలీపుత్రం ఏ నదుల సంగమ ప్రాంతంలో ఉంది?
    ఎ) సోన్, గండక్ బి) గంగా, సోన్
    సి) ఘాగ్రా, గండక్
    డి) గంగా, ఘాగ్రా
47. మౌర్యుల పాలనా విభాగాలు, అధికారులకు సంబంధించి కింది వాటిలో సరైంది?
    ఎ) జనపథం– యువరాజు
    బి) ఆహారం – ప్రాదేశకుడు, రజ్జుక
    సి) విషయం– స్థానిక, గోప
    డి) పైవన్నీ

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) బి; 4) డి; 5) ఎ;
6) బి; 7) ఎ; 8) బి; 9) సి; 10) సి;
11) ఎ; 12) బి; 13) ఎ; 14) సి; 15) డి;
16) సి; 17) ఎ; 18) బి; 19) ఎ; 20) డి;
21) సి; 22) ఎ; 23) సి; 24) ఎ; 25) బి;
26) ఎ; 27) సి; 28) సి; 29) ఎ; 30) సి;
31) బి; 32) సి; 33) డి; 34) ఎ; 35) బి;
36) సి; 37) బి; 38) సి; 39) డి; 40) సి;
41) ఎ; 42) డి; 43) బి; 44) ఎ; 45) ఎ;
46) బి; 47) డి.

ఎల్లో ఎంజైమ్ అని ఏ విటమిన్‌ను పిలుస్తారు?

మానవ శరీరానికి 13 విటమిన్లు అవసరం. వీటిని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించారు. అవి నీటిలో కరిగేవి, కొవ్వుల్లో కరిగేవి. ఎ, డి, ఇ, కె విటమిన్లు కొవ్వుల్లో కరుగుతాయి. ఇవి కొవ్వు కణాల్లో నిల్వ ఉంటాయి. విటమిన్ బి, సి లు నీటిలో కరుగుతాయి. వీటిని శరీరం ఎక్కువ మొత్తంలో నిల్వ ఉంచుకోలేదు. కాబట్టి ఇవి లభించే ఆహారం ఎక్కువగా తీసుకోవాలి.

టెట్/డీఎస్సీ - ప్రత్యేకం

బయాలజీ

విటమిన్లు

- మనిషి ఆహారంలో స్వల్ప మోతాదులో మాత్రమే అవసరమయ్యే కర్బన పోషకాలు విటమిన్లు.
- విటమిన్లు శక్తి వనరులు కాదు.
- ఒక విటమిన్ లేదా విటమిన్‌లోని ఒక భాగం లేదా విటమిన్ నుంచి ఏర్పడిన ఉత్పాదకం సహ ఎంజైమ్‌గా వ్యవహరిస్తూ రసాయనిక చర్యలో పాల్గొనే ఎంజైమ్‌లకు సహాయపడతాయి.
- విటమిన్ అనే పదాన్ని కాసిమర్ ఫంక్ ప్రతిపాదించాడు. విటమిన్లను ఆంగ్ల అక్షరాల క్రమంలో నామకరణం చేసే పద్ధతిని ప్రతిపాదించింది జె.సి. డ్రుమాన్డ్.
- విటమిన్లు ప్రధానంగా 2 రకాలు
  - **కొవ్వులో కరిగేవి:** ఎ, డి, ఇ, కె.
  - **నీటిలో కరిగేవి:** బి–కాంప్లెక్స్, సి

విటమిన్ - ఎ

విటమిన్–ఎ రసాయన నామం రెటినాల్. సాధారణ నామం జీరాఫ్తాల్మియా నిరోధక విటమిన్. ఆరోగ్యకరమైన దృష్టికి, సాధారణ ఆరోగ్యానికి ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే కంటిలోని కార్నియా దెబ్బతిని జీరాఫ్తాల్మియా సంభవిస్తుంది.

లభ్యత: క్యారెట్, పసుపు రంగులోని ఫలాలు, నారింజ, సొరచేప కాలేయం నూనె, ఆకుకూరలు, జంతువుల కాలేయంలో ఎక్కువగా లభిస్తుంది. శాకాహారంలో ఇది బీటా కెరోటిన్ రూపంలో లభిస్తుంది. పేగులోని సూక్ష్మజీవులు దీన్ని రెటినాల్‌గా మారుస్తాయి.

విటమిన్ - డి

దీని రసాయన నామం కాల్సిఫెరాల్. దీన్నే రికెట్స్ నిరోధక విటమిన్, సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. బలమైన ఎముకలు, దంతాలకు ఇది అవసరం. శరీరంలోని కాల్షియం, ఫాస్ఫరస్, జీవక్రియలను నియంత్రిస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే చిన్నారుల్లో రికెట్స్ వ్యాధి సంభవిస్తుంది. ఎముకలు బలహీనపడి, వంకరలు తిరిగడం ఈ వ్యాధి లక్షణం. పెద్దల్లో ఈ విటమిన్ లోపం వల్ల ఎముకలు బలహీనపడి ఆస్టియోమలేసియా వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: శాకాహారంలో ఇది లభించదు. పాలు, గుడ్లు, కాడ్ చేప కాలేయం నూనె, జంతువుల కాలేయం, పుట్టగొడుగుల్లో సమృద్ధిగా లభిస్తుంది.

విటమిన్ - ఇ

దీని రసాయన నామం టోకోఫెరాల్. దీన్ని బ్యూటీ విటమిన్ లేదా వ్యంధ్యత్వ నిరోధక విటమిన్ అంటారు. స్త్రీ, పురుషుల్లో ప్రత్యుత్పత్తి వ్యవస్థకు ఇది అవసరం. కాంతివంతమైన చర్మాన్ని ఇస్తుంది. దీని లోపం అరుదుగా సంభవిస్తుంది. ఇది లోపిస్తే పురుషుల్లో వ్యంధ్యత్వం వస్తుంది, మహిళల్లో గర్భస్రావం జరుగుతుంది.

లభ్యత: ఫలాలు,కూరగాయలు, విత్తనాలు (బాదం, పిస్తా), చేపలు, మాంసం, చేప నూనె, కాలేయంలో లభిస్తుంది.

విటమిన్ - కె

దీని రసాయన నామం ఫిలోక్వినోన్ లేదా మెనాక్వినోన్. దీన్ని రక్తస్రావ నిరోధక విటమిన్ అని కూడా అంటారు. రక్త స్కంధన ప్రక్రియలో అనుబంధ రక్తస్కంధన కారకంగా ఇది వ్యవహరిస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే గాయాలైనప్పుడు రక్తం ఆలస్యంగా గడ్డ కడుతుంది.

లభ్యత: పేగులోని సూక్ష్మజీవులు దీన్ని తయారుచేస్తాయి. కాలిఫ్లవర్, క్యాబేజి, ఆకుకూరలు, కాలేయం, మూత్రపిండాల్లో లభిస్తుంది.

విటమిన్ - సి (ఆస్కార్బిక్ ఆమ్లం)

ఇది స్కర్వి నిరోధక విటమిన్. బలమైన చిగుళ్లకు, నోటి ఆరోగ్యానికి ఇది అవసరం. ఇది లోపిస్తే స్కర్వి వ్యాధి సంభవిస్తుంది.

లక్షణాలు: చిగుళ్ల నుంచి రక్తం కారడం, దంతాలు ఊడిపోవడం, నాలుకపై పుండ్లు ఏర్పడటం ఈ వ్యాధి లక్షణాలు.

లభ్యత: నారింజ, బత్తాయి, నిమ్మ లాంటి సిట్రస్ ఫలాలు, ఉసిరి, మాంసం, కాలేయంలో లభిస్తుంది.

విటమిన్ - బి1

దీని రసాయన నామం థయమిన్. బెరిబెరి నిరోధక విటమిన్ అని అంటారు. శక్తి విడుదల, నాడీవ్యవస్థ, రక్తప్రసరణ అభివృద్ధి వ్యవస్థకు అవసరం. దీనిలోపం ద్వారా బెరిబెరి వ్యాధి వస్తుంది. చిన్నారుల్లో తడి బెరి బెరి (ఛాతీలో నీరు నిండటం), పెద్దల్లో పొడి బెరిబెరి(చర్మం పొడిబారటం) సంభవిస్తుంది. పాలీన్యూరిటిస్ అనే నాడీ క్షీణత వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: పొట్టు తీయని అన్ని రకాల ధాన్యాలు, మాంసంలో లభిస్తుంది.

విటమిన్ - బి2

దీన్నే విటమిన్–జి లేదా ఎల్లో ఎంజైమ్ అని కూడా అంటారు. కొవ్వులు, పిండి పదార్థాల జీవక్రియలో పాల్గొంటుంది. ఈ విటమిన్ లోపిస్తే అరిబోఫ్లెవినోసిస్ అనే వ్యాధి వస్తుంది. నోటి అంచున పగుళ్లు ఏర్పడటం(ఖీలోసిస్/ యాంగ్యులర్ స్టొమాటిస్), నాలుక వాపు (గ్లోసైటిస్) ఈ వ్యాధి లక్షణాలు.

లభ్యత: పాలు, పాల ఉత్పత్తుల్లో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని లాక్టోఫ్లెవిన్ అని, గుడ్ల పచ్చసొనలోనూ అధికంగా లభించడం వల్ల ఓవోఫ్లెవిన్ అని అంటారు. కాలేయంలోనూ ఉంటుంది కాబట్టి హెపటోఫ్లెవిన్ అని కూడా అంటారు. ఎండు ఫలాలు, కూరగాయలు, మాంసంలో లభిస్తుంది.

విటమిన్ - బి3

దీని రసాయన నామం నియాసిన్. నికోటినిక్ యాసిడ్ లేదా నికోటినమైడ్‌గానూ పిలుస్తారు. ఇది పెల్లగ్రా నిరోధక విటమిన్. ఆరోగ్యకరమైన నాడీవ్యవస్థ, చర్మం, జీర్ణక్రియకు ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే పెల్లగ్రా వ్యాధి సంభవిస్తుంది. చర్మం ఎర్రగా కందడం(డెర్మటైటిస్), నీళ్ల విరేచనాలు (డయేరియా), మతిమరుపు (డెమెన్షియా) ఈ వ్యాధి లక్షణాలు. తీవ్రలోపం తలెత్తితే మరణించే ప్రమాదం ఉంది. అందుకే దీన్ని 4డి/3డి సిండ్రోమ్ అంటారు.

లభ్యత: మాంసం, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాల్లో ఎక్కువగా లభిస్తుంది.

విటమిన్ - బి5

దీన్నే పాంటోథెనిక్ యాసిడ్ అని పిలుస్తారు. కో ఎంజైమ్–ఎ గానూ వ్యవహరిస్తారు. కొలెస్ట్రాల్, న్యూరోట్రాన్స్‌మీటర్ల ఉత్పాదన, శక్తి విడుదలకు విటమిన్–బి5 అవసరం. దీనిలోపం వల్ల అరికాళ్లలో మంటలు కలిగే బర్నింగ్ ఫీట్ సిండ్రోమ్ వస్తుంది.

లభ్యత: మాంసం, గుడ్లు, బ్రెడ్‌లో లభిస్తుంది.

విటమిన్ - బి6

దీన్నే పైరిడాక్సిన్ లేదా పైర్డాక్సల్ ఫాస్ఫేట్ అంటారు. ప్రొటీన్ల జీవక్రియకు ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే చర్మం పొడిబారుతుంది. విపరీతమైన బలహీనత వస్తుంది. మార్నింగ్ డిసీజ్ అనే వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: మాంసం, గోధుమ, మొక్కజొన్న, సోయాబీన్, వేరుశనగ, బాదంలో ఎక్కువ మోతాదులో లభిస్తుంది.

విటమిన్ - బి7

దీన్నే విటమిన్ –హెచ్, బయోటిన్ అని కూడా పిలుస్తారు. శక్తి విడుదల, అమైనో ఆమ్లాలు, గ్లైకోజన్ ఉత్పత్తికి అవసరం. పేగులోని సూక్ష్మజీవులు దీన్ని అందిస్తాయి. ఈ విటమిన్ చాలా అరుదుగా లోపిస్తుంది. ఉడికించని గుడ్డు తెల్లసొనలో ఎవిడిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది బయోటిన్ వినియోగాన్ని అడ్డుకుంటుంది.

విటమిన్ - బి9

దీన్నే ఫోలిక్ యాసిడ్ అంటారు. ఎర్రరక్తకణాల పరిపక్వత, హీమోగ్లోబిన్ తయారీకి ఇది అవసరం. పిండం అభివృద్ధి, మానసిక వికాసానికి తోడ్పడుతుంది. ఈ విటమిన్ లోపిస్తే మెగాలోబ్లాస్టిక్ లేదా మ్యాక్రోస్టిక్ అనీమియా వ్యాధి వస్తుంది. గర్భిణుల్లో ఇది తీవ్రంగా లోపిస్తే పుట్టబోయే పిల్లల్లో స్పైనా బిఫిడా అనే మానసిక వైకల్యం సంభవిస్తుంది

లభ్యత: స్ట్రాబెర్రీ, టమాట, కాలిఫ్లవర్, అరటి, క్యాబేజి, పాలకూర, నారింజల్లో లభిస్తుంది.

విటమిన్ - బి12

దీన్నే సైనోకోబాలమిన్ అంటారు. ఎర్ర రక్తకణాల పరిపక్వత, హీమోగ్లోబిన్ తయారీకి అవసరం. ఈ విటమిన్ లోపిస్తే పెర్నిసియస్ అనీమియా సంభవిస్తుంది.

లభ్యత: మాంసాహారం, గుడ్లు, పాల లాంటి జంతు ఉత్పత్తుల్లో మాత్రమే లభిస్తుంది. మొక్కల్లో లభించదు.

విటమిన్ - బి17

దీన్నే యాంటి కేన్సర్ విటమిన్ అని అంటారు. వాస్తవానికి ఇది విటమిన్ కాదు. మొక్కల్లో కేన్సర్ నిరోధక లక్షణాలున్న రసాయనాలన్నింటినీ కలిపి బి17 అంటారు.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో బి$_{15}$ అని పిలిచే విటమిన్?
   ఎ) పాంటోథెనిక్ ఆమ్లం
   బి) పంగామిక్ ఆమ్లం
   సి) నియాసిన్ డి) ఫోలిక్ ఆమ్లం
2. ఒక గ్రాము కొవ్వు నుంచి ఎన్ని కేలరీల శక్తి విడుదలవుతుంది?
   ఎ) 4.1 బి) 4.3 సి) 9.3 డి) 8.0
3. కింది వాటిలో ఆవశ్యక అమైనోఆమ్లం?
   ఎ) అలనిన్ బి) ప్రోలిన్
   సి) సిస్టీన్ డి) ఆర్జినిన్
4. చర్మం, రోమాలు, గోళ్లు తదితరాల్లో ఉండే ప్రత్యేకమైన ప్రొటీను?
   ఎ) కెరోటిన్ బి) కెరాటిన్
   సి) అల్బుమిన్ డి) కాండ్రిన్
5. తల్లిపాలలో ఉండే ప్రొటీన్ల శాతం?
   ఎ) 2.4 బి) 3.1 సి) 6.2 డి) 0.3
6. మేక పాలలో ఉండే లాక్టోజ్ శాతం?
   ఎ) 3.6 బి) 4.6 సి) 4.2 డి) 0.7
7. అధిక నీటి శాతం ఉన్న పాలు?
   ఎ) ఆవు పాలు బి) గేదె పాలు
   సి) మేక పాలు డి) గాడిద పాలు
8. విటమిన్ బి$_{12}$ లోపం ద్వారా వచ్చే రక్తహీనతను ఏమంటారు?
   ఎ) పెర్నిసియస్ రక్తహీనత
   బి) న్యూట్రిషినల్ రక్తహీనత
   సి) మెగలోబ్లాస్టిక్ రక్తహీనత
   డి) మ్యాక్రోస్టిక్ రక్తహీనత
9. మానవుడి సాధారణ జీవక్రియ రేటు(బీఎంఆర్)కు ఎన్ని కేలరీ శక్తి అవసరం?
   ఎ) 1200–1500 బి) 1500–1700
   సి) 500–700 డి) 2000–3000
10. విటమిన్–ఎ లోపం ద్వారా కంటి కార్నియా పొడిబారడాన్ని ఏమంటారు?
    ఎ) నిక్టలోపియా బి) జీరాఫ్తాల్మియా
    సి) కెరటోమలేసియా డి) ఏదీకాదు
11. పెద్దల్లో విటమిన్ డి లోపం ద్వారా ఎముకలు క్షీణించి బలహీన పడటాన్ని ఏమంటారు?
    ఎ) ఆస్టియో పోరోసిస్
    బి) ఆస్టియో మలేషియా
    సి) ఆస్టియో ఆర్థ్రైటిస్ డి) ఆస్టీటిస్ ఫైబ్రోజా
12. సాధారణ గుండె లయను నియంత్రించే విటమిన్?
    ఎ) ఆస్కార్బిక్ ఆమ్లం బి) థయమిన్
    సి) నియాసిన్ డి) పెరిడాక్సిన్
13. ఎల్లో ఎంజైమ్ అని ఏ విటమిన్‌ను పిలుస్తారు?
    ఎ) బి2 బి) బి5 సి) బి6 డి) బి7
14. కండరాల్లో అధిక మోతాదులో ఉండే ప్రొటీన్?
    ఎ) గ్లుటెన్ బి) కొల్లాజెన్
    సి) కెసిన్ డి) మయోసిన్
15. కిందివాటిలో ఏ విటమిన్ లోపం వల్ల ఖీలోసిస్ సంభవిస్తుంది?
    ఎ) పాంటోథెనిక్ ఆమ్లం బి) నియాసిన్
    సి) పెరిడాక్సిన్ డి) రిబోఫ్లేవిన్
16. పాల చక్కెర(లాక్టోజ్)లో ఉండే మోనోశాకరైడ్లు?
    ఎ) గ్లూకోజ్, ఫ్రక్టోజ్ బి) గ్లూకోజ్, గాలక్టోజ్
    సి) గ్లూకోజ్, గ్లూకోజ్ డి) ఏవీ కాదు
17. సగటున మనిషికి రోజుకు ఎంత మోతాదులో విటమిన్ సి అవసరం?
    ఎ) 2 మి.గ్రా. బి) 50 మి.గ్రా.
    సి) 75 మి.గ్రా. డి) 30 మి.గ్రా.
18. కింద ఇచ్చిన ఏ అమైనో ఆమ్లంలో సల్ఫర్ ఉంటుంది?
    ఎ) మిథియోనిన్ బి) హిస్టిడీన్
    సి) గ్లైసిన్ డి) ప్రోలిన్

సమాధానాలు

1) బి 2) సి 3) డి 4) బి
5) ఎ 6) సి 7) ఎ 8) ఎ
9) బి 10) బి 11) బి 12) ఎ
13) ఎ 14) డి 15) డి 16) బి
17) బి 18) ఎ

నిజాం ఉల్‌ముల్క్ మహారాష్ట్రులతో కుదుర్చుకున్న సంధి?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

మాదిరి ప్రశ్నలు

1. అద్దంకి గంగాధర కవి ఎవరి కొలువులో ఉండేవాడు?
   1) సింగ భూపాలుడు
   2) ఇబ్రహీం కుతుబ్‌షా
   3) అబుల్ హాసన్ తానీషా
   4) కాకతి ప్రతాపరుద్రుడు
2. తెలుగుభాషకు తొలి వ్యాకరణం?
   1) ఆంధ్రశబ్ద చింతామణి
   2) ఆంధ్రభాషా భూషణం
   3) కావ్యాలంకార సంగ్రహం
   4) కవిజనాశ్రయం
3. 'శ్రీ పర్వత స్వామి' ఏ రాజు వంశీయుల కులదైవం?
   1) శాలంకాయనులు
   2) ఆనందగోత్రీకులు
   3) ఇక్ష్వాకులు
   4) విష్ణుకుండినులు
4. బుద్ధుణ్ని దేవుడిగా ఆరాధించడం ప్రారంభించిన ప్రాథమిక శాఖ ఏది?
   1) దిగంబరులు 2) హీనాయానం
   3) మహాయానం 4) శ్వేతాంబరులు
5. తెలంగాణలో సామాజిక సాంస్కృతిక చైతన్యం తీసుకొచ్చింది ఎవరు?
   1) అఘోరనాథ ఛటోపాధ్యాయ
   2) దస్తూల్ హోషాంగ్
   3) ముల్లా అబ్దులఖియా
   4) పైవారంతా
6. తల్లి పేరుతో శాసనాలు వేయించిన ఇక్ష్వాక రాజు?
   1) రెండో ఏహబల శాంతమూలుడు
   2) రెండో వీరుపురుషదత్తుడు
   3) మొదటి వీరపురుషదత్తుడు
   4) మొదటి శాంతమూలుడు
7. పేష్కస్ అంటే?
   1) ప్రభుత్వానికి రైతు చెల్లించాల్సిన శిస్తు
   2) జమీందారుకు రైతు చెల్లించాల్సిన శిస్తు
   3) ప్రభుత్వానికి జమీందారు చెల్లించాల్సిన శిస్తు
   4) గ్రామాధికారికి రైతు చెల్లించాల్సిన శిస్తు
8. నిజాం ఉల్‌ముల్క్ మహారాష్ట్రులతో కుదుర్చుకున్న సంధి?
   1) మునిషిప్ గాంప్ 2) వార్నా సంధి
   3) దురారీ సరాయి 4) పైవన్నీ
9. ఏ నిజాం పరిపాలనా కాలంలో వహాబీ ఉద్యమం ప్రారంభమైంది?
   1) అఫ్జల్ ఉద్దౌలా
   2) మహబూబ్ అలీఖాన్
   3) నాసిరుద్దౌలా 4) సలాబత్ సింగ్
10. మీరట్‌లో తిరుగుబాటు ఏ రోజున ప్రారంభమైంది?
    1) 1857 మే 10
    2) 1858 నవంబర్ 1
    3) 1856 డిసెంబర్ 10
    4) 1858 జనవరి 1
11. 'నిజాం రాజ్యం కల్తీలేని మధ్యయుగపు రాచరికం' అని వ్యాఖ్యానించింది ఎవరు?
    1) రావి నారాయణ రెడ్డి
    2) బద్దం ఎల్లారెడ్డి
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) చంద్ర రాజేశ్వరరావు
12. ఇక్ష్వాకు అంటే అర్థం?
    1) చెరకు 2) పక్షి
    3) పర్వతం 4) నది
13. గౌతమీ బాలశ్రీ వేయించిన శాసనం?
    1) నాసిక్ శాసనం
    2) చినగంజాం శాసనం
    3) మ్యాకదోని శాసనం
    4) నానాఘాట్ శాసనం
14. శర్మవర్మ, గుణాఢ్యుడు ఎవరి ఆస్థాన కవులు?
    1) యజ్ఞశ్రీ శాతకర్ణి 2) పులోమావి
    3) గౌతమీపుత్ర శాతకర్ణి 4) హాలుడు
15. మొగల్ రాజపురం గుహలను ఎవరు నిర్మించారు?
    1) ఇక్ష్వాకులు 2) ఆనంద గోత్రీకులు
    3) శాలంకాయనులు 4) విష్ణుకుండినులు
16. 1915లో సంఘ సంస్కార నాటక మండలి స్థాపించి, హరిజనులతో నాటకాలు వేయించింది ఎవరు?
    1) నరాలశెట్టి దేవేంద్రుడు
    2) శేషాద్రి
    3) కృష్ణస్వామి
    4) భాగ్యరెడ్డి వర్మ
17. కాకతీయుల కాలంలో మంత్రులు, సేనాధిపతులు, రాజోద్యోగులందరూ ఏ వర్గానికి చెందినవారు?
    1) బ్రాహ్మణ 2) క్షత్రియ
    3) వైశ్యులు 4) శూద్రులు
18. శాతవాహన కాలంనాటి వర్తకులు?
    1) సార్ధవాహులు 2) తిలపిష్టకులు
    3) సుగధికులు 4) సేధి
19. ఇక్ష్వాకుల కాలంలో తలవర అంటే?
    1) ఒక వృత్తి
    2) రాజు సమకూర్చుకున్న సైన్యం
    3) సేనాధిపతి, సామంతరాజు
    4) నాణెం
20. 'విజ్ఞాన చంద్రికా మండలి' స్థాపన?
    1) 1906 2) 1907
    3) 1908 4) 1908
21. జస్టిస్ పార్టీ మౌలికంగా?
    1) హరిజనుల పార్టీ
    2) బ్రాహ్మణ పక్షపాత పార్టీ
    3) బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ
    4) ఉన్నత వర్గాల పార్టీ
22. హిందూ ధర్మ పరిషత్తు పేరిట 1925 ఏప్రిల్ 1న మత విషయక కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది ఎవరు?
    1) కర్తుకోటి శంకరాచార్యులు
    2) రాజా ప్రతాపగిర్జీ
    3) పండిట్ శేషాద్రి 4) భాగ్యరెడ్డి వర్మ
23. 'సూత్తనిపాతం' ఏ మతగ్రంథం?
    1) జైన 2) హిందూ
    3) బౌద్ధ 4) ఏదీకాదు
24. భట్టిప్రోలులో నివసించే ఏ జాతి బౌద్ధమతాన్ని స్వీకరించింది?
    1) నాగులు 2) పుళిందులు
    3) యక్షులు 4) ద్రావిడులు
25. భట్టిప్రోలు ప్రాచీన నామం ఏది?
    1) ప్రతిపాలపురం 2) బేతవోలు
    3) ఘంటశాల 4) శ్రీ పర్వతం
26. హేతువాది ప్రాధాన్యత ఇచ్చే వాదం?
    1) ప్రతీత్య సముత్పవాదం
    2) గతి తార్కిక భౌతికవాదం
    3) కార్యకరణ వాదం 4) కర్మసిద్ధాంతం
27. శుద్ధి ఉద్యమాన్ని చేపట్టింది?
    1) బ్రహ్మసమాజం 2) ఆర్యసమాజం
    3) దివ్యజ్ఞాన సమాజం
    4) పైవన్నీ
28. 1975లో విధించిన ఎమర్జెన్సీ వల్ల ఏ పార్టీ ఆవిర్భవించింది?
    1) భారతీయ లోక్‌దళ్
    2) జనతాపార్టీ
    3) భారతీయ జనతాపార్టీ 4) ఏదీకాదు
29. శాతవాహన కాలం నాటి నిగమాలంటే ?
    1) గ్రామాలు 2) నగరాలు
    3) పట్టణాలు 4) రెవెన్యూ మండలాలు
30. బైబిల్‌ను తెలుగులోకి అనువదించిన తొలి విదేశీయుడు?
    1) బ్రేక్ 2) జెవెక్ బాక్
    3) కెప్టెన్ ఓర్ 4) ఎడిసన్
31. చౌరీ– చౌరా సంఘటనతో ఆగిపోయిన ఉద్యమం?
    1) సహాయనిరాకరణ
    2) శాసనోల్లంఘన
    3) వందేమాతర ఉద్యమం
    4) క్విట్ ఇండియా ఉద్యమం
32. ఈ కింద పేర్కొన్న ఏ గ్రంథాల్లో వరంగల్ నగరాన్ని వర్ణించారు?
    1) రాజశేఖర చరిత్ర
    2) కళాపూర్ణోదయం
    3) క్రీడాభిరామం 4) నీలాంబరి
33. శాతవాహనానంతర యుగంలో భూములను పగ్గాలతో కొలిచి ఆయకట్టును నిర్ణయించే వారిని ఏమనేవారు?
    1) హస్తికోశ 2) సెట్టి
    3) అక్షపటలాధికృతుడు 4) రజ్జుకుడు
34. 'గుడిసెలు కాలిపోతున్నాయి' రచన ద్వారా జాతీయ పురస్కారం పొందినవారు?
    1) బోయి భీమన్న
    2) సి. నారాయణ రెడ్డి
    3) కంభంపాటి రామశాస్త్రి
    4) గుడిపాటి వెంకటాచలం
35. హరిజన్ సేవక్ సంఘ్ ద్వారా రాజకీయ చైతన్యం తీసుకొచ్చినవారు?
    1) భాగ్యరెడ్డి వర్మ
    2) కోదాటి నారాయణరావు
    3) జమలాపురం కేశవరావు
    4) మందముల నరసింగరావు
36. శాతవాహనుల కాలంనాటి పన్నెండు బృంద నాట్య శిల్పాలు ఎక్కడ లభించాయి?
    1) అమరావతి 2) జగ్గయ్యపేట
    3) గుడిమల్లం 4) కార్లే గుహలు
37. నిజాం ఉల్‌ముల్క్ అసలు పేరు?
    1) ముబారిజ్ ఖాన్
    2) చిన్‌ఖిలిచ్ ఖాన్
    3) మీర్ ఖమీరుద్దీన్ ఖాన్
    4) బహదూర్ షా
38. పర్ణిక శ్రేణి, పూసిన శ్రేణులు ఎవరి కాలం నాటివి?
    1) శాతవాహనులు 2) విష్ణుకుండినులు
    3) ఇక్ష్వాకులు 4) తూర్పు చాళుక్యులు
39. బౌద్ధ శిల్పకళలో అంగాలెన్ని?
    1) 2 2) 3 3) 4 4) 5
40. కుతుబ్‌షాహీలు ఏ సాంఘిక దురాచారం రూపుమాపటానికి ప్రయత్నించారు?
    1) వేశ్యాలోలత 2) సతీసహగమనం
    3) బాల్యవివాహాలు 4) అంటరానితనం
41. బౌద్ధుల ప్రార్థన మందిరం?
    1) స్తూపం 2) ఛత్రం
    3) చైత్యం 4) విహారం
42. రాజనీతిని గురించి వివరించిన గ్రంథం?
    1) రాయవాచకం
    2) ఆముక్తమాల్యద
    3) సుమతీ శతకం 4) రామాభ్యుదయం
43. ఎవరికాలంలో నాగార్జున కొండ సుప్రసిద్ధ విద్యాకేంద్రంగా వర్ధిల్లింది?
    1) శాలంకాయనులు
    2) ఆనంద గోత్రీకులు
    3) ఇక్ష్వాకులు 4) విష్ణుకుండినులు
44. శాతవాహనుల కాలంలో ఇత్తడి పనిచేసే వారి శ్రేణి?
    1) కమర 2) వధికి
    3) సెలవధికి 4) కాసకార
45. చాందా రైల్వే ఆందోళన ఎవరి పరిపాలనా కాలంలో జరిగింది?
    1) ఉస్మాన్ అలీఖాన్
    2) మహబూబ్ అలీఖాన్
    3) నాసిరుద్దౌలా 4) సికిందర్ జా
46. భారతదేశాన్ని తన రెండో మాతృభూమిగా పేర్కొన్న మహిళ?
    1) మేడం బ్లావట్ స్కీ 2) అనిబిసెంట్
    3) మదర్ థెరిస్సా 4) ఎవరూ కాదు
47. గోల్కొండ ఏ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచింది?
    1) కలంకారి 2) నూలు వస్త్రాలు
    3) వజ్రాలు 4) ముత్యాలు
48. మహాపరినిర్యాణం అంటే ?
    1) బుద్ధుడి ధర్మప్రచారం
    2) బుద్ధుడి జననం
    3) బుద్ధుడి తపస్సు 4) బుద్ధుడి మరణం
49. మొదటి కర్ణాటక యుద్ధం నాటి ఆర్కాటు నవాబు?
    1) ముజఫర్ జంగ్ 2) సలాబత్ జంగ్
    3) అన్వరుద్దీన్ 4) మహ్మద్ అలీ
50. బయ్యారం శాసనం ఎవరి చరిత్రను గురించి తెలుపుతుంది?
    1) కొండవీటి రెడ్లు 2) బాదామి చాళుక్యులు
    3) శాతవాహనులు 4) కాకతీయులు

సమాధానాలు

1) 2;	2) 4;	3) 3;	4) 3;
5) 4;	6) 4;	7) 3;	8) 4;
9) 1;	10) 1;	11) 1;	12) 1;
13) 1;	14) 4;	15) 4;	16) 4;
17) 2;	18) 1;	19) 3;	20) 1;
21) 3;	22) 2;	23) 3;	24) 1;
25) 1;	26) 3;	27) 2;	28) 2;
29) 3;	30) 2;	31) 1;	32) 3;
33) 4;	34) 1;	35) 2;	36) 4;
37) 3;	38) 3;	39) 3;	40) 2;
41) 3;	42) 2;	43) 3;	44) 4;
45) 2;	46) 2;	47) 3;	48) 4;
49) 3;	50) 4.		

They act just like human beings!

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q. No. 1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. When we moved (1)/ we have to put (2)/ our furniture in storage (3)/ for a while. (4) No error (5)
2. She knows that (1)/ child (2)/ had been telling (3)/ stories again. (4) No error (5)
3. The only stipulation is (1)/ that the topic you choose (2)/ must be related (3)/ to yours studies. (4) No error (5)
4. We are learning to (1)/ step back from ourselves (2)/ and identity (3)/ our strengths and weaknesses. (4) No error (5)
5. Books provides (1)/ with ideas (2)/ and a stimulus (3)/ for play. (4) No error (5)
6. Children from (1)/ certain backgrounds tend for (2)/ stereotyped by (3)/ their teachers. (4) No error (5)
7. The team coach (1)/ forced to step into stop (2)/ the two athletes from (3)/ coming to blows. (4) No error (5)
8. She stationed (1)/ at the window (2)/ to await for (3)/ his return. (4) No error (5)
9. The procession (1)/ made it's stately progress (2)/ through the streets (3)/ of the city. (4) No error (5)
10. The remains (1)/ of the building (2)/ stand as a stark remainders (3)/ of the fire. (4) No error (5)

Directions (Q. No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. These _____ are intended to smooth the ___ to a peace treaty.
    1) negotiations; path
    2) talks; pavement
    3) arbitration; road
    4) dialogues; process
    5) confrontations; dispute
12. We tried to contact all ___ students, but one or two ____ the net.
    1) former; missed
    2) passed; forgotten
    3) failed; overlooked
    4) previous; forgot
    5) former; skip
13. The findings of the report _____ slanted in favour of the manufacturers.
    1) are been
    2) were been
    3) had been
    4) has been
    5) is been
14. The rise in _____ is a clear _____ that the government's policies are not working.
    1) popularity; signature
    2) population; progress
    3) prices; signal
    4) people; symptom
    5) places; pause
15. Chest pains can be a _____ of heart problems.
    1) recurring tension
    2) warning signal
    3) mounting pressure
    4) indicator
    5) pulsation

Directions (Q. No. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. As with people some monkeys are lazy, like those who sleep all day in the zoo, and some are industrious, like the little fellows who collect pennies for the organ-grinder.
B. If you invite them to dinner, they can sit quite comfortably in real chairs and use a knife and fork exactly as you.
C. As a matter of fact, Monkeys are like people, when certain kinds of monkeys are domesticated, they act just like human beings.
D. They smoke cigars, drink beer and look almost human when dressed.
E. Sometimes he even leads them in singing, first howling some weird notes, then signaling his companions to join in the chorus.
F. In speaking of monkeys which act like human beings, mention should be made of the Brazilian monkey which often balances himself on the top of a tree and makes a speech to the monkeys below him.

16. What is the LAST sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) E 5) D
17. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) E
18. What is the FIFTH sentence after rearrangement?
    1) A 2) C 3) D 4) E 5) F
19. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) A 3) C 4) D 5) E
20. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) E 5) F

Directions (Q. No. 21 - 25): Which of the phrases (1), (2), (3) and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error, mark (5) No correction required as your answer.

21. When I arrived, I <u>have</u> the sensation that she had been expecting me.
    1) has 2) will have
    3) will be having 4) had
    5) No correction required
22. We are <u>concrete</u> seeking new ways of expanding our membership.
    1) evidently 2) firstly
    3) vastly 4) currently
    5) No correction required
23. You will perhaps discover, that practice does help, that success <u>does come</u> with effort and determination and a positive mind-set.
    1) has come
    2) will come
    3) would come
    4) will be coming
    5) No correction required
24. The brightest persons in a class are not always the <u>good</u> students.
    1) comparable
    2) winner
    3) best
    4) active
    5) No correction required
25. I hired a cleaning lady who comes in twice a month and is now <u>in disposable</u>.
    1) indisposable 2) indisputable
    3) indispensable 4) incorrigible
    5) No correction required

Directions (Q. No. 26-30): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Delivering mail to small villages in India was once a difficult, **perilous** and exciting job. The postman traveled on foot, often wading through swamps or crawling through jungles in order to reach the many villages on his route.

The Indian mailman might sometimes encounter a fierce tiger or panther along the way, yet the only weapon he carried was a sharp spear. He never went to work without his bells, which he would shake in order to **ward off** evil spirits. Wild animals or evil spirits, nothing ever interrupted his work.

The Indian letter carrier was an honoured and respected person; he was treated with great courtesy. So wise he thought to be that he was frequently called upon to solve the village disputes.

It is certainly evident that only a very brave man would take a job that **compelled** him to fight off wild animals in order to get his work done. You can understand why everyone in India looked upon the man who delivered mail as a true national hero.

26. Which statement is true?
    a. Mailmen in India were considered heroes.
    b. Some people in India used to believe in evil spirits.
    1) Only a 2) Only b
    3) Both a and b
    4) Neither a nor b
    5) Either a or b
27. Which statement is false?
    a. The letter carrier was often asked to settle disputes in the villages that he visited.
    b. An Indian mailman used to carry modern weapons as protection against wild animals.
    1) Only a 2) Only b
    3) Both a and b
    4) Neither a nor b
    5) Either a or b
28. The synonym of **ward off** is
    1) Encourage 2) Protest
    3) Keep 4) Deflect
    5) Depend
29. The antonym of **perilous**
    1) Hazardous 2) Bounty
    3) Terrifying 4) Harmless
    5) Detrimental
30. The antonym of **compelled**
    1) Obliged 2) Constrained
    3) Bound 4) Chained
    5) Liberated

Directions (Q. No. 31-40): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

A professor at an eastern college _____ (31) that the special sense the visually challenged people _____ (32) on is connected in some way with ___ (33) hearing. The professor _____ (34) described 1500 tests in which blind people and people with normal sight, but blindfolded, _____ (35) to avoid walking into walls. The visually challenged passed the tests with greater _____ (36) than those who could see. The blind would _____ (37) forward confidently, sensing the wall when they were as much as fifteen feet _____ (38) it. They claimed that their ears sent them a warning _____ (39) that the wall was near. This seems quite possible, for when their ears were covered so that they could not hear; they often ran right _____ (40) the wall. You can imagine how valuable this strange power must be to the blind. Do you think that it is nature's way of making up to them for their lost sight?

31. 1) believes 2) deem
    3) judge 4) accept
    5) doubt
32. 1) grasp 2) depend
    3) relay 4) reel
    5) realize
33. 1) there 2) they
    3) their 4) them 5) that
34. 1) lately 2) newly 3) just
    4) recently 5) freshly
35. 1) attempt 2) attempting
    3) attempts 4) will attempt
    5) attempted
36. 1) ease 2) difficulty
    3) effort 4) relieve
    5) alleviate
37. 1) stepping 2) stride
    3) tramp 4) tumble
    5) amble
38. 1) through 2) thorough
    3) from 4) away 5) apart
39. 1) memo 2) letter
    3) meaning 4) message 5) point
40. 1) inside 2) outside
    3) inwards 4) in 5) into

Directions (Q. No. 41-42): choose the wrongly spelt word from the five options given.

41. 1) Cemetery 2) Scenary
    3) Scenario 4) Composure
    5) Predicament
42. 1) Stationery
    2) Stationary
    3) Impeccabal 4) Juggernaut
    5) Delicious

Directions (Q. No. 43-45): In each of the following four sets of words a set is either synonymous or antonymous, identify that set and mark your answer.

43. 1) Luscious; Sacrilege
    2) Prophecy; Luxurious
    3) Somersault; Impediment
    4) Obnoxious; Abhorrent
    5) None of these
44. 1) Atrocious; Oblige
    2) Entourage; Tourist
    3) Ensemble; Entangle
    4) Pilfer; Embezzle
    5) None of these
45. 1) Ensconce; Shelve
    2) Acrimonious; Corrigible
    3) Sanctimonious; Succulent
    4) Corrigendum; Adjudicate
    5) None of these

Answers

1) 2;	2) 1;	3) 4;	4) 3;
5) 1;	6) 2;	7) 2;	8) 3;
9) 2;	10) 3;	11) 4;	12) 1;
13) 3;	14) 3;	15) 2;	16) 4;
17) 2;	18) 5;	19) 3;	20) 1;
21) 4;	22) 4;	23) 5;	24) 3;
25) 3;	26) 3;	27) 2;	28) 4;
29) 4;	30) 5;	31) 1;	32) 2;
33) 3;	34) 4;	35) 5;	36) 1;
37) 2;	38) 3;	39) 4;	40) 5;
41) 2;	42) 3;	43) 4;	44) 4;
45) 1.			